# SOCIAL SCIENCE

# Understanding Economic Development

## Textbook in Economics for Class X

H6Z6M1

© Government of Andhra Pradesh, Amaravati

*First Published 2024*

*New Impression - 2025, 2026*

**DISCLAIMER**
Any form of copying of the content, information and illustrations from this textbook is a punishable offence.

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser. The copyright holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.

This book has been printed on 70 GSM, SS Maplitho. Title Page 220 GSM, White Art Card.

**Published by Samagra Shiksha & SCERT - Government of Andhra Pradesh, Amaravati.**

AP SCERT

# Vande Mataram



**Vande Mataram!**

**Sujalam, suphalam, malayaja shitalam,**

**Shasyashyamalam, Mataram!**

**Vande Mataram!**

**Shubhrajyotsna pulakitayaminim,**

**Phullakusumita drumadala shobhinim,**

**Suhasinim sumadhura bhashinim,**

**Sukhadam varadam, Mataram!**

**Vande Mataram, Vande Mataram!**

**- Bankimchandra Chatterji**

## వందే మాతరం

వందే మాతరం వందే మాతరం

సుజలాం సుఫలాం మలయజ శీతలాం

సస్యశ్యామలాం మాతరం వందే మాతరం

శుభ్రజ్యోత్స్నాపులకిత యామినీం

ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం

సుహాసినీం సుమధుర భాషిణీం

సుఖదాం వరదాం మాతరం వందే మాతరం.

*- బంకించంద్ర ఛటర్జీ*

Printed in India
at the A.P. Govt., Textbook Press,
Amaravati, Andhra Pradesh.

AP SCERT

# Our National Anthem | జాతీయ గీతం

Jana-gana-mana-adhinayaka jaya he
Bharata-bhagya-vidhata
Panjaba-Sindhu-Gujarata-Maratha
Dravida-Utkala-Banga
Vindhya-Himachala-Yamuna-Ganga
uchchala-jaladhi-taranga
Tava Subha name jage,
tava subha asisa mage,
gahe tava jaya-gatha.
Jana-gana-mangala-dayaka jaya he
Bharata-bhagya-vidhata.
Jaya he, Jaya he, Jaya he,
jaya jaya jaya jaya he.

- Rabindranath Tagore

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్యవిధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగా!
వింధ్య, హిమాచల, యమునా, గంగా!
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాఁగే
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!!

– రవీంద్రనాథ్ ఠాగూర్

AP SCERT

# Pledge | ప్రతిజ్ఞ

*India is my country. All Indians are my brothers and sisters.*
*I love my country and I am proud of its rich and varied heritage.*
*I shall always strive to be worthy of it.*
*I shall give my parents, teachers and all elders respect,*
*and treat everyone with courtesy. I shall be kind to animals.*
*To my country and my people, I pledge my devotion.*
*In their well-being and prosperity alone lies my happiness.*

*- Pydimarri Venkata Subba Rao*

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికై సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

– పైడిమర్రి వెంకట సుబ్బారావు

AP SCERT



# Social Science
## Understanding Economic development
### Textbook in Economics for class X

## CONTENTS


| Chapter | Title | Month | Page |
|---|---|---|---|
| Chapter 1 | DEVELOPMENT<br>అభివృద్ధి | July<br>జులై | 4 |
| Chapter 2 | SECTORS OF THE INDIAN ECONOMY<br>భారతదేశ ఆర్థిక వ్యవస్థ రంగాలు | August<br>ఆగస్టు | 36 |
| Chapter 3 | MONEY AND CREDIT<br>ద్రవ్యం మరియు పరపతి | September<br>సెప్టెంబర్ | 76 |
| Chapter 4 | GLOBALISATION AND THE INDIAN ECONOMY<br>ప్రపంచీకరణ మరియు భారతదేశ ఆర్థిక వ్యవస్థ | October<br>అక్టోబర్ | 108 |
| Chapter 5 | CONSUMER RIGHTS<br>వినియోగదారుని హక్కులు | November<br>నవంబర్ | 148 |


W8H6K6
Teacher Corner

Z8F1W3
Student Corner

AP SCERT

## LEARNING OUTCOMES

**The Students will be able to**

### 1 DEVELOPMENT

1. Analyse various criteria to classify countries based on their development.
2. Discuss the role of Public Facilities in promoting the development of a nation.
3. Recognize the developmental goals that vary from person to person for groups, and countries, depending on their needs and priorities.
4. Analyze the importance of Sustainable Development to conserve resources for future generations.

### 2. SECTORS OF THE INDIAN ECONOMY

1. Classify the economic activities into Primary, Secondary and Tertiary sectors.
2. Compare Organised and Unorganised sectors.
3. Understand the division of public and private sectors based on ownership.
4. Define the terms such as G.D.P, dissguised unemployment, final goods and intermediate goods.
5. Interpret the graphs that depict the share of all the three sectors in the G.D.P. and the employment of the country.

### 3. MONEY AND CREDIT

1. Understand the need to use money as a medium of exchange, modern forms of money, whether credit is a boon or bane, terms of credit, and the need of SHG's for the poor.
2. Understand the evolution of money from the Barter system to modern currency and its role as a medium of exchange.
3. Explain about Formal and Informal Credit systems.
4. Analyze how Self-Help Groups (SHGs) empower individuals, especially women, through collective savings and loans.
5. Reflect on the need for financial literacy to all.

### 4. GLOBALISATION AND THE INDIAN ECONOMY

1. Explain the role of MNCs in interlinking production across countries
2. Identify and analyse various factors that enabled Globalisation.
3. Estimate the Impact of globalisation on India
4. Identify the need of fair Globalisation.
5. Appreciate the liberalisation of Foreign Trade and Investment Policy.

### 5. CONSUMER RIGHTS

1. Identify the different ways in which the consumers are exploited.
2. Analyse the rights of consumer and the steps taken towards consumers protection in India and the need to take the consumer movement forward.
3. Identify that importance of Agmark and ISI.
4. Explain the rise of consumer movement in response to the exploitation of consumer.
5. Recognise the role of the judiciary in ensuring justice to consumers when their intrests are violated.

AP SCERT

# అభ్యసన ఫలితాలు

విద్యార్థులు

**1. అభివృద్ధి**

1. దేశాలను వాటి అభివృద్ధి ఆధారంగా వర్గీకరించడానికి గల వివిధ ప్రమాణాలను విశ్లేషిస్తారు.
2. ఒక దేశాభివృద్ధిలో ప్రజా సదుపాయాల పాత్రను చర్చిస్తారు.
3. వ్యక్తులు, సమూహాలు మరియు దేశాలకు వారి అవసరాలు మరియు ప్రాధాన్యతలను బట్టి అభివృద్ధి లక్ష్యాలు మారతాయని గుర్తిస్తారు.
4. భవిష్యత్ తరాల కొరకు వనరులను సంరక్షించడంలో 'సుస్థిర అభివృద్ధి' యొక్క ప్రాముఖ్యతను విశ్లేషిస్తారు.

**2. భారతదేశ ఆర్థిక వ్యవస్థ రంగాలు**

1. ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ రంగాలుగా వర్గీకరిస్తారు.
2. వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలను పోల్చుతారు.
3. యాజమాన్యం ఆధారంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల విభజనను అర్థం చేసుకుంటారు.
4. GDP, ప్రచ్ఛన్న నిరుద్యోగం, అంతిమ వస్తువులు, మాధ్యమిక వస్తువులు వంటి పదాలను నిర్వచిస్తారు.
5. దేశపు స్థూల జాతీయాదాయంలోను, ఉపాధిలోను మూడు రంగాల వాటాను సూచించే గ్రాఫ్‌లను వ్యాఖ్యానిస్తారు.

**3. ద్రవ్యం మరియు పరపతి**

1. వినిమయ మాధ్యమంగా ద్రవ్యాన్ని ఉపయోగించాల్సిన అవసరం, ద్రవ్యం యొక్క ఆధునిక రూపాలు, అప్పు వరమా లేదా శాపమా?, పరపతి నిబంధనలు, మరియు పేదల కోసం స్వయం సహాయక బృందాల ఆవశ్యకతను అర్థం చేసుకుంటారు.
2. వస్తు మార్పిడి విధానం నుండి ఆధునిక కరెన్సీ వరకు ద్రవ్య పరిణామం, మార్పిడి మాధ్యమంగా దాని పాత్రను అర్థం చేసుకుంటారు.
3. నియత మరియు అనియత ఋణ వ్యవస్థల గురించి వివరిస్తారు.
4. సామూహిక పొదుపు, రుణాల ద్వారా స్వయం సహాయక బృందాలు (SHG) వ్యక్తులకు, ముఖ్యంగా మహిళలకు ఎలా సాధికారత కల్పిస్తాయో విశ్లేషిస్తారు.
5. అందరికీ ఆర్థిక అక్షరాస్యత అవసరంపై ప్రతిస్పందిస్తారు.

**4. ప్రపంచీకరణ మరియు భారతదేశ ఆర్థిక వ్యవస్థ**

1. దేశాల మధ్య ఉత్పత్తిని అనుసంధానం చేయడంలో MNCల పాత్రను వివరిస్తారు.
2. ప్రపంచీకరణకు దోహదపడిన వివిధ అంశాలను గుర్తించి విశ్లేషిస్తారు.
3. భారతదేశంపై ప్రపంచీకరణ ప్రభావాన్ని అంచనా వేస్తారు.
4. న్యాయమైన ప్రపంచీకరణ అవసరాన్ని గుర్తిస్తారు.
5. విదేశీ వాణిజ్యం, పెట్టుబడి విధానాల సరళీకరణను అభినందిస్తారు.

**5. వినియోగదారుని హక్కులు**

1. వినియోగదారులు దోపిడీకి గురవుతున్న మార్గాలను గుర్తిస్తారు.
2. వినియోగదారుల హక్కుల గురించి, వారి పరిరక్షణకు భారతదేశంలో తీసుకున్న చర్యల గురించి మరియు వినియోగదారుల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత గురించి విశ్లేషిస్తారు.
3. ISI మరియు Agmark యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తారు.
4. వినియోగదారుల దోపిడికి ప్రతిస్పందనగా వినియోగదారుల ఉద్యమం పెరగడాన్ని వివరిస్తారు.
5. వినియోగదారుల ప్రయోజనాలకు భంగం కలిగినపుడు, వారికి న్యాయం చేయడంలో న్యాయవ్యవస్థ పాత్రను గుర్తిస్తారు.

AP SCERT

# NOTES FOR THE TEACHER

## CHAPTER I : DEVELOPMENT

Development has many aspects. The purpose of this chapter is to enable students to understand this idea. They have to understand that people have different perspectives on development and there are ways by which we can arrive at common indicators for development. To do this, we have used situations that they can respond to in an intuitive manner; we have also presented analysis that is more complex and macro in nature.

How can countries or states be compared using some selected development indicators is another question that students would read about in this chapter. Economic development can be measured and income is the most common method for measuring development. However, the income method, though useful, has several weaknesses. Hence, we need newer ways of looking at development using indicators of quality of life and environmental sustainability.

It is necessary for you to expect the students to respond actively in the classroom and on a topic such as the above, there would be wide variation in opinion and possibility of debate. Allow students to argue their point of view. At the end of each section there are a few questions and activities. These serve two purposes: first, they recap the ideas discussed in the section and second, they enable better understanding of the themes discussed by bringing the learners closer to their real-life situations.

There are certain terms used in this chapter that would require clarification — Per Capita Income, Literacy Rate, Infant Mortality Rate, Attendance Ratio, Life Expectancy, Gross Enrolment Ratio, and Human Development Index. Though data pertaining to these terms are provided, these would need further explanation. You may also need to clarify the concept of Purchasing Power Parity that is used to calculate per capita income in Table 1.6. It is necessary to keep in mind that these terms are used as an aid to the discussion and not something to be memorised.

**Sources for Information**

The data for this chapter is taken from reports published by the Government of India (*Economic Survey*, Report of the National Family Health Survey and Handbook of Statistics on the Indian Economy), United Nations Development Programme (*Human Development Report*) and World Bank (*World Development Indicators*). Many of these reports are being published every year. It may be interesting to look up these reports if they are available in your school library. If not, you may log on to the websites of these institutions *(www.budgetindia.nic.in, www.undp.org, www.worldbank.org)*. Data is also available from the Reserve Bank's *Handbook of Statistics on Indian Economy* (available at *www.rbi.org)*.

AP SCERT

# ఉపాధ్యాయునికి సూచనలు

## అధ్యాయం 1 : అభివృద్ధి

అభివృద్ధి అనేక అంశాలను కలిగి ఉంటుంది. విద్యార్థులు అభివృద్ధి భావనను అర్థం చేసుకోనేలా చేయడమే ఈ అధ్యాయం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. అభివృద్ధిపై ప్రజలకు విభిన్న దృక్కోణాలు ఉంటాయని, మనం సాధారణ అభివృద్ధి సూచికలను రూపొందించడానికి అనేక మార్గాలున్నాయని వారు అర్థం చేసుకోవాలి. వారు సహజ పద్ధతులలో ప్రతిస్పందించే పరిస్థితులను దీనికోసం మేము ఉపయోగించాము. అలాగే మేము సంక్లిష్టమైన, స్థూల విశ్లేషణను కూడా అందించాము.

ఎంచుకున్న అభివృద్ధి సూచికలను ఉపయోగించి కొన్ని దేశాలు లేదా రాష్ట్రాలను ఎలా పోల్చుతారనే విషయం ఈ అధ్యాయంలో విద్యార్థులు చదివే ఇంకొక ప్రశ్న. ఆర్థికాభివృద్ధిని కొలవవచ్చు. అభివృద్ధిని కొలవడానికి ఆదాయాన్ని వాడటం అనేది చాలా సాధారణ పద్ధతి. ఆదాయపద్ధతి ఉపయోగకరంగా ఉన్నప్పటికీ ఇందులో చాలా లోపాలున్నాయి. అందువల్ల మనకు జీవన నాణ్యతను, పర్యావరణ సుస్థిరతను ఉపయోగించి అభివృద్ధిని కొలిచేటువంటి కొత్త మార్గాలు అవసరం.

తరగతి గదిలోని విద్యార్థులు చురుకుగా ప్రతిస్పందించాలని మీరు ఆశించటం అవసరం. పైన పేర్కొన్న లాంటి అంశంపై భిన్నాభిప్రాయాలకు, చర్చకు అవకాశం ఉంటుంది. విద్యార్థులు వారి కోణంలో వాదించడానికి అనుమతించండి. ప్రతి విభాగం చివరలో కొన్ని ప్రశ్నలు, కృత్యాలు ఉంటాయి. ఇవి రెండు ప్రయోజనాలను ఇస్తాయి. మొదటిది, వారు ఈ విభాగంలో చర్చించిన అంశాలను పునశ్చరణ చేసుకుంటారు. రెండవది, అభ్యాసకులను వారి నిజ జీవిత పరిస్థితులకు దగ్గరగా తీసుకురావడం ద్వారా చర్చించిన అంశాలపై వారు మంచి అవగాహన పొందేలా చేస్తుంది.

ఈ అధ్యాయంలో వివరణ అవసరమయ్యే కొన్ని పదాలు– తలసరి ఆదాయం, అక్షరాస్యత శాతం, శిశు మరణాల రేటు, హాజరు శాతం, ఆయుర్దాయం, స్థూల నమోదు నిష్పత్తి మరియు మానవాభివృద్ధి సూచిక – ఉపయోగించడమైనది. ఈ అంశాలకు సంబంధించిన దత్తాంశాలు ఇచ్చినప్పటికీ కూడా దీనిపై మరింత వివరణ అవసరం. పట్టిక 1.6 లోని తలసరి ఆదాయంను లెక్కగట్టడానికి ఉపయోగించిన కొనుగోలు శక్తి తుల్యత అనే భావనను వివరించాల్సిన అవసరం కూడా మీకు కలగవచ్చు. ఇక్కడ గుర్తించాల్సిన విషయం ఏమిటంటే ఈ పదాలన్నీ చర్చకు సహాయంగా ఉపయోగించామే కానీ గుర్తుంచుకోవడానికి కాదు.

**సమాచార వనరులు :**

ఈ అధ్యాయంలో ఇవ్వబడిన దత్తాంశాలు భారత ప్రభుత్వము ప్రచురించిన నివేదికల (ఆర్థిక సర్వే, జాతీయ కుటుంబ **ఆరోగ్య సర్వే నివేదిక,** భారతదేశ ఆర్థిక వ్యవస్థ పై జాతీయ గణాంకాల హ్యాండ్ బుక్) నుండి మరియు ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం **(మానవాభివృద్ధి నివేదిక)**, ప్రపంచ బ్యాంకు **(ప్రపంచాభివృద్ధి సూచికలు)** నివేదికల నుండి తీసుకోవడమైనది. ఇటువంటి నివేదికలు ప్రతి సంవత్సరం ప్రచురిస్తారు. ఈ నివేదికలు మీ పాఠశాల గ్రంథాలయంలో అందుబాటులో ఉంటే వాటిని వెతకటం మీకు ఆసక్తి కరంగా ఉండవచ్చు. లేకపోతే మీరు ఈ సంస్థల వెబ్ సైట్‌లో**(www.budgetindia.nic.in,www.undp.org, www.worldbank.org) log on** అయి చూడవచ్చు. ఈ **దత్తాంశాన్ని రిజర్వు బ్యాంక్ హ్యాండ్ బుక్ అయిన భారతదేశ ఆర్థిక వ్యవస్థ గణాంకాలు (www.rbi.org)** నుండి కూడా పొందవచ్చు.

AP SCERT



CHAPTER I

# DEVELOPMENT

The idea of development or progress has always been with us. We have aspirations or desires about what we would like to do and how we would like to live. Similarly, we have ideas about what a country should be like. What are the essential things that we require? Can life be better for all? How should people live together? Can there be more equality? Development involves thinking about these questions and about the ways in which we can work towards achieving these goals. This is a complex task and in this chapter we shall make a beginning at understanding development. You will learn more about these issues in greater depth in higher classes. Also, you will find answers to many of these questions not just in economics but also in your course in history and political science. This is because the way we live today is influenced by the past. We can't desire for change without being aware of this. In the same way, it is only through a democratic political process that these hopes and possibilities can be achieved in real life.



*"Without me **they** cannot develop... in this system **I** cannot develop!"*

AP SCERT



## అధ్యాయం 1

# అభివృద్ధి

అభివృద్ధి లేదా ప్రగతి అనే భావన మనతో ఎల్లప్పుడూ ఉంటుంది. మనం ఏమి చేయాలి, ఎలా జీవించాలి అనే వాటికి సంబంధించి మనకు కొన్ని కోరికలు లేదా ఆకాంక్షలు ఉన్నాయి. అదేవిధంగా ఒక దేశం ఎలా ఉండాలనే దాని గురించి కూడా మనకు కొన్ని అభిప్రాయాలు ఉన్నాయి. మనకు కావలసిన అత్యవసర వస్తువులు ఏమిటి? జీవితం అందరికీ బాగా ఉండగలదా? ప్రజలంతా కలిసి ఎలా జీవించాలి? ఎక్కువ సమానత్వం ఉంటుందా? ఇటువంటి ప్రశ్నల గురించి, ఈ లక్ష్యాలను చేరుకొనే మార్గాల గురించి ఆలోచించటం అనేది అభివృద్ధిలో ఇమిడి ఉంటుంది. ఇది చాలా సంక్లిష్టమైన పని. ఈ అధ్యాయంలో అభివృద్ధిని అర్థం చేసుకోవడానికి మనం పూనుకుందాం. ఈ సమస్యలను గురించి లోతైన సమాచారం ఉన్నత తరగతులలో మీరు తెలుసుకుంటారు. ఈ ప్రశ్నలలో చాలావాటికి సమాధానాలను అర్థశాస్త్రం నుండే కాక చరిత్ర, రాజకీయ శాస్త్రాల నుండి కూడా మీరు పొందుతారు. ఎందుకంటే ఈ రోజు మనం జీవిస్తున్న విధానం గతంచేత ప్రభావితమైంది. దీనిని తెలుసుకోకుండా మనం మార్పును ఆశించలేము. అలాగే నిజ జీవితంలో ప్రజాస్వామ్య రాజకీయ ప్రక్రియ ద్వారా మాత్రమే ఈ ఆశలు, అవకాశాలను సాధించవచ్చు.



*"నేను లేకుండా వారు ఎదగలేరు.....*
*ఈ వ్యవస్థలో నేను ఎదగలేను!"*

AP SCERT

## WHAT DEVELOPMENT PROMISES — DIFFERENT PEOPLE, DIFFERENT GOALS




Let us try to imagine what development or progress is likely to mean to different persons listed in Table 1.1. What are their aspirations? You will find that some columns are partially filled. Try to complete the table. You can also add any other category of persons.

### TABLE 1.1 DEVELOPMENTAL GOALS OF DIFFERENT CATEGORIES OF PERSONS

| Category of Person | Developmental Goals / Aspirations |
|---|---|
| Landless rural labourers | More days of work and better wages; local school is able to provide quality education for their children; there is no social discrimination and they too can become leaders in the village. |
| Prosperous farmers from Punjab | Assured a high family income through higher support prices for their crops and through hardworking and cheap labourers; they should be able to settle their children abroad. |
| Farmers who depend only on rain for growing crops | |
| A rural woman from a land owning family | |
| Urban unemployed youth | |
| A boy from a rich urban family | |
| A girl from a rich urban family | She gets as much freedom as her brother and is able to decide what she wants to do in life. She is able to pursue her studies abroad. |
| An *adivasi* from Narmada valley | |
| | |
| | |

Having filled Table 1.1, let us now examine it. Do all of these persons have the same notion of development or progress? Most likely not. Each one of them seeks different things. They seek things that are most important for them, i.e., that which can fulfil their aspirations or desires. In fact, at times, two persons or groups of persons may seek things

AP SCERT

## అభివృద్ధి ఏ హామీని ఇస్తుంది – భిన్నమైన ప్రజలు, భిన్నమైన లక్ష్యాలు

పట్టిక 1.1 లో పేర్కొన్న వివిధ వర్గాల ప్రజలకు అభివృద్ధి లేదా ప్రగతి అంటే ఏమిటో ఊహించడానికి ప్రయత్నం చేద్దాం. వారి ఆకాంక్షలు ఏమిటి? పట్టికలోని కొన్ని నిలువు గడులు అసంపూర్తిగా నింపి ఉండటం మీరు గమనిస్తారు. పట్టికను పూర్తి చేయడానికి ప్రయత్నం చేయండి. ఇతర వర్గాల వ్యక్తులను కూడా మీరు చేర్చవచ్చు.




## పట్టిక 1.1 వివిధ వర్గాల వ్యక్తుల అభివృద్ధి లక్ష్యాలు

| వ్యక్తి వర్గం | అభివృద్ధి లక్ష్యాలు / ఆకాంక్షలు |
|---|---|
| భూమిలేని గ్రామీణ శ్రామికులు | ఎక్కువ రోజుల పని, మెరుగైన కూలి తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించగల స్థానిక పాఠశాల, సామాజిక వివక్షత లేకపోవడం, వాళ్ళు కూడా గ్రామంలో నాయకులు కాగలగడం. |
| పంజాబ్ కు చెందిన ధనిక రైతులు | తమ పంటలకు అధిక మద్దతు ధరల ద్వారా, తక్కువ కూలి బాగా కష్టపడే కూలీల ద్వారా అధిక కుటుంబ ఆదాయానికి హామీ పొందడం: తమ పిల్లలు విదేశాలలో స్థిరపడేలా వారు చేయడం. |
| పంటలు పండించడానికి వర్షం మీదనే ఆధారపడే రైతులు | |
| భూమి ఉన్న కుటుంబానికి చెందిన గ్రామీణ మహిళ | |
| పట్టణంలోని నిరుద్యోగ యువత | |
| పట్టణంలోని ధనిక కుటుంబానికి చెందిన అబ్బాయి | |
| పట్టణంలోని ధనిక కుటుంబానికి చెందిన అమ్మాయి | తన సోదరునికి లభించినంత స్వేచ్ఛ ఆమె పొందడం, తన జీవితంలో ఏమి చెయ్యాలో తను నిర్ణయించుకోగలగడం. ఆమె విదేశాలలో పై చదువులు చదువగలుగుతుంది. |
| నర్మదా లోయ లోని ఆదివాసి | |
| | |

పట్టిక 1.1 ను నింపిన తరువాత మనం దానిని ఇప్పుడు పరిశీలిద్దాం. అభివృద్ధి లేదా ప్రగతి పట్ల అందరికీ ఒకే భావన ఉందా? బహుశా ఉండక పోవచ్చు. వారిలో ప్రతిఒక్కరు భిన్నమైన వాటిని కోరుకుంటున్నారు. వారికి ఎక్కువ ప్రధానమైనవాటిని, అంటే వారి ఆకాంక్షలు మరియు కోరికలను తీర్చగల వాటిని వారు కోరుకుంటున్నారు. వాస్తవానికి కొన్నిసార్లు ఇద్దరు వ్యక్తులు లేదా బృందాలు పరస్పర విరుద్ధమైన వాటిని కోరుకోవచ్చు.

AP SCERT

which are conflicting. A girl expects as much freedom and opportunity as her brother, and that he also shares in the household work. Her brother may not like this. Similarly, to get more electricity, industrialists may want more dams. But this may submerge the land and disrupt the lives of people who are displaced – such as tribals. They might resent this and may prefer small check dams or tanks to irrigate their land.

So, two things are quite clear: one, **different persons can have different developmental goals** and two**, what may be development for one may not be development for the other. It may even be destructive for the other.**




## INCOME AND OTHER GOALS

If you go over Table 1.1 again, you will notice one common thing: what people desire are regular work, better wages, and decent price for their crops or other products that they produce. In other words, they want more income.

Besides seeking more income, one-way or the other, people also seek things like equal treatment, freedom, security, and respect of others. They resent discrimination. All these are important goals. In fact, in some cases, these may be more important than more income or more consumption because material goods are not all that you need to live.

Money, or material things that one can buy with it, is one factor on which our life depends. But the quality of our life also depends on non-material things mentioned above. If it is not obvious to you, then just think of the role of your friends in your life. You may desire their friendship. Similarly, there are many things that are not easily measured but they mean a lot to our lives. These are often ignored.

*A demonstration meeting against raising the height of Sardar Sarovar Dam on Narmada River*



ఒక అమ్మాయి తన సోదరుడికి దొరికేటంత స్వేచ్ఛ, అవకాశం తనకూ కావాలని, ఇంటిపనిలో అతనూ పాలుపంచుకోవాలని ఆశించవచ్చు. కానీ అమె సోదరునికి ఇది నచ్చకపోవచ్చు. అదేవిధంగా మరింత విద్యుత్తు కోసం పారిశ్రామిక వేత్తలు మరిన్ని ఆనకట్టలు కోరుకోవచ్చు. కానీ ఇది భూములను ముంచేయవచ్చు. నిర్వాసితులైన గిరిజనుల వంటి ప్రజల జీవితాలను అల్లకల్లోలం చేయవచ్చు. వాళ్ళు దానిని నిరసించి తమ భూములకు సాగునీటిని అందించేటందుకు చిన్న చెక్ డ్యాములు లేదా చెరువులను కోరుకొనవచ్చు.

రెండు విషయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి: మొదటిది, **వేరువేరు వ్యక్తులకు భిన్నమైన అభివృద్ధి లక్ష్యాలు ఉండవచ్చు.** రెండవది, **ఒకరికి అభివృద్ధి అయినది మరొకరికి అభివృద్ధి కాకపోవచ్చు. అది వారికి విధ్వంసం కూడా కావచ్చు.**




## ఆదాయం, ఇతర లక్ష్యాలు

మరొకసారి మీరు పట్టిక 1.1 ని పరిశీలిస్తే ఒక సాధారణ విషయం మీరు గమనిస్తారు: ప్రతి రోజూ పని, మెరుగైన వేతనాలు మరియు తమ పంటలకు లేదా వారు ఉత్పత్తి చేసే ఇతర ఉత్పత్తులకు మంచి ధర వంటివి ప్రజలు కోరుకుంటున్నారు. మరొకవిధంగా చెప్పాలంటే వారు ఎక్కువ ఆదాయం కోరుకుంటున్నారు.

ఎక్కువ ఆదాయాన్ని కోరుకోవడంతో పాటు సమానంగా చూడబడటం, స్వేచ్ఛ, భద్రత మరియు ఇతరుల నుంచి గౌరవం లాంటి వాటిని కూడా ప్రజలు ఏదో విధంగా కోరుకుంటున్నారు. వాళ్ళు వివక్షతను వ్యతిరేకిస్తున్నారు. ఇవన్నీ ముఖ్యమైన లక్ష్యాలే. వాస్తవానికి ఒక్కొక్కసారి ఎక్కువ ఆదాయం లేదా ఎక్కువ వినియోగం కంటే ఇవి మరింత ముఖ్యమవుతాయి, ఎందుకంటే మీరు జీవించడానికి భౌతిక వస్తువులు మాత్రమే సరిపోవు.

ద్రవ్యం లేదా ఎవరైనా దానితో కొనగలిగిన భౌతిక వస్తువులు అనేవి మన జీవితం అధారపడే ఒక అంశం మాత్రమే. పైన పేర్కొన్న భౌతికం కాని అంశాల పైన కూడా మన జీవన నాణ్యత ఆధారపడి ఉంటుంది. ఒకవేళ మీకు స్పష్టత లేకపోతే మీ జీవితంలో మీ మిత్రుల పాత్ర గురించి ఆలోచించండి. మీరు వాళ్ళ స్నేహాన్ని కోరుకోవచ్చు. అదేవిధంగా అంత తేలికగా కొలవలేని అనేక అంశాలు మన జీవితాలకు ఎంతో ముఖ్యమైనవి. వీటిని తరచుగా విస్మరిస్తాము.




నర్మదా నదిపై సర్దార్ సరోవర్ డ్యామ్ ఎత్తు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న సమావేశం

SCERT

However, it will be wrong to conclude that what cannot be measured is not important.

Consider another example. If you get a job in a far off place, before accepting it you would try to consider many factors, apart from income, such as facilities for your family, working atmosphere, or opportunity to learn. In another case, a job may give you less pay but may offer regular employment that enhances your sense of security. Another job, however, may offer high pay but no job security and also leave no time for your family. This will reduce your sense of security and freedom.

**Similarly, for development, people look at a mix of goals**. It is true that if women are engaged in paid work, their dignity in the household and society increases. However, it is also the case that if there is respect for women there would be more sharing of housework and a greater acceptance of women working outside. A safe and secure environment may allow more women to take up a variety of jobs or run a business.

Hence, the developmental goals that people have are not only about better income but also about other important things in life.

## LET'S WORK THESE OUT

1. Why do different persons have different notions of development? Which of the following explanations is more important and why?
    (a) Because people are different.
    (b) Because life situations of persons are different.
2. Do the following two statements mean the same? Justify your answer.
    (a) People have different developmental goals.
    (b) People have conflicting developmental goals.
3. Give some examples where factors other than income are important aspects of our lives.
4. Explain some of the important ideas of the above section in your own words.

## NATIONAL DEVELOPMENT

If, as we have seen above, individuals seek different goals, then their notion of national development is also likely to be different. Discuss among yourselves on what India should do for development.

Most likely, you would find that different students in the class have given different answers to the above question. In fact, you might yourself think of many different answers and not be too sure of any of these. **It is very important to keep in mind that different persons could have different as well as conflicting notions of a country's development.**

However, can all the ideas be considered equally important? Or, if there are conflicts how does one decide? What would be a fair and just path for all? We also have to think whether there is a better way of doing things. Would the idea benefit a large number of people or only a small group? National development means thinking about these questions.

AP SCERT

అయినప్పటికీ, కొలవలేని అంశాలు ముఖ్యం కాదని నిశ్చయించటం సరైంది కాదు.

ఇంకొక ఉదాహరణను పరిశీలించండి. మీరు దూరప్రాంతంలో ఉద్యోగం పొందినట్లయితే, దానిని అంగీకరించే ముందు మీరు ఆదాయంతో పాటు మీ కుటుంబానికి ఉండే సదుపాయాలు, పని పరిస్థితులు, నేర్చుకోవడానికి గల అవకాశాలు వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. మరొక సందర్భంలో, ఉద్యోగం మీకు తక్కువ జీతం ఇవ్వవచ్చు కానీ మీ భద్రతా భావాన్ని పెంచే స్థిరమైన ఉపాధిని ఇవ్వవచ్చు. మరొక ఉద్యోగంలో ఎక్కువ జీతం ఉండవచ్చు కానీ అందులో ఉద్యోగ భద్రత ఉండకపోవచ్చు. కుటుంబంతో గడపడానికి సమయం మిగలక పోవచ్చు. ఇది మీ స్వేచ్ఛను, భద్రతా భావాన్ని హరిస్తుంది.

**అదేవిధంగా అభివృద్ధికి ప్రజలు మిశ్రమ లక్ష్యాలను పరిగణనలోకి తీసుకుంటారు.** మహిళలు వేతనం పొందే పనిచేస్తుంటే కుటుంబంలోనూ, సమాజంలోనూ వాళ్ళ హోదా పెరుగుతుందన్నది నిజం. అయితే, మహిళలపట్ల గౌరవం ఉంటే ఇంటిపనిని మరింతగా పంచుకోవడం, మహిళలు బయట పని చెయ్యటానికి మరింత ఆమోదం తెలియజేయడం కూడా ఉంటుంది. సురక్షితమైన, భద్రత గల వాతావరణం ఎక్కువ మంది మహిళలు అనేక రకాల ఉద్యోగాలు చేపట్టడానికి లేదా వ్యాపారాలు నిర్వహించడానికి అవకాశం కల్పించవచ్చు.

కాబట్టి ప్రజలకు ఉండే అభివృద్ధి లక్ష్యాలు మెరుగైన ఆదాయం గురించే కాకుండా జీవితంలో ముఖ్యమైన ఇతర అంశాల గురించి కూడా ఉంటాయి.

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. వివిధ వ్యక్తులకు అభివృద్ధి పట్ల విభిన్న భావనలు ఎందుకు ఉంటాయి? కింద ఇచ్చిన వివరణల్లో ఏది ముఖ్యమైనది, ఎందుకు?
   (a) వ్యక్తులు వేరు కాబట్టి.
   (b) వ్యక్తుల జీవన పరిస్థితులు వేరు కాబట్టి.
2. క్రింది రెండు వాక్యాల అర్థం ఒకటేనా? మీ సమాధానాన్ని ఎలా సమర్థించుకుంటారు?
   (a) ప్రజల అభివృద్ధి లక్ష్యాలు వేరువేరుగా ఉంటాయి.
   (b) ప్రజల అభివృద్ధి లక్ష్యాలు పరస్పర విరుద్ధంగా ఉంటాయి.
3. మన జీవితంలో ఆదాయంకంటే ముఖ్యమైన ఇతర అంశాలకు కొన్ని ఉదాహరణలు ఇవ్వండి.
4. పై భాగంలోని కొన్ని ముఖ్యమైన అంశాలను మీ సొంత మాటలలో వివరించండి.

## జాతీయాభివృద్ధి

మనం పైన చూసినట్లుగా వ్యక్తులు వేరువేరు లక్ష్యాలను కోరుకుంటే, వారి జాతీయాభివృద్ధి భావన కూడా భిన్నంగా ఉండే అవకాశం ఉంటుంది. అభివృద్ధి కోసం భారతదేశం ఏమి చేయాలో మీలో మీరు చర్చించండి.

పైన పేర్కొన్న ప్రశ్నకు చాలా వరకు తరగతిలోని వేరువేరు విద్యార్థులు భిన్నమైన సమాధానాలు ఇచ్చినట్లుగా మీరు కనుగొనవచ్చు. నిజానికి మీరే అనేక భిన్నమైన సమాధానాలను ఆలోచించి ఉండవచ్చు. కానీ వీటిలో దేని గురించి కచ్చితంగా చెప్పలేరు. **ఒక దేశాభివృద్ధికి సంబంధించి వేరువేరు వ్యక్తులు భిన్నమైన మరియు విరుద్ధమైన భావాలను కలిగి ఉండవచ్చని గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం.**

అయితే ఈ ఆలోచనలన్నీ సమాన ప్రాధాన్యత గలవిగా పరిగణించవచ్చా? లేదా విభేదాలు ఉంటే ఎలా నిర్ణయిస్తారు? అందరికీ న్యాయ సమ్మతమైన, నిష్పక్షమైన మార్గమేది? పనులు చేయడానికి ఇంతకంటే మంచి మార్గమేదైనా ఉందా అని కూడా మనం ఆలోచించాలి. ఈ ఆలోచన ఎక్కువ మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందా లేదా ఒక చిన్న సమూహానికి మాత్రమేనా? జాతీయాభివృద్ధి అంటే ఈ ప్రశ్నలను గురించి ఆలోచించడం.



AP SCERT

## LET'S WORK THESE OUT



**Discuss the following situations:**

1. Look at the picture on the right. What should be the developmental goals for such an area?
2. Read this newspaper report and answer the questions that follow:

> A vessel dumped 500 tonnes of liquid toxic wastes into open-air dumps in a city and in the surrounding sea. This happened in a city called Abidjan in Ivory Coast, a country in Africa. The fumes from the highly toxic waste caused nausea, skin rashes, fainting, diarrhoea etc. After a month seven persons were dead, twenty in hospital and twenty six thousand treated for symptoms of poisoning.
>
> A multinational company dealing in petroleum and metals had contracted a local company of the Ivory Coast to dispose the toxic waste from its ship.

   (i) Who are the people who benefited and who did not?

   (ii) What should be the developmental goal for this country?

3. What can be some of the developmental goals for your village, town or locality?

## ACTIVITY 1



If even the idea of what constitutes development can be varied and conflicting, then certainly there can be differences about ways of developing. If you know of any such controversy, try to find out arguments advanced by different people. You may do so by talking to different persons or you may find it from newspapers and television.

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

క్రింది పరిస్థితులను చర్చించండి:

1. కుడి వైపున ఉన్న చిత్రాన్ని చూడండి. అలాంటి ప్రాంతాలకు అభివృద్ధి లక్ష్యాలు ఎలా ఉండాలి?



2. ఈ వార్తాపత్రిక నివేదికను చదివి దాని క్రింద ఉన్న ప్రశ్నలకు సమాధానమివ్వండి.

> ఒక ఓడ 500 టన్నుల విషపూరిత వ్యర్థ ద్రవ పదార్థాలను ఒక నగరంలోని బహిరంగ చెత్త నిల్వలలోకి, దానిని ఆనుకుని ఉన్న సముద్రంలోకి పారబోసింది. ఇది ఆఫ్రికాలోని ఐవరీకోస్ట్ దేశంలో అబిద్ జాన్ అనే పట్టణంలో జరిగింది. అత్యంత విష పూరితమైన ఈ వ్యర్థ పదార్థాల నుండి వెలువడిన వాయువుల వల్ల తల త్రిప్పడం, చర్మంపై దద్దుర్లు, స్పృహతప్పి పడిపోవడం, విరోచనాలు వంటి సమస్యలు ఏర్పడ్డాయి. ఒక నెల రోజుల తరువాత ఏడుగురు చనిపోయారు. ఇరవై మంది ఆసుపత్రిలో ఉన్నారు. ఇరవై ఆరు వేల మంది విష ప్రభావ లక్షణాలకు చికిత్స పొందారు.
>
> పెట్రోలియం, లోహాల వ్యాపారం చేసే ఒక బహుళజాతి సంస్థ తన ఓడలోని విషపదార్థాలను పారవేసేందుకు ఐవరీకోస్ట్ లోని ఒక స్థానిక సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది.

   (i) దీనివల్ల ప్రయోజనం పొందిన వాళ్ళు ఎవరు? పొందని వాళ్ళు ఎవరు?

   (ii) ఈ దేశానికి అభివృద్ధి లక్ష్యాలు ఎలా ఉండాలి?

3. మీ గ్రామానికి, పట్టణానికి లేదా ప్రాంతానికి అవసరమైన కొన్ని అభివృద్ధి లక్ష్యాలను పేర్కొనండి.

## కృత్యం 1



అభివృద్ధి అనే భావనే భిన్నమైనదిగా, వైరుధ్యాలతో కూడి ఉన్నప్పుడు అభివృద్ధి చేసే విధానాలలో కచ్చితంగా వ్యత్యాసాలు ఉండవచ్చు. మీకు అలాంటి వివాదాల గురించి తెలిస్తే, వేరువేరు వ్యక్తులు వ్యక్తపరిచిన వాదనలను తెలుసుకోనడానికి ప్రయత్నం చేయండి. వేరువేరు వ్యక్తులతో మాట్లాడడం కూడా మీరు చేయవచ్చు లేదా వార్తాపత్రికలు, టెలివిజన్ ద్వారా మీరు తెలుసుకొనవచ్చు.

AP SCERT

## HOW TO COMPARE DIFFERENT COUNTRIES OR STATES?

You might ask if development can mean different things, how come some countries are generally called developed and others under-developed? Before we come to this, let us consider another question.

When we compare different things, they could have similarities as well as differences. Which aspects do we use to compare them? Let us look at students in the class itself. How do we compare different students? They differ in their height, health, talents and interests. The healthiest student may not be the most studious one. The most intelligent student may not be the friendliest one. So, how do we compare students? The criterion we may use depends on the purpose of comparison. We use different criterion to choose a sports team, a debate team, a music team or a team to organise a picnic. Still, if for some purpose, we have to choose the criterion for the all-round progress of children in the class, how shall we do it?

**Usually we take one or more important characteristics of persons and compare them based on these characteristics.** Of course, there can be differences about what are important characteristics that should form the basis of comparison: friendliness and spirit of cooperation, creativity or marks secured?

This is true of development too. **For comparing countries, their income is considered to be one of the most important attributes.** Countries with higher income are more developed than others with less income. This is based on the understanding that more income means more of all things that human beings need. Whatever people like, and should have, they will be able to get with greater income. So, greater income itself is considered to be one important goal.

Now, what is the income of a country? Intuitively, the income of the country is the income of all the residents of the country. This gives us the total income of the country.

However, for comparison between countries, total income is not such an useful measure. Since, countries have different populations, comparing total income will not tell us what an average person is likely to earn. Are people in one country better off than others in a different country? Hence, we compare the **average income** which is the total income of the country divided by its total population. The average income is also called **per capita income.**

In World Development Reports, brought out by the World Bank, this criterion is used in classifying countries. Countries with per capita income of US$ 49,300 per annum and above in 2019, are called high income or rich countries and those with per capita income of US$ 2500 or less are called low-income countries. India comes in the category of low middle income countries because its per capita income in 2019 was just US$ 6700 per annum. The rich countries, excluding countries of Middle East and certain other small countries, are generally called developed countries.

AP SCERT

## వివిద దేశాలను లేదా రాష్ట్రాలను పోల్చడం ఎలా?

అభివృద్ధి అంటేనే భిన్నమైన అంశాలు అయినప్పుడు కొన్ని దేశాలను సాధారణంగా అభివృద్ధి చెందినవిగా, మరి కొన్ని దేశాలను అభివృద్ధి చెందనవిగా ఎలా పిలుస్తారు అని మీరు అడగవచ్చు? మనం దీనిని గురించి తెలుసుకొనే ముందు మరొక ప్రశ్నను పరిశీలిద్దాం.

మనం వేరువేరు వస్తువులను పోల్చేటప్పుడు అవి పోలికలు కలిగి ఉండవచ్చు అదే విధంగా తేడాలు కలిగి ఉండవచ్చు. వాటిని పోల్చడానికి మనం ఏ అంశాన్ని తీసుకుంటాం? మనం ఇప్పుడు తరగతిలోని విద్యార్థులనే గమనిద్దాం. వేరు వేరు విద్యార్థులను ఎలా పోలుస్తాం? వారి ఎత్తు, ఆరోగ్యం, నైపుణ్యాలు, ఆసక్తులలో తేడాలుంటాయి. బాగా ఆరోగ్యంగా ఉన్న విద్యార్థి బాగా చదివే విద్యార్థి కాకపోవచ్చు. బాగా తెలివైన విద్యార్థి స్నేహపూర్వకంగా ఉండకపోవచ్చు. మరి విద్యార్థులను ఎలా పోలుస్తాం? ఎందుకు పోలుస్తున్నాం అనేదాన్ని బట్టి ఎంచుకునే ప్రామాణికం ఆధారపడి ఉంటుంది. ఆటల జట్టుకు, వక్తృత్వ పోటీకి, సంగీత బృందానికి, లేదా విహారయాత్ర నిర్వహణకు బృందాన్ని ఎంపిక చెయ్యటానికి వేరు వేరు ప్రామాణికాలను తీసుకుంటాం. ఇంకా ఏదో ఒక ఉద్దేశం కోసం మనం తరగతి గదిలోని పిల్లల సమగ్ర అభివృద్ధి కొరకు ఒక ప్రమాణాన్ని ఎంచుకోవాలి. అప్పుడు దీనిని ఎలా చేస్తాం?

**మనం సాధారణంగా వ్యక్తుల యొక్క ఒకటి లేదా రెండు ప్రధాన లక్షణాలను తీసుకుని, వీటి ఆధారంగా వారిని పోల్చుతాము.** పోల్చటానికి తీసుకోవలసిన ముఖ్యమైన లక్షణాలు ఏమిటన్నదానిపై బహుశా అభిప్రాయ భేదాలు ఉండవచ్చు: స్నేహశీలత, సహకార స్ఫూర్తి, సృజనాత్మకత లేదా పొందిన మార్కులు?

అభివృద్ధికి కూడా ఇదే విషయం వర్తిస్తుంది. **దేశాలను పోల్చటానికి వాటి ఆదాయాన్ని ముఖ్యమైన ప్రామాణికాల్లో ఒకటిగా పరిగణిస్తారు.** తక్కువ ఆదాయం ఉన్న దేశాలకంటే ఎక్కువ ఆదాయం ఉన్న దేశాలు ఎక్కువ అభివృద్ధి చెందినవిగా చెబుతారు. ఎక్కువ ఆదాయం ఉంటే, మనుషులకి అవసరమైన అన్ని వస్తువులు ఎక్కువగా ఉంటాయన్న అభిప్రాయంతో ఇలా భావిస్తారు. ప్రజలకు నచ్చినదేదైనా, పొందాలనుకొనేదేదైనా, అధిక ఆదాయంతోనే వాటిని పొందగలరు. కాబట్టి అధిక ఆదాయం అనేది ఒక ముఖ్యమైన ప్రామాణికంగా పరిగణిస్తారు.

ఇప్పుడు, దేశ ఆదాయం అంటే ఏమిటి? దేశవాసులందరి ఆదాయం కలిపితే దేశ ఆదాయమని వెంటనే చెబుతాం. ఇది మనకు దేశం మొత్తం ఆదాయాన్ని సూచిస్తుంది.

అయితే, దేశాలను పోల్చటానికి మొత్తం ఆదాయం అంత ఉపయోగకరమైన ప్రామాణికం కాదు. వివిధ దేశాల జనాభాలో తేడా ఉంటుంది కాబట్టి మొత్తం ఆదాయాన్ని పోలిస్తే ఒక సగటు వ్యక్తి పొందగలిగే ఆదాయం ఎంత ఉంటుందో మనకు చూపదు. ఒక దేశంలోని ప్రజలు మరొక దేశంలోని ప్రజలకంటే మెరుగ్గా ఉన్నారా? అందుకే ఈ విషయం తెలుసుకోవడానికి మనం **సగటు ఆదాయాన్ని** పోలుస్తాం. దేశం మొత్తం ఆదాయాన్ని దేశ జనాభాతో భాగిస్తే ఇది వస్తుంది. సగటు ఆదాయాన్ని **తలసరి ఆదాయం** అని కూడా అంటారు.

ప్రపంచ బ్యాంకు విడుదల చేసే ప్రపంచ అభివృద్ధి నివేదికలలో దేశాలను వర్గీకరించడానికి ఈ ప్రమాణాన్ని ఉపయోగించారు. 2019 సంవత్సరానికి 49,300 అమెరికన్ డాలర్లు లేదా అంతకంటే ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలను అధిక ఆదాయ దేశాలు లేక ధనిక దేశాలు అని, 2500 అమెరికన్ డాలర్లు లేదా అంతకన్నా తక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలను అల్ప ఆదాయ దేశాలు అని అంటారు. 2019 లో తలసరి ఆదాయం సంవత్సరానికి కేవలం 6700 అమెరికన్ డాలర్లు మాత్రమే ఉన్నందువల్ల భారతదేశం అల్ప మధ్య ఆదాయ దేశాల జాబితాలో చేరింది. మధ్యప్రాచ్య దేశాలు, మరికొన్ని చిన్న దేశాలను మినహాయించి మిగిలిన ధనిక దేశాలను సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాలని అంటారు.

AP SCERT

## Average Income

**While 'averages' are useful for comparison, they also hide disparities**

*For example, let us consider two countries, A and B. For the sake of simplicity, we have assumed that they have only five citizens each.* ***Based on data given in Table 1.2, calculate the average income for both the countries.***

### TABLE 1.2 COMPARISON OF TWO COUNTRIES

| Country | Monthly incomes of citizens (in Rupees) | | | | | |
|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | Average |
| Country A | 9500 | 10500 | 9800 | 10000 | 10200 | |
| Country B | 500 | 500 | 500 | 500 | 48000 | |

*Will you be equally happy to live in both these countries? Are both equally developed? Perhaps some of us may like to live in country B if we are assured of being its fifth citizen but if it is a lottery that decides our citizenship number then perhaps most of us will prefer to live in country A. Even though both the countries have identical average income, country A is preferred because it has more equitable distribution. In this country people are neither very rich nor extremely poor. On the other hand most citizens in country B are poor and one person is extremely rich. Hence, while average income is useful for comparison it does not tell us how this income is distributed among people.*

COUNTRY WITH NO RICH AND NO POOR




COUNTRY WITH RICH AND POOR




### LET'S WORK THESE OUT

1. Give three examples where an average is used for comparing situations.
2. Why do you think average income is an important criterion for development? Explain.
3. Besides size of per capita income, what other property of income is important in comparing two or more societies?
4. Suppose records show that the average income in a country has been increasing over a period of time. From this, can we conclude that all sections of the economy have become better? Illustrate your answer with an example.
5. From the text, find out the per capita income level of about 10-15 low-income countries as per World Development Reports.
6. Write a paragraph on your notion of what should India do, or achieve, to become a developed country.

APSCERT

## సగటు ఆదాయం

**పోల్చడానికి 'సగటులు' అనేవి ఉపయోగకరంగా ఉన్నా అవి ప్రజల మధ్య అంతరాలను కూడా కప్పిపుచ్చుతాయి.**

*ఉదాహరణకు A, B అనే రెండు దేశాలను తీసుకుందాం. సులభంగా ఉండటానికి రెండు దేశాలలోనూ అయిదుగురు ప్రజలు మాత్రమే ఉన్నారనుకుందాం.* ***పట్టిక 1.2లో ఇచ్చిన వివరాల ఆధారంగా రెండు దేశాలకు సగటు ఆదాయాన్ని లెక్కగట్టండి.***

### పట్టిక 1.2 రెండు దేశాలను పోల్చడం

| దేశం | పౌరుల నెలసరి ఆదాయం (రూపాయలలో) | | | | | |
|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | సగటు |
| దేశం 'A' | 9500 | 10500 | 9800 | 10000 | 10200 | |
| దేశం 'B' | 500 | 500 | 500 | 500 | 48000 | |

*ఈ రెండు దేశాల్లో జీవించడంలోనూ నీకు ఒకే రకమైన సంతోషం ఉంటుందా? ఆ రెండూ ఒకేవిధంగా అభివృద్ధి చెంది ఉన్నాయా? మనం అయిదవ పౌరునిగా ఉండేటట్లయితే మనలో కొంతమంది 'B' దేశంలో ఉండటానికి ఇష్టపడవచ్చు. కానీ మనం ఏ పౌరునిగా ఉంటామన్నది లాటరీ మీద ఆధారపడి ఉంటే మనలో చాలా మంది 'A' దేశంలో ఉండటానికి ఇష్టపడతారు. రెండు దేశాల సగటు ఆదాయం ఒకటే అయినా 'A' దేశంలో సమాన పంపిణీ అనేది ఎక్కువగా ఉంది. ఈ దేశంలోని ప్రజలు మరీ ధనవంతులు కాదు అలాగని మరీ పేదవారు కాదు. అదే 'B' దేశంలో ఎక్కువ మంది పౌరులు పేదలు కాగా, ఒక వ్యక్తి అత్యంత ధనవంతుడుగా ఉన్నాడు. కాబట్టి సగటు ఆదాయం అనేది పోల్చడానికి ఉపయోగపడినా, ప్రజల మధ్య ఈ ఆదాయం ఎలా పంపిణీ అయిందో అది తెలుపదు.*

**ధనికులుగానీ, పేదలుగానీ లేని దేశం**




**ధనికులు, పేదలు ఉన్న దేశం**




## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. పరిస్థితులను పోల్చడానికి సగటును ఉపయోగించే మూడు ఉదాహరణలు ఇవ్వండి.
2. అభివృద్ధికి సగటు ఆదాయం ముఖ్యమైన ప్రామాణికమని మీరు ఎందుకు అనుకుంటున్నారు? వివరించండి.
3. తలసరి ఆదాయ పరిమాణంతో పాటు, రెండు లేదా అంతకంటే ఎక్కువ సమాజాలను పోల్చడంలో ఏ ఇతర ఆదాయ లక్షణం ముఖ్యమైనది?
4. కొంత కాలంగా ఒక దేశ సగటు ఆదాయం పెరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయని అనుకుందాం. ఆర్థికవ్యవస్థలోని అన్ని వర్గాల ప్రజల జీవితం మెరుగయ్యిందని దీని ఆధారంగా చెప్పగలమా? మీ జవాబును ఒక ఉదాహరణతో వివరించండి.
5. పాఠ్యాంశం చూసి, ప్రపంచ అభివృద్ధి నివేదికల ప్రకారం 10-15 అల్ప ఆదాయ దేశాల తలసరి ఆదాయస్థాయిని కనుగొనండి.
6. మీకుగల ఆలోచన ప్రకారం అభివృద్ధి చెందిన దేశంగా మారటానికి భారతదేశం ఏం చెయ్యాలో, లేదా ఏం సాధించాలో ఒక పేరా రాయండి.

AP SCERT

## INCOME AND OTHER CRITERIA

When we looked at individual aspirations and goals, we found that people not only think of better income but also have goals such as security, respect for others, equal treatment, freedom, etc. in mind. Similarly, when we think of a nation or a region, we may, besides average income, think of other equally important attributes.

### TABLE 1.3 PER CAPITA INCOME OF SELECT STATES

| State | Per Capita Income for 2018–19 (in Rs) |
|---|---|
| Haryana | 2,36,147 |
| Kerala | 2,04,105 |
| Bihar | 40,982 |

*Source : Economic Survey 2020–21, P.A 29.*

What could these attributes be? Let us examine this through an example. Table 1.3 gives the per capita income of Haryana, Kerala and Bihar. Actually, these figures are of Per Capita Net State Domestic Product at Current Prices for 2018–19. Let us ignore what this complicated term exactly means. Roughly, we can take it to be the per capita income of the state. We find that of the three, Haryana has the highest per capita income and Bihar is at the bottom. This means that, on an average, a person in Haryana earned Rs 2,36,147 in one year whereas, on an average, a person in Bihar earned only around Rs 40,982. So, if per capita income were to be used as the measure of development, Haryana will be considered the most developed and Bihar the least developed state of the three. Now, let us look at certain other data pertaining to these states given in Table 1.4.

### TABLE 1.4 SOME COMPARATIVE DATA ON HARYANA, KERALA AND BIHAR

| State | Infant Mortality Rate per 1,000 live births (2018) | Literacy Rate % 2017–18 | Net Attendance Ratio (per 100 persons) secondary stage (age 14 and 15 years) 2017–18 |
|---|---|---|---|
| Haryana | 30 | 82 | 61 |
| Kerala | 7 | 94 | 83 |
| Bihar | 32 | 62 | 43 |

*Sources : Economic Survey 2020–21, P.A 157, National Sample Survey Organisation (Report No. 585), National statistical office, Government of India.*

***Explanation of some of the terms used in this table:***

***Infant Mortality Rate** (or **IMR**) indicates the number of children that die before the age of one year as a proportion of 1000 live children born in that particular year.*

***Literacy Rate** measures the proportion of literate population in the 7-and-above age group.*

***Net Attendance Ratio** is the total number of children of age group 14 and 15 years attending school as a percentage of total number of children in the same age group.*

APSCERT

వ్యక్తుల ఆకాంక్షలను, లక్ష్యాలను చూసినప్పుడు మెరుగైన ఆదాయం గురించే కాకుండా భద్రత, ఇతరుల పట్ల గౌరవం, సమానంగా చూడబడటం మరియు స్వేచ్ఛ వంటి లక్ష్యాలు కూడా మనసులో ఉంచుకుంటారని మనకు తెలుస్తుంది. అదేవిధంగా ఒక దేశం లేదా ఒక ప్రాంతం గురించి మనం ఆలోచించేటప్పుడు సగటు ఆదాయంతో పాటు ఇతర సమాన ప్రాధాన్యత గల అంశాల గురించి మనం ఆలోచించవచ్చు.

**పట్టిక 1.3 కొన్ని ఎంపిక చేసిన రాష్ట్రాల తలసరి ఆదాయం**

| రాష్ట్రం | 2018-19 సం. లో తలసరి ఆదాయం (రూ.లో) |
|---|---|
| హర్యానా | 2,36,147 |
| కేరళ | 2,04,105 |
| బీహార్ | 40,982 |

*Source : Economic Survey 2020–21, P.A 29.*

ఈ ప్రామాణికాలు ఏవైౖ ఉండవచ్చు? ఒక ఉదాహరణ ద్వారా దీనిని మనం ఇప్పుడు పరిశీలిద్దాం. హర్యానా, కేరళ, బీహార్‌ల తలసరి ఆదాయాలను పట్టిక1.3 తెలియజేస్తుంది. వాస్తవంగా ఈ సంఖ్యలు 2018-19 సంవత్సరంనాటి ధరలలో తలసరి నికర రాష్ట్ర దేశీయోత్పత్తిని సూచిస్తాయి. ఈ సంక్లిష్ట పదం కచ్చితంగా దేనిని సూచిస్తుందో మనం కాసేపు పక్కన పెడదాం. రమారమిగా రాష్ట్ర తలసరి ఆదాయంగా మనం భావిద్దాం. ఈ మూడింటిలో హర్యానా అత్యధిక తలసరి ఆదాయం కలిగి ఉండగా బీహార్ అట్టడుగున ఉంది.

దీని అర్థం సగటున హర్యానాలో ఒక వ్యక్తి ఒక సంవత్సరంలో Rs.2,36,147 ఆదాయం పొందగా, బీహార్ లో ఒక వ్యక్తి సుమారు Rs.40,982 మాత్రమే పొందాడు. అంటే, తలసరి ఆదాయాన్ని అభివృద్ధికి కొలమానంగా తీసుకుంటే ఈ మూడింటిలో హర్యానా అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగానూ, బీహార్ అతి తక్కువ అభివృద్ధి చెందిన రాష్ట్రంగానూ పరిగణిస్తారు. మనమిప్పుడు ఈ రాష్ట్రాలకు సంబంధించి పట్టిక 1.4లో ఇచ్చిన మరికొన్ని ఇతర వివరాలను చూద్దాం.

**పట్టిక 1.4 హర్యానా, కేరళ మరియు బీహార్ రాష్ట్రాల కొన్ని తులనాత్మక గణాంకాలు**

| రాష్ట్రం | ప్రతి 1000 మంది సజీవ జననాలకు గల శిశు మరణాల రేటు (2018) | అక్షరాస్యత శాతం % 2017-18 | నికర హాజరు నిష్పత్తి : (ప్రతి 100 మందికి) సెకండరీ దశ (14, 15 సంవత్సరాల వయస్సు) 2017-18 |
|---|---|---|---|
| హర్యానా | 30 | 82 | 61 |
| కేరళ | 7 | 94 | 83 |
| బీహార్ | 32 | 62 | 43 |

*Sources :Economic Survey2020-21, P.A157, National Sample Survey Organisation(Report No.585), National statistical office, Government of India.*

***ఈ పట్టికలో పేర్కొన్న అంశాలకు వివరణ:***

***శిశుమరణాల రేటు (IMR)*** *అనేది ఆ నిర్దిష్ట సంవత్సరంలో జన్మించిన 1000 మంది సజీవ పిల్లల నిష్పత్తిలో ఒక సంవత్సరం వయస్సులోపే మరణించే పిల్లల సంఖ్యను సూచిస్తుంది.*

***అక్షరాస్యత శాతం*** *అనేది 7, అంతకంటే ఎక్కువ వయస్సు కలిగిన సమూహంలో గల అక్షరాస్యుల జనాభా నిష్పత్తిని లెక్కిస్తుంది.*

***నికర హాజరు నిష్పత్తి*** *అనేది 14 మరియు 15 సంవత్సరాల వయస్సు గల బడికి హాజరవుతున్న పిల్లల మొత్తం సంఖ్యను అదే వయస్సులో ఉన్న మొత్తం పిల్లల సంఖ్యలో శాతంగా చూపుతుంది.*

AP SCERT

What does this table show? The first column of the table shows that in Kerala, out of 1000 children born, 7 died before completing one year of age but in Haryana the proportion of children dying within one year of birth was 30, which is nearly three times more than that of Kerala. On the other hand, the per capita income of Haryana is more than that of Kerala as shown in Table 1.3. Just think of how dear you are to your parents, think of how every one is so happy when a child is born. Now, try to think of parents whose children die before they even celebrate their first birthday. How painful it must be to these parents? Next, note the year to which this data pertains. It is 2018. So we are not talking of old times; it is 70 years after independence when our metro cities are full of high rise buildings and shopping malls!

The problem does not end with Infant Mortality Rate. The last column of table 1.4 shows that about half of the children aged 14-15 in Bihar are not attending school beyond Class 8. This means that if you went to school in Bihar nearly half of your elementary class friends would be missing. Those who could have been in school are not there! If this had happened to you, you would not be able to read what you are reading now.



*Most babies do not get basic healthcare*

## PUBLIC FACILITIES

How is it that the average person in Haryana has more income than the average person in Kerala but lags behind in these crucial areas? The reason is — **money in your pocket cannot buy all the goods and services that you may need to live well.** So, income by itself is not a completely adequate indicator of material goods and services that citizens are able to use. For example, normally, your money cannot buy you a pollution-free environment or ensure that you get unadulterated medicines, unless you can afford to shift to a community that already has all these things. Money may also not be able to protect you from infectious diseases, unless the whole of your community takes preventive steps.



Actually for many of the important things in life the best way, also the cheapest way, is to provide these goods and services collectively. Just think – will it be cheaper to have collective security for the whole locality or for each house to have its own security staff? What if no one, other than you, in your village or locality is interested in studying? Would you be able to study? Not unless your parents could afford to send you to some private school elsewhere. So you are actually able to study because many other children also want to study and because many people believe that the government should open schools and provide other facilities so that all children have a chance to study. Even now, in many areas, children, particularly girls, are not able to go to high school because the government/society has not provided adequate facilities.

ఈ పట్టిక ఏమి చూపుతుంది? పట్టికలోని మొదటి నిలువుగడి కేరళలో పుట్టిన 1000 మంది పిల్లలలో ఒక సంవత్సరం పూర్తికాకముందే 7 మంది మరణించారని చూపిస్తుంది. కానీ హర్యానాలో పుట్టిన ఒక సంవత్సరం లోపు మరణిస్తున్న పిల్లల నిష్పత్తి 30గా ఉంది. ఇది దాదాపుగా కేరళ కన్నా మూడు రెట్లు ఎక్కువ. మరొకవైపు పట్టిక 1.3లో చూపిన విధంగా హర్యానా తలసరి ఆదాయం కేరళ కన్నా ఎక్కువ. మీరు మీ తల్లిదండ్రులకు ఎంత ఇష్టమైనవారో ఒక్కసారి ఆలోచించండి. బిడ్డ పుట్టినప్పుడు ప్రతిఒక్కరు ఎంత సంతోషంగా ఉంటారో ఆలోచించండి. ఇప్పుడు వారి మొదటి పుట్టిన రోజు కూడా జరుపుకోక ముందే చనిపోయే పిల్లల తల్లిదండ్రుల గురించి ఆలోచించండి. ఇది ఆ తల్లిదండ్రులకు ఎంత బాధ కలిగిస్తుంది? తరువాత, ఈ గణాంకాలు ఏ సంవత్సరానికి సంబంధించినవో గమనించండి. ఇది 2018 సంవత్సరం నాటిది. అంటే మనం మరీ పాత కాలం గురించి మాట్లాడుకోవడం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్ల తరువాత ఎత్తైన భవనాలు మరియు షాపింగ్ మాల్స్‌తో మన మెట్రో నగరాలు నిండి పోయిన కాలం అది!

శిశు మరణాల రేటుతో సమస్య పూర్తి కాదు. పట్టిక 1.4 యొక్క చివరి నిలువుగడి బీహార్‌లో 14 నుండి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో సగం మంది 8వ తరగతి దాటి పాఠశాలకు హాజరు కావడం లేదని చూపిస్తుంది. అంటే మీరు బీహార్ లోని పాఠశాలకు వెళితే సగం మంది ప్రాథమిక తరగతి స్నేహితులను కలవలేరు. పాఠశాలలో ఉండవలసిన వాళ్ళు ఉండడం లేదు. ఒక వేళ మీ విషయంలో అలాగే జరిగి ఉంటే మీరు ఇప్పుడు చదువుతున్నది చదివేవారు కాదేమో.



*ఎక్కువ మంది శిశువులు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ పొందడం లేదు*

## ప్రజా సదుపాయాలు

హర్యానాలోని సగటు వ్యక్తి ఆదాయం కేరళలోని సగటు వ్యక్తి ఆదాయం కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ ఈ కీలక అంశాలలో వాళ్ళు ఎందుకు వెనకబడి ఉన్నారు? కారణమేమిటంటే – **బాగా జీవించడానికి అవసరమైన వస్తుసేవలన్నింటినీ మీ జేబులో ఉన్న డబ్బు కొనలేకపోవచ్చు.** కాబట్టి ఆదాయం అనేది పౌరులు ఉపయోగించగలిగే భౌతిక వస్తువులు, సేవలకు పూర్తిగా సరిపడే సూచిక కాదు. ఉదాహరణకు కాలుష్యం లేని ప్రపంచంలో ఒకరిగా మారగలిగే వరకూ మీ డబ్బు కాలుష్యం లేని వాతావరణాన్ని మీకు కొనివ్వలేదు లేదా కల్తీలేని మందులు మీరు పొందేలా చేయలేదు. మీ ప్రాంతంలోని ప్రజలందరూ నివారణ చర్యలు చేపడితే తప్ప అంటురోగాల నుంచి కూడా డబ్బు మిమ్మల్ని రక్షించలేకపోవచ్చు.



వాస్తవానికి జీవితంలో ఎన్నో ముఖ్యమైన వాటిని అందించడానికి ఉత్తమమైన మార్గం, అలాగే తక్కువ ఖర్చు అయ్యే మార్గం కూడాను ఏమిటంటే–ఇటువంటి వస్తుసేవలను సామూహికంగా అందించడం. ఒక్కసారి ఆలోచించండి–ఒక ప్రాంతమంతటికి భద్రత కల్పించడానికి తక్కువ ఖర్చు అవుతుందా, లేక ప్రతి ఇంటికీ వేరు వేరుగా ఒక భద్రతా సిబ్బంది ఉంటే తక్కువ ఖర్చు అవుతుందా? మీ ఊళ్ళో, లేదా మీ ప్రాంతంలో మీ ఒక్కరికీ తప్పించి ఇంకెవ్వరికీ చదువుపట్ల ఆసక్తి లేదనుకోండి. అప్పుడు మీరు చదువుకోగలుగుతారా? ఎక్కడో గల ప్రైవేటు పాఠశాలకు మీ తల్లిదండ్రులు పంపించగలిగితే తప్ప మీరు చదువుకోలేరు. అంటే ఇంకా చాలామంది పిల్లలు చదువుకోవాలనుకుంటున్నందువల్ల, పిల్లలందరికీ చదువుకోవటానికి అవకాశం ఉండేలా ప్రభుత్వం పాఠశాలలు తెరిచి, ఇతర సౌకర్యాలు కల్పించాలని చాలామంది భావించడం వల్ల మీరు చదువుకో గలుగుతున్నారు. ఇప్పటికీ కూడా చాలా ప్రాంతాలలో ప్రభుత్వం/సమాజం తగినన్ని సౌకర్యాలు కల్పించక పోవడం వలన పిల్లలు, ప్రత్యేకించి ఆడపిల్లలు ఉన్నత పాఠశాలకు వెళ్ళలేకపోతున్నారు.



Kerala has a low Infant Mortality Rate because it has adequate provision of basic health and educational facilities. Similarly, in some states, the Public Distribution System (PDS) functions well. Health and nutritional status of people of such states is certainly likely to be better.

## LET'S WORK THESE OUT

1. Look at data in Tables 1.3 and 1.4. Is Haryana ahead of Kerala in literacy rate etc., as it is in terms of per capita income?
2. Think of other examples where collective provision of goods and services is cheaper than individual provision.
3. Does availability of good health and educational facilities depend only on amount of money spent by the government on these facilities? What other factors could be relevant?
4. In Tamil Nadu, 90 per cent of the people living in rural areas use a ration shop, whereas in West Bengal only 35 per cent of rural people do so. Where would people be better off and why?



## ACTIVITY 2

Study Table 1.5 carefully and fill in the blanks in the following paragraphs. For this, you may need to make calculations based on the table.

### TABLE 1.5 EDUCATIONAL ACHIEVEMENT OF RURAL POPULATION OF UTTAR PRADESH

| Category | Male | Female |
|---|---|---|
| Literacy rate for rural population | 76% | 54% |
| Literacy rate for rural children in age group 10-14 years | 90% | 87% |
| Percentage of rural children aged 10-14 attending school | 85% | 82% |

(a) The literacy rate for all age groups, including young and old, is ______ for rural males and ______ for rural females. However, it is not just that these many adults could not attend school but that there are ______ who are currently not in school.

(b) It is clear from the table that ______ % of rural girls and ______% of rural boys are not attending school. Therefore, illiteracy among children in the age group 10-14 is as high as ______% for rural females and ______% for rural males.

(c) This high level of illiteracy among __________ age group, even after more than 70 years of our independence, is most disturbing. In many other states also we are nowhere near realisation of the constitutional goal of free and compulsory education for all children up to the age of 14, which was expected to be achieved by 1960.

AP SCERT



కేరళలో మౌలిక ఆరోగ్య సదుపాయాలు, విద్యా సౌకర్యాలు తగినంతగా ఉన్నందువల్ల శిశు మరణాల రేటు తక్కువగా ఉంది. అదేవిధంగా, కొన్ని రాష్ట్రాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ బాగా పని చేస్తోంది. ఇటువంటి రాష్ట్రాలలో ప్రజల ఆరోగ్యం, పోషకాహార స్థాయి మెరుగ్గా ఉండే అవకాశాలు ఉన్నాయి.

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. పట్టిక 1.3 మరియు 1.4 లలోని వివరాలు చూడండి. తలసరి ఆదాయంలో కేరళ కంటే హర్యానా ముందున్నట్లుగా అక్షరాస్యతలో కూడా ఉందా?
2. వ్యక్తులుగా సమకూర్చుకోవడం కంటే సామూహికంగా వస్తువులు, సేవలు సమకూర్చుకోవడానికి తక్కువ ఖర్చు అయ్యే మరికొన్ని ఉదాహరణలు పేర్కొనండి.
3. మంచి ఆరోగ్యం, విద్యా సౌకర్యాలు అందుబాటు అనేది ఆ సౌకర్యాల మీద ప్రభుత్వం చేసే ఖర్చుపైనే ఆధారపడి ఉంటుందా? ఏ ఇతర అంశాలు వీటితో సంబంధం కలిగి ఉండవచ్చు?
4. తమిళనాడులోని గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారిలో 90 శాతం ప్రజలు చౌక ధరల దుకాణాలను వినియోగించుకుంటుండగా, పశ్చిమ బెంగాల్ లోని గ్రామీణ ప్రజలలో 35 శాతం మంది మాత్రమే వినియోగించుకుంటున్నారు. ఏ రాష్ట్రాల ప్రజలు మెరుగ్గా ఉండే అవకాశం ఉంది? ఎందుకు?



## కృత్యం 2

పట్టిక 1.5 ని జాగ్రత్తగా చదివి క్రింది పేరాగ్రాఫ్ లో ఇచ్చిన ఖాళీలను పూరించండి. దీనికొరకు పట్టిక ఆధారంగా కొన్ని గణనలను చేయవలసి ఉంటుంది.

**పట్టిక 1.5 ఉత్తర ప్రదేశ్ గ్రామీణ జనాభా విద్యా ప్రగతి**

| విభాగం | పురుషులు | స్త్రీలు |
|---|---|---|
| గ్రామీణ జనాభా అక్షరాస్యతా శాతం | 76% | 54% |
| 10 -14 సంవత్సరాల వయస్సు గల గ్రామీణ పిల్లల అక్షరాస్యత రేటు | 90% | 87% |
| 10-14 సంవత్సరాల వయస్సు గల గ్రామీణపిల్లలు బడికి హాజరవుతున్న శాతం | 85% | 82% |

(i) యువకులు మరియు పెద్దలతో సహా అన్ని వయస్సుల వారిలో అక్షరాస్యత రేటు, గ్రామీణ పురుషులకు ________ గా, గ్రామీణ మహిళలకు________గా ఉంది. పెద్దలు చాలా మంది పాఠశాలకు హాజరు కాలేకపోవడమే గాక, ఇంకా _________ కూడా ప్రస్తుతం పాఠశాలలో లేరు.

(ii) గ్రామీణ బాలికలలో ________ శాతం మంది మరియు గ్రామీణ బాలురలలో ________ శాతం మంది పాఠశాలలకు హాజరు కావడం లేదని పట్టిక నుండి స్పష్టమైంది. అందువల్ల 10-14 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో నిరక్షరాస్యత గ్రామీణ స్త్రీలలో ________ శాతం లాగా మరియు గ్రామీణ పురుషులలో ________ శాతం లాగా ఎక్కువగా ఉంది.

(iii) మనకు స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్ళు దాటినా కూడా ________ సంవత్సరాల మధ్య ఉన్న వారిలోని నిరక్షరాస్యత ఆందోళన కలిగిస్తోంది. 1960 నాటికి సాధించాలని భావించిన 14 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్య అనే రాజ్యాంగ లక్ష్యం ఇతర రాష్ట్రాలలో కూడా సాకారం కాలేదు.

AP SCERT

## ACTIVITY 3

One way to find out if we are properly nourished is to calculate what nutrition scientists call Body Mass Index (BMI). This is easy to calculate. Let each student in the class find out his or her weight and height. Take the weight of each student in kilograms (kg). Then, take the height by drawing up a scale on the wall and measuring accurately with the head straight. Convert the height recorded in centimeters into meters. Divide the weight in kg by the square of the height. The number you get is called BMI. Then, look at the BMI-for-Age tables given on pages 90–91. A student's BMI could be within the normal range or less than that (underweight) or more (obesity). For example, if a girl student is 14 years and 8 month old and the BMI is 15.2, then she is undernourished. Similarly, if the BMI of a boy aged 15 years and 6 months is 28, then he is overweight. Discuss the life situation, food and exercise habits of students, in general, without body shaming anyone.



## HUMAN DEVELOPMENT REPORT

*Once it is realised that even though the level of income is important, yet it is an inadequate measure of the level of development, we begin to think of other criterion. There could be a long list of such criterion but then it would not be so useful. What we need is a small number of the most important things. Health and education indicators, such as the ones we used in comparison of Kerala and Haryana, are among them. Over the past decade or so, health and education indicators have come to be widely used along with income as a measure of development. For instance,* ***Human Development Report*** *published by UNDP compares countries based on the educational levels of the people, their health status and per capita income. It would be interesting to look at certain relevant data regarding India and its neighbours from Human Development Report 2021-22.*

## TABLE 1.6 SOME DATA REGARDING INDIA AND ITS NEIGHBOURS FOR 2019

| Country | Gross National Income (GNI) per capita (2017 PPP $) | Life Expectancy at birth | Mean Years of Schooling of People aged 25 and above | HDI Rank in the world (2021-22) |
|---|---|---|---|---|
| Sri Lanka | 12,578 | 76.4 | 10.8 | 73 |
| **India** | **6,590** | **67.2** | **6.7** | **132** |
| Myanmar | 3,851 | 65.7 | 6.4 | 149 |
| Pakistan | 4,624 | 66.1 | 4.5 | 161 |
| Nepal | 3,877 | 68.4 | 5.1 | 143 |
| Bangladesh | 5,472 | 72.4 | 7.4 | 129 |

*Source : Human Development Report, 2021-22, United Nations Development Programme, New York.*

***NOTES***

1. *HDI stands for Human Development Index. HDI ranks in above table are out of 189 countries in all.*
2. *Life Expectancy at birth denotes, as the name suggests, average expected length of life of a person at the time of birth.*
3. *Per Capita Income is calculated in dollars for all countries so that it can be compared. It is also done in a way so that every dollar would buy the same amount of goods and services in any country.*

## కృత్యం 3

మనం సరైన పోషకాహారం కలిగి ఉన్నామా అనేది తెలుసుకోవడానికి పోషకాహార శాస్త్రవేత్తలు రూపొందించిన శరీర భార సూచిక (BMI)ను లెక్కించడం ఒక పద్ధతి. దీనిని లెక్కించడం సులభం. తరగతిలోని ప్రతి విద్యార్థి యొక్క ఎత్తు మరియు బరువును కనుగొనండి. ప్రతి విద్యార్థి బరువును కిలోగ్రాము (kg)లలోతీసుకోండి. గోడ మీద స్కేలును గీచి, తల నిటారుగా ఉండేలా నిలబెట్టి ఖచ్చితంగా కొలవడం ద్వారా ఎత్తును నమోదు చేయండి. సెంటీమీటర్లలో నమోదు చేసిన ఎత్తును మీటర్లలోనికి మార్చండి. కిలోగ్రాములలో ఉన్న బరువుని ఎత్తు యొక్క వర్గం చేత భాగించండి. మీరు పొందిన సంఖ్యను BMI అంటారు. 90–91 పేజీలలో ఇచ్చిన BMI పట్టికలను చూడండి. విద్యార్థి యొక్క BMI సాధారణ పరిధిలో లేదా అంతకన్నా తక్కువ (తక్కువ బరువు) లేదా ఎక్కువ (ఊబకాయం) ఉండవచ్చు. ఉదాహరణకు 14 సంవత్సరాల 8 నెలల వయస్సు గల ఒక అమ్మాయి యొక్క BMI 15.2 ఉంటే ఆమె పోషకాహార లోపంతో బాధపడుతున్నట్లు భావించాలి. అదేవిధంగా 15 సంవత్సరాల 6 నెలల వయస్సు గల ఒక అబ్బాయి యొక్క BMI 28 అయితే అతడు అధిక బరువుతో ఉన్నట్లు భావించాలి. ఎవరి శరీరాకృతినీ అవమానపరచకుండా విద్యార్థుల సాధారణ జీవన పరిస్థితి, ఆహారము, వ్యాయామ అలవాట్లను గురించి చర్చించండి.



## మానవాభివృద్ధి నివేదిక

ఆదాయ స్థాయి ముఖ్యమైనప్పటికీ అభివృద్ధి స్థాయిని సూచించడానికి ఇది సరిపోదని గుర్తించిన తరువాత మనం ఇతర ప్రామాణికాల గురించి ఆలోచించడం మొదలుపెడతాం. ఇటువంటి ప్రామాణికాల జాబితా చాలా పెద్దగా ఉంటే అప్పుడది అంతగా ఉపయోగపడదు. చాలా ముఖ్యమైన అంశాల చిన్న జాబితా మనకు కావాలి. కేరళ, హర్యానాలను పోల్చడానికి ఉపయోగించిన ఆరోగ్యం, విద్యా సూచికలు వంటివి వాటిలో ఉన్నాయి. గత దశాబ్ద కాలం నుంచి అభివృద్ధికి కొలమానంగా ఆదాయంతో పాటు ఆరోగ్యం, విద్యా సూచికలను కూడా విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఉదాహరణకు ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) ప్రచురించిన **మానవాభివృద్ధి నివేదిక** (HDR) దేశాలను ప్రజల విద్యాస్థాయి, ఆరోగ్య స్థితి, తలసరి ఆదాయాలను బట్టి పోలుస్తుంది. మానవాభివృద్ధి నివేదిక – 2021–22 ప్రకారం భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించి కొన్ని గణాంకాలను పరిశీలించడం ఆసక్తికరంగా ఉంటుంది.

## పట్టిక 1.6 : 2019 లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని గణాంకాలు

| దేశం | తలసరి స్థూల జాతీయ ఆదాయం (GNI) (2017 PPP $) | పుట్టుక వద్ద ఆయుర్దాయం | 25 మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల వ్యక్తులు సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | ప్రపంచంలో HDI ర్యాంక్ (2021–22) |
|---|---|---|---|---|
| శ్రీలంక | 12,578 | 76.4 | 10.8 | 73 |
| **భారతదేశం** | **6,590** | **67.2** | **6.7** | **132** |
| మయన్మార్ | 3,851 | 65.7 | 6.4 | 149 |
| పాకిస్తాన్ | 4,624 | 66.1 | 4.5 | 161 |
| నేపాల్ | 3,877 | 68.4 | 5.1 | 143 |
| బంగ్లాదేశ్ | 5,472 | 72.4 | 7.4 | 129 |

*Source : Human Development Report, 2021-22, United Nations Development Programme, New York.*

***గమనిక***

1. *HDI అనగా మానవాభివృద్ధి సూచిక. పై పట్టికలోని మానవాభివృద్ధి సూచిక మొత్తం 189 దేశాలలో ఆయా దేశాల ర్యాంకులను చూపిస్తుంది.*
2. *పుట్టుక వద్ద ఆయుర్దాయం అనేది దాని పేరులో ఉన్నట్లు ఒక వ్యక్తి పుట్టినప్పుడు ఉన్న మరణాల శైలి తన జీవితాంతం అలాగే కొనసాగితే ఎన్ని సంత్సరాలు తను జీవించే అవకాశం ఉందో తెలియజేస్తుంది.*
3. *పోల్చటానికి వీలుగా అన్ని దేశాల తలసరి ఆదాయాన్ని డాలర్లలో లెక్కిస్తారు. ప్రతి దేశంలోనూ ప్రతి డాలరు అంతే మొత్తంలో సరుకులు, సేవలు కొనగలిగేలా దీనిని లెక్కిస్తారు.*

AP SCERT

Isn't it surprising that a small country in our neighbourhood, Sri Lanka, is much ahead of India in every respect and a big country like ours has such a low rank in the world? Table 1.6 also shows that though Nepal and Bangladesh have low per capita income than that of India, yet they are better than India in life expectancy.

Many improvements have been suggested in calculating HDI and many new components have been added to the Human Development Report but, by pre-fixing Human to Development, it has made it very clear that what is important in development is what is happening to citizens of a country. It is people, their health, their well being, that is most important.

Do you think there are certain other aspects that should be considered in measuring human development?

## SUSTAINABILITY OF DEVELOPMENT

Suppose for the present that a particular country is quite developed. We would certainly like this level of development to go up further or at least be maintained for future generations. This is obviously desirable. However, since the second half of the twentieth century, a number of scientists have been warning that the present type, and levels, of development are not sustainable.

*"We have not inherited the world from our forefathers — we have borrowed it from our children."*

LET'S UNDERSTAND WHY THIS IS SO THROUGH THE FOLLOWING EXAMPLE:

### Example 1: Groundwater in India

*"Recent evidence suggests that the groundwater is under serious threat of overuse in many parts of the country. About 300 districts have reported a water level decline of over 4 metres during the past 20 years. Nearly one-third of the country is overusing their groundwater reserves. In another 25 years, 60 per cent of the country would be doing the same if the present way of using this resource continues. Groundwater overuse is particularly found in the agriculturally prosperous regions of Punjab and Western U.P., hard rock plateau areas of central and south India, some coastal areas and the rapidly growing urban settlements."*



(a) Why groundwater is overused?

(b) Can there be development without overuse?

మన పొరుగున ఉన్న శ్రీలంక వంటి చిన్న దేశం ప్రతి అంశంలోనూ మన కంటే ఎంతో ముందు ఉండటం, మన దేశం వంటి పెద్ద దేశం ప్రపంచ దేశాలలో చాలా అడుగున ఉండటం ఆశ్చర్యంగా లేదూ? నేపాల్ మరియు బంగ్లాదేశ్ దేశాల తలసరి ఆదాయం భారతదేశంతో పోలిస్తే తక్కువగా ఉన్నప్పటికీ అవి ఆయుఃప్రమాణంలో భారతదేశం కంటే మెరుగ్గా ఉన్నాయని పట్టిక 1.6 తెలుపుతుంది.

HDIను లెక్కించడంలో చాలా మెళకువలను సూచించడం జరిగింది. మానవాభివృద్ధి నివేదికకు ఎన్నో కొత్త అంశాలను చేర్చారు. అయితే, అభివృద్ధికి ముందు మానవ అని చేర్చడంతో ఒక దేశంలోని పౌరులకు స్థితిగతులు ఎలా ఉన్నాయి అన్నది అభివృద్ధిలో చాలా ముఖ్యమనే విషయాన్ని ఇది స్పష్టపరుస్తోంది. ఇది ప్రజలు, వారి ఆరోగ్యం, సంక్షేమం చాలా ముఖ్యమని తెలుపుతుంది.

మానవాభివృద్ధిని కొలవడానికి మరికొన్ని ఇతర అంశాలను పరిగణించాలని మీరు భావిస్తున్నారా?

## సుస్థిరతాభివృద్ధి

ప్రస్తుతానికి ఒక దేశం చాలా అభివృద్ధి చెందిందని అనుకుందాం. ఈ అభివృద్ధి స్థాయి మరింత పెరగాలని లేదా భవిష్యత్తు తరాలకోసం ఇలాగే ఉండాలని మనం ఆశిస్తాం. ఇది నిజంగా కోరదగినదే. అయితే అనేకమంది శాస్త్రవేత్తలు 20వ శతాబ్దపు రెండవ అర్ధభాగం నుండి ఈ అభివృద్ధి తీరు, స్థాయిలు నిలకడగా లేవని హెచ్చరిస్తున్నారు.

"మనం ఈ ప్రపంచాన్ని మన పూర్వీకుల నుండి వారసత్వంగా పొందలేదు. మన పిల్లల నుండి మనం అప్పుగా తీసుకున్నాం."

ఇది ఎందుకు అనే విషయాన్ని క్రింది ఉదాహరణ ద్వారా మనమిప్పుడు అర్థం చేసుకుందాం:

### ఉదాహరణ 1 : భారతదేశంలో భూగర్భ జలాలు



"దేశంలోని అనేక ప్రాంతాలలో అధిక వినియోగం వల్ల భూగర్భజలాలు తీవ్రమైన ముప్పును ఎదుర్కొంటున్నాయని ఇటీవలి ఆధారాలు సూచిస్తున్నాయి. గడచిన 20 సంవత్సరాలలో దాదాపు 300 జిల్లాలలో నీటి మట్టం 4 మీటర్ల మేర క్షీణించింది. దేశంలో దాదాపుగా మూడింట ఒక వంతు భాగంలో భూగర్భజల నిల్వలను మితిమీరి వినియోగిస్తున్నారు. ఇదేవిధంగా ఈ వనరులను ఉపయోగించే విధానం కొనసాగితే రాబోయే 25 సంవత్సరాలలో దేశంలో 60 శాతం భాగంలో ఇలాగే జరుగుతుంది. వ్యవసాయపరంగా సంపన్న ప్రాంతాలైన పంజాబ్ మరియు పశ్చిమ ఉత్తర ప్రదేశ్, కఠినమైన శిలలతో కూడుకున్న మధ్య మరియు దక్షిణ భారతదేశ ప్రాంతాలలోనూ, కొన్ని తీర ప్రాంతాలలోనూ మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రాంతాలలోనూ భూగర్భజలాల వినియోగం చాలా ఎక్కువగా ఉంది.

(a) భూగర్భజలాలు ఎందుకు మితిమీరి వాడుతున్నారు?

(b) మితిమీరి వాడకుండా అభివృద్ధి సాధ్యమేనా?

AP SCERT

Groundwater is an example of renewable resources. These resources are replenished by nature as in the case of crops and plants. However, even these resources may be overused. For example, in the case of groundwater, if we use more than what is being replenished by rain then we would be overusing this resource.

Non-renewable resources are those which will get exhausted after a few years of use. We have a fixed stock on earth which cannot be replenished. We do discover new resources that we did not know of earlier. New sources in this way add to the stock. However, over time, even this will get exhausted.

FOR EXAMPLE, CRUDE OIL THAT WE EXTRACT FROM THE EARTH IS A NON-RENEWABLE RESOURCE. HOWEVER WE MAY FIND A SOURCE OF OIL THAT WE DID NOT KNOW OF EARLIER. EXPLORATIONS ARE BEING UNDERTAKEN ALL THE TIME.

## Example 2: Exhaustion of Natural Resources

*Look at the following data for crude oil.*

**TABLE 1.7 CRUDE OIL RESERVES**

| Region/Country | Reserves (2017) (Thousand Million Barrels) | Number of Years Reserves will last |
|---|---|---|
| Middle East | 808 | 70 |
| United States of America | 50 | 10.5 |
| World | 1697 | 50.2 |

*Source : BP Statistical Review of World Energy, June 2018, P.12.*

*The table gives an estimate of reserves of crude oil (column1). More important, it also tells us for how many years the stock of crude oil will last if people continue to extract it at the present rate. The reserves would last only 50 years more. This is for the world as a whole. However, different countries face different situations. Countries like India depend on importing oil from abroad because they do not have enough stocks of their own. If prices of oil increase this becomes a burden for everyone. There are countries like USA which have low reserves and hence want to secure oil through military or economic power.*

*The question of sustainability of development raises many fundamentally new issues about the nature and process of development.*

*(a) Is crude oil essential for the development process in a country? Discuss.*

*(b) India has to import crude oil. What problems do you anticipate for the country looking at the above situation?*



AP SCERT

భూగర్భజలాలు పునరుత్పాదక వనరులకు ఒక ఉదాహరణ. ఈ వనరులు పంటలు మరియు మొక్కల విషయంలో జరిగినట్లు ప్రకృతి ద్వారా భర్తీ అవుతాయి. అయినప్పటికీ ఈ వనరులను కూడా మితిమీరి వాడవచ్చు. ఉదాహరణకు భూగర్భ జలాల విషయంలో వర్షం ద్వారా భర్తీ అయ్యే దానికన్నా ఎక్కువగా మనం వినియోగిస్తే ఈ వనరును మితిమీరి ఉపయోగించినట్లు అవుతుంది.

కొన్ని సంవత్సరాల వినియోగం తరువాత తరిగిపోయేవాటిని పునరుత్పాదకంకాని వనరులు అని చెప్పవచ్చు. పునరుద్ధరించలేని, స్థిరమైన నిల్వలు భూమి మీద మనకు ఉన్నాయి. ఇంతకుముందు మనకు తెలియని వనరులను మనం కనుగొనాలి. ఈ విధంగా కొత్త వనరులు నిల్వలకు జోడించబడతాయి. అయితే కాలక్రమంలో ఈ వనరులు కూడా తరిగిపోతాయి.

ఉదాహరణకు మనం భూమి నుండి సంగ్రహించే ముడిచమురు అనేది ఒక పునరుత్పాదకం కాని వనరు. అయినప్పటికీ ఇంతకుముందు మనకు తెలియని చమురు వనరుని మనం కనుగొనే అవకాశం ఉంది. దానికోసం నిరంతర అన్వేషణ చేపట్టడం జరిగింది.

## ఉదాహరణ 2 : సహజ వనరుల క్షీణత

ముడిచమురు నిల్వల కోసం క్రింది దత్తాంశమును చూడండి.

**పట్టిక 1.7 ముడిచమురు నిల్వలు**

| ప్రాంతం / దేశం | నిల్వలు (2017) (వెయ్యి మిలియన్ బ్యారెల్స్) | నిల్వలు లభ్యమయ్యే సంవత్సరాలు |
|---|---|---|
| మధ్య ప్రాచ్యం | 808 | 70 |
| అమెరికా సంయుక్త రాష్ట్రాలు | 50 | 10.5 |
| ప్రపంచం | 1697 | 50.2 |

*Source : BP Statistical Review of World Energy, June 2018, P.12.*

ఈ పట్టిక ముడిచమురు నిల్వల అంచనాను తెలుపుతుంది (నిలువు గడి 1). మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ప్రజలు ప్రస్తుతం చేస్తున్న స్థాయిలో ముడిచమురు వెలికితీతను కొనసాగిస్తే ఈ నిల్వలు ఎన్ని సంవత్సరాలు ఉంటాయో కూడా తెలియజేస్తుంది. ఇవి ఇంకో యాభై సంవత్సరాలు మాత్రమే లభించవచ్చు. ఇది ప్రపంచం మొత్తానికి సంబంధించిన విషయం. అయితే వివిధ దేశాలు విభిన్నమైన పరిస్థితులను ఎదుర్కొంటాయి. భారతదేశం లాంటి దేశాలు తమకు సొంత నిల్వలు తగినంతగా లేనందువల్ల విదేశాల నుండి చమురు దిగుమతి చేసుకోవడం మీద ఆధారపడుతున్నాయి. ఒకవేళ చమురు ధర పెరిగితే ఇది ప్రతి ఒక్కరికీ భారంగా మారుతుంది. అమెరికా లాంటి దేశాలు చమురు నిల్వలు తక్కువగా కలిగి ఉన్నందువల్ల సైనిక లేదా ఆర్థిక శక్తిని ఉపయోగించి చమురును పొందాలనుకుంటున్నాయి.

సుస్థిరతాభివృద్ధి అనే ప్రశ్న అభివృద్ధి స్వభావము మరియు ప్రక్రియ గురించి ప్రాథమికంగా అనేక కొత్త సమస్యలను లేవనెత్తుతుంది.

(ఎ) ఒక దేశంలో అభివృద్ధి ప్రక్రియకు ముడిచమురు అత్యవసరమా? చర్చించండి.

(బి) భారతదేశం ముడిచమురును దిగుమతి చేసుకోవాలి. ఈ పరిస్థితిని బట్టి దేశానికి ఎటువంటి సమస్యలు వస్తాయని మీరు ఊహిస్తున్నారు?



AP SCERT

Consequences of environmental degradation do not respect national or state boundaries; this issue is no longer region or nation specific. Our future is linked together. Sustainability of development is comparatively a new area of knowledge in which scientists, economists, philosophers and other social scientists are working together.

In general, the question of development or progress is perennial. At all times as a member of society and as individuals we need to ask where we want to go, what we wish to become and what our goals are. So the debate on development continues.

## EXERCISES

1. Development of a country can generally be determined by
   - (i) its per capita income
   - (ii) its average literacy level
   - (iii) health status of its people
   - (iv) all the above
2. Which of the following neighbouring countries has better performance in terms of human development than India?
   - (i) Bangladesh
   - (ii) Sri Lanka
   - (iii) Nepal
   - (iv) Pakistan
3. Assume there are four families in a country. The average per capita income of these families is Rs 5000. If the income of three families is Rs 4000, Rs 7000 and Rs 3000 respectively, what is the income of the fourth family?
   - (i) Rs 7500
   - (ii) Rs 3000
   - (iii) Rs 2000
   - (iv) Rs 6000
4. What is the main criterion used by the World Bank in classifying different countries? What are the limitations of this criterion, if any?
5. In what respects is the criterion used by the UNDP for measuring development different from the one used by the World Bank?
6. Why do we use averages? Are there any limitations to their use? Illustrate with your own examples related to development.
7. Kerala, with lower per capita income has a better human development ranking than Haryana. Hence, per capita income is not a useful criterion at all and should not be used to compare states. Do you agree? Discuss.
8. Find out the present sources of energy that are used by the people in India. What could be the other possibilities fifty years from now?
9. Why is the issue of sustainability important for development?

AP SCERT

పర్యావరణ క్షీణత రాష్ట్ర లేదా దేశ సరిహద్దులను దాటి ఉంటుంది. ఈ సమస్య ఒక నిర్దిష్టమైన ప్రాంతానికి లేదా దేశానికి చెందినది కాదు. మన భవిష్యత్తు ఒకరితో ఒకరికి ముడిపడి ఉంది. తులనాత్మకంగా చూస్తే సుస్థిరతాభివృద్ధి అనేది శాస్త్రవేత్తలు, ఆర్థికవేత్తలు, తత్వవేత్తలు మరియు ఇతర సామాజిక శాస్త్రవేత్తలందరూ కలిసి కృషి చేస్తున్న ఒక నూతన విజ్ఞాన అంశం.

సాధారణంగా అభివృద్ధి లేదా పురోగతి అనే అంశం శాశ్వతమైనది. సమాజంలో ఒక సభ్యుడుగా, వ్యక్తులుగా మనం ఎక్కడకి చేరుకోవలనుకుంటున్నాం, మనం ఎలా మారాలనుకుంటున్నాం మరియు మన లక్ష్యాలు ఏమిటి అని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఎల్ల వేళలా మనకు ఉంది. అప్పుడే అభివృద్ధిపైన చర్చ కొనసాగుతుంది.

## అభ్యాసాలు

1. ఒక దేశం యొక్క అభివృద్ధిని సాధారణంగా దీనిని బట్టి నిర్ణయించవచ్చు.
   (i) తలసరి ఆదాయం
   (ii) సగటు అక్షరాస్యతా శాతం
   (iii) ప్రజల ఆరోగ్య స్థాయి
   (iv) పైవన్నీ
2. ఈ క్రింది పొరుగు దేశాల్లో భారతదేశం కన్నా మానవాభివృద్ధిలో మెరుగైన స్థాయి కలిగిన దేశమేది?
   (i) బంగ్లాదేశ్
   (ii) శ్రీలంక
   (iii) నేపాల్
   (iv) పాకిస్తాన్
3. ఒక దేశంలో నాలుగు కుటుంబాలు ఉన్నాయనుకుందాం. ఈ కుటుంబాల సగటు తలసరి ఆదాయం 5000రూపాయలు. ఈ కుటుంబాల ఆదాయం వరుసగా రూ. 4000,రూ.7000,రూ.3000 అయితే నాల్గవకుటుంబం ఆదాయం ఎంత?
   (i) రూ. 7500
   (ii) రూ. 3000
   (iii) రూ. 2000
   (iv) రూ. 6000
4. వివిధ దేశాలను వర్గీకరించడంలో ప్రపంచ బ్యాంకు ఉపయోగించే ముఖ్యమైన ప్రామాణికాలు ఏమిటి? పై ప్రామాణికాలలో ఏవైనా పరిమితులు ఉంటే వాటిని పేర్కొనండి.
5. అభివృద్ధిని కొలవడానికి UNDP ఉపయోగించే ప్రమాణం, ప్రపంచ బ్యాంకు ప్రమాణానికి ఏ అంశాలలో భిన్నంగా ఉంటుంది?
6. 'సగటు'ను ఎందుకు ఉపయోగిస్తాం? దీనిని ఉపయోగించడంలో ఏమైనా పరిమితులు ఉన్నాయా? అభివృద్ధికి సంబంధించి మీ సొంత ఉదాహరణలను తీసుకొని దీనిని వివరించండి.
7. తలసరి ఆదాయం తక్కువగా ఉన్న కేరళ మానవాభివృద్ధి ర్యాంక్‌లో హర్యానా కన్నా మెరుగైన స్థానంలో ఉంది. అందువల్ల రాష్ట్రాలను పోల్చడానికి తలసరి ఆదాయం ఉపయోగకరమైన ప్రమాణం కాదు. దీనిని మీరు అంగీకరిస్తారా? చర్చించండి.
8. భారతదేశంలో ప్రజలు ప్రస్తుతం ఉపయోగిస్తున్న శక్తి వనరులు తెలపండి. 50 సంవత్సరాల తర్వాత ఎలాంటి శక్తి వనరులకు అవకాశాలు ఉండవచ్చు?
9. సుస్థిరత అనే అంశం అభివృద్ధిలో ఎందుకు ముఖ్యమైనది?

AP SCERT

10. "The Earth has enough resources to meet the needs of all but not enough to satisfy the greed of even one person". How is this statement relevant to the disscusion of development? Discuss.

11. List a few examples of environmental degradation that you may have observed around you.

12. For each of the items given in Table 1.6, find out which country is at the top and which is at the bottom.

13. The following table shows the proportion of adults (aged 15-49 years) whose BMI is below normal (BMI <18.5 $kg/m^2$) in India. It is based on a survey of various states for the year 2015-16. Look at the table and answer the following questions.

| State | Male (%) | Female (%) |
|---|---|---|
| Kerala | 8.5 | 10 |
| Karnataka | 17 | 21 |
| Madhya Pradesh | 28 | 28 |
| **All States** | **20** | **23** |

*Source: National Family Health Survey-5, 2019-21, http://rchiips.org*

(ii) Can you guess why around one-fifth of people in the country are undernourished even though it is argued that there is enough food in the country? Describe in your own words.

## ADDITIONAL PROJECT / ACTIVITY

Invite three different speakers to talk to you about the development of your region. Ask them all the questions that come to your mind. Discuss these ideas in groups. Each group should prepare a wall chart, giving reasons about ideas that you agree or do not agree with.

AP SCERT

10. "భూమి మీద అందరి అవసరాలను తీర్చడానికి తగినంత వనరులు ఉన్నాయి కానీ, ఒక్క వ్యక్తి దురాశను తీర్చడానికి తగినన్ని వనరులు లేవు. అభివృద్ధిని గురించి చర్చించడానికి ఈ వాక్యం ఎలా తగినది? చర్చించండి.
11. మీ చుట్టుపక్కల మీరు గమనించిన పర్యావరణ క్షీణత గురించి కొన్ని ఉదాహరణలు వ్రాయండి.
12. పట్టిక 1.6లో ఇవ్వబడిన ప్రతి అంశంలో అగ్రస్థానంలో ఉన్న దేశాన్ని మరియు అట్టడుగున ఉన్న దేశాన్ని గుర్తించండి.
13. భారతదేశంలో సాధారణ BMI కంటే దిగువన గల (BMI <18.5 kg/m²)వయోజనుల (15–49 సం॥ వయసు) నిష్పత్తిని ఈ క్రింది పట్టిక సూచిస్తుంది. ఇది 2015–16 సంవత్సరంలో వివిధ రాష్ట్రాల మీద చేసిన సర్వే ఆధారంగా రూపొందించారు. పట్టికను గమనించి ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలను వ్రాయండి.

| రాష్ట్రం | పురుషులు (%) | స్త్రీలు (%) |
|---|---|---|
| కేరళ | 8.5 | 10 |
| కర్నాటక | 17 | 21 |
| మధ్యప్రదేశ్ | 28 | 28 |
| **అన్ని రాష్ట్రాలు** | **20** | **23** |

*Source: National Family Health Survey-5, 2019-21, http://rchiips.org*

(i) కేరళ మరియు మధ్యప్రదేశ్ లోని ప్రజల పోషకాహార స్థాయిని పోల్చండి.
(ii) దేశంలో తగినంత ఆహారం ఉందని వాదించినప్పటికీ అయిదవ వంతు ప్రజలు పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. మీ సొంత మాటల్లో వివరించండి.

## అదనపు ప్రాజెక్టు / కృత్యం

మీ ప్రాంతపు అభివృద్ధిని గురించి మీతో మాట్లాడటానికి ముగ్గురు వక్తలను ఆహ్వానించండి. మీకు తోచిన అన్ని ప్రశ్నలను వారిని అడగండి. ఈ ఆలోచనలను గురించి గ్రూప్‌లో చర్చించండి. ప్రతి గ్రూప్ వారు, తాము అంగీకరించిన, అంగీకరించని అంశాలతో ఒక గోడ పత్రికను తయారు చేయాలి.

AP SCERT

# NOTES FOR THE TEACHER

## CHAPTER 2: SECTORS OF THE INDIAN ECONOMY

An economy is best understood when we study its components or sectors. Sectoral classification can be done on the basis of several criteria. In this chapter, three types of classifications are discussed: primary/secondary/tertiary; organised/unorganised; and public/private. You can create a discussion about these types by taking examples familiar to the students and relate them to their daily life. It is important to emphasise the changing roles of sectors. This can be highlighted further by drawing attention of the students to the rapid growth of service sector. While elaborating the ideas provided in the chapter, the students may need to be familiarised with a few fundamental concepts such as Gross Domestic Product, Employment etc. Since the students may find this difficult to understand, it is necessary to explain to them through examples. Several activities and exercises are suggested in the chapter to help the students understand how a person's activity could be placed — whether in the primary, secondary or tertiary, organised or unorganised, and public or private sector. You may encourage the students to talk to various working people around them (such as shop owners, casual workers, vegetable vendors, workshop mechanics, domestic workers etc.) to know more about how they live and work. Based on such information, the students can be encouraged to develop their own classification of economic activities.

Another important issue to be highlighted is about the problems caused by the changes in the roles of sectors. The chapter has taken the example of unemployment and what the government can do to solve it. The declining importance of agriculture and growing importance of industry and services should be related to the experience of the children by taking more examples that they may observe in their day-to-day life. Information derived from the media could be used for this purpose. You may encourage the students to bring important cuttings and stories from newspapers, which could be prominently displayed in storyboards, and encourage the class to discuss these issues. While discussing the unorganised sector, the key issue of protecting the workers engaged in the sector should be highlighted. You may also encourage the students to visit persons and enterprises in the unorganised sector and get a first hand experience from real life situation.

### Sources for Information

The GDP data used in this chapter pertaining to Gross Domestic Product at Factor Cost by Industry of Origin at 2011–12 prices is taken from *Real Time Handbook of Statistics on Indian Economy.* It is a valuable source of GDP and other information relating to the Indian economy. For evaluation purposes, particularly to develop the analytical ability of learners, teachers can refer to this report through the Internet to get data for different years. Due to change in methodology, latest data is not used in the chapter.

The employment figures are based on data taken from the five-yearly surveys on employment and unemployment conducted by the National Sample Survey Organisation (NSSO) now known as National Statistical Office (NSO). NSO is an organisation under the Ministry of Statistics and Programme Implementation, Government of India. The website you can log onto is: *http:/mospi.gov.in.* Employment data is also available from other sources such as Census of India.

AP SCERT

# ఉపాధ్యాయులకు సూచనలు

## ఆధ్యాయం - 2 భారతదేశ ఆర్థిక వ్యవస్థ రంగాలు

ఒక ఆర్థిక వ్యవస్థ యొక్క అంశాలు లేదా రంగాలను మనం అధ్యయనం చేసినప్పుడే ఆ ఆర్థిక వ్యవస్థను బాగా అర్థం చేసుకోవచ్చు. అనేక ప్రమాణాల ఆధారంగా ఈ రంగాలను వర్గీకరించవచ్చు. ఈ అధ్యాయంలో మూడు రకాలైన వర్గీకరణ: ప్రాథమిక / ద్వితీయ / తృతీయ, వ్యవస్థీకృత / అవ్యవస్థీకృత మరియు పబ్లిక్ / ప్రైవేట్ రంగాల గురించి చర్చించాము. విద్యార్థులకు బాగా తెలిసిన ఉదాహరణలు తీసుకొని, వాటిని వారి దైనందిన జీవితానికి అన్వయించడం ద్వారా ఈ మూడు రకాల వర్గీకరణల గురించి చర్చను ప్రోత్సహించవచ్చు. ఇక్కడ మారుతున్న రంగాల పాత్రను నొక్కి చెప్పడం ముఖ్యం. సేవారంగం వేగంగా వృద్ధి చెందడం పట్ల విద్యార్థుల దృష్టిని ఆకర్షించేలా చేసి దీనిని ఇంకా ప్రధానమైనదిగా చూపవచ్చు. ఈ అధ్యాయంలో ఇచ్చిన భావనలను వివరించేటప్పుడు విద్యార్థులకు స్థూలదేశీయోత్పత్తి, ఉపాధి మొదలగు కొన్ని ప్రాథమిక అంశాలు తెలిసి ఉండాల్సి ఉంటుంది. విద్యార్థులకు దీనిని అర్థం చేసుకోవడం కష్టంగా అనిపించవచ్చు. కాబట్టి ఉదాహరణల ద్వారా వారికి వివరించడం అవసరం. ఈ అధ్యాయంలో ఒక వ్యక్తి పనిని ఏ రంగం క్రింద చూపవచ్చు- ప్రాథమిక, ద్వితీయ లేదా తృతీయ రంగంలోనా, వ్యవస్థీకృత లేదా అవ్యవస్థీకృత రంగంలోనా మరియు పబ్లిక్ లేదా ప్రైవేటు రంగంలోనా అనేది విద్యార్థులు అర్థం చేసుకోవడానికి అనేక కృత్యాలు, అభ్యాసాలు సూచించాము. వారు ఎలా జీవిస్తున్నారో, ఎలా పని చేస్తున్నారో బాగా తెలుసుకోడానికి వారి చుట్టూ ఉన్న శ్రామిక ప్రజలతో (దుకాణ లేదా దుకాణాల యజమానులు, దినసరి కూలీలు, కూరగాయలు అమ్మేవారు, వర్క్ షాపు మెకానిక్‌లు, గృహ కార్మికులు మొదలైనవారు) కలిసి మాట్లాడేలా విద్యార్థులను మీరు ప్రోత్సహించవచ్చు. ఇటువంటి సమాచారం ఆధారంగా వారు సొంతంగా ఆర్థిక కార్యకాలపాలను వర్గీకరించేలా విద్యార్థులను పోత్సహించవచ్చు.

మారుతున్న రంగాల పాత్రల వలన కలిగే సమస్యలను ఎత్తిచూపడం అనేది ఇంకొక ముఖ్యమైన అంశం. ఈ అధ్యాయంలో నిరుద్యోగాన్ని ఉదాహరణగా తీసుకొని దానిని పరిష్కరించడానికి ప్రభుత్వం ఏమి చేయగలదో తెలపడం జరిగింది. వారు దైనందిత జీవితంలో గమనించే వాటిని ఎక్కువ ఉదాహరణలుగా తీసుకోవడం ద్వారా క్షీణిస్తున్న వ్యవసాయ రంగ ప్రాముఖ్యతను, పెరుగుతున్న పారిశ్రామిక, సేవా రంగాల ప్రాముఖ్యతను పిల్లల అనుభూతులతో అనుసంధానించాలి. దీనికోసం ప్రసారమాధ్యమాల నుంచి సేకరించిన సమాచారాన్ని ఉపయోగించవచ్చు. వార్తాపత్రికల కథనాలను, ప్రధానమైన అంశాలను కత్తిరించి తెచ్చి వాటిని స్టోరీ బోర్డులలో ప్రధానంగా ప్రదర్శించవచ్చు. ఈ అంశాల పైన చర్చించేలా విద్యార్థులను ప్రోత్సహించవచ్చు. అవ్యవస్థీకృత రంగం గురించి చర్చించేటప్పుడు ఈ రంగంలో ఉన్న కార్మికులను సంరక్షించడం అనే కీలక అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలి. వాస్తవిక పరిసిత్థుల నుండి ప్రత్యక్ష అనుభవం పొందడానికై అవ్యవస్థీకృత రంగం లోని వ్యక్తులను, సంస్థలను సందర్శించేలా కూడా మీరు విద్యార్థులను ప్రోత్సహించవచ్చు.

### సమాచార వనరులు:

ఈ అధ్యాయంలో ఉపయోగించిన GDP గణాంకాలు 2011-12 ధరల ప్రకారం మూడు రంగాల యొక్క ఉత్పత్తి కారకాల దృష్ట్యా స్థూల దేశీయోత్పత్తికి సంబంధించినవి. దీనిని "*Real Time Handbook of Statistics on Indian Economy*" నుండి తీసుకోవడమైనది. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన GDP, ఇతర సమాచారానికి ఇదొక ముఖ్యమైన ఆధారం. మూల్యాంకన కోసం ముఖ్యంగా అభ్యాసకుల విశ్లేషణాత్మక సామర్థ్యాన్ని పెంపొందించడానికి వివిధ సంవత్సరాల గణాంకాల కోసం ఈ నివేదికను అంతర్జాలం ద్వారా ఉపాధ్యాయులు పొందవచ్చు. అధ్యయన పద్ధతిలో వచ్చిన మార్పు కారణంగా ఈ అధ్యాయంలో ఇటీవలి గణాంకాలను ఉపయోగించలేదు.

ప్రస్తుతం జాతీయ గణాంక సంస్థగా పిలుస్తున్న జాతీయ నమూనా సర్వే సంస్థ (NSSO) ఉపాధి మరియు నిరుద్యోగంపై ఐదు సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహించే సర్వేల నుండి తీసుకున్న గణాంకాల మీద ఉపాధి లెక్కలు ఆధారపడి ఉన్నవి. NSO అనేది "గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ" కింద ఉన్న ఒక భారత ప్రభుత్వ సంస్థ. దీనికోసం మీరు http://www.mospi.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వవచ్చు. భారతదేశ జనగణన వంటి ఇతర వనరుల నుండి కూడా ఉపాధి గణాంకాలు పొందవచ్చు.

AP SCERT



CHAPTER 2

# SECTORS OF THE INDIAN ECONOMY

## SECTORS OF ECONOMIC ACTIVITIES



Let us look at these pictures. You will find that people are engaged in various economic activities. Some of these are activities producing goods. Some others are producing services. These activities are happening around us every minute even as we speak. How do we understand these activities? One way of doing this is to group them (classify them) using some important criterion. These groups are also called sectors.











# అధ్యాయం 2
# భారతదేశ ఆర్థిక వ్యవస్థ రంగాలు

## ఆర్థిక కార్యకాలపాల రంగాలు

ఈ చిత్రాలను మనమిప్పుడు చూద్దాం. ప్రజలు వివిధ ఆర్థిక కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నారని మీరు గమనిస్తారు. వీటిలో వస్తువులను ఉత్పత్తి చేసే కార్యకలాపాలు కొన్ని ఉన్నాయి. మరికొన్ని సేవలు అందిచేవి ఉన్నాయి. ఈ కార్యకలాపాలు ప్రతి నిమిషం, మనం మాట్లాడేటప్పుడు కూడా మన చుట్టూ జరుగుతూనే ఉంటాయి. ఈ కార్యకలాపాలను మనం ఎలా అర్థం చేసుకోవాలి. కొన్ని ముఖ్యమైన ప్రమాణాల ఆధారంగా వాటిని సమీకరించడం (వర్గీకరించడం) అందులో ఒక మార్గం. ఈ వర్గాలను  రంగాలు అని కూడా అంటారు.











AP SCERT

We begin by looking at different kind of economic activities.







There are many activities that are undertaken by directly using natural resources. Take, for example, the cultivation of cotton. It takes place within a crop season. For the growth of the cotton plant, we depend **mainly, but not entirely,** on natural factors like rainfall, sunshine and climate. The product of this activity, cotton, is a natural product. Similarly, in the case of an activity like dairy, we are dependent on the biological process of the animals and availability of fodder etc. The product here, milk, also is a natural product. Similarly, minerals and ores are also natural products. When we produce a good by exploiting natural resources, it is an activity of the **primary sector**. Why primary? This is because it forms the base for all other products that we subsequently make. Since most of the natural products we get are from agriculture, dairy, fishing, forestry, this sector is also called **agriculture and related sector**.

The **secondary sector** covers activities in which natural products are changed into other forms through ways of manufacturing that we associate with industrial activity. It is the next step after primary. The product is not produced by nature but has to be made and therefore some process of manufacturing is essential. This could be in a factory, a workshop or at home. For example, using cotton fibre from the plant, we spin yarn and weave cloth. Using sugarcane as a raw material, we make sugar or *gur*. We convert earth into bricks and use bricks to make houses and buildings. Since this sector gradually became associated with the different kinds of industries that came up, it is also called as **industrial** sector.

After primary and secondary, there is a third category of activities that falls under **tertiary sector** and is different from the above two. These are activities that help in the development of the primary and secondary sectors. These activities, by themselves, do not produce a good but they are an aid or a support for the production process. For example, goods that are produced in the primary or secondary sector would need to be transported by trucks or trains and then sold in wholesale and retail shops. At times, it may be necessary to store these in godowns. We also may need to talk to others over telephone or send letters (communication) or borrow money from banks (banking) to help production and trade. Transport, storage, communication, banking, trade are some examples of tertiary activities. Since these activities generate services rather than goods, the tertiary sector is also called the **service sector**.

Service sector also includes some essential services that may not directly help in the production of goods. For example, we require teachers, doctors, and those who provide personal services such as washermen, barbers, cobblers, lawyers, and people to do administrative and accounting works. In recent times, certain new services based on information technology such as internet cafe, ATM booths, call centres, software companies etc have become important.

APSCERT

**ప్రాథమిక (వ్యవసాయం) రంగం**




సహజ వస్తువులను ఉత్పత్తి చేస్తుంది

**ద్వితీయ (పారిశ్రామిక) రంగం**



ఉత్పాదక వస్తువులను ఉత్పత్తి చేస్తుంది

**తృతీయ (సేవా) రంగం**



ఇతర రంగాల అభివృద్ధికి తోడ్పడుతుంది

మనం వివిధ రకాల ఆర్థిక కార్యకలాపాలను చూడటం ద్వారా మొదలుపెడదాం.

సహజ వనరులను నేరుగా ఉపయోగించడం ద్వారా చేపట్టే కార్యకలాపాలు అనేకం ఉన్నాయి. ఉదాహరణకి పత్తి సాగునే తీసుకోండి. ఇది ఒక పంట కాలంలోనే జరుగుతుంది. పత్తిని పెంచడానికి **పూర్తిగా కాకపోయినా, ప్రధానంగా** వర్షపాతం, సూర్యరశ్మి, శీతోష్ణస్థితి వంటి సహజ కారకాలపై ఆధారపడతాము. ఈ కార్యకలాప వస్తువు అయిన పత్తి ఒక సహజ ఉత్పత్తి. అదేవిధంగా పాల ఉత్పత్తి వంటి కార్యకలాపంలో మనం జంతువుల యొక్క జీవ సంబంధ ప్రక్రియలపైన, పశువుల మేత లభ్యతపైన ఆధారపడతాము. ఇక్కడ ఉత్పత్తి అయిన పాలు కూడా సహజమైన ఉత్పత్తి. అదే విధంగా ఖనిజాలు, దాతువులు కూడా సహజ ఉత్పత్తులే. సహజ వనరులను వినియోగించడం ద్వారా మనం వస్తువును ఉత్పత్తి చేసినప్పుడు అది **ప్రాథమిక రంగ** కార్యకలాపం అవుతుంది. అది ఎందుకు ప్రాథమిక రంగం అవుతుంది? ఎందుకంటే మనం తరువాత ఉత్పత్తి చేసే అన్ని వస్తువులకు ఇది ఆధారమవుతుంది. మనకు లభించే సహజ ఉత్పత్తులు ఎక్కువ భాగం వ్యవసాయం, పాడి పరిశ్రమ, చేపలు పట్టడం, అటవీరంగం నుండి వస్తాయి కాబట్టి ఈ రంగాన్ని **వ్యవసాయం మరియు వ్యవసాయానుబంధ రంగం** అని కూడా పిలుస్తారు.

మనం పారిశ్రామిక కార్యకలాపంతో అనుసంధానించే, ఉత్పాదక మార్గాల ద్వారా సహజ ఉత్పత్తులను ఇతర రూపాలలోకి మార్చే కార్యకలాపాలన్నీ **ద్వితీయ రంగం** క్రిందకి వస్తాయి. ఇది ప్రాథమిక రంగ తదుపరి దశ. ఈ వస్తువును ప్రకృతి ఉత్పత్తి చేయదు. దీనిని తయారు చేయాలి. అందుచేత కొంత ఉత్పాదక ప్రక్రియ అవసరం. ఇది ఫ్యాక్టరీలో, వర్క్ షాప్‌లో లేదా ఇంట్లో జరగవచ్చు. ఉదాహరణకు పత్తి మొక్క నుండి వచ్చే పత్తిని ఉపయోగించి మనం నూలును వడికి, వస్త్రాన్ని నేస్తాము. చెరుకును ముడి సరుకుగా వాడి చక్కెర లేదా బెల్లంను తయారు చేస్తాము. మనం మట్టిని ఇటుకలుగా మార్చి ఆ ఇటుకలతో ఇళ్ళు మరియు భవనాలను నిర్మిస్తాం. ఏర్పాటైన వివిధ రకాల పరిశ్రమలతో ఈ రంగం క్రమంగా అనుసంధానం కావడం ప్రారంభించింది. కాబట్టి దీనిని **పారిశ్రామిక** రంగం అని కూడా పిలుస్తారు.

ప్రాథమిక, ద్వితీయ కార్యకలాపాల తరువాత **తృతీయ రంగం** క్రిందకు చేరే మూడవ తరహా కార్యకలాపాలు ఉన్నాయి. ఇవి పై రెండింటికీ భిన్నంగా ఉంటాయి. ఇవి ప్రాథమిక ద్వితీయ రంగాల అభివృద్ధికి సహాయపడే కార్యకలాపాలు. ఈ కార్యకలాపాలు తమంతట తాముగా వస్తువును ఉత్పత్తి చేయవు కానీ ఉత్పత్తి ప్రక్రియకు సహాయం లేదా మద్దతుగా ఉంటాయి. ఉదాహరణకు ప్రాథమిక లేదా ద్వితీయ రంగంలో ఉత్పత్తి అయిన వస్తువులను, ట్రక్కులు లేదా రైళ్ల ద్వారా రవాణా చేసిన తర్వాతే టోకు మరియు చిల్లర దుకాణాల్లో విక్రయించాల్సి ఉంటుంది. కొన్నిసార్లు వీటిని గోదాముల్లో నిల్వ చేయడం తప్పనిసరి అవుతుంది. ఉత్పత్తి, వ్యాపారానికి తోడ్పడడానికి ఇతరులతో టెలిఫోన్ ద్వారా మనం మాట్లాడవలసి రావచ్చు లేదా ఉత్తరాలు పంపాల్సి రావచ్చు (సమాచారం) లేదా బ్యాంకుల నుండి డబ్బును అప్పు తీసుకోవాల్సి రావచ్చు. రవాణా, నిల్వ, సమాచారం, బ్యాంకింగ్, వ్యాపారం వంటివి తృతీయ రంగానికి కొన్ని ఉదాహరణలు. ఈ కార్యకలాపాలు వస్తువుల కంటే సేవలను ఉత్పత్తి చేస్తాయి కాబట్టి తృతీయ రంగాన్ని **సేవారంగం** అని కూడా పిలుస్తారు.

వస్తువుల ఉత్పత్తిలో నేరుగా సహాయ పడని కొన్ని ముఖ్యమైన సేవలు కూడా సేవా రంగంలో ఉన్నాయి. ఉదాహరణకు ఉపాధ్యాయులు, వైద్యులు మరియు వ్యక్తిగత సేవలందించే బట్టలు ఉతికే వారు, జుట్టు కత్తిరించే వారు, చెప్పులు కుట్టేవారు, న్యాయవాదులు, పరిపాలన మరియు అకౌంటింగ్ పనులు చేసేవంటి వారు మనకు అవసరం. ఇటీవల కాలంలో సమాచార సాంకేతికతపై ఆధారపడే కొన్ని కొత్త సేవలు – ఇంటర్నెట్ కేఫ్, ఏటీఎం బూత్‌లు, కాల్ సెంటర్‌లు, సాఫ్ట్‌వేర్ కంపెనీలు మొదలైనటువంటివి ప్రధానంగా మారాయి.

AP SCERT

Economic activities, though, are grouped into three different categories, are highly **interdependent.** Let us look at some examples.

## TABLE 2.1 EXAMPLES OF ECONOMIC ACTIVITIES

| EXAMPLE | WHAT DOES THIS SHOW? |
|---|---|
| Imagine what would happen if farmers refuse to sell sugarcane to a particular sugar mill. The mill will have to shut down. | This is an example of the secondary or industrial sector being dependent on the primary. |
| Imagine what would happen to cotton cultivation if companies decide not to buy from the Indian market and import all cotton they need from other countries. Indian cotton cultivation will become less profitable and the farmers may even go bankrupt, if they cannot quickly switch to other crops. Cotton prices will fall. | |
| Farmers buy many goods such as tractors, pumpsets, electricity, pesticides and fertilisers. Imagine what would happen if the price of fertilisers or pumpsets go up. Cost of cultivation of the farmers will rise and their profits will be reduced. | |
| People working in industrial and service sectors need food. Imagine what would happen if there is a strike by transporters and lorries refuse to take vegetables, milk, etc. from rural areas. Food will become scarce in urban areas whereas farmers will be unable to sell their products. | |

AP SCERT

## LET'S WORK THESE OUT

1. Complete the above table to show how sectors are dependent on each other.
2. Explain the difference between primary, secondary and tertiary sectors using examples other than those mentioned in the text.
3. Classify the following list of occupations under primary, secondary and tertiary sectors:
   - Tailor
   - Basket weaver
   - Flower cultivator
   - Milk vendor
   - Fishermen
   - Priest
   - Courier
   - Workers in match factory
   - Moneylender
   - Gardener
   - Potter
   - Bee-keeper
   - Astronaut
   - Call centre employee
4. Students in a school are often classified into primary and secondary or junior and senior. What is the criterion that is used? Do you think this is a useful classification? Discuss.

ఆర్థిక కార్యకలాపాలను మూడు వేరువేరు వర్గాలుగా వర్గీకరించినప్పటికీ అవి చాలా మటుకు **ఒకదానిపై మరొకటి ఆధారపడి** ఉంటాయి. మనమిప్పుడు కొన్ని ఉదాహరణలు చూద్దాం.

## పట్టిక 2.1 ఆర్థిక కార్యకలాపాలకు ఉదాహరణలు

| ఉదాహరణ | ఇది ఏమి చూపిస్తుంది? |
|---|---|
| రైతులు ఒక నిర్దిష్ట చక్కెర మిల్లుకు చెరుకును విక్రయించడానికి నిరాకరిస్తే ఏమి జరుగుతుందో ఊహించండి. మిల్లును మూసివేయాల్సి ఉంటుంది. | ప్రాథమిక రంగంపై ద్వితీయ లేదా పారిశ్రామిక రంగం ఆధారపడి ఉండటానికి ఇది ఒక ఉదాహరణ. |
| కంపెనీలు భారతీయ మార్కెట్ నుండి పత్తిని కొనుగోలు చేయకూడదని నిర్ణయించుకుని ఇతర దేశాల నుండి తమకి అవసరమైన పత్తిని దిగుమతి చేసుకుంటే పత్తి సాగుకు ఏమి జరుగుతుందో ఊహించండి. భారతదేశంలో పత్తి సాగు తక్కువ లాభదాయకంగా మారుతుంది. రైతులు త్వరగా ఇతర పంటలకు మారకపోతే దివాలా కూడా తీయవచ్చు. పత్తి ధరలు తగ్గిపోతాయి. | |
| ట్రాక్టర్లు, పంపు సెట్లు, విద్యుత్, పురుగుమందులు, ఎరువులు వంటి అనేక వస్తువులను రైతులు కొనుగోలు చేస్తారు. ఎరువులు లేదా పంపు సెట్ల ధరలు పెరిగితే ఏమి జరుగుతుందో ఊహించండి. రైతులకు సాగు ఖర్చు పెరిగి, వారి లాభాలు తగ్గుతాయి. | |
| పారిశ్రామిక, సేవా రంగాలలో పనిచేసే ప్రజలకు ఆహారం అవసరం. రవాణా దారులు, లారీలు గ్రామీణ ప్రాంతాల నుండి కూరగాయలు పాలు మొదలైన వాటిని. తీసుకొనిరావడానికి నిరాకరించి సమ్మె చేస్తే ఏమి జరుగుతుందో ఊహించండి. పట్టణ ప్రాంతాల్లో ఆహార కొరత ఏర్పడుతుంది. అదేవిధంగా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేరు. | |

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. రంగాలు ఒకదానిపై ఒకటి ఎలా ఆధారపడి ఉన్నాయో చూపించడానికి పై పట్టికను పూర్తి చేయండి.
2. పాఠ్యాంశంలో పేర్కొన్నవి కాకుండా ఇతర ఉదాహరణలు ఉపయోగించి ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ రంగాల మధ్యగల భేదాన్ని వివరించండి.
3. క్రింద పేర్కొన్న వృత్తులను ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ రంగాలుగా వర్గీకరించండి.
   - బట్టలు కుట్టే వారు
   - బుట్టలు అల్లేవారు.
   - పూలు సాగు చేసేవారు.
   - పాలు అమ్మేవారు
   - చేపలు పట్టేవారు
   - పూజారులు, మత బోధకులు
   - కొరియర్
   - అగ్గిపెట్టెల కర్మాగారంలో పనిచేసేవారు
   - వడ్డీ వ్యాపారులు
   - తోటమాలి
   - కుండలు చేసేవారు
   - తేనెటీగలు పెంచేవారు
   - వ్యోమగామి
   - కాల్ సెంటర్ ఉద్యోగులు
4. ఒక పాఠశాలలో విద్యార్థులను తరచుగా ప్రాథమిక, ద్వితీయ లేదా జూనియర్, సీనియర్లుగా వర్గీకరిస్తున్నారు. ఏ ప్రమాణాన్ని ఉపయోగించి ఈ వర్గీకరణ చేస్తున్నారు? ఈ వర్గీకరణ ఉపయోగకరమైనదని నీవు అనుకుంటున్నావా? చర్చించండి.

AP SCERT

## COMPARING THE THREE SECTORS

The various production activities in the primary, secondary and tertiary sectors produce a very large number of goods and services. Also, the three sectors have a large number of people working in them to produce these goods and services. The next step, therefore, is to see how much goods and services are produced and how many people work in each sector. In an economy there could be one or more sectors which are dominant in terms of total production and employment, while other sectors are relatively small in size.

### How do we count the various goods and services and know the total production in each sector?

With so many thousands of goods and services produced, you might think this is an impossible task! Not only would the task be enormous, you might also wonder how we can add up cars and computers and nails and furniture. It won't make sense!!!

You are right in thinking so. To get around this problem, economists suggest that the values of goods and services should be used rather than adding up the actual numbers. For example, if 10,000 kgs of wheat is sold at Rs 20 per kg, the value of wheat will be Rs 2,00,000. The value of 5000 coconuts at Rs 15 per coconut will be Rs 75,000. Similarly, the value of goods and services in the three sectors are calculated, and then added up.




Remember, there is one precaution one has to take. Not every good (or service) that is produced and sold needs to be counted. It makes sense only to include the **final goods and services**. Take, for instance, a farmer who sells wheat to a flour mill for Rs 20 per kg. The mill grinds the wheat and sells the flour to a biscuit company for Rs 25 per kg. The biscuit company uses the flour and things such as sugar and oil to make four packets of biscuits. It sells biscuits in the market to the consumers for Rs 80 (Rs 20 per packet). Biscuits are the final goods, i.e., goods that reach the consumers.

Why are only 'final goods and services' counted? In contrast to final goods, goods such as wheat and the wheat flour in this example are intermediate goods. Intermediate goods are used up in producing final goods and services. The value of final goods **already includes** the value of all the intermediate goods that are used in making the final good. Hence, the value of Rs 80 for the biscuits (final good) already includes the value of flour (Rs 25). Similarly, the value of all other intermediate goods would have been included. To count the value of the flour and wheat

## మూడు రంగాలను పోల్చడం:

ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ రంగాలలోని వివిధ ఉత్పత్తి కార్యకలాపాలు చాలా పెద్ద మొత్తంలో వస్తుసేవలను ఉత్పత్తి చేస్తాయి. అలాగే ఈ వస్తుసేవలను ఉత్పత్తి చేయడానికి ఈ మూడు రంగాలలో చాలా పెద్ద సంఖ్యలో ప్రజలు పనిచేస్తున్నారు. ప్రతి రంగంలో ఎంత వస్తుసేవల ఉత్పత్తి జరిగింది, ఎంతమంది వ్యక్తులు పనిచేస్తున్నారనేది తెలుసుకోవడం తరువాత దశ. ఒక ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి, ఉపాధి పరంగా కొన్ని రంగాలు ప్రధానంగా ఉంటే ఇంకొన్ని రంగాలు సాపేక్షంగా చిన్నవిగా ఉండవచ్చు.

**ప్రతి రంగంలో వివిధ వస్తుసేవలను ఎలా లెక్కిస్తాము? మొత్తం ఉత్పత్తిని ఎలా తెలుసుకుంటాము?**

అనేక వేల వస్తుసేవలు ఉత్పత్తి కావడంతో ఇది అసాధ్యమైన పని అని మీరు అనుకోవచ్చు. పని చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా, మనం కార్లు, కంప్యూటర్లు మరియు మేకులు, ఫర్నిచర్‌ను ఎలా కలపగలం అని మీరు ఆశ్చర్యపోవచ్చు. ఇదంతా అర్థరహితంగా ఉంటుంది!!!

మీరు అలా ఆలోచించడం సరైనదే. ఈ సమస్యను అధిగమించడానికి యథార్థ సంఖ్యలను జోడించడం కంటే వస్తువులు మరియు సేవల విలువలను ఉపయోగించాలని అర్థ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఉదాహరణకు 10,000 కిలోల గోధుమలు కిలో 20 రూపాయల చొప్పున అమ్మితే గోధుమల విలువ Rs. 2,00000 అవుతుంది. ఒక్కొక్క కొబ్బరికాయ 15 రూపాయలు చొప్పున 5000 కొబ్బరికాయల విలువ Rs. 75000 అవుతుంది. అదేవిధంగా మూడు రంగాలలోని వస్తుసేవల విలువను లెక్కించి ఆ తర్వాత కలుపుతారు.

మనం తీసుకోవలసిన జాగ్రత్త ఒకటి ఉందని గుర్తుంచుకోండి. ఉత్పత్తి చేసిన, విక్రయించిన ప్రతి వస్తువు (లేదా సేవను) లెక్కించవలసిన అవసరం లేదు. **అంతిమ వస్తువులు మరియు సేవలను** మాత్రమే చేరిస్తే సరిపోతుంది. ఉదాహరణకు గోధుమలను కిలో Rs. 20 చొప్పున పిండి మిల్లుకు విక్రయించే ఒక రైతును తీసుకోండి. గోధుమలను మరపట్టి ఆ పిండిని బిస్కెట్లు తయారు చేసే కంపెనీకి కిలో 25 రూపాయలకు చొప్పున పిండి మిల్లు విక్రయిస్తుంది. బిస్కెట్ కంపెనీ పిండితోపాటు చక్కెర, నూనె వంటి వస్తువులను వాడి నాలుగు బిస్కెట్ ప్యాకెట్లను తయారు చేస్తుంది. ఇది మార్కెట్లో బిస్కెట్లను 80 రూపాయలకి (ఒక్కొక్క ప్యాకెట్ 20 రూపాయల చొప్పున) వినియోగదారులకు విక్రయిస్తుంది. బిస్కెట్లు ఇక్కడ అంతిమ వస్తువులు, అంటే వినియోగదారులకు చేరే వస్తువులు.




అంతిమ వస్తువులు మరియు సేవలను మాత్రమే ఎందుకు లెక్కించాలి? ఈ ఉదాహరణలో గోధుమలు, గోధుమ పిండి వంటివి మాధ్యమిక వస్తువులు. అంతిమ వస్తువులు కావు. అంతిమవస్తు సేవలను ఉత్పత్తి చేయడంలో మాధ్యమిక వస్తువులను ఉపయోగిస్తారు. అంతిమ వస్తువులను తయారు చేయడంలో ఉపయోగించిన అన్ని మాధ్యమిక వస్తువుల విలువ అంతిమ వస్తువు విలువలో **అప్పటికే కలిసి ఉంది**. బిస్కెట్‌ల విలువ అయిన 80 రూపాయల (అంతిమ వస్తువు)లో పిండి విలువ (25 రూపాయలు) అప్పటికే కలిసి ఉంది. అదే విధంగా అన్ని మాధ్యమిక వస్తువుల విలువను కలుపుతారు. పిండి మరియు గోధుమల విలువను విడివిడిగా లెక్కించడం సరికాదు.

separately is therefore not correct because then we would be counting the value of the same things a number of times. First as wheat, then as flour and finally as biscuits.

**The value of final goods and services produced in each sector during a particular year provides the total production of the sector for that year.** And the sum of production in the three sectors gives what is called the **Gross Domestic Product (GDP)** of a country. It is the value of all final goods and services produced **within a country** during a particular year. GDP shows how big the economy is.

In India, the mammoth task of measuring GDP is undertaken by a central government ministry. This Ministry, with the help of various government departments of all the Indian states and union territories, collects information relating to total volume of goods and services and their prices and then estimates the GDP.

### Historical Change in Sectors

Generally, it has been noted from the histories of many, now developed, countries that at initial stages of development, primary sector was the most important sector of economic activity.

As the methods of farming changed and agriculture sector began to prosper, it produced much more food than before. Many people could now take up other activities. There were increasing number of craft-persons and traders. Buying and selling activities increased many times. Besides, there were also transporters, administrators, army etc. However, at this stage, most of the goods produced were natural products from the primary sector and most people were also employed in this sector.

Over a long time (more than hundred years), and especially because new methods of manufacturing were introduced, factories came up and started expanding. Those people who had earlier worked on farms now began to work in factories in large numbers. They were forced to do so as you read in history chapters. People began to use many more goods that were produced in factories at cheap rates. Secondary sector gradually became the most important in total production and employment. Hence, over time, a shift had taken place. This means that the importance of the sectors had changed.

In the past 100 years, there has been a further shift from secondary to tertiary sector in developed countries. The service sector has become the most important in terms of total production. Most of the working people are also employed in the service sector. This is the general pattern observed in developed countries.

What is the total production and employment in the three sectors in India? Over the years have there been changes similar to the pattern observed for the developed countries? We shall see in the next section.

## LET'S WORK THESE OUT

1. What does the history of developed countries indicate about the shifts that have taken place between sectors?
2. Correct and arrange the important aspects for calculating GDP from this Jumble.

   *To count goods and services we add the numbers that are produced. We count all those that were produced in the last five years. Since we shouldn't leave out anything we add up all these goods and services.*
3. Discuss with your teacher how you could calculate the total value of a good or service by using the method of value added at each stage.



AP SCERT

ఎందుకంటే అప్పుడు మనం అదే వస్తువుల విలువను అనేకసార్లు లెక్కించినట్లు అవుతుంది. అంటే మొదట గోధుమలుగా, తర్వాత పిండిగా మరియు చివరలో బిస్కెట్లుగా లెక్కించినట్లు ఉంటుంది.

**ఒక నిర్దిష్ట సంవత్సరంలో ప్రతి రంగంలో ఉత్పత్తి చేసిన అంతిమ వస్తుసేవల విలువను ఆ సంవత్సరానికి ఆ రంగం యొక్క మొత్తం ఉత్పత్తి సూచిస్తుంది.** ఆ విధంగా మూడు రంగాలలోని మొత్తం ఉత్పత్తిని కలిపితే ఒక దేశం యొక్క **స్థూల దేశీయోత్పత్తి (GDP)** వస్తుంది. ఇది **ఒక దేశంలో** ఒక సంవత్సర కాలంలో ఉత్పత్తి చేసిన అన్ని అంతిమ వస్తు సేవల విలువను సూచిస్తుంది. ఆర్థిక వ్యవస్థ ఎంత పెద్దదో GDP తెలియజేస్తుంది.

భారతదేశంలో స్థూలదేశీయోత్పత్తిని లెక్కించే మహాకార్యాన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ చేపట్టింది. ఈ మంత్రిత్వ శాఖ అన్ని భారతీయ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలోని వివిధ ప్రభుత్వ విభాగాల సహాయంతో మొత్తం వసుసేవల పరిమాణం, వాటి ధరలకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తుంది. తద్వారా GDPని అంచనా వేస్తుంది.

**రంగాలలో చారిత్రక మార్పు**

ప్రస్తుతం అభివృద్ధి చెందిన చాలా దేశాల చరిత్రను పరిశీలిస్తే వాటి అభివృద్ధి తొలి దశలలో ముఖ్యమైన ఆర్థిక కార్యకలాపంగా ప్రాథమిక రంగం ఉండేదని తెలుస్తుంది.

సాగు పద్ధతులు మారడంతో, వ్యవసాయం వృద్ధి చెందడం ప్రారంభించి మునుపటి కంటే ఇది ఇప్పుడు ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తి చేసింది. దాంతో చాలామంది ఇతర పనులు చేపట్ట సాగారు. చేతి వృత్తుల వారు, వ్యాపారస్తులు పెరగసాగారు. కొనుగోళ్ళు, అమ్మకాలు ఎన్నో రెట్లు పెరిగాయి. దీనితో పాటు రవాణా దారులు, పరిపాలకులు, సైన్యం మొదలగు వారు కూడా పెరిగారు. అయితే ఈ దశలో ప్రాథమిక రంగం నుండి ఉత్పత్తి అయిన వస్తువులలో చాలా భాగం సహజ వస్తువులు కాగా, చాలామంది ప్రజలు ఈ రంగంలోనే పనిచేసేవారు.

దీర్ఘ కాలంలో (100 సంవత్సరాలకు పైగా), ప్రత్యేకించి కొత్త ఉత్పాదక పద్ధతులు ప్రవేశపెట్టడంతో కర్మాగారాలు ఏర్పడి విస్తరించసాగాయి. ఇంతకుముందు పొలాల్లో పని చేసే వాళ్ళు ఇప్పుడు పెద్ద సంఖ్యలో కర్మాగారాలలో పని చేయడం మొదలుపెట్టారు. మీరు చరిత్ర అధ్యాయాలలో చదివినట్లుగా వారు అలా చేయవలసి వచ్చింది. కర్మాగారాలలో తక్కువ ధరలకు ఉత్పత్తి అయిన అనేక వస్తువులను ప్రజలు ఉపయోగించడం ప్రారంభించారు. మొత్తం ఉత్పత్తి, ఉపాధిలో ద్వితీయ రంగం క్రమంగా అత్యంత ముఖ్యమైనదిగా మారింది. ఈ విధంగా కాలక్రమంలో మార్పు సంభవించింది. అంటే రంగాల ప్రాముఖ్యత మారింది.

గడచిన 100 సంవత్సరాలలో అభివృద్ధి చెందిన దేశాలలో ద్వితీయ రంగం నుండి తృతీయ రంగానికి మార్పు జరిగింది. మొత్తం ఉత్పత్తి పరంగా సేవారంగం అత్యంత ముఖ్యమైనదిగా మారింది. చాలామంది శ్రామిక ప్రజలు కూడా సేవారంగంలో పనిచేస్తున్నారు. ఈ రకమైన సాధారణ శైలిని మనం అభివృద్ధి చెందిన దేశాలలో గమనించవచ్చు.

భారతదేశంలో ఈ మూడు రంగాలలోని మొత్తం ఉత్పత్తి, ఉపాధి ఎంత? అభివృద్ధి చెందిన దేశాలలో జరిగిన శైలిలోనే దీర్ఘ కాలంలో ఇక్కడ కూడా మార్పులు జరిగాయా? వచ్చే విభాగంలో మనం పరిశీలిద్దాం.

### మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. రంగాల మధ్య జరిగిన మార్పు గురించి అభివృద్ధి చెందిన దేశాల చరిత్ర ఏమి తెలియజేస్తుంది?
2. క్రింద గజిబిజిగా ఉన్న దాని నుండి GDP ని లెక్కించడానికి గల ముఖ్యమైన అంశాలను సరిచేసి అమర్చండి.

   *వస్తు సేవలను లెక్కించడానికి మనము ఉత్పత్తి చేసిన సంఖ్యలను నమోదు చేస్తాము. మనము గత ఐదేళ్లలో ఉత్పత్తి చేసిన వాటన్నింటినీ లెక్కించాము. మనం దేనినీ వదిలిపెట్టకూడదు. కాబట్టి ఈ వస్తుసేవలన్నింటినీ కూడతాము.*
3. ప్రతి దశలోను విలువను జోడించే పద్ధతిని ఉపయోగించి వస్తు సేవల మొత్తం విలువను ఎలా లెక్కించవచ్చో మీ ఉపాధ్యాయునితో చర్చించండి.

AP SCERT

## PRIMARY, SECONDARY AND TERTIARY SECTORS IN INDIA

Graph 1 shows the production of goods and services in the three sectors. This is shown for two years, 1973-74 and 2013-14. We have used the data for these two years because the data are comparable and authentic. You can see how the total production has grown over the forty years.

**Graph 1 : GDP by Primary, Secondary and Tertiary Sectors**




### LET'S WORK THESE OUT

Answer the following questions by looking at the graph:

1. Which was the largest producing sector in 1973-74?
2. Which is the largest producing sector in 2013-14?
3. Can you say which sector has grown the most over forty years?
4. What was the GDP of India in 2013-14?

What does the comparison between 1973-74 and 2013-14 show? What conclusions can we draw from the comparison? Let's find out.

### Rising Importance of the Tertiary Sector in Production

Over the forty years between 1973-74 and 2013-14, while production in all the three sectors has increased, it has increased the most in the tertiary sector. As a result, in the year 2013-14, the tertiary sector has emerged as the largest producing sector in India replacing the primary sector.

Why is the tertiary sector becoming so important in India? There could be several reasons.

First, in any country several services such as hospitals, educational institutions, post and telegraph services, police stations, courts, village administrative offices, municipal corporations, defence, transport, banks, insurance companies, etc. are required. These can be considered as *basic services*. In a developing country the government has to take responsibility for the provision of these services.

Second, the development of agriculture and industry leads to the development of services such as

APSCERT

# భారతదేశంలో ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ రంగాలు

మూడు రంగాలలోని వస్తు సేవల ఉత్పత్తిని రేఖాచిత్రం 1 సూచిస్తుంది. ఇది 1973-74 మరియు 2013-14 రెండు ఆర్థిక సంవత్సరములను? సూచిస్తుంది. ఈ రెండు సంవత్సరముల లోని గణాంకాలు పోల్చదగినవి మరియు ప్రామాణికమైనవి. కాబట్టి మనము ఈ గణాంకాలను ఉపయోగించాము. 40 ఏళ్లలో మొత్తం ఉత్పత్తి ఎలా పెరిగిందో మీరు చూడవచ్చు.

**రేఖాచిత్రం 1 : ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ రంగాల వారీగా స్థూలదేశీయోత్పత్తి.**




## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

రేఖాచిత్రం 1 చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. 1973-74లో అధిక ఉత్పత్తి ఉన్న రంగం ఏది?
2. 2013-14లో అధిక ఉత్పత్తి ఉన్న రంగం ఏది?
3. గత 40 సంవత్సరములలో ఏ రంగం ఎక్కువగా వృద్ధి చెందినదో మీరు చెప్పగలరా?
4. 2013-14లో భారత దేశ స్థూలదేశీయోత్పత్తి ఎంత?

1973-74 మరియు 2013-14 సం॥ల మధ్య పోలిక ఏమి తెలియజేస్తుంది. పోలికల నుండి మనం ఎలాంటి నిర్ణయాలకు రావచ్చు? మనం ఇప్పుడు పరిశీలిద్దాం.

### ఉత్పత్తిలో పెరుగుతున్న తృతీయ రంగ ప్రాముఖ్యత

1973-74 మరియు 2013-14 ల మధ్యగల 40 సంవత్సరాలలో మూడు రంగాలలో ఉత్పత్తి పెరిగింది. అయితే తృతీయ రంగంలో ఇది చాలా ఎక్కువగా ఉంది. ఫలితంగా 2013-14 సంవత్సరం నాటికి తృతీయ రంగం ప్రాథమిక రంగ స్థానాన్ని ఆక్రమించి భారతదేశంలో అతిపెద్ద ఉత్పత్తి రంగంగా మారింది.

తృతీయ రంగం భారతదేశంలో ఎందుకు అంత ముఖ్యమైనదిగా మారుతున్నది. దీనికి అనేక కారణాలు ఉండవచ్చు.

మొదటిది, ఏ దేశంలోనైనా ఆసుపత్రులు, విద్యాసంస్థలు, పోస్ట్ మరియు టెలిగ్రాఫ్ సేవలు, పోలీస్ స్టేషన్లు, కోర్టులు, గ్రామ పరిపాలన సంస్థలు, నగరపాలక సంస్థలు, రక్షణ, రవాణా, బ్యాంకులు, బీమా సంస్థలు మొదలైన అనేక సేవలు అవసరం. వీటిని ప్రాథమిక సేవలుగా పరిగణించవచ్చు. అభివృద్ధి చెందుతున్న దేశంలో ప్రభుత్వం ఈ సేవలను అందించే బాధ్యత తీసుకోవాలి.

రెండవది, వ్యవసాయం మరియు పరిశ్రమల అభివృద్ధి మనం ఇప్పటికే గమనించినట్లుగా రవాణా, వ్యాపారం, గిడ్డంగులు మరియు అటువంటి సేవల అభివృద్ధికి దారితీస్తుంది.

AP SCERT

transport, trade, storage and the like, as we have already seen. Greater the development of the primary and secondary sectors, more would be the demand for such services.

Third, as income levels rise, certain sections of people start demanding many more services like eating out, tourism, shopping, private hospitals, private schools, professional training etc. You can see this change quite sharply in cities, especially in big cities.

Fourth, over the past decade or so, certain new services such as those based on information and communication technology have become important and essential. The production of these services has been rising rapidly. In Chapter 4, we shall see examples of these new services and the reasons for their expansion.

However, you must remember that not all of the service sector is growing equally well. Service sector in India employs many different kinds of people. At one end there are a limited number of services that employ highly skilled and educated workers. At the other end, there are a very large number of workers engaged in services such as small shopkeepers, repair persons, transport persons, etc. These people barely manage to earn a living and yet they perform these services because no alternative opportunities for work are available to them. Hence, only a part of this sector is growing in importance. You shall read more about this in the next section.

### Where are most of the people employed?

Graph 2 presents percentage share of the three sectors in GDP. Now you can directly see the changing importance of the sectors over the forty years.

Graph 2 : Share of Sectors in GDP (%)




A remarkable fact about India is that while there has been a change in the share of the three sectors in GDP, a similar shift has not taken place in employment. Graph 3 shows the share of employment in the three sectors in 1977-78 and 2017-18. The primary sector continues to be the largest employer even now.

Graph 3 : Share of Sectors in Employment (%)




Why didn't a similar shift out of primary sector happen in case of employment? It is because not enough jobs were created in the secondary and tertiary sectors.



AP SCERT

ప్రాథమిక, ద్వితీయ రంగాల అభివృద్ధి ఎక్కువయ్యే కొద్దీ అటువంటి సేవలకు మరింత గిరాకీ పెరుగుతుంది.

మూడవది, ఆదాయ స్థాయి పెరిగే కొద్దీ కొన్ని వర్గాల ప్రజలు బయట తినడం, పర్యాటకం, షాపింగ్, ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రైవేట్ పాఠశాలలు, వృత్తిపరమైన శిక్షణ మొదలైన చాలా సేవలను కోరుకోవడం ప్రారంభిస్తారు. మీరు నగరాల్లో, ముఖ్యంగా పెద్ద నగరాల్లో ఈ మార్పును చాలా బాగా చూడవచ్చు.

నాల్గవది, గత దశాబ్ద కాలంగా సమాచార మరియు ప్రసార సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడిన కొన్ని కొత్త సేవలు ముఖ్యమైనవిగా, అత్యవసరమైనవిగా మారాయి. ఈ సేవల ఉత్పత్తి చాలా వేగంగా పెరుగుతూ ఉన్నది. అధ్యాయం 4లో ఈ కొత్త సేవలకు ఉదాహరణలు మరియు వాటి యొక్క విస్తరణకు గల కారణాలను మనం చూస్తాము.

అయినప్పటికీ సేవారంగంలోని అన్ని రంగాలు సమానంగా అభివృద్ధి చెందడం లేదని మీరు గుర్తుంచుకోవాలి. భారతదేశంలోని సేవారంగం అనేక రకాల వ్యక్తులకు ఉపాధి కల్పిస్తోంది. ఒకవైపు అధిక నైపుణ్యం కలిగిన మరియు విద్యావంతులైన కార్మికులను నియమించే సేవలు పరిమిత సంఖ్యలో ఉన్నాయి. మరొకవైపు చిన్న దుకాణ దారులు, మరమ్మతులు చేసేవారు, రవాణా చేసే వ్యక్తులు మొదలైన సేవలలో నిమగ్నమైన కార్మికులు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఈ వ్యక్తులు వీటి పైనే ఆధారపడి జీవనోపాధిని పొందలేరు. అయినప్పటికీ వారి సేవలను అందిస్తారు. ఎందుకంటే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు అందుబాటులో లేవు. అందువల్ల ఈ రంగంలో ఒక భాగానికి మాత్రమే ప్రాముఖ్యత పెరుగుతున్నది. దీని గురించి మీరు తదుపరి విభాగంలో మరింత చదువుతారు.

## ఎక్కువ మంది ఎక్కడ ఉపాధి పొందుతున్నారు?

స్థూల దేశీయోత్పత్తిలో మూడు రంగాల శాతాన్ని రేఖాచిత్రం 2 తెలియజేస్తుంది. ఇప్పుడు మీరు గత నలభై సంవత్సరాలలో ఈ రంగాల యొక్క మారుతున్న ప్రాముఖ్యతను నేరుగా చూడవచ్చు.

**రేఖాచిత్రం 2 : స్థూలదేశీయోత్పత్తిలో వివిధ రంగాల వాటా (%)**




భారతదేశం గురించి చెప్పుకోదగ్గ వాస్తవం ఏమిటంటే, స్థూలదేశీయోత్పత్తిలో మూడు రంగాలలో మార్పు స్పష్టంగా ఉన్నప్పటికీ ఉపాధిలో అలాంటి మార్పు జరగలేదు. రేఖాచిత్రం 3 1977-78 మరియు 2017-18 లలో మూడు రంగాలలో గల ఉపాధి వాటాను చూపుతుంది. ఇప్పటికీ ప్రాథమిక రంగమే అతిపెద్ద ఉపాధి కల్పనాదారుగా కొనసాగుతూ ఉన్నది.

**రేఖాచిత్రం 3: ఉపాధిలో వివిధ రంగాల వాటా (%)**




ఉపాధి విషయంలో ప్రాథమిక రంగంలో అలాంటి మార్పు ఎందుకు జరగలేదు? ఎందుకంటే ద్వితీయ, తృతీయ రంగాలలో తగినంత ఉద్యోగాలు కల్పించలేదు.

AP SCERT

Even though industrial output or the production of goods went up by more than nine times during the period, employment in the industry went up by around three times. The same applies to the tertiary sector as well. While production in the service sector rose by 14 times, employment in the service sector rose around five times.

As a result, more than half of the workers in the country are working in the primary sector, mainly in agriculture, producing only about one sixth of the GDP. In contrast to this, the secondary and tertiary sectors produce the rest of the produce whereas they employ less about half the people. Does this mean that the workers in agriculture are not producing as much as they could?

What it means is that there are more people in agriculture than is necessary. So, even if you move a few people out, production will not be affected. In other words, workers in the agricultural sector are **underemployed**.



For instance, take the case of a small farmer, Laxmi, owning about two hectares of unirrigated land dependent only on rain and growing crops, like *jowar* and *arhar*. All five members of her family work in the plot throughout the year. Why? They have nowhere else to go for work. You will see that everyone is working, none remains idle, but in actual fact, their **labour effort** gets divided. Each one is doing some work but no one is fully employed. This is the situation of underemployment, where people are apparently working but all of them are made to work less than their potential. **This kind of underemployment is hidden in contrast to someone who does not have a job and is clearly visible as unemployed. Hence, it is also called disguised unemployment.**

Now, supposing a landlord, Sukhram, comes and hires one or two members of the family to work on his land. Laxmi's family is now able to earn some extra income through wages. Since you do not need five people to look after that small plot, two people moving out does not affect production on their farm. In the above example, two people may move to work in a factory. Once again the earnings of the family would increase and they would also continue to produce as much from their land.

There are lakhs of farmers like Laxmi in India. This means that even if we remove a lot of people from agricultural sector and provide them with proper work elsewhere, agricultural production will not suffer. The incomes of the people who take up other work would increase the total family income.

This underemployment can also happen in other sectors. For example there are thousands of casual workers in the service sector in urban areas who search for daily employment. They are employed as painters, plumbers, repair persons and others doing odd jobs. Many of them don't find work everyday. Similarly, we see other people of the service sector on the street pushing a cart or selling something where **they may spend the whole day but earn very little.** They are doing this work because they do not have better opportunities.

ఈ కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి లేదా వస్తువుల ఉత్పత్తి తొమ్మిది రెట్లు పెరిగినప్పటికీ పరిశ్రమల్లో ఉపాధి సుమారు మూడు రెట్లు మాత్రమే పెరిగింది. అదే విధంగా ఇది తృతీయ రంగానికి కూడా వర్తిస్తుంది. సేవా రంగంలో ఉత్పత్తి 14 రెట్లు పెరిగినప్పటికీ ఉపాధి దాదాపు 5 రెట్లు పెరిగింది.

ఫలితంగా దేశంలో సగానికి పైగా కార్మికులు ప్రాథమిక రంగంలో ప్రధానంగా వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారు. స్థూలదేశీయోత్పత్తిలో ప్రాథమిక రంగం ఆరవ వంతు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నది. దీనికి విరుద్ధంగా ద్వితీయ మరియు తృతీయ రంగాలు మిగిలిన ఉత్పత్తిని అందిస్తున్నాయి. అయితే అవి సగం కంటే తక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. అంటే వ్యవసాయంలో పనిచేసే కార్మికులు తమ శక్తి మేరకు ఉత్పత్తి చేయడం లేదని దీని అర్థమా ?

వ్యవసాయంలో అవసరమైన దాని కంటే ఎక్కువ మంది ఉన్నారని దీని అర్థం. కాబట్టి మీరు కొంతమందిని బయటకు తరలించినా ఉత్పత్తి ప్రభావితం కాదు. మరొక మాటలో చెప్పాలంటే వ్యవసాయ రంగంలో కార్మికులు **అల్ప ఉపాధి**ని పొందుతున్నారు.

ఉదాహరణకు లక్ష్మి అనే చిన్న రైతును తీసుకుందాం. ఆమెకు కేవలం వర్షాధారమైన సాగు నీటి వసతిలేని రెండు హెక్టార్ల భూమి ఉంది. ఆమె జొన్న, కందులు వంటి పంటలు పండిస్తుంది. ఆమె కుటుంబంలోని ఐదుగురు సభ్యులు సంవత్సరం అంతా అందులోనే పనిచేస్తారు. ఎందుకు? వాళ్లకు పనిచేయడానికి వేరే పని లేదు. ఎవరూ ఖాళీగా లేకుండా అందరూ పనిచేస్తున్నట్లు మీరు గమనిస్తారు. కానీ వాస్తవానికి. వారి **శ్రామిక కృషి** విభజించబడుతుంది. ప్రతి ఒక్కరు ఏదో ఒక పని చేస్తున్నారు కానీ ఎవరూ పూర్తిస్థాయి ఉపాధిని పొందలేదు. ఇది అల్పఉపాధి యొక్క పరిస్థితి. ఇక్కడ అందరూ పని చేస్తున్నట్లు ఉంటుంది. కానీ వారందరికీ తమ పూర్తి సామర్థ్యానికి తగినట్టుగా పని ఉండదు. **పని లేక స్పష్టంగా నిరుద్యోగిగా కనపడేవారికి విరుద్ధంగా ఈ రకమైన అల్ప ఉపాధి అనేది ఎవరికీ కనపడదు. అందుకే దీనిని ప్రచ్ఛన్న నిరుద్యోగం అని కూడా అంటారు.**



ఇప్పుడు సుఖ్ రామ్ అనే ఒక భూస్వామి ఈ కుటుంబంలోని ఒకరిద్దరిని తన భూమిలో పనిచేయడానికి పెట్టుకున్నాడని అనుకుందాం. దీనివల్ల లక్ష్మి కుటుంబానికి వేతనాల ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుంది. వాళ్లకున్న తక్కువ భూమిలో ఐదుగురు పని చేయవలసిన అవసరం లేదు. ఇద్దరు బయట పనికి వెళ్లడం వలన వారి ఉత్పత్తి దెబ్బ తినదు. పై ఉదాహరణలో ఇద్దరు పరిశ్రమల్లో పనిచేయడానికి కూడా వెళ్లి ఉండవచ్చు. తద్వారా ఆ కుటుంబ సంపాదన పెరుగుతుంది. వారి భూమి నుండి వారు అంతే ఉత్పత్తిని చేయగలరు.

భారతదేశంలో లక్ష్మి లాంటి రైతులు లక్షల మంది ఉన్నారు. దీని అర్థం వ్యవసాయ రంగం నుండి చాలా మందిని తొలగించి వారికి తగిన పనిని వేరేచోట కల్పించినా వ్యవసాయ ఉత్పత్తి ప్రభావితం కాదు. వేరే పనిని చేపట్టే సభ్యుల ఆదాయం మొత్తం కుటుంబ ఆదాయాన్ని పెంచుతుంది.

ఈ రకమైన అల్ప ఉపాధి ఇతర రంగాలలో కూడా ఏర్పడవచ్చు. ఉదాహరణకు పట్టణ ప్రాంతాలలో, సేవారంగంలో, రోజు కూలీ కోసం వెతుక్కునే దినసరి కార్మికులు వేలాదిగా ఉన్నారు. వారు రంగులు వేసేవారుగా, నీటి పైపుల పనిచేసే వారుగా, మరమ్మతులు చేసే వారుగా ఉపాధి పొందగా ఇంకొందరు చిన్నా చితక పనులు చేస్తున్నారు. వీళ్లలో చాలామందికి ప్రతిరోజూ పని దొరకదు. అదేవిధంగా సేవారంగంలోని కొందరు బండిని తోసుకుంటూ లేదా ఏదైనా అమ్ముకుంటూ ఉండే వాళ్ళను మనం చూస్తుంటాము. **వారు రోజంతా ఆ పని చేస్తారు కానీ చాలా తక్కువగా సంపాదిస్తారు.** మెరుగైన అవకాశాలు లేనందున వీరు ఈ పనులు చేస్తున్నారు.

AP SCERT

## LET'S WORK THESE OUT

1. Complete the table using the data given in Graphs 2 and 3 and answer the question that follows. Ignore if data are not available for some years.

### TABLE 2.2 SHARE OF PRIMARY SECTOR IN GDP AND EMPLOYMENT

| | 1973-74 | 1977-78 | 2013-14 | 2017-18 |
|---|---|---|---|---|
| Share in GDP | | | | |
| Share in employment | | | | |

What are the changes that you observe in the primary sector over a span of forty years?

2. Choose the correct answer:

   Underemployment occurs when people

   (i) do not want to work
   (ii) are working in a lazy manner
   (iii) are working less than what they are capable of doing
   (iv) are not paid for their work

3. Compare and contrast the changes in India with the pattern that was observed for developed countries. What kind of changes between sectors were desired but did not happen in India?

4. Why should we be worried about underemployment?



NCERT

### How to Create More Employment?

From the above discussion, we can see that there continues to be considerable underemployment in agriculture. There are also people who are not employed at all. In what ways can one increase employment for people? Let us look at some of them.

Take the case of Laxmi with her two-hectare plot of unirrigated land. The government can spend some money or banks can provide a loan, to construct a well for her family to irrigate the land. Laxmi will then be able to irrigate her land and take a second crop, wheat, during the *rabi* season. Let us suppose that one hectare of wheat can provide employment to two people for 50 days (including sowing, watering, fertiliser

## మనం ఇప్పుడు వీటిని సాధన చేద్దాం

1. రేఖాచిత్రం 2 మరియు 3లో ఇవ్వబడిన గణాంకాలను ఉపయోగించి క్రింది పట్టికను పూర్తి చేయండి. క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి. కొన్ని సంవత్సరాలకు గణాంకాలు అందుబాటులో లేకపోతే వాటిని వదిలేయండి.

**పట్టిక 2.2 స్థూలదేశీయోత్పత్తి, ఉపాధిలో ప్రాథమిక రంగం వాటా**

| | 1973-74 | 1977-78 | 2013-14 | 2017-18 |
|---|---|---|---|---|
| GDPలో వాటా | | | | |
| ఉపాధిలో వాటా | | | | |

40 సంవత్సరాల వ్యవధిలో ప్రాథమిక రంగంలో మీరు గమనించిన మార్పులు ఏమిటి?

2. సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

అల్ప ఉపాధి ఎప్పుడు ఏర్పడుతుందంటే, ప్రజలు.

i) పని వద్దు అని అనుకుంటే

ii) సోమరితనంతో పని చేస్తున్నప్పుడు

iii) వారు చేయగలిగిన దానికంటే తక్కువ పని చేస్తున్నప్పుడు

iv) వారి పనికి జీతం ఇవ్వనప్పుడు.

3. అభివృద్ధి చెందిన దేశాలలో గమనించిన నమూనాకు భారతదేశంలోని మార్పులకు గల పోలికలు భేదాలను సరిపోల్చండి. రంగాల మధ్య ఎలాంటి మార్పులు జరగాలని కోరుకున్నారు కానీ భారతదేశంలో ఏవి జరగలేదు?

4. అల్ప ఉపాధి గురించి మనం ఎందుకు ఆందోళన చెందాలి?



### ఎక్కువ ఉపాధిని ఎలా సృష్టించాలి?

పై చర్చ నుండి వ్యవసాయ రంగంలో గణనీయమైన స్థాయిలో అల్ప ఉద్యోగిత కొనసాగుతూ ఉందని మనం చూడవచ్చు. అసలు ఉపాధే లేని వ్యక్తులు కూడా ఉన్నారు. ఏ ఏ విధాలుగా ప్రజలకు ఉపాధిని పెంచవచ్చు? వాటిలో కొన్నింటిని మనం ఇప్పుడు చూద్దాం.

రెండు హెక్టార్ల సాగునీటి సదుపాయం లేని భూమి గల లక్ష్మి విషయమే తీసుకోండి. భూమికి సాగునీరు అందించడానికి గాను, ఆమె కుటుంబం కోసం ఒక బావిని నిర్మించుకోవడానికిగాను ప్రభుత్వం కొంత డబ్బు ఖర్చు చేయవచ్చు లేదా బ్యాంకులు రుణాన్ని అందివ్వవచ్చు. అప్పుడు లక్ష్మి తన భూమికి సాగునీరు అందించి, రబీ కాలంలో గోధుమను రెండవ పంటగా సాగు చేయగలుగుతుంది. ఒక హెక్టారు గోధుమ పంట (విత్తడం, నీళ్లు పెట్టడం, ఎరువులు చల్లడం, కోత కోయడం వంటి పనులతో కలిపి) ఇద్దరు వ్యక్తులకు 50 రోజుల పాటు ఉపాధిని అందించగలదని అనుకుందాం.

AP SCERT

application and harvesting). So, two more members of the family can be employed in her own field. Now suppose a new dam is constructed and canals are dug to irrigate many such farms. This could lead to a lot of employment generation within the agricultural sector itself reducing the problem of underemployment.

Now, suppose Laxmi and other farmers produce much more than before. They would also need to sell some of this. For this they may be required to transport their products to a nearby town. If the government invests some money in transportation and storage of crops, or makes better rural roads so that mini-trucks reach everywhere several farmers like Laxmi, who now have access to water, can continue to grow and sell these crops. This activity can provide productive employment to not just farmers but also others such as those in services like transport or trade.

Laxmi's need is not confined to water alone. To cultivate the land, she also needs seeds, fertilisers, agricultural equipment and pumpsets to draw water. Being a poor farmer, she cannot afford many of these. So, she will have to borrow money from moneylenders and pay a high rate of interest. If the local bank gives her credit at a reasonable rate of interest, she will be able to buy all these in time and cultivate her land. This means that along with water, we also need to provide cheap agricultural credit to the farmers for farming to improve. We will look at some of these needs in Chapter 3, Money and Credit.

*Gur Making in Haryana*



Another way by which we can tackle this problem is to identify, promote and locate industries and services in semi-rural areas where a large number of people may be employed. For instance, suppose many farmers decide to grow *arhar* and chickpea (pulse crops). Setting up a *dal* mill to procure and process these and sell in the cities is one such example. Opening a cold storage could give an opportunity for farmers to store their products like potatoes and onions and sell them when the price is good. In villages near forest areas, we can start honey collection centres where farmers can come and sell wild honey. It is also possible to set up industries that process vegetables and agricultural produce like potato, sweet potato, rice, wheat, tomato, fruits, which can be sold in outside markets. This will provide employment in industries located in semi-rural areas and not necessarily in large urban centres.

*What groups of people do you think are unemployed or underemployed in your area? Can you think of some measures that could be taken up for them?*

Do you know that in India about 60 per cent of the population belongs to the age group 5-29 years? Out of this, only about 51 per cent are attending educational institutions. The rest and particularly those aged less than 18 years may be at home

అంటే కుటుంబంలోని ఇంకో ఇద్దరు వ్యక్తులకు ఆమెకున్న భూమిలో ఉపాధి కల్పించవచ్చు. ఒక ఆనకట్ట కట్టి ఇటువంటి అనేక రైతుల భూములకు సాగునీరు అందించడానికి కాలువలు తవ్వారు అనుకుందాం. ఇది వ్యవసాయ రంగంలోనే ఉపాధి అవకాశాలు ఏర్పరిచి అల్ప ఉపాధి సమస్యను తగ్గించవచ్చు.

లక్ష్మి, ఇంకా ఇతర రైతులు మునుపటి కంటే ఎక్కువ పంట పండిస్తున్నారని అనుకుందాం. దీంట్లో కొంత వాళ్లు అమ్మాల్సి కూడా ఉంటుంది. దీని కోసం దగ్గరలోని పట్టణానికి తమ ఉత్పత్తులను వారు రవాణా చేయాల్సి ఉంటుంది. పంటలు నిల్వ చేయడానికి, రవాణాకు ప్రభుత్వం కొంత పెట్టుబడులు పెడితే లేదా చిన్న లారీలు అన్ని ప్రాంతాలకు చేరేలా మెరుగైన రోడ్లు నిర్మిస్తే లక్ష్మి వంటి రైతులకు ఇప్పుడు సాగునీరు అందుబాటులో ఉండటం వలన పంటలు పండించడం, ఈ పంటలని మార్కెట్లో అమ్మడం కూడా చేయగలరు. ఇటువంటి కార్యకలాపాల ద్వారా రైతులకే కాకుండా రవాణా లేదా వ్యాపారం వంటి సేవలలో ఉన్న వాళ్లకు కూడా ఉత్పాదక ఉపాధి దొరుకుతుంది.

లక్ష్మి అవసరాలు నీటికి మాత్రమే పరిమితం కాలేదు. భూమిని సాగు చేయడానికి ఆమెకు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు మరియు నీటిని తోడడానికి పంపు సెట్లు వంటివి కూడా కావాలి. పేద రైతు కావడం వలన ఆమె వీటిల్లో చాలా వాటిని కొనుక్కోలేదు. కాబట్టి ఆమె వడ్డీ వ్యాపారస్తుల వద్ద నుంచి అప్పు చేయాల్సి ఉంటుంది.

హర్యానాలో బెల్లం తయారీ



దీనికి అధిక వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. స్థానిక బ్యాంకు సరసమైన వడ్డీకి సకాలంలో అప్పు అందించగలిగితే వీటన్నిటిని ఆమె సకాలంలో కొనుక్కొని భూమిని సాగు చేయగలుగుతుంది. అంటే వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలంటే సాగునీటితో పాటు రైతులకు తక్కువ వడ్డీకి వ్యవసాయ పరపతి అందించాల్సి ఉంటుంది. ఈ అవసరాలలో కొన్నింటిని గురించి మనం 3వ అధ్యాయం ద్రవ్యం మరియు పరపతిలో చూద్దాం.

కొంచెం పెద్ద పెద్ద గ్రామాలలో చాలామందికి ఉపాధి కల్పించేలా పరిశ్రమలు, సేవలను గుర్తించి, ప్రోత్సహించి మరియు అక్కడ స్థాపించేలా చూడటం ఈ సమస్యను పరిష్కరించడానికి గల మరొక మార్గం. ఉదాహరణకు చాలామంది రైతులు కందిపప్పు, శనగలు పండించాలని అనుకోవచ్చు. వీటిని కొనుగోలు చేసి, ప్రాసెస్ చేసి(ఉద్గ్రహణం), పట్టణ ప్రాంతాలలో అమ్మడానికి పప్పు మిల్లును స్థాపించడం ఒక ఉదాహరణ. శీతల గిడ్డంగులను ప్రారంభించడం వలన బంగాళదుంపలు, ఉల్లి వంటి ఉత్పత్తులను నిల్వ చేసుకొని, ధర బాగున్నపుడు వాటిని అమ్ముకోగల అవకాశం రైతులకు కలుగుతుంది. అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉన్న గ్రామాలలో తేనె సేకరణ కేంద్రాలు ప్రారంభించవచ్చు. అటవీ తేనెను రైతులు అక్కడకి తెచ్చి అమ్మగలరు. బయట మార్కెట్లలో విక్రయించగలిగే బంగాళదుంపలు, చిలగడ దుంపలు, బియ్యం, గోధుమలు, టమోటా పండ్లు వంటి వ్యవసాయ ఉత్పత్తులను మరియు కూరగాయలను ప్రాసెస్ చేసే (ఉద్గ్రహణం) పరిశ్రమలు స్థాపించడం కూడా సాధ్యమవుతుంది. ఇది పెద్ద పట్టణాలలోనే కాకుండా కొంచెం పెద్ద పెద్ద గ్రామాలలో ఉండే పరిశ్రమలలో కూడా ఉపాధిని కల్పిస్తుంది.

> మీ ప్రాంతంలో ఏ వర్గాల ప్రజలు నిరుద్యోగులుగా లేదా అల్ప ఉపాధి పొందుతున్న వారిగా ఉన్నారని మీరు అనుకుంటున్నారు? వారి కోసం చేపట్టగలిగే కొన్ని చర్యలు మీరు ఆలోచించగలరా?

భారతదేశంలో సుమారు 60 శాతం మంది 5 నుండి 29 సంవత్సరాల మధ్య వయో వర్గానికి చెందిన వారనేది మీకు తెలుసా? ఇందులో విద్యాసంస్థలకు హాజరవుతున్నది సుమారు 51 శాతం మాత్రమే. మిగిలిన వారు ముఖ్యంగా 18 సంవత్సరాలలోపు

or many of them may be working as child labourers. If these children are to attend schools, we will require more buildings, more teachers and other staff. A study conducted by the erstwhile Planning Commission (now known as NITI Aayog) estimates that nearly 20 lakh jobs can be created in the education sector alone. Similarly, if we are to improve the health situation, we need many more doctors, nurses, health workers etc. to work in rural areas. These are some ways by which jobs would be created and we would also be able to address the important aspects of development talked about in Chapter 1.

Every state or region has potential for increasing the income and employment for people in that area. It could be tourism, or regional craft industry, or new services like IT. Some of these would require proper planning and support from the government. For example, the same study by the Planning Commission says that if tourism as a sector is improved, every year we can give additional employment to more than 35 lakh people.

We must realise that some of the suggestions discussed above would take a long time to implement. For the short-term, we need some quick measures. Recognising this, the central government in India made a law implementing the **Right to Work** in about 625 districts of India. It is called **Mahatma Gandhi National Rural Employment Guarantee Act 2005 (MGNREGA 2005**). Under MGNREGA 2005, all those who are able to, and are in need of, work in rural areas are guaranteed 100 days of employment in a year by the government. If the government fails in its duty to provide employment, it will give unemployment allowances to the people. The types of work that would in future help to increase the production from land will be given preference under the Act.



## LET'S WORK THESE OUT

1. Why do you think MGNREGA 2005 is referred to as ' Right to work' ?
2. Imagine that you are the village head. In that capacity suggest some activities that you think should be taken up under this Act that would also increase the income of people? Discuss.
3. How would income and employment increase if farmers were provided with irrigation and marketing facilities?
4. In what ways can employment be increased in urban areas?

ఉన్నవారు ఇంట్లో ఉంటున్నారు లేదా వీరిలో చాలామంది బాల కార్మికులుగా పనిచేస్తుండవచ్చు. ఈ పిల్లలు పాఠశాలకు హాజరు కావాలంటే మనకు మరిన్ని భవనాలు, ఎక్కువ మంది ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది అవసరం. పూర్వపు ప్రణాళిక సంఘం (ప్రస్తుతం NITI Aayog) నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం కేవలం విద్యారంగంలోనే దాదాపు 20 లక్షల ఉద్యోగాలు సృష్టించవచ్చని అంచనా వేసింది. అదేవిధంగా మనం ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరచాలనుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయడానికి మనకు చాలామంది డాక్టర్లు, నర్సులు ఆరోగ్య కార్యకర్తలు మొదలగు వారు అవసరం అవుతారు. ఇవి ఉద్యోగాలు సృష్టించడానికి గల కొన్ని మార్గాలు. వీటి ద్వారా ఒకటవ అధ్యాయంలో చర్చించిన అభివృద్ధి యొక్క ముఖ్యమైన అంశాలను కూడా మనం పరిష్కరించవచ్చు.

ప్రతి రాష్ట్రం లేదా ప్రాంతం ఆ ప్రాంతంలోని వ్యక్తుల ఆదాయాన్ని, ఉపాధిని పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. అది పర్యాటకం కావచ్చు లేదా ప్రాంతీయ చేతి వృత్తుల పరిశ్రమ లేదా ఐటీ వంటి కొత్త సేవలు కావచ్చు. వీటిలో కొన్నింటికి సరైన ప్రణాళిక, ప్రభుత్వం నుండి మద్దతు అవసరం. ఉదాహరణకు ఇదే విషయంపై ప్రణాళికా సంఘం చేసిన అధ్యయనం ప్రకారం ఒకవేళ పర్యాటకాన్ని ఒక రంగంగా అభివృద్ధి చేస్తే ప్రతి సంవత్సరం 35 లక్షల మందికి పైగా అదనపు ఉపాధిని మనం కల్పించవచ్చు.

పైన చర్చించిన కొన్ని సూచనలు అమలు చేయడానికి చాలా సమయం పడుతుందని మనం గ్రహించాలి. స్వల్ప కాలానికి మనకు కొన్ని త్వరిత చర్యలు అవసరం. దీనిని గుర్తించి భారతదేశంలోని కేంద్ర ప్రభుత్వం **పని హక్కు** చట్టాన్ని చేసి, భారతదేశంలో దాదాపు 625 జిల్లాల్లో అమలు చేస్తూ ఉన్నది. దీనినే **మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 (MGNREGA 2005)** అంటారు. ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయగలిగిన, పని అవసరమైన వారందరికీ ఏడాదిలో 100 రోజులపాటు ఉపాధికి ప్రభుత్వం హామీ ఇస్తుంది. ఒకవేళ ఉపాధి కల్పించడం అనే తన కర్తవ్య నిర్వహణలో ప్రభుత్వం విఫలమైతే ప్రజలకు నిరుద్యోగ భృతి ఇస్తుంది. భవిష్యత్తులో భూమి నుంచి ఉత్పత్తిని పెంచడానికి సహాయపడే పనులకు ఈ చట్టం కింద ప్రాధాన్యత ఇస్తారు





## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. ఈ MGNREGA 2005 పథకాన్ని పని హక్కుగా సూచిస్తున్నారని మీరు ఎందుకు అనుకుంటున్నారు?
2. మిమ్మల్ని గ్రామ పెద్దగా ఊహించుకోండి. మీరు ఆ హోదాలో ప్రజల ఆదాయాన్ని పెంచే విధంగా ఈ చట్టం క్రింద చేపట్టాలని భావిస్తున్న కొన్ని కార్యకలాపాలను సూచించండి. వాటిపై చర్చించండి.
3. నీటిపారుదల, మార్కెటింగ్ సదుపాయాలు రైతులకు కల్పిస్తే ఆదాయం మరియు ఉపాధి ఎలా పెరుగుతుంది?
4. పట్టణ ప్రాంతాల్లో ఏ ఏ మార్గాల్లో ఉపాధిని పెంచవచ్చు?

AP SCERT

## DIVISION OF SECTORS AS ORGANISED AND UNORGANISED

Let us examine another way of classifying activities in the economy. This looks at the way people are employed. What are their conditions of work? Are there any rules and regulations that are followed as regards their employment?

### Kanta

*Kanta works in an office. She attends her office from 9.30 a.m. to 5.30 p.m. She gets her salary regularly at the end of every month. In addition to the salary, she also gets provident fund as per the rules laid down by the government. She also gets medical and other allowances. Kanta does not go to office on Sundays. This is a paid holiday. When she joined work, she was given an appointment letter stating all the terms and conditions of work.*





### Kamal

*Kamal is Kanta's neighbour. He is a daily wage labourer in a nearby grocery shop. He goes to the shop at 7:30 in the morning and works till 8:00 p.m. in the evening. He gets no other allowances apart from his wages. He is not paid for the days he does not work. He has therefore no leave or paid holidays. Nor was he given any formal letter saying that he has been employed in the shop. He can be asked to leave anytime by his employer.*

*Do you see the differences in the conditions of work between Kanta and Kamal?*

Kanta works in the **organised** sector. Organised sector covers those enterprises or places of work where the terms of employment are regular and therefore, people have assured work. They are registered by the government and have to follow its rules and regulations which are given in various laws such as the Factories Act, Minimum Wages Act, Payment of Gratuity Act, Shops and Establishments Act etc. It is called organised because it has some formal processes and procedures. Some of these people may not be employed by anyone but may work on their own but they too have to register themselves with the government and follow the rules and regulations.

Workers in the organised sector enjoy security of employment. They are expected to work only a fixed number of hours. If they work more, they have to be paid overtime by the employer. They also get several other benefits from the employers. What are

# వ్యవస్థీకృత మరియు అవ్యవస్థీకృతమైనవిగా రంగాల విభజన

ఆర్థిక వ్యవస్థలోని కార్యకలాపాలను వర్గీకరించే మరొక మార్గాన్ని మనం ఇప్పుడు పరిశీలిద్దాం. ఇది ప్రజలు ఉపాధి పొందుతున్న విధానాన్ని పరిశీలిస్తుంది. వారి పని పరిస్థితులు ఏమిటి? వారి ఉపాధికి సంబంధించి అనుసరిస్తున్న నియమ నిబంధనలు ఏమైనా ఉన్నాయా?

### కాంత

కాంత ఒక కార్యాలయంలో పనిచేస్తుంది ఆమె ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5:30 గం. వరకు కార్యాలయానికి హాజరవుతుంది. ప్రతి నెల చివరలో ఆమె జీతం విధిగా పొందుతుంది. జీతంతో పాటు ప్రభుత్వ నియమాల ప్రకారం భవిష్య నిధి, పిఎఫ్ కూడా ఆమె పొందుతుంది. ఆమెకి వైద్య, ఇతర భత్యాలు కూడా లభిస్తాయి. కాంత ఆదివారం నాడు కార్యాలయానికి వెళ్ళదు. ఇది ఈమెకి వేతనంతో కూడిన సెలవు దినం. ఆమె పనిలో చేరినప్పుడు పని షరతులు, నిబంధనలన్నీ పేర్కొంటూ ఆమెకు నియామక పత్రం ఇచ్చారు.





### కమల్

కమల్ కాంత యొక్క పొరుగువాడు. దగ్గరలో ఉన్న కిరాణా షాపులో అతనొక దినసరి కూలీ. అతను ఉదయం 7:30గం.లకు దుకాణానికి వెళ్లి రాత్రి 8 గం.ల వరకు పనిచేస్తాడు. అతను తన వేతనంతో పాటు ఏ ఇతర భత్యాన్నీ పొందడు. పనిచేయని రోజులకు అతనికి జీతం ఇవ్వరు. అందువల్ల అతనికి సెలవు లేదా వేతనంతో కూడిన సెలవులు లేవు. కిరాణా షాపులో నియమించుకున్నట్లుగా అధికారికంగా నియామకపత్రం కూడా ఇవ్వలేదు. అతని యజమాని ఎప్పుడైనా అతనిని పని మానుకోమని చెప్పవచ్చు.

కాంత మరియు కమల్‌ల మధ్య పని పరిస్థితుల్లో గల భేదాలను మీరు గమనించగలరా?

కాంత **వ్యవస్థీకృత రంగం**లో పనిచేస్తుంది. ఉపాధి షరతులు విధిగా ఉండే, ప్రజలకు పని భద్రతను కల్పించే సంస్థలు లేదా పని ప్రదేశాలన్నీ వ్యవస్థీకృతరంగం క్రిందకి వస్తాయి. ఇవి ప్రభుత్వం వద్ద నమోదు చేసుకుని ఉంటాయి కాబట్టి. కర్మాగారాల చట్టం, కనీస వేతనాల చట్టం, గ్రాడ్యుటీ చెల్లింపు చట్టం, దుకాణాలు మరియు సంస్థల ఏర్పాటు చట్టం వంటి వాటిల్లో ఉన్న ప్రభుత్వ నియమ నిబంధనలను ఇవి అనుసరించాలి. కొన్ని నియత ప్రక్రియలు, విధానాలు దీనిలో ఉండటం వల్ల దీనిని వ్యవస్థీకృత రంగం అంటారు. వీరిలో కొందరిని ఎవరూ నియమించుకోరు. కానీ వారు సొంతంగా పనిచేయవచ్చు. అయితే వారు కూడా ప్రభుత్వం దగ్గర నమోదు చేసుకుని ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలి.

వ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు ఉద్యోగ భద్రత ఉంటుంది. వారు నిర్ధారిత గంటలు మాత్రమే పని చేయాల్సి ఉంటుంది. ఒకవేళ వారు అంతకంటే ఎక్కువ పనిచేస్తే యజమాని అదనపు సమయానికి వేతనం చెల్లించాలి. వారు యజమానుల నుంచి అనేక ఇతర ప్రయోజనాలు కూడా పొందుతారు.

these benefits? They get paid leave, payment during holidays, provident fund, gratuity etc. They are supposed to get medical benefits and, under the laws, the factory manager has to ensure facilities like drinking water and a safe working environment. When they retire, these workers get pensions as well.

In contrast, Kamal works in the unorganised sector. The **unorganised sector** is characterised by small and scattered units which are largely outside the control of the government. There are rules and regulations but these are not followed. Jobs here are low-paid and often not regular. There is no provision for overtime, paid leave, holidays, leave due to sickness etc. Employment is not secure. People can be asked to leave without any reason. When there is less work, such as during some seasons, some people may be asked to leave. A lot also depends on the whims of the employer. This sector includes a large number of people who are employed on their own doing small jobs such as selling on the street or doing repair work. Similarly, farmers work on their own and hire labourers as and when they require.

## LET'S WORK THESE OUT

1. Look at the following examples. Which of these are unorganised sector activities?
   (i) A teacher taking classes in a school
   (ii) A headload worker carrying a bag of cement on his back in a market
   (iii) A farmer irrigating her field
   (iv) A doctor in a hospital treating a patient
   (v) A daily wage labourer working under a contractor
   (vi) A factory worker going to work in a big factory
   (vii) A handloom weaver working in her house
2. Talk to someone who has a regular job in the organised sector and another who works in the unorganised sector. Compare and contrast their working conditions in all aspects.
3. How would you distinguish between organised and unorganised sectors? Explain in your own words.
4. The table below shows the estimated number of workers in India in the organised and unorganised sectors. Read the table carefully. Fill in the missing data and answer the questions that follow.

### TABLE 2.3 WORKERS IN DIFFERENT SECTORS (IN MILLIONS)

| Sector | Organised | Unorganised | Total |
|---|---|---|---|
| Primary | 1 | | 232 |
| Secondary | 41 | 74 | 115 |
| Tertiary | 40 | 88 | 128 |
| **Total** | **82** | | |
| **Total in Percentage** | | | **100%** |

- What is the percentage of people in the unorganised sector in agriculture?
- Do you agree that agriculture is an unorganised sector activity? Why?
- If we look at the country as a whole, we find that ———% of the workers in India are in the unorganised sector. Organised sector employment is available to only about ———% of the workers in India.

AP SCERT

ఈ ప్రయోజనాలు ఏమిటి? వేతనంతో కూడిన సెలవులు. సెలవులలో వేతనము, భవిష్య నిధి(provident fund), ఉచితార్థ పారితోషికం (gratuity) మొదలైన వాటిని పొందుతారు. వాళ్లు వైద్య సదుపాయం కూడా పొందాలి. చట్టం ప్రకారం త్రాగునీరు, సురక్షిత పని వాతావరణ సదుపాయాలను యజమానులు కల్పించాలి. పదవీ విరమణ చేసినప్పుడు పింఛన్ సదుపాయం కూడా పొందుతారు.

దీనికి భిన్నంగా కమల్, అవ్యవస్థీకృత రంగంలో పని చేస్తున్నాడు. చాలామటుకు ప్రభుత్వ నియంత్రణలో లేని చిన్న, వికీర్ణ సంస్థలు ఉండటం అనేది **అవ్యవస్థీకృత రంగ** లక్షణంగా ఉంటుంది. నియమ నిబంధనలు ఉంటాయి కానీ వాటిని పాటించరు. ఈ రంగంలోని ఉద్యోగాలకు తక్కువ జీతం చెల్లిస్తారు. ఉద్యోగాలు అనియతమైనవిగా ఉంటాయి. అదనపు పనికి అదనపు వేతనం, వేతనంతో కూడిన సెలవులు, సెలవులు, అనారోగ్య సెలవు దినాలు వంటివి కూడా ఉండవు. ఉపాధికి భద్రత ఉండదు. కారణం లేకుండా ప్రజలను పని నుండి వైదొలగమని చెప్పవచ్చు. కొన్ని కాలాల్లో పని తక్కువగా ఉన్నప్పుడు కొందరిని పని నుంచి వైదొలగమనవచ్చును. ఇది యజమానుల యొక్క ఇష్టాయిష్టాలపై చాలా ఆధారపడి ఉంటుంది. వీధిలో సరుకులు అమ్మడం లేదా మరమ్మతులు చేయడం వంటి చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ సొంతంగా ఉపాధి కల్పించుకున్న వాళ్లు ఈ రంగంలో పెద్ద సంఖ్యలో ఉన్నారు. అదే విధంగా స్వయం ఉపాధి పొందే రైతులు వారికి కావలసినప్పుడు కూలీలను పనిలో పెట్టుకుంటారు.

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. క్రింది ఉదాహరణలు చూడండి. వీటిలో ఏవి అవ్యవస్థీకృత రంగానికి చెందిన కార్యకలాపాలు?
   i) పాఠశాలలో తరగతులు తీసుకుంటున్న ఉపాధ్యాయుడు.
   ii) మార్కెట్లో తన వీపుపై సిమెంటు సంచిని మోసుకు వెళుతున్న కార్మికుడు.
   iii) తన పొలానికి నీరు పెడుతున్న రైతు.
   iv) రోగికి వైద్యం చేస్తున్న ఆసుపత్రిలోని వైద్యుడు.
   v) గుత్తేదారుడు (contractor) దగ్గర పని చేస్తున్న దినసరి వేతన శ్రామికుడు.
   vi) ఒక పెద్ద కర్మాగారంలో పని చేయడానికి వెళుతున్న ఒక కర్మాగార శ్రామికుడు.
   vii) తన ఇంట్లో పనిచేసే ఒక చేనేత శ్రామికుడు.
2. వ్యవస్థీకృత రంగంలో నియత ఉద్యోగం చేసే ఒక వ్యక్తితో, అవ్యవస్థీకృత రంగంలో పనిచేసే మరొక వ్యక్తితో మాట్లాడండి. అన్ని అంశాల్లో వారి పని పరిస్థితుల మధ్యగల పోలికలు, భేదాలు చెప్పండి.
3. వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల మధ్యగల భేదాలను ఎలా చెబుతారు? మీ సొంతమాటల్లో వివరించండి.
4. క్రింది పట్టిక భారతదేశంలోని వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగంలో పనిచేసే కార్మికుల అంచనా సంఖ్యను చూపిస్తుంది. పట్టికను జాగ్రత్తగా చదివి ఖాళీగా ఉన్న గడులను గణాంకాలతో పూరించి క్రింద గల ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

**పట్టిక 2.3 వివిధ రంగాల్లో గల కార్మికులు (మిలియన్లలో)**

| రంగం | వ్యవస్థీకృత | అవ్యవస్థీకృత | మొత్తం |
|---|---|---|---|
| ప్రాథమిక | 1 | | 232 |
| ద్వితీయ | 41 | 74 | 115 |
| తృతీయ | 40 | 88 | 128 |
| మొత్తం | **82** | | |
| మొత్తం శాతం | | | **100%** |

- వ్యవసాయంలో అవ్యవస్థీకృత రంగంలో పనిచేసే వారి శాతం ఎంత ?
- వ్యవసాయం ఒక అవవ్యవస్థీకృత రంగ కార్యకలాపమని మీరు అంగీకరిస్తారా? ఎందుకు?
- దేశం మొత్తాన్ని పరిశీలిస్తే భారతదేశంలో ——— % మంది కార్మికులు అవ్యవస్థీకృత రంగంలో ఉన్నట్లు మనం గుర్తించవచ్చు. భారతదేశంలో——— % మంది కార్మికులకు మాత్రమే వ్యవస్థీకృత రంగంలో ఉపాధి అందుబాటులో ఉంది.

AP SCERT

### How to Protect Workers in the Unorganised Sector?

The organised sector offers jobs that are the most sought-after. But the employment opportunities in the organised sector have been expanding very slowly. It is also common to find many organised sector enterprises in the unorganised sector. They adopt such strategies to evade taxes and refuse to follow laws that protect labourers. As a result, a large number of workers are forced to enter the unorganised sector jobs, which pay a very low salary. They are often exploited and not paid a fair wage. Their earnings are low and not regular. These jobs are not secure and have no other benefits.

Since the 1990s, it is also common to see a large number of workers losing their jobs in the organised sector. These workers are forced to take up jobs in the unorganised sector with low earnings. Hence, besides the need for more work, there is also a need for protection and support of the workers in the unorganised sector.

Who are these vulnerable people who need protection? In the rural areas, the unorganised sector mostly comprises of landless agricultural labourers, small and marginal farmers, sharecroppers and artisans (such as weavers, blacksmiths, carpenters and goldsmiths). Nearly 80 per cent of rural households in India are in small and marginal farmer category. These farmers need to be supported through adequate facility for timely delivery of seeds, agricultural inputs, credit, storage facilities and marketing outlets.

In the urban areas, unorganised sector comprises mainly of workers in small-scale industry, casual workers in construction, trade and transport etc., and those who work as street vendors, head load workers, garment makers, rag pickers etc. Small-scale industry also needs government's support for procuring raw material and marketing of output. The casual workers in both rural and urban areas need to be protected.

We also find that majority of workers from scheduled castes, tribes and backward communities find themselves in the unorganised sector. Besides getting the irregular and low paid work, these workers also face social discrimination. Protection and support to the unorganised sector workers is thus necessary for both economic and social development.



*When factories close down, many once regular workers are found selling goods or pushing a cart or doing some other odd job*

NCERT

**అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులను ఎలా రక్షించాలి?**

వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలను అందరూ కోరుకుంటారు కానీ ఈ రంగంలో ఉద్యోగ అవకాశాలు చాలా నెమ్మదిగా పెరుగుతున్నాయి. అవ్యవస్థీకృత రంగంలో అనేక వ్యవస్థీకృత రంగ సంస్థలు కూడా సాధారణంగా కనబడతాయి. వారు పన్నులు ఎగ్గొట్టటానికీ, కార్మికులను రక్షించే చట్టాలను అనుసరించకుండా నిరాకరించడానికీ ఇటువంటి వ్యూహాలను అవలంబిస్తున్నారు. ఫలితంగా చాలా తక్కువ జీతం వచ్చే అవ్యవస్థీకృత రంగ ఉద్యోగాల్లోకి పెద్ద సంఖ్యలో కార్మికులు ప్రవేశించేలా చేస్తున్నారు. వారిని తరచూ దోచుకుంటారు. వారికి సరైన వేతనం చెల్లించరు. వారి సంపాదన చాలా తక్కువ. అది కూడా విధిగా ఉండదు. ఈ ఉద్యోగాలు సురక్షితం కాదు. ఇతర సదుపాయాలు కూడా ఉండవు.

1990 ల నుండి వ్యవస్థీకృత (సంఘటిత) రంగంలో పెద్ద సంఖ్యలో కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోవడం చూశారు. ఈ కార్మికులు తక్కువ సంపాదనతో అవ్యవస్థీకృత రంగంలో ఉద్యోగాలు చేయవలసి వచ్చింది. అందువల్ల అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు ఎక్కువ పనితో పాటు రక్షణ మరియు మద్దతు అవసరం కూడా ఉంది.

రక్షణ అవసరమైన ఈ బాధిత ప్రజలు ఎవరు? గ్రామీణ ప్రాంతాలలోని భూమిలేని వ్యవసాయ కూలీలు, చిన్న, ఉపాంత రైతులు, కౌలు దారులు, చేతివృత్తుల వారు (చేనేత, కమ్మరి, వడ్రంగి, కంసాలి) అవ్యవస్థీకృత రంగంలో ఉన్నారు. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలలోని సుమారు 80 శాతం మంది కుటుంబాలు చిన్న, ఉపాంత రైతుల క్రిందకి వస్తారు. ఇటువంటి రైతులకు సకాలంలో విత్తనాలు, వ్యవసాయ ఉత్పాదకాలు, రుణ సదుపాయాలు, నిల్వ సౌకర్యాలు, విక్రయ కేంద్రాల వంటి వాటి ద్వారా మద్దతు అందించాలి.

పట్టణ ప్రాంతాలలో చిన్న తరహా పరిశ్రమలలోని కార్మికులు, భవన నిర్మాణం, వ్యాపారం మరియు రవాణా వంటి వాటిలో పనిచేసే దినసరి కూలీలు, వీధుల్లో అమ్మకాలు చేసేవారు, బరువులు మోసే వాళ్లు, బట్టలు కుట్టేవాళ్ళు, చిత్తు కాగితాలు ఏరుకునే వాళ్ళు మొదలైనవారు అవ్యవస్థీకృత రంగ కార్మికుల క్రిందికి వస్తారు. ముడి సరుకుల కొనుగోలుకు, ఉత్పత్తులు అమ్ముకోవడానికి చిన్న తరహా పరిశ్రమలకు కూడా ప్రభుత్వ మద్దతు కావాలి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని దినసరి కూలీలను రక్షించాల్సిన అవసరం ఉంది.

షెడ్యూల్డ్ కులాలు, తెగలు మరియు వెనుకబడిన తరగతులకు చెందిన అధిక శాతం కార్మికులు అవ్యవస్థీకృత రంగంలో ఉండటం మనం గమనించవచ్చు. రోజూ పని దొరకకపోవడం, తక్కువ వేతనం పొందే పనిని పొందడమే కాకుండా ఈ కార్మికులు సామాజిక వివక్షతను కూడా ఎదుర్కొంటారు. ఈ కారణాల వల్ల అవ్యవస్థీకృత రంగ కార్మికుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి రక్షణ, మద్దతు అవసరం.



*కర్మాగారాలు మూత పడినప్పుడు చాలామంది ఒకప్పటి నియత కార్మికులు వస్తువులను అమ్మడం లేదా బండిని తోయడం లేదా ఏదైనా చిన్నా చితకా పనులు చేయడం వంటివి చేస్తారు.*

AP SCERT

### LET'S RECALL

With so many activities taking place around us, one needs to use the process of classification to think in a useful manner. The criterion for classification could be many depending on what we desire to find out. The process of classification helps to analyse a situation.

In dividing the economic activities into three sectors — primary, secondary, tertiary — the criterion used was the 'nature of activity'. On the basis of this classification, we were able to analyse the pattern of total production and employment in India. Similarly, we divided the economic activities into organised and unorganised and used the classification to look at employment in the two sectors.

What was the most important conclusion that was derived from the classification exercises? What were the problems and solutions that were indicated? Can you summarise the information in the following table?

**TABLE 2.4 CLASSIFYING ECONOMIC ACTIVITIES**

| Sector | Criteria used | Most important conclusion | Problems indicated and how they can be tackled |
|---|---|---|---|
| Primary, Secondary, Tertiary | Nature of activity | | |
| Organised, Unorganised | | | |

## SECTORS IN TERMS OF OWNERSHIP: PUBLIC AND PRIVATE SECTORS

Another way of classifying economic activities into sectors could be on the basis of who owns assets and is responsible for the delivery of services. In the **public** sector, the government owns most of the assets and provides all the services. In the **private** sector, ownership of assets and delivery of services is in the hands of private individuals or companies. Railways or post office is an example of the public sector whereas companies like Tata Iron and Steel Company Limited (TISCO) or Reliance Industries Limited (RIL) are privately owned.

Activities in the private sector are guided by the motive to earn profits. To get such services we have to pay money to these individuals and companies. The purpose of the public sector is not just to earn profits. Governments raise money through taxes and other ways to meet expenses on the services rendered by it. Modern day governments spend on a whole range of activities. What are these activities? Why do governments spend on such activities? Let's find out.

There are several things needed by the society as a whole but **which the private sector will not provide at a reasonable cost.** Why? Some of these need spending large sums of money, which is beyond the capacity

## మనం ఇప్పుడు గుర్తుతెచ్చుకుందాం

మన చుట్టూ అనేక కార్యకలాపాలు జరుగుతున్నందున, ఒక ఉపయోగకరమైన పద్ధతిలో ఆలోచించడానికి వర్గీకరణ ప్రక్రియను ఉపయోగించాల్సిన అవసరం మనకు ఉంది. దేనిని కనుగొనాలని మనం ఆశిస్తున్నామనే దానిపై ఆధారపడి ఈ వర్గీకరణ ప్రమాణాలు చాలా ఉంటాయి. ఒక పరిస్థితిని విశ్లేషించడానికి ఈ వర్గీకరణ ప్రక్రియ సహాయపడుతుంది.

ఆర్థిక కార్యకలాపాలను మూడు రంగాలుగా విభజించడంలో-ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ- 'పని స్వభావాన్ని' ప్రమాణంగా ఉపయోగించాము. ఈ వర్గీకరణ ఆధారంగా మనం భారతదేశంలోని మొత్తం ఉత్పత్తి మరియు ఉపాధి శైలిని విశ్లేషించగలిగాము. అదేవిధంగా మనం ఆర్థిక కార్యకలాపాలను వ్యవస్థీకృత మరియు అవ్యవస్థీకృత రంగాలుగా విభజించాము. ఈ రెండు రంగాలలోని ఉపాధిని పరిశీలించేందుకు ఈ వర్గీకరణను ఉపయోగించాము.

వర్గీకరణ అభ్యాసాల నుండి పొందిన అత్యంత ముఖ్యమైన నిర్ధారణ ఏమిటి? సూచించిన సమస్యలు, పరిష్కారాలు ఏమిటి? మీరు ఈ సమాచారాన్ని క్రింది పట్టికలో పొందుపరచగలరా?

**పట్టిక 2.4 ఆర్థిక కార్యకలాపాలను వర్గీకరించడం**

| రంగం | వాడిన ప్రమాణం | అత్యంత ముఖ్యమైన నిర్ణయం | సూచించిన సమస్యలు మరియు వాటిని ఎలా పరిష్కరించవచ్చు |
|---|---|---|---|
| ప్రాథమిక<br>ద్వితీయ<br>తృతీయ | కార్యకలాప స్వభావం | | |
| వ్యవస్థీకృత<br>అవ్యవస్థీకృత | | | |

## యాజమాన్యం ఆధారంగా రంగాలు : ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలు

ఆస్తులకు యజమాని ఎవరు, సేవలందించడంలో ఎవరు బాధ్యత వహిస్తున్నారనే దాని ఆధారంగా ఆర్థిక కార్యకలాపాలను రెండు రంగాలుగా వర్గీకరించడం మరొక పద్ధతి. **ప్రభుత్వ రంగంలో** చాలామటుకు ఆస్తులను ప్రభుత్వం కలిగి ఉండి, అన్ని సేవలనూ అందిస్తుంది. **ప్రైవేట్ రంగంలో** ఆస్తుల యాజమాన్యం, సేవల పంపిణీ ప్రైవేటు వ్యక్తుల లేదా కంపెనీల చేతుల్లో ఉంటుంది. రైల్వేలు లేదా పోస్ట్ ఆఫీసులు ప్రభుత్వ రంగానికి ఉదాహరణ కాగా టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ లేదా రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వంటివి ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్నాయి.

లాభాలను ఆర్జించే ఉద్దేశంతో ప్రైవేట్ రంగంలోని కార్యకలాపాలను మార్గ నిర్దేశం చేస్తారు. అటువంటి సేవలను పొందడానికి మనం ఆ వ్యక్తులకు మరియు కంపెనీలకు డబ్బు చెల్లించాలి. ప్రభుత్వ రంగం యొక్క ఉద్దేశం కేవలం లాభాలు ఆర్జించడం కాదు. ప్రభుత్వాలు అందించే సేవలపై ఖర్చులకుగాను, పన్నులు మరియు ఇతర మార్గాల ద్వారా డబ్బును సేకరిస్తాయి. ఆధునిక ప్రభుత్వాలు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడానికి డబ్బు ఖర్చు చేస్తాయి. ఈ కార్యకలాపాలు ఏమిటి? ఈ కార్యకలాపాలపై ప్రభుత్వాలు ఎందుకు ఖర్చు చేస్తాయి? మనం ఇప్పుడు తెలుసుకుందాం.

సమిష్టిగా సమాజానికి అవసరమైన అంశాలు చాలా ఉన్నాయి. కానీ **ప్రైవేట్ రంగం సరసమైన ధరలకు వీటిని అందించదు.** ఎందుకు? వీటిల్లో కొన్నింటికి పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేయాల్సి



AP SCERT

of the private sector. Also, collecting money from thousands of people who use these facilities is not easy. Even if they do provide these things they would charge a high rate for their use. Examples are construction of roads, bridges, railways, harbours, generating electricity, providing irrigation through dams etc. Thus, governments have to undertake such heavy spending and ensure that these facilities are available for everyone.

There are some activities, **which the government has to support**. The private sector may not continue their production or business unless government encourages it. For example, selling electricity at the cost of generation may push up the costs of production of goods in many industries. Many units, especially small-scale units, might have to shut down. Government here steps in by producing and supplying electricity at rates which these industries can afford. Government has to bear part of the cost.

Similarly, the Government in India buys wheat and rice from farmers at a 'fair price'. This it stores in its godowns and sells at a lower price to consumers through ration shops. You have read about this in the chapter on Food Security in Class IX. The government has to bear some of the cost. In this way, the government supports both farmers and consumers.

There are a large number of activities which are the primary responsibility of the government. **The government must spend on these.** Providing health and education facilities for all is one example. We have discussed some of these issues in the first chapter. Running proper schools and providing quality education, particularly elementary education, is the duty of the government. India's size of illiterate population is one of the largest in the world.

Similarly, we know that nearly half of India's children are malnourished and a quarter of them are critically ill. We have read about Infant Mortality Rates. The infant mortality rate of Odisha (40) or Madhya Pradesh (48) is higher than some of the poorest regions of the world. Government also needs to pay attention to aspects of human development such as availability of safe drinking water, housing facilities for the poor and food and nutrition. It is also the duty of the government to take care of the poorest and most ignored regions of the country through increased spending in such areas.

## SUMMING UP

In this chapter we have looked at ways of classifying economic activities into some meaningful groups. One way of doing this is to examine whether the activity relates to the primary, secondary or tertiary sectors. The data for India, for the last thirty years, shows that while goods and services produced in the tertiary sector contribute the most to GDP, the employment remains in the primary sector. We have also seen what all can be done for increasing employment opportunities in the country. Another classification is to consider whether people are working in organised or unorganised sectors. Most people are working in the unorganised sectors and protection is necessary for them. We also looked at the difference between private and public activities, and why it is important for public activities to focus on certain areas.

ఉంటుంది. ఇది ప్రైవేట్ రంగ సామర్థ్యానికి మించినది. అలాగే ఈ సౌకర్యాలను వినియోగించుకునే వేలాదిమంది నుంచి డబ్బును వసూలు చేయడం అంత సులువు కాదు. వారు ఈ వస్తువులను అందించినప్పటికీ వాటిని వాడుకున్నందుకు అధిక రేటును వసూలు చేస్తారు. రోడ్లు నిర్మించడం, వంతెనలు, రైల్వేలు, నౌకాశ్రయాలు, విద్యుత్ ఉత్పత్తి, ఆనకట్టలు ద్వారా నీటిపారుదల సౌకర్యం కల్పించడం మొదలగునవి వాటికి ఉదాహరణలుగా చెప్పవచ్చు. అందుచేత ప్రభుత్వాలు అటువంటి అధిక ఖర్చు గల వాటిని చేపట్టి, ప్రతి ఒక్కరికీ వాటిని అందుబాటులో ఉండేలాగా చూడాలి.

**ప్రభుత్వం మద్దతు ఇవ్వాల్సిన కార్యకలాపాలు** కొన్ని ఉన్నాయి. ప్రభుత్వం ప్రోత్సహిస్తే తప్ప ప్రైవేటు రంగం వాటి ఉత్పత్తి లేదా వ్యాపారాన్ని కొనసాగించలేదు. ఉదాహరణకు తయారు చేయడానికైన ఎంత వ్యయం అయిందో అంతే ధరకి విద్యుత్తును విక్రయించడం వలన అనేక పరిశ్రమలలో వస్తువుల ఉత్పత్తి వ్యయాలు పెరగవచ్చు. చాలా సంస్థలు, ముఖ్యంగా చిన్నతరహా సంస్థలు మూసివేయవలసి ఉంటుంది. ఈ పరిశ్రమలు చెల్లించగలిగే ధరలకే ప్రభుత్వం విద్యుత్‌ను ఉత్పత్తి చేసి సరఫరా చేస్తుంది. ఈ ఖర్చులో కొంత భాగాన్ని ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది.

భారతదేశంలోని ప్రభుత్వం రైతుల దగ్గర నుండి గోధుమలు, బియ్యాన్ని 'గిట్టుబాటు ధరకు' కొనుగోలు చేస్తుంది. వీటిని ప్రభుత్వం గోదాములలో నిల్వ చేసి, రేషన్ దుకాణాల ద్వారా వినియోగదారులకు తక్కువ ధరలకే విక్రయిస్తుంది. దీని గురించి మీరు తొమ్మిదవ తరగతిలో ఆహార భద్రత అనే అధ్యాయంలో చదివారు. ప్రభుత్వం కొంత ఖర్చును భరించాలి. ఈ విధంగా ప్రభుత్వం రైతులకు, వినియోగదారులకు ఇద్దరికీ మద్దతు ఇస్తుంది.

ప్రభుత్వం యొక్క ప్రాథమిక బాధ్యత అయిన కార్యకలాపాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. **ప్రభుత్వం వీటిపైన తప్పకుండా ఖర్చు పెట్టాలి.** అందరికీ వైద్య, విద్యా సౌకర్యాలు కల్పించడం దీనికి ఒక ఉదాహరణ. వీటిలో కొన్ని అంశాలను మనం మొదటి అధ్యాయంలో చర్చించాము. సరైన పాఠశాలలను నడపడం, నాణ్యమైన విద్యను అందించడం, ముఖ్యంగా ప్రాథమిక విద్యను అందించడం ప్రభుత్వ విధి. భారతదేశంలోని నిరక్షరాస్యుల జనాభా పరిమాణం ప్రపంచంలోనే అతిపెద్ద నిరక్షరాస్యుల జనాభాలో ఒకటి.

అదేవిధంగా భారతదేశంలోని పిల్లల్లో దాదాపు సగం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారని, వారిలో నాలుగవ వంతు తీవ్ర అనారోగ్యంతో ఉన్నారని మనకు తెలుసు. శిశు మరణాల రేటు గురించి మనం చదివాము. ఒడిస్సా (40) లేదా మధ్యప్రదేశ్ (48)లలో శిశు మరణాల రేటు ప్రపంచంలోని కొన్ని అతి పేద ప్రాంతాల కంటే ఎక్కువ. రక్షిత మంచినీటి లభ్యత, పేదలకు గృహ సౌకర్యాలు, పౌష్టికాహారం వంటి మానవ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలి. దేశంలోని అత్యంత నిరుపేద, బాగా విస్మరించబడిన ప్రాంతాలలో ఖర్చులు పెంచడం ద్వారా అలాంటి ప్రాంతాల పట్ల శ్రద్ధ వహించడం కూడా ప్రభుత్వ బాధ్యతే.

## సారాంశం

ఆర్థిక కార్యకలాపాలను కొన్ని అర్థవంతమైన వర్గాలుగా వర్గీకరించే మార్గాలను ఈ అధ్యాయంలో మనము పరిశీలించాము. ఒక పని ప్రాథమిక, ద్వితీయ లేదా తృతీయ రంగాలలో దేనికి సంబంధించినది అని పరిశీలించడం దీనికి ఒక మార్గం. తృతీయ రంగంలో ఉత్పత్తి అయిన వస్తువులు మరియు సేవలు అత్యధికంగా GDP కి దోహదపడుతుండగా, అత్యధిక ఉపాధి మాత్రం ప్రాథమిక రంగంలోనే కొనసాగుతున్నదని గత 30 సంవత్సరాలుగా భారతదేశానికి సంబంధించిన గణాంకాలు సూచిస్తున్నాయి. దేశంలో ఉపాధి అవకాశాలను పెంచడానికి ఏమేమి చేయవచ్చో మనం చూసాం. ప్రజలు వ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్నారా? లేదా అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్నారా? అని పరిగణలోకి తీసుకోవడం మరొక వర్గీకరణ. ఎక్కువమంది ప్రజలు అవ్యవస్థీకృత రంగంలోనే పనిచేస్తున్నారు. వారికి రక్షణ అవసరం. మనము ప్రైవేట్, ప్రభుత్వ రంగాల మధ్యగల వ్యత్యాసాన్ని కూడా పరిశీలించాము. కొన్ని విషయాల పట్ల దృష్టి పెట్టడం ప్రభుత్వ కార్యకాలపాలకు ఎందుకు ముఖ్యమో మనం పరిశీలించాము.



AP SCERT

## EXERCISES

1. Fill in the blanks using the correct option given in the bracket:

   (i) Employment in the service sector __________ increased to the same extent as production. (has / has not)

   (ii) Workers in the __________ sector do not produce goods. (tertiary / agricultural)

   (iii) Most of the workers in the __________ sector enjoy job security. (organised / unorganised)

   (iv) A __________ proportion of labourers in India are working in the unorganised sector. (large / small)

   (v) Cotton is a __________ product and cloth is a __________ product. [natural /manufactured]

   (vi) The activities in primary, secondary and tertiary sectors are__________ [independent / interdependent]

2. Choose the most appropriate answer.

   (a) The sectors are classified into public and private sector on the basis of:

   (i) employment conditions

   (ii) the nature of economic activity

   (iii) ownership of enterprises

   (iv) number of workers employed in the enterprise

   (b) Production of a commodity, mostly through the natural process, is an activity in __________ sector.

   (i) primary

   (ii) secondary

   (iii) tertiary

   (iv) information technology

   (c) GDP is the total value of __________ produced during a particular year.

   (i) all goods and services

   (ii) all final goods and services

   (iii) all intermediate goods and services

   (iv) all intermediate and final goods and services

   (d) In terms of GDP the share of tertiary sector in 2013-14 is between __________ per cent.

   (i) 20 to 30

   (ii) 30 to 40

   (iii) 50 to 60

   (iv) 60 to 70

AP SCERT

## అభ్యాసాలు

1. బ్రాకెట్లో ఇచ్చిన సరైన ఐచ్ఛికాన్ని ఉపయోగించి ఖాళీలను పూరించండి.

   i) ఉత్పత్తితో సమానంగా సేవా రంగంలో ఉపాధి ________ (పెరిగింది/పెరగలేదు)

   ii) ________రంగంలోని కార్మికులు వస్తువులను ఉత్పత్తి చేయరు. ( తృతీయ /వ్యవసాయం)

   iii) ________రంగంలో అధిక శాతం కార్మికులకు ఉద్యోగ భద్రత ఉంది. (వ్యవస్థీకృత /అవ్యవస్థీకృత).

   iv) భారతదేశంలోని కార్మికులలో ________ శాతం అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్నారు.(ఎక్కువ/తక్కువ).

   v) పత్తి ________ ఉత్పత్తి , గుడ్డు ________ ఉత్పత్తి. (సహజ/ పారిశ్రామిక).

   vi) ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలలోని కార్యకలాపాలు ________ (స్వతంత్రమైనవి /పరస్పర ఆధారితాలు).

2. సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

   (ఎ) దీని ఆధారంగా రంగాలను ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలుగా వర్గీకరించారు.

   i) ఉపాధి పరిస్థితులు

   ii) ఆర్థిక కార్యకలాప స్వభావం.

   iii) సంస్థల యాజమాన్యం

   iv) సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య.

   (బి) సహజ ప్రక్రియ ద్వారా ఎక్కువగా ________ రంగంలో వస్తువులు ఉత్పత్తి చేస్తారు.

   i) ప్రాథమిక

   ii) ద్వితీయ

   iii) తృతీయ

   iv) సమాచార సాంకేతికత

   (సి) స్థూలదేశీయోత్పత్తి అనేది ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేసిన ________ మొత్తం విలువ.

   i) అన్ని వస్తుసేవల

   ii) అన్ని అంతిమ వస్తుసేవల

   iii) అన్ని మాధ్యమిక వస్తుసేవల

   iv) అన్ని అంతిమ, మాధ్యమిక వస్తుసేవల

   (డి) 2013-14లో స్థూల దేశీయోత్పత్తిలో సేవారంగం వాటా ________ శాతం మధ్యలో ఉంది.

   i) 20 నుంచి 30

   ii) 30 నుంచి 40

   iii) 50 నుంచి 60

   iv) 60 నుంచి 70

AP SCERT

3. Match the following:

| Problems faced by farming sector | Some possible measures |
|---|---|
| 1. Unirrigated land | (a) Setting up agro-based mills |
| 2. Low prices for crops | (b) Cooperative marketing societies |
| 3. Debt burden | (c) Procurement of food grains by government |
| 4. No job in the off season | (d) Construction of canals by the government |
| 5. Compelled to sell their grains to the local traders soon after harvest | (e) Banks to provide credit with low interest |

4. Find the odd one out and say why.
   (i) Tourist guide, dhobi, tailor, potter
   (ii) Teacher, doctor, vegetable vendor, lawyer
   (iii) Postman, cobbler, soldier, police constable
   (iv) MTNL, Indian Railways, Air India, Jet Airways, All India Radio

5. A research scholar looked at the working people in the city of Surat and found the following.

| Place of work | Nature of employment | Percentage of working people |
|---|---|---|
| In offices and factories registered with the government | Organised | 15 |
| Own shops, office, clinics in marketplaces with formal license | | 15 |
| People working on the street, construction workers, domestic workers | | 20 |
| Working in small workshops usually not registered with the government | | |

Complete the table. What is the percentage of workers in the unorganised sector in this city?

6. Do you think the classification of economic activities into primary, secondary and tertiary is useful? Explain how.

7. For each of the sectors that we came across in this chapter why should one focus on employment and GDP? Could there be other issues which should be examined? Discuss.

8. Make a long list of all kinds of work that you find adults around you doing for a living. In what way can you classify them? Explain your choice.

9. How is the tertiary sector different from other sectors? Illustrate with a few examples.

10. What do you understand by disguised unemployment? Explain with an example each from the urban and rural areas.

11. Distinguish between open unemployment and disguised unemployment.

12. “Tertiary sector is not playing any significant role in the development of Indian economy.” Do you agree? Give reasons in support of your answer.

AP SCERT

3. కింది వాటిని జతపరచండి.

| వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు | కొన్ని తీసుకోగలిగిన చర్యలు |
|---|---|
| 1. సాగునీరు లేని భూమి | ఎ) వ్యవసాయధారిత మిల్లులను ఏర్పాటు చేయడం. |
| 2. పంటలకు తక్కువ ధరలు | బి) సహకార మార్కెటింగ్ సంస్థలు. |
| 3. అప్పుల భారం. | సి) ప్రభుత్వం ఆహార ధాన్యాలు సేకరించడం. |
| 4. పంటలేని కాలంలో ఉపాధి లేకపోవడం. | డి) ప్రభుత్వం కాలువలు నిర్మించడం. |
| 5. పంట కోత తర్వాత వెంటనే స్థానిక వ్యాపారులకు తమ ధాన్యాన్ని విక్రయించాల్సి రావడం. | ఇ) బ్యాంకులు తక్కువ వడ్డీతో రుణాలు అందివ్వడం. |

4. వేరుగా ఉన్న దానిని గుర్తించండి. కారణం చెప్పండి.
   i) టూరిస్ట్ గైడ్, ధోబి, దర్జీ, కుమ్మరి.
   ii) ఉపాధ్యాయుడు, వైద్యుడు, కూరగాయలు అమ్మేవాడు, న్యాయవాది.
   iii) పోస్ట్‌మ్యాన్, చెప్పులు కుట్టే వ్యక్తి, సైనికుడు, పోలీస్ కానిస్టేబుల్.
   iv) MTNL, భారతీయ రైల్వేలు, ఎయిర్ ఇండియా, జెట్ ఎయిర్వేస్, ఆల్ ఇండియా రేడియో.
5. ఒక పరిశోధకుడు సూరత్‌నగరంలోని శ్రామిక ప్రజలను పరిశీలించి ఈ కింది వాటిని కనుగొన్నాడు.

| పనిచేసే ప్రదేశం | ఉపాధి స్వభావం | శ్రామిక ప్రజల శాతం |
|---|---|---|
| ప్రభుత్వం వద్ద నమోదు చేసుకున్న కార్యాలయాలు, పరిశ్రమలు | వ్యవస్థీకృత / సంఘటిత | 15 |
| అధికారిక అనుమతితో మార్కెట్ స్థలాలలో సొంత దుకాణాలు, కార్యాలయం, ఆసుపత్రులు | | 15 |
| వీధులలో పనిచేసేవారు, నిర్మాణ కార్మికులు, ఇళ్ళల్లో పనిచేసే వారు | | 20 |
| సాధారణంగా ప్రభుత్వం వద్ద నమోదు కాని చిన్న కర్మాగారాలలో పని చేసేవారు | | |

పట్టికను పూర్తిచేయండి. ఈ నగరంలో అవ్యవస్థీకృత రంగంలో పనిచేసే కార్మికుల శాతం ఎంత?

6. ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ రంగాలుగా వర్గీకరించడం మేలని మీరు అనుకుంటున్నారా? ఎందుకో వివరించండి.
7. ఈ అధ్యాయంలో మనం చూసిన ప్రతీరంగంలో స్థూల దేశీయోత్పత్తిపైన, ఉపాధిపైన ఎందుకు దృష్టి కేంద్రీకరించాలి? పరిశీలించాల్సిన ఇతర అంశాలు ఇంకా ఏమైనా ఉన్నాయా? చర్చించండి.
8. మీ చుట్టూ ఉన్న పెద్దవారు జీవనోపాధి కోసం చేస్తున్న అన్ని రకాల పనుల యొక్క పెద్ద జాబితాను రూపొందించండి మీరు వాటిని ఏ విధంగా వర్గీకరిస్తారు? మీ ఎంపికను వివరించండి.
9. తృతీయ రంగం ఇతర రంగాల కంటే ఎలా భిన్నమైనది? కొన్ని ఉదాహరణలతో వివరించండి.
10. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే మీరు ఏమి అర్థం చేసుకున్నారు? పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఒక్కొక్క ఉదాహరణతో వివరించండి.
11. బహిరంగ నిరుద్యోగం మరియు ప్రచ్ఛన్న నిరుద్యోగాల మధ్య గల తేడాను గుర్తించండి.
12. “భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో తృతీయ రంగం గణనీయమైన పాత్రను పోషించడం లేదు”. నీవు అంగీకరిస్తావా? మీ సమాధానాన్ని సమర్థించే కారణాలు తెలియజేయండి.

AP SCERT

13. Service sector in India employs two different kinds of people. Who are these?

14. Workers are exploited in the unorganised sector. Do you agree with this view? Give reasons in support of your answer.

15. How are the activities in the economy classified on the basis of employment conditions?

16. Compare the employment conditions prevailing in the organised and unorganised sectors.

17. Explain the objective of implementing the NREGA 2005.

18. Using examples from your area compare and contrast that activities and functions of private and public sectors.

19. Discuss and fill the following table giving one example each from your area.

| | **Well managed organisation** | **Badly managed organisation** |
|---|---|---|
| Public sector | | |
| Private Sector | | |

20. Give a few examples of public sector activities and explain why the government has taken them up.

21. Explain how public sector contributes to the economic development of a nation.

22. The workers in the unorganised sector need protection on the following issues : wages, safety and health. Explain with examples.

23. A study in Ahmedabad found that out of 15,00,000 workers in the city, 11,00,000 worked in the unorganised sector. The total income of the city in this year (1997-1998) was Rs 60,000 million. Out of this Rs 32,000 million was generated in the organised sector. Present this data as a table. What kind of ways should be thought of for generating more employment in the city?

24. The following table gives the GDP in Rupees (Crores) by the three sectors:

| **Year** | **Primary** | **Secondary** | **Tertiary** |
|---|---|---|---|
| 2000 | 52,000 | 48,500 | 1,33,500 |
| 2013 | 8,00,500 | 10,74,000 | 38,68,000 |

(i) Calculate the share of the three sectors in GDP for 2000 and 2013.

(ii) Show the data as a bar diagram similar to Graph 2 in the chapter.

(iii) What conclusions can we draw from the bar graph?

AP SCERT

13. భారతదేశ సేవారంగంలో రెండు రకాల ప్రజలు నియమితులై ఉంటారు. వీరెవరు?
14. అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులు దోపిడీకి గురవుతున్నారనే అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారా? మీ సమాధానాన్ని సమర్థించే కారణాలను తెలియజేయండి.
15. ఉపాధి పరిస్థితుల ఆధారంగా ఆర్థిక వ్యవస్థలోని కార్యకలాపాలను ఎలా వర్గీకరించారు?
16. వ్యవస్థీకృత మరియు అవ్యవస్థీకృత రంగంలో ఉన్న ఉపాధి పరిస్థితులను పోల్చండి.
17. NREGA 2005 చట్టం అమలు చేయల్సిన ఉద్దేశాన్ని వివరించండి.
18. మీ ప్రాంతానికి చెందిన ఉదాహరణలను ఉపయోగించి ప్రైవేటు, ప్రభుత్వ రంగాల కార్యకలాపాలు మరియు విధుల మధ్య పోలికలు, బేధాలను తెలపండి.
19. మీ ప్రాంతం నుండి ఒక్కొక్క ఉదాహరణ ఇస్తూ క్రింది పట్టికను చర్చించి పూరించండి.

| | బాగా నిర్వహించే సంస్థ | బాగా నిర్వహించని సంస్థ |
|---|---|---|
| ప్రభుత్వ రంగం | | |
| ప్రైవేటు రంగం | | |

20. ప్రభుత్వ రంగ కార్యకలాపాలకు కొన్ని ఉదాహరణలు ఇవ్వండి. ప్రభుత్వం వాటిని ఎందుకు చేపట్టిందో వివరించండి.
21. ఒక దేశ ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ రంగం ఎలా దోహదపడుతుందో వివరించండి.
22. అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు ఈ కింది అంశాలలో రక్షణ కావాలి:
వేతనాలు, భద్రత, వైద్యం ఉదాహరణలతో వీటిని వివరించండి.
23. అహ్మదాబాద్ నగరంలో జరిగిన అధ్యయనంలో 15,00,000 కార్మికులు ఉన్నట్లు గుర్తించగా అందులో 11,00,000 మంది అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్నారు. (1997-98) వ సంవత్సరంలో నగరం మొత్తం ఆదాయం రూ. 60,000 మిలియన్‌లు. అందులో వ్యవస్థీకృత రంగం నుండి రూ. 32,000 మిలియన్‌లు వచ్చినది. ఈ గణాంకాలను ఒక పట్టిక రూపంలో చూపండి. నగరంలో ఎక్కువ ఉపాధిని కల్పించేందుకు ఎలాంటి మార్గాల గురించి ఆలోచించాలి?
24. ఈ క్రింది పట్టిక మూడు రంగాల GDPని రూపాయలలో (కోట్లలో) చూపుతుంది.

| సంవత్సరం | ప్రాథమిక | ద్వితీయ | తృతీయ |
|---|---|---|---|
| 2000 | 52,000 | 48,500 | 1,33,500 |
| 2013 | 8,00,500 | 10,74,000 | 38,68,000 |

i) 2000 మరియు 2013 సంవత్సరాలకుగాను GDPలో మూడు రంగాల వాటాను లెక్కించండి.
ii) ఈ అధ్యాయంలోని రేఖాచిత్రం-2 మాదిరిగా పై గణాంకాలను కమ్మీ రేఖాచిత్రంగా చూపండి.
iii) కమ్మీ రేఖాచిత్రం నుండి మనం ఏ నిర్ధారణకు రావచ్చు?

AP SCERT

# NOTES FOR THE TEACHER

## CHAPTER 3 : MONEY AND CREDIT

Money is a fascinating subject and full of curiosities. It is important to capture this element for the students. The history of money and how various forms were used at different times is an interesting story. At this stage the purpose is to allow students to realise the social situation in which these forms were used. Modern forms of money are linked to the banking system. This is the central idea of the first part of the chapter.

The present situation in India, where newer forms of money are slowly spreading with computerisation of the banking system, offers many opportunities to students to explore on their own. We need not get into a formal discussion of the 'functions of money' but let it come up as questions. There are certain areas that are not covered, such as 'creation of money' (money multiplier) or the backing of the modern system that may be discussed if you desire.

As you would see in the chapter, the stock of money consists of currency held by the public and the demand deposits that they hold with the banks. This is the money that people can use as they wish and the government has to ensure that the system works smoothy. What would happen when the government declares that some of the currency notes used by people would be made invalid and would be replaced by new currency? In India, during November 2016, currency notes in the denomination of Rs. 500 and Rs. 1,000 were declared invalid. People were asked to surrender these notes to the bank by a specific period and receive new Rs. 500, Rs. 2,000 or other currency notes. This is known as 'demonetisation'. Since then, people were also encouraged to use their bank deposits rather than cash for transactions. Hence, digital transactions started by using bank-to-bank transfer through the internet or mobile phones, cheques, ATM cards, credit cards, and Point of Sale (POS) swipe machines at shops. This is promoted to reduce the requirement of cash for transactions and also control corruption. Students could be asked to debate on the process and the impact of demonetisation. They can be guided to make a collage of the major areas where people use digital and cash transactions which are legitimate and legal. They can also discuss the transactions which are legal and why. It is also important to intimate students that different types of plastic cards are used in place of cash transactions but not all of them money *per se*.

Credit is a crucial element in economic life and it is, therefore, important to first understand this in a conceptual manner. What are the aspects that one looks at in any credit arrangement and how this affects people is the main focus of the second part of the chapter. The world around us offers a tremendous variety of such arrangements and it would be ideal to explain these aspects of credit from situations that are familiar to your students. The other crucial issue of credit is its availability to all, especially the poor, and on reasonable terms. We need to emphasise that this is a right of the people and without which a large section of them would be kept out of the development process. There are many innovative interventions, such as that of Grameen Bank, of which students may be made familiar with but it is important to realise that we don't have answers to all questions. We need to find new ways and this is one of the social challenges that developing countries face.

### Sources for Information

The data on formal and informal sector credit used in this chapter is drawn from the survey on rural debt by the National Sample Survey Organisation *(All India Debt and Investment Survey, 70th Round 2013,* conducted by NSSO) now known as National Statistical Office (NSO). The information and data on Grameen Bank is taken from newspaper reports and websites. In order to get the details of bank-related statistics or a particular detail of a bank, you can log on to the websites of the Reserve Bank of India *(www.rbi.org)* and the concerned banks. Data on self-help groups is provided on the website of the National Bank for Agriculture and Rural Development (NABARD) *(www.nabard.org).*

AP SCERT

# ఉపాధ్యాయులకు సూచనలు

## అధ్యాయం 3 : ద్రవ్యం మరియు పరపతి

ద్రవ్యం అనేది ఉత్సుకతలతో నిండి ఉన్న అద్భుతమైన అంశం. విద్యార్థులకు ఈ అంశాన్ని ఆకళింపు చేయడం చాలా ముఖ్యం. ద్రవ్యం చరిత్ర మరియు వివిధ సమయాల్లో వివిధ రూపాలలో ఇది ఎలా ఉపయోగించబడింది అనేది ఒక ఆసక్తికరమైన కథ. ఈ దశలో విద్యార్థులు ఈ రూపాలను ఉపయోగించిన సామాజిక పరిస్థితిని గ్రహించేలా చేయడమే దీని ఉద్దేశ్యం. ద్రవ్యం యొక్క ఆధునిక రూపాలు బ్యాంకింగ్ వ్యవస్థతో ముడిపడి ఉన్నాయి. ఇది ఈ అధ్యాయం మొదటి భాగం యొక్క ప్రధాన భావన.

బ్యాంకింగ్ వ్యవస్థ యొక్క కంప్యూటరీకరణతో ద్రవ్యం యొక్క కొత్త రూపాలు నెమ్మదిగా వ్యాప్తి చెందుతున్న భారతదేశంలోని ప్రస్తుత పరిస్థితి, విద్యార్థులు తామే స్వంతంగా అన్వేషించడానికి అనేక అవకాశాలను అందిస్తోంది. 'ద్రవ్య విధులు' మన సాధారణ చర్చలోకి రావలసిన అవసరం లేదు. కానీ అది ప్రశ్నలుగా రావాలి. 'ద్రవ్య సృష్టి' (ద్రవ్య గుణకం) లేదా ఆధునిక వ్యవస్థ యొక్క మద్దతు వంటి కొన్ని చర్చించబడని అంశాలు ఉన్నాయి. వీటిని మీరు కావాలనుకుంటే చర్చించవచ్చు.

ప్రజల వద్ద ఉన్న నగదు, బ్యాంకులలో వారు ఉంచుకున్న డిమాండు డిపాజిట్లు కలసి ద్రవ్య నిల్వలుగా మారుతాయని మీరు ఈ అధ్యాయంలో గమనించవచ్చు. ఇది ప్రజలు తమ ఇష్టానుసారం ఉపయోగించుకునే ద్రవ్యం. ఈ వ్యవస్థ సజావుగా పనిచేసేలా ప్రభుత్వం చూడాలి. ప్రజలు వినియోగించే కొన్ని కరెన్సీ నోట్లను చెల్లుబాటు కాకుండా చేసి వాటి స్థానంలో కొత్త కరెన్సీని తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పుడు ఏం జరుగుతుంది? భారతదేశంలో, నవంబర్ 2016లో, రూ. 500 మరియు రూ. 1,000 కరెన్సీ నోట్లును చెల్లనివిగా ప్రకటించారు. ప్రజలు ఈ నోట్లను నిర్దిష్ట వ్యవధిలోగా బ్యాంకుకు ముట్టజెప్పి, కొత్త రూ. 500, రూ. 2,000 లేదా ఇతర కరెన్సీ నోట్లు తీసుకోవలసినదిగా కోరడమైనది. దీనినే 'నోట్ల చెలామణి రద్దు' అంటారు. అప్పటి నుండి, ప్రజలను లావాదేవీల కోసం నగదు కంటే తమ బ్యాంకు డిపాజిట్లను ఉపయోగించుకొనేలా ప్రోత్సహించారు. అందువల్ల, ఇంటర్నెట్ లేదా మొబైల్ ఫోన్‌లు, చెక్కులు, ATM కార్డ్‌లు, క్రెడిట్ కార్డ్‌లు మరియు దుకాణాల వద్ద పాయింట్ ఆఫ్ సేల్ (POS) స్వైప్ మెషీన్‌ల ద్వారా, బ్యాంకు నుండి బ్యాంకుకు బదిలీ చేయడం ద్వారా డిజిటల్ లావాదేవీలు ప్రారంభమయ్యాయి. లావాదేవీల కోసం నగదు అవసరాన్ని తగ్గించడానికి, అవినీతిని నియంత్రించడానికి దీనిని ప్రోత్సహించారు. నోట్ల చెలామణి రద్దు ప్రక్రియ, దాని ప్రభావంపై చర్చించమని విద్యార్థులను కోరవచ్చు. ప్రజలు చట్టబద్ధమైన మరియు న్యాయపరమైన డిజిటల్ మరియు నగదు లావాదేవీలను ప్రధానంగా ఎక్కడెక్కడ ఉపయోగించవచ్చో గుర్తించడానికి వారికి మార్గనిర్దేశం చేయవచ్చు. వారు ఏ లావాదేవీలు ఎందుకు చట్టపరమైనవి అనే అంశంపై కూడా చర్చించగలరు. నగదు లావాదేవీల స్థానంలో వివిధ రకాల ప్లాస్టిక్ కార్డులు ఉపయోగిస్తున్నారని విద్యార్థులకు తెలియజేయడం కూడా చాలా ముఖ్యం. కానీ అవన్నీ ద్రవ్యంగా చెప్పకూడదు.

ఆర్థిక జీవితంలో పరపతి(రుణం) అనేది ఒక కీలకమైన అంశం. అందువల్ల, దీనిని మొదటిగా ఒక భావన రీతిలో అర్థం చేసుకోవడం ముఖ్యం. ఏదైనా రుణ ఏర్పాట్లలో ఏ అంశాలు చూస్తారు మరియు ఇది ప్రజలను ఎలా ప్రభావితం చేస్తుందనే దానిపై ఈ అధ్యాయం యొక్క రెండవ భాగం ప్రధానంగా దృష్టి నిలుపుతుంది. మన చుట్టూ ఉన్న ప్రపంచం అటువంటి విపరీతమైన వైవిధ్యమైన ఏర్పాట్లను అందిస్తుంది. మీ విద్యార్థులకు తెలిసిన పరిస్థితుల నుండి రుణం యొక్క ఈ అంశాలను వివరించడం సముచితంగా ఉంటుంది. అందరికీ దాని లభ్యత, ముఖ్యంగా పేదవారికి సహేతుకంగా లభించడం అనేది రుణం యొక్క మరొక ప్రధాన విషయం. ఇది ప్రజల హక్కు అని, ఇది లేకుంటే వారిలో చాలా మంది అభివృద్ధి ప్రక్రియ నుండి దూరంగా ఉంచబడతారని మనం నొక్కి చెప్పాలి. విద్యార్థులకు సుపరిచితం చేయాల్సిన గ్రామీణ బ్యాంక్‌లాంటి అనేక వినూత్న ఏర్పాట్లు ఉన్నాయి. కానీ ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు మన దగ్గర లేవని గ్రహించడం చాలా ముఖ్యం. మనం కొత్త మార్గాలను కనుగొనాలి. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొంటున్న సామాజిక సవాళ్లలో ఇదొకటి.

### సమాచార వనరులు:

ఈ అధ్యాయంలో ఉపయోగించిన నియత మరియు అనియత రంగ పరపతి డేటా, ప్రస్తుతం National Statistical Office (NSO)గా పిలిచే National Sample Survey Organisation (NSSO)వారు గ్రామీణ రుణగ్రస్థతపై చేసిన సర్వేక్షణ *(All India Debt and Investment Survey, 70th Round 2013,* conducted by NSSO) నుండి తీసుకున్నాం. గ్రామీణ బ్యాంకుకు సంబంధించిన సమాచారం మరియు డేటా వార్తాపత్రికా నివేదికలు, వెబ్‌సైట్‌ల నుండి తీసుకోబడింది. బ్యాంక్‌లకు సంబంధించిన గణాంకాల వివరాలను లేదా ఏదైన ఒక బ్యాంకుకు సంబంధించిన నిర్దిష్ట వివరాలను పొందడానికి, మీరు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (www.rbi.org), సంబంధిత బ్యాంకుల వెబ్‌సైట్‌లలో లాగిన్ కావచ్చు. స్వయం సహాయక బృందాలకు సంబంధించిన డేటా National Bank for Agriculture and Rural Development (NABARD)(www.nabard.org) వెబ్‌సైట్‌లో పొందుపరచబడింది.

AP SCERT



CHAPTER 3

# MONEY AND CREDIT

## MONEY AS A MEDIUM OF EXCHANGE

The use of money spans a very large part of our everyday life. Look around you and you would easily be able to identify several transactions involving money in any single day. Can you make a list of these? In many of these transactions, goods are being bought and sold with the use of money. In some of these transactions, services are being exchanged with money. For some, there might not be any actual transfer of money taking place now but a promise to pay money later.

Have you ever wondered why transactions are made in money? The reason is simple. A person holding money can easily exchange it for any commodity or service that he or she might want. Thus everyone prefers to receive payments in money and then exchange the money for things that they want. Take the case of a shoe manufacturer. He wants to sell shoes in the market and buy wheat. The shoe manufacturer will first exchange shoes that he has produced for money, and then exchange the money for wheat. Imagine how much more difficult it would be if the shoe manufacturer had to directly exchange shoes for wheat without the use of money. He would have to look for a wheat growing farmer who not only wants to sell wheat but also wants to buy the shoes in exchange. That is, both parties have to agree to sell and buy each others commodities. This is known as **double coincidence of wants.** What a person desires to sell is exactly what the other wishes to buy. In a barter system where goods are directly exchanged without the use of money, double coincidence of wants is an essential feature.










In contrast, in an economy where money is in use, money by providing the crucial intermediate step eliminates the need for double coincidence of wants. It is no longer necessary for the shoe manufacturer to look for a farmer who will buy his shoes and at the same time sell him



అధ్యాయం 3

# ద్రవ్యం మరియు పరపతి

## వినిమయ మాధ్యమంగా ద్రవ్యం

ద్రవ్య వినియోగం మన దైనందిన జీవితంలో చాలా పెద్ద భాగం. మీ చుట్టూ పరిశీలించండి. ఏ రోజులోనైనా డబ్బుతో కూడిన అనేక లావాదేవీలను సులభంగా మీరు గుర్తించగలరు. మీరు వీటి జాబితాను తయారు చేయగలరా? ఇలాంటి చాలా లావాదేవీల్లో డబ్బును వినియోగించి సరుకులు కొనడం, అమ్మడం జరుగుతోంది. ఈ లావాదేవీల్లో కొన్నింటిలో సేవలను ద్రవ్యంతో వినిమయం చేస్తున్నారు. కొన్నింటికి ఇప్పుడు ద్రవ్యం వాస్తవంగా బదిలీ జరగకపోవచ్చు కానీ తర్వాత ద్రవ్యం చెల్లిస్తామని హామీ ఇవ్వబడుతుంది.

ద్రవ్య రూపంలోనే లావాదేవీలు ఎందుకు జరుగుతాయని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? కారణం సులభం. డబ్బును కలిగి ఉన్న వ్యక్తి దానిని తాను కోరుకునే ఏదైనా వస్తువు లేదా సేవ రూపంలోకి సులభంగా మార్చుకోవచ్చు. అందువల్ల ప్రతి ఒక్కరూ డబ్బు రూపంలో చెల్లింపులను స్వీకరించడానికి ఇష్టపడతారు. ఆ తరువాత వారికి కావలసిన వస్తువుల కోసం డబ్బును వినిమయం చేస్తారు. బూట్ల తయారీదారుని విషయమే తీసుకోండి. మార్కెట్‌లో బూట్లు అమ్మి గోధుమలు కొనుక్కోవాలనుకుంటున్నాడు. బూట్ల తయారీదారు మొదట డబ్బు కోసం ఉత్పత్తి చేసిన బూట్లను మార్పిడి చేస్తాడు, ఆ తరువాత గోధుమల కోసం డబ్బును వినిమయం చేస్తాడు. బూట్ల తయారీదారు డబ్బును ఉపయోగించకుండా నేరుగా గోధుమల కోసం బూట్లను వినిమయం చేయాల్సివస్తే అది ఎంత కష్టతరంగా ఉంటుందో ఊహించండి. అతను గోధుమలను విక్రయించడమే కాకుండా, బదులుగా బూట్లు కొనాలనుకునే 'గోధుమను పండించే రైతు' కోసం వెతకాలి. అంటే ఆ ఇద్దరు పరస్పరం వస్తువులను విక్రయించడానికీ, కొనడానికీ అంగీకరించాలి. దీనినే **కోరికల పరస్పర సమన్వయం** అంటారు. ఒక వ్యక్తి ఏమి విక్రయించాలని కోరుకుంటాడో, దానినే వేరొక వ్యక్తి కొనాలని కోరుకుంటాడు. ద్రవ్యాన్ని ఉపయోగించకుండా వస్తువులను నేరుగా మార్పిడి చేసే వస్తు మార్పిడి వ్యవస్థలో కోరికల "ద్వంద్వ యాదృచ్ఛికత" ఒక ముఖ్యమైన లక్షణం.










దీనికి విరుద్ధంగా ద్రవ్య వినియోగం ఉన్న ఆర్థిక వ్యవస్థలో, కీలకమైన మాధ్యమిక సోపానాన్ని అందించడం ద్వారా ద్రవ్యం కోరికల ద్వంద్వ యాదృచ్ఛికత అవసరాన్ని తొలగిస్తుంది. బూట్ల తయారీదారు తన బూట్లను కొని, అదే సమయంలో అతనికి గోధుమలను విక్రయించే రైతు కోసం వెతకాల్సిన అవసరం ఇక ఏ మాత్రం లేదు.

AP SCERT



wheat. All he has to do is find a buyer for his shoes. Once he has exchanged his shoes for money, he can purchase wheat or any other commodity in the market. Since money acts as an intermediate in the exchange process, it is called a **medium of exchange**.

## LET'S WORK THESE OUT

1. How does the use of money make it easier to exchange things?
2. Can you think of some examples of goods / services being exchanged or wages being paid through barter?

## MODERN FORMS OF MONEY



*Early punch-marked coins (may be 2500 years old)*



*Gupta coins*





*Tughlaq coin*



*Gold Mohar from Akbar's reign*



*Modern coin*

We have seen that money is something that can act as a medium of exchange in transactions. Before the introduction of coins, a variety of objects was used as money. For example, since the very early ages, Indians used grains and cattle as money. Thereafter came the use of metallic coins — gold, silver, copper coins — a phase which continued well into the last century.

### Currency

Modern forms of money include currency — paper notes and coins. Unlike the things that were used as money earlier, modern currency is not made of precious metal such as gold, silver and copper. And unlike grain and cattle, they are neither of everyday use. The modern currency is without any use of its own.

Then, why is it accepted as a medium of exchange? It is accepted as a medium of exchange because the currency is authorised by the government of the country.

In India, the Reserve Bank of India issues currency notes on behalf of the central government. As per Indian law, no other individual or organisation is allowed to issue currency. Moreover, the law legalises the use of rupee as a medium of payment that cannot be refused in settling transactions in India. No individual in India can legally refuse a payment made in rupees. Hence, the rupee is widely accepted as a medium of exchange.

### Deposits with Banks

The other form in which people hold money is as deposits with banks. At a point of time, people need only some currency for their day-to-day needs. For instance, workers who receive their salaries at the end of each month have extra cash at the beginning of the month. What do people do with this extra cash? They deposit it with the banks by opening a bank account in their name. Banks accept the deposits and also pay an amount as interest on the deposits. In this way people's money is safe with the banks and it earns an amount as interest. People also have the provision to withdraw the money as and when they require. Since the deposits in the bank accounts can be withdrawn on demand, these deposits are called demand deposits.







అతను చేయాల్సిందల్లా తన బూట్ల కోసం కొనుగోలుదారుని కనుగొనడమే. అతను తన బూట్లను డబ్బుగా మార్చుకున్న తర్వాత, అతను గోధుమలు లేదా ఏదైనా ఇతర వస్తువును మార్కెట్లో కొనుగోలు చేయవచ్చు. వినిమయ ప్రక్రియలో ద్రవ్యం మాధ్యమంగా గా పనిచేస్తుంది కాబట్టి దానిని **వినిమయ మాధ్యమం** అంటారు.

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. ద్రవ్యాన్ని ఉపయోగించడం వలన వస్తు వినిమయం ఎలా సులభతరం అవుతుంది?
2. వస్తు మార్పిడి పద్ధతి ద్వారా వస్తువులు/సేవలు వినిమయం జరగడం లేదా వేతనాలు చెల్లించడం వంటి వాటికి కొన్ని ఉదాహరణలు మీరు ఆలోచించగలరా?

## ద్రవ్యం యొక్క ఆధునిక రూపాలు



తొలి పంచ్ మార్క్ నాణేలు (బహుశా 2500 సం॥ నాటివి కావచ్చు)



గుప్తుల నాణేలు



తుగ్లక్ నాణెం



అక్బర్ కాలం నాటి బంగారు మొహర్



ఆధునిక నాణెం

ద్రవ్యం అనేది లావాదేవీలలో వినిమయ మాధ్యమంగా పనిచేయగలదని మనము చూశాం. నాణేలను ప్రవేశపెట్టడానికి ముందు, వివిధ రకాల వస్తువులను ద్రవ్యంగా ఉపయోగించారు. ఉదాహరణకు, చాలా కాలం నుండి, భారతీయులు ధాన్యాలు మరియు పశువులను ద్రవ్యంగా ఉపయోగించారు. ఆ తర్వాత లోహపు నాణేల వినియోగం వచ్చింది – బంగారం, వెండి, రాగి నాణేలు – ఈ దశ గత శతాబ్దంలో కూడా కొనసాగింది.

### కరెన్సీ

ద్రవ్యం యొక్క ఆధునిక రూపాలలో కరెన్సీ – కాగితపు నోట్లు మరియు నాణేలు ఉన్నాయి. గతంలో ద్రవ్యంగా వాడిన వస్తువుల మాదిరిగా కాకుండా, ఆధునిక కరెన్సీ బంగారం, వెండి మరియు రాగి వంటి విలువైన లోహాలతో తయారు చేయబడదు. అదే మాదిరిగా గతంలో ద్రవ్యానికి బదులుగా ఉపయోగించబడిన ధాన్యం, పశువులు ఇప్పుడు రోజువారీ ఉపయోగంలో లేవు. మాధ్యమంగా కాకుండా పదార్థంగా చూస్తే కరెన్సీకి ఎలాంటి స్వీయ విలువా లేదు. అలాంటప్పుడు దీనిని వినిమయ మాధ్యమంగా ఎందుకు అంగీకరించారు? ప్రభుత్వంచే ఆమోదయోగ్యమైనందున దీనిని వినిమయ మాధ్యమంగా అంగీకరిస్తారు.

భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం తరపున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ నోట్లను జారీ చేస్తుంది. భారతీయ చట్టం ప్రకారం ఏ ఇతర వ్యక్తి లేదా సంస్థ కరెన్సీని జారీ చేయడానికి అనుమతించరు. అంతేకాకుండా భారతదేశంలో చట్టం ప్రకారం లావాదేవీలను పరిష్కరించడంలో రూపాయిని ఉపయోగించుటను నిరాకరించలేని చెల్లింపు మాధ్యమంగా చట్టబద్ధం చేశారు. భారతదేశంలోని ఏ వ్యక్తి కూడా రూపాయిలలో చేసిన చెల్లింపును చట్టబద్ధంగా తిరస్కరించలేరు. అందువల్ల, రూపాయి వినిమయ మాధ్యమంగా విస్తృతంగా ఆమోదం పొందింది.

### బ్యాంకుల వద్దగల డిపాజిట్లు

బ్యాంకుల్లో గల డిపాజిట రూపంలో ప్రజలు ద్రవ్యాన్ని ఇంకో విధంగా కలిగి ఉంటారు. ఒక సమయంలో, ప్రజలకు వారి రోజువారీ అవసరాలకు కొంత కరెన్సీ మాత్రమే అవసరం ఉంటుంది. ఉదాహరణకు ప్రతి నెలాఖరులో జీతాలు పొందే కార్మికులు నెల ప్రారంభంలో అదనపు నగదును కలిగి ఉంటారు. ఈ అదనపు నగదుతో ప్రజలు ఏమి చేస్తారు? వారి పేరిట బ్యాంకు ఖాతా తెరిచి బ్యాంకుల్లో జమ (డిపాజిట్) చేస్తారు. బ్యాంకులు డిపాజిట్లను అంగీకరిస్తాయి. ఈ డిపాజిట్ల మీద వడ్డీని కూడా చెల్లిస్తాయి. ఈ విధంగా ప్రజల ద్రవ్యం బ్యాంకుల వద్ద సురక్షితంగా ఉంటుంది. దానికి వడ్డీ కూడా వస్తుంది. ప్రజలు తమకు అవసరమైనప్పుడు ద్రవ్యాన్ని ఉపసంహరించుకొనే సదుపాయం కూడా ఉంది. బ్యాంకు ఖాతాల్లోని డిపాజిట్లను కోరుకున్నప్పుడు ఉపసంహరణ చేసుకోవచ్చు కాబట్టి ఈ డిపాజిట్లను డిమాండ్ డిపాజిట్లు అంటారు.

AP SCERT





Demand deposits offer another interesting facility. It is this facility which lends it the essential characteristics of money (that of a medium of exchange). You would have heard of payments being made by cheques instead of cash. For payment through cheque, the payer who has an account with the bank, makes out a cheque for a specific amount. A cheque is a paper instructing the bank to pay a specific amount from the person's account to the person in whose name the cheque has been issued.

LET US TRY AND UNDERSTAND HOW CHEQUE PAYMENTS ARE MADE AND REALISED WITH AN EXAMPLE.

## Cheque Payments

*A shoe manufacturer, M. Salim has to make a payment to the leather supplier and writes a cheque for a specific amount. This means that the shoe manufacturer instructs his bank to pay this amount to the leather supplier. The leather supplier takes this cheque, and deposits it in his own account in the bank. The money is transferred from one bank account to another bank account in a couple of days. The transaction is complete without any payment of cash.*




Thus we see that demand deposits share the essential features of money. The facility of cheques against demand deposits makes it possible to directly settle payments without the use of cash. Since demand deposits are accepted widely as a means of payment, along with currency, they constitute money in the modern economy.

You must remember the role that the banks play here. But for the banks, there would be no demand deposits and no payments by cheques against these deposits. The modern forms of money — currency and deposits — are closely linked to the working of the modern banking system.

AP SCERT





డిమాండ్ డిపాజిట్లు మరొక ఆసక్తికరమైన సౌకర్యాన్ని అందిస్తాయి. ఈ సదుపాయం వీటికి ద్రవ్యానికి ఉండాల్సిన ముఖ్య లక్షణాన్ని (వినిమయ మాధ్యమం లాగా) కల్పిస్తుంది. నగదుకు బదులుగా చెక్కుల ద్వారా చెల్లింపులు చేయడం మీరు వినే ఉంటారు. చెక్కు ద్వారా చెల్లించడానికి బ్యాంకులో ఖాతా ఉన్న వ్యక్తి నిర్దిష్ట మొత్తానికి చెక్కును జారీ చేస్తారు. చెక్కు అనేది ఒక వ్యక్తి ఖాతా నుండి చెక్కు జారీ చేయబడిన వ్యక్తి పేరు మీద నిర్దిష్ట మొత్తాన్ని చెల్లించమని బ్యాంకుకు సూచించే ఒక కాగితం.

చెక్కు చెల్లింపులు ఎలా జరుగుతాయో, ఇతర బ్యాంక్‌లలో ఎలా మారుస్తారో (REALISED) ఒక ఉదాహరణ ద్వారా మనం ప్రయత్నించి అర్థం చేసుకుందాం.

## చెక్కు చెల్లింపులు

*M. సలీం అనే బూట్ల తయారీదారు ఒక తోలు సరఫరాదారునికి చెల్లింపు చేయాలి. అందుకు ఒక నిర్దిష్ట మొత్తానికి చెక్కు రాస్తారు. అంటే ఈ మొత్తాన్ని తోలు సరఫరాదారుకు చెల్లించమని బూట్ల తయారీదారు తన బ్యాంకుకు సూచిస్తాడు. తోలు సరఫరాదారు ఈ చెక్కును తీసుకుని, బ్యాంకులోని తన సొంత ఖాతాలో జమ చేస్తాడు. ఒకటి లేదా రెండు రోజుల్లో ఒక బ్యాంకు ఖాతా నుంచి మరో బ్యాంకు ఖాతాకు నగదు బదిలీ అవుతుంది. ఎటువంటి నగదు చెల్లింపు లేకుండానే లావాదేవీ పూర్తవుతుంది.*




AP SCERT

అందువల్ల డిమాండ్ డిపాజిట్లు ద్రవ్యం యొక్క ముఖ్యమైన లక్షణాలను కనబరచడం మనం చూస్తాము. డిమాండ్ డిపాజిట్ల మీద చెక్కులను జారీచేసే సౌలభ్యం ఉండటం వలన, నగదును ఉపయోగించకుండా నేరుగా చెల్లింపులు చేయవచ్చు. డిమాండ్ డిపాజిట్లు చెల్లింపు సాధనంగా విస్తృతంగా ఆమోదం పొందినందున, కరెన్సీతో పాటు, అవి ఆధునిక ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యంగా పరిగణించబడుతున్నాయి. ఇక్కడ బ్యాంకులు పోషించే పాత్రను మీరు గుర్తుంచుకోవాలి. అయితే బ్యాంకులకు డిపాజిట్లు ఉండవు. ఆ డిమాండు డిపాజిట్ల మీద చెక్కుల ద్వారా ఎటువంటి చెల్లింపులు ఉండవు. ద్రవ్యం యొక్క ఆధునిక రూపాలు – కరెన్సీ మరియు డిపాజిట్లు – ఆధునిక బ్యాంకింగ్ వ్యవస్థ యొక్క పని తీరుతో దగ్గరి సంబంధం కలిగి ఉంటాయి.





## LET'S WORK THESE OUT

1. M. Salim wants to withdraw Rs 20,000 in cash for making payments. How would he write a cheque to withdraw money?
2. Tick the correct answer.
   After the transaction between Salim and Prem,
   (i) Salim's balance in his bank account increases, and Prem's balance increases.
   (ii) Salim's balance in his bank account decreases and Prem's balance increases.
   (iii) Salim's balance in his bank account increases and Prem's balance decreases.
3. Why are demand deposits considered as money?

## LOAN ACTIVITIES OF BANKS

Let us take the story of banks further. What do the banks do with the deposits which they accept from the public? There is an interesting mechanism at work here. Banks keep only a small proportion of their deposits as cash with themselves. For example, banks in India these days hold about 15 per cent of their deposits as cash. This is kept as provision to pay the depositors who might come to withdraw money from the bank on any given day. Since, on any particular day, only some of its many depositors come to withdraw cash, the bank is able to manage with this cash.

Banks use the major portion of the deposits to extend loans. There is a huge demand for loans for various economic activities. We shall read more about this in the following sections. Banks make use of the deposits to meet the loan requirements of the people. In this way, banks mediate between those who have surplus funds (the depositors) and those who are in need of these funds (the borrowers). Banks charge a higher interest rate on loans than what they offer on deposits. The difference between what is charged from borrowers and what is paid to depositors is their main source of income.

What do you think would happen if all the depositors went to ask for their money at the same time?




APSCERT

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. చెల్లింపులు చేయడానికి ఎం. సలీం రూ. 20,000 నగదు వెనక్కి తీసుకోవాలనుకుంటున్నాడు. డబ్బు ఉపసంహరించుకోవడానికి అతను చెక్కు ఎలా రాస్తాడు?
2. సరైన సమాధానాన్ని టిక్ చేయండి.
   సలీం, ప్రేమ్ మధ్య లావాదేవీ జరిగిన తర్వాత..
   (i) సలీం బ్యాంక్ ఖాతాలో బ్యాలెన్స్ పెరుగుతుంది మరియు ప్రేమ్ ఖాతాలో బ్యాలెన్స్ పెరుగుతుంది.
   (ii) సలీం బ్యాంకు ఖాతాలో బ్యాలెన్స్ తగ్గుతుంది మరియు ప్రేమ్ ఖాతాలో బ్యాలెన్స్ పెరుగుతుంది.
   (iii) సలీం బ్యాంక్ ఖాతాలో బ్యాలెన్స్ పెరుగుతుంది మరియు ప్రేమ్ ఖాతాలో బ్యాలెన్స్ తగ్గుతుంది.
3. డిమాండ్ డిపాజిట్లను ద్రవ్యంగా ఎందుకు పరిగణిస్తారు?

## బ్యాంకుల పరపతి కార్యకలాపాలు

బ్యాంకుల కథను మరింత ముందుకు తీసుకెళ్దాం. ప్రజల నుండి స్వీకరించే డిపాజిట్లను బ్యాంకులు ఏమి చేస్తాయి? ఇక్కడ ఒక ఆసక్తికరమైన యంత్రాంగం పనిచేస్తుంది. బ్యాంకులు తమ డిపాజిట్లలో కొంత భాగాన్ని మాత్రమే తమ వద్ద నగదుగా ఉంచుకుంటాయి. ఉదాహరణకు ఈ రోజుల్లో భారతదేశంలోని బ్యాంకులు తమ డిపాజిట్లలో దాదాపు 15 శాతం సొమ్మును తమతో ఉంచుకుంటాయి. ఏ రోజున అయినా బ్యాంకు నుండి డబ్బు ఉపసంహరించుకోవడానికి వచ్చే డిపాజిటర్‌లకు చెల్లించడానికి వీలుగా దీనిని ఉంచుకుంటారు. ఏదైనా నిర్దిష్ట రోజులో చాలా మంది డిపాజిటర్లలో కొంత మంది మాత్రమే నగదు వెనక్కి తీసుకోవడానికి వస్తారు. కాబట్టి బ్యాంక్ ఈ నగదుతో సరిపెట్టగలుగుతుంది.

బ్యాంకులు డిపాజిట్లలో ఎక్కువ భాగాన్ని రుణాలు ఇవ్వడానికి ఉపయోగిస్తాయి. వివిధ ఆర్థిక కార్యకలాపాల కోసం రుణాలకు భారీ డిమాండ్ ఉంది. దీని గురించి మనం ఈ క్రింది విభాగాలలో మరింత చదువుతాము. బ్యాంకులు ప్రజల రుణ అవసరాలను తీర్చడానికి డిపాజిట్లను ఉపయోగించుకుంటాయి. ఈ విధంగా మిగులు నిధులు ఉన్న వారు (డిపాజిటర్లు), ఈ నిధుల అవసరం ఉన్నవారు (రుణగ్రహీతలు) మధ్య బ్యాంకులు మధ్యవర్తిత్వం చేస్తాయి. బ్యాంకులు డిపాజిట్లపై అందించే దానికంటే ఎక్కువ వడ్డీ రేటును రుణాలపై వసూలు చేస్తాయి. రుణగ్రహీతల నుండి వసూలు చేసిన దానికి, డిపాజిటర్లకు చెల్లించే దానికి మధ్య ఉన్న వ్యత్యాసమే వారి ప్రధాన ఆదాయ వనరు.

డిపాజిటర్లందరూ ఒకేసారి తమ డబ్బు అడగడానికి వెళితే ఏమి జరుగుతుందని మీరు అనుకుంటున్నారు?




AP SCERT

## TWO DIFFERENT CREDIT SITUATIONS

A large number of transactions in our day-to-day activities involve credit in some form or the other. Credit (loan) refers to an agreement in which the lender supplies the borrower with money, goods or services in return for the promise of future payment. Let us see how credit works through the following two examples.

### (1) Festival Season

*It is festival season two months from now and the shoe manufacturer, Salim, has received an order from a large trader in town for 3,000 pairs of shoes to be delivered in a month time. To complete production on time, Salim has to hire a few more workers for stitching and pasting work. He has to purchase the raw materials. To meet these expenses, Salim obtains loans from two sources. First, he asks the leather supplier to supply leather now and promises to pay him later. Second, he obtains loan in cash from the large trader as advance payment for 1000 pairs of shoes with a promise to deliver the whole order by the end of the month.*

*At the end of the month, Salim is able to deliver the order, make a good profit, and repay the money that he had borrowed.*



In this case, Salim obtains credit to meet the working capital needs of production. The credit helps him to meet the ongoing expenses of production, complete production on time, and thereby increase his earnings. **Credit therefore plays a vital and positive role in this situation.**

### (2) Swapna's Problem

*Swapna, a small farmer, grows groundnut on her three acres of land. She takes a loan from the moneylender to meet the expenses of cultivation, hoping that her harvest would help repay the loan. Midway through the season the crop is hit by pests and the crop fails. Though Swapna sprays her crops with expensive pesticides, it makes little difference. She is unable to repay the moneylender and the debt grows over the year into a large amount. Next year, Swapna takes a fresh loan for cultivation. It is a normal crop this year. But the earnings are not enough to cover the old loan. She is caught in debt. She has to sell a part of the land to pay off the debt.*



## రెండు వేర్వేరు పరపతి పరిస్థితులు

మన రోజువారీ కార్యకలాపాలలో చాలామటుకు లావాదేవీలు ఏదో ఒక రూపంలో రుణం(అప్పు)ను కలిగి ఉంటాయి. రుణం(అప్పు) అనేది రుణదాత భవిష్యత్తులో చెల్లిస్తాననే హామీ మీద రుణగ్రహీతకు డబ్బు, వస్తువులు లేదా సేవలను అందించే ఒక ఒప్పందాన్ని సూచిస్తుంది. క్రింది రెండు ఉదాహరణల ద్వారా పరపతి ఎలా పనిచేస్తుందో మనం చూద్దాం.

### (1) పండుగ సీజన్

*ఇప్పటి నుండి రెండు నెలలు పండుగ సీజన్. బూట్ల తయారీదారు సలీం, పట్టణంలోని ఒక పెద్ద వ్యాపారి నుండి 3,000 జతల బూట్లలను ఒక నెలలో డెలివరీ చేయడానికి ఆర్డర్‌ను అందుకున్నాడు. సకాలంలో ఉత్పత్తిని పూర్తి చేయడానికి, కుట్లు మరియు అతికించే పని కోసం సలీం మరికొంత మంది కార్మికులను నియమించుకోవాలి. అతను ముడి పదార్థాలను కొనుగోలు చేయాలి. ఈ ఖర్చుల కోసం సలీం రెండు విధాలుగా రుణాలు పొందుతాడు. మొదటిది, అతను ఇప్పుడు తోలు సరఫరా చేస్తున్న తోలు సరఫరాదారునికి తర్వాత చెల్లిస్తాననే వాగ్దానంతో ముందస్తుగా తోలు సరఫరా చేయమని అడుగుతాడు. రెండవది, అతను నెలాఖరులోగా మొత్తం ఆర్డర్‌ను డెలివరీ చేస్తాననే వాగ్దానంతో 1000 జతల బూట్ల కోసం ముందస్తు చెల్లింపు(అడ్వాన్స్)గా పెద్ద వ్యాపారి నుండి నగదు రూపంలో రుణాన్ని పొందుతాడు.*

*నెలాఖరులో సలీం ఆర్డర్‌ను డెలివరీ చేయగలడు. మంచి లాభం పొందగలడు. అతను అప్పుగా తీసుకున్న డబ్బును తిరిగి చెల్లించగలడు.*



ఈ సందర్భంలో ఉత్పత్తి యొక్క నిర్వహణామూలధన అవసరాలను తీర్చడానికి సలీం రుణాన్ని పొందుతాడు. ఈ రుణం ఉత్పత్తి ఖర్చులను భరించడానికి, సమయానికి ఉత్పత్తిని పూర్తి చేయడానికి, తద్వారా ఆదాయాన్ని పెంచడానికి అతనికి సహాయపడుతుంది. కాబట్టి **ఈ పరిస్థితిలో అప్పు కీలకమైన మరియు సానుకూలమైన పాత్రను పోషిస్తుంది.**

### (2) స్వప్నకి వచ్చిన సమస్య

*స్వప్న అనే చిన్న రైతు తనకున్న మూడెకరాల పొలంలో వేరుశనగ సాగు చేస్తోంది. పండించిన పంటమీద వచ్చే ఆధాయంతో తిరిగి చెల్లించగలను అనే ఆశతో సాగు ఖర్చుల కోసం ఆమె వడ్డీ వ్యాపారి వద్ద అప్పు తీసుకుంటుంది, మధ్యలో తెగుళ్ల బారిన పడి పంట నష్టపోతుంది. స్వప్న తన పంటలకు ఖరీదైన క్రిమిసంహారక మందులను పిచికారీ చేసినప్పటికీ, దాని వల్ల పెద్దగా ఉపయోగం లేదు. ఆమె వడ్డీ వ్యాపారికి తిరిగి చెల్లించలేకపోతుంది. ఆ సంవత్సరాంతానికి అప్పు పెద్ద మొత్తంలో పెరుగుతుంది. మరుసటి సంవత్సరం స్వప్న సాగు కోసం కొత్తగా అప్పు తీసుకుంటుంది. ఈ ఏడాది దిగుబడి సాధారణంగా ఉంది. కానీ ఆ సంపాదన పాత రుణాన్ని తీర్చాడానికి సరిపోలేదు. ఆమె అప్పుల్లో చిక్కుకుంది. అప్పు తీర్చేందుకు భూమిలో కొంత భాగాన్ని ఆమె అమ్ముకోవాల్సి వస్తుంది.*



AP SCERT

In rural areas, the main demand for credit is for crop production. Crop production involves considerable costs on seeds, fertilisers, pesticides, water, electricity, repair of equipment, etc. There is a minimum stretch of three to four months between the time when the farmers buy these inputs and when they sell the crop. Farmers usually take crop loans at the beginning of the season and repay the loan after harvest. Repayment of the loan is crucially dependent on the income from farming.

In Swapna's case, the failure of the crop made loan repayment impossible. She had to sell part of the land to repay the loan. Credit, instead of helping Swapna improve her earnings, left her worse off. This is an example of what is commonly called debt-trap. **Credit in this case pushes the borrower into a situation from which recovery is very painful.**

In one situation credit helps to increase earnings and therefore the person is better off than before. In another situation, because of the crop failure, credit pushes the person into a debt trap. To repay her loan she has to sell a portion of her land. She is clearly much worse off than before. Whether credit would be useful or not, therefore, depends on the risks in the situation and whether there is some support, in case of loss.

## LET'S WORK THESE OUT

1. Fill the following table.

| | Salim | Swapna |
|---|---|---|
| Why did they need credit? | | |
| What was the risk? | | |
| What was the outcome? | | |

2. Supposing Salim continues to get orders from traders. What would be his position after 6 years?
3. What are the reasons that make Swapna's situation so risky? Discuss factors – pesticides; role of moneylenders; climate.

## TERMS OF CREDIT

Every loan agreement specifies an interest rate which the borrower must pay to the lender along with the repayment of the principal. In addition, lenders may demand collateral (security) against loans. **Collateral is an asset that the borrower owns (such as land, building, vehicle, livestocks, deposits with banks) and uses this as a guarantee to a lender until the loan is repaid.** If the borrower fails to repay the loan, the lender has the right to sell the asset or collateral to obtain payment. Property such as land titles, deposits with banks, livestock are some common examples of collateral used for borrowing.



గ్రామీణ ప్రాంతాల్లో పంట పండించడం కోసం ప్రధానంగా అప్పు అవసరం ఉంటుంది. పంట ఉత్పత్తిలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, నీరు, విద్యుత్తు, పరికరాల మరమ్మతు మొదలైన వాటిపై చెప్పుకోదగిన ఖర్చులు ఉంటాయి. రైతులు ఈ వస్తువులను కొనుగోలు చేసే సమయానికి మరియు వారు పంటను విక్రయించే సమయానికి మధ్య కనీసం మూడు నుండి నాలుగు నెలల వ్యవధి ఉంటుంది. సాధారణంగా రైతులు పంట కాలం ప్రారంభంలో పంట రుణాలు తీసుకుని, పంట కోత తర్వాత తిరిగి అప్పు చెల్లిస్తారు. అప్పు తిరిగి చెల్లించడం అనేది ప్రధానంగా వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయంపై ఆధారపడి ఉంటుంది.

స్వప్న విషయంలో, పంట విఫలం కావడంతో అప్పు తిరిగి చెల్లించడం సాధ్యం కాలేదు. అప్పు తీర్చేందుకు భూమిలో కొంత భాగాన్ని అమ్మాల్సి వచ్చింది. తన సంపాదనను మెరుగుపరచుకోవడానికి సహాయపడకపోగా అప్పు ఆమెను మరింత దిగజార్చింది. దీనినే అప్పుల ఊబి అని పిలుస్తారు. **ఈ సందర్భంలో అప్పు బయటకు రావడానికి చాలా కష్టతరమైన స్థితిలోకి రుణగ్రహీతను నెట్టివేస్తుంది.**

ఒక సందర్భంలో అప్పు ఆదాయాలను పెంచడానికి సహాయపడుతుంది. అందువల్ల వ్యక్తి మునుపటి కంటే మెరుగ్గా ఉంటాడు. మరొక సందర్భంలో, పంట వైఫల్యం కారణంగా, అప్పు వ్యక్తిని అప్పుల ఊబిలోకి నెట్టివేస్తుంది. ఆమె అప్పు తీర్చుకోవడానికి తన భూమిలో కొంత భాగాన్ని అమ్మాలి. ఆమె పరిస్థితి మునుపటి కంటే చాలా అధ్వాన్నంగా ఉందని స్పష్టమవుతుంది. రుణం ఉపయోగకరమా, కాదా అనేది పరిస్థితిలో ఉన్న నష్టభయం మీద, నష్టం జరిగితే ఏదైనా సహాయం అందుతుందా లేదా అనే దానిపై ఆధారపడి ఉంటుంది.

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. క్రింది పట్టికను పూరించండి.

| | సలీం | స్వప్న |
|---|---|---|
| వారికి రుణం ఎందుకు అవసరమైంది? | | |
| నష్టభయం ఏమిటి? | | |
| ఫలితం ఏమిటి? | | |

2. సలీం వ్యాపారుల నుండి ఆర్డర్‌లను పొందుతూనే ఉన్నాడు. 6 సంవత్సరాల తర్వాత అతని స్థానం ఏమిటి?
3. స్వప్న పరిస్థితి చాలా ప్రమాదకరంగా మారడానికి కారణాలు ఏమిటి? కారకాలను చర్చించండి.
   – పురుగుమందులు; వడ్డీ వ్యాపారుల పాత్ర; వాతావరణం.

## పరపతి నిబంధనలు

తిరిగి చెల్లించాల్సిన అసలుతో పాటు రుణగ్రహీత రుణదాతకు చెల్లించాల్సిన వడ్డీ రేటును ప్రతి రుణ ఒప్పందం నిర్దేశిస్తుంది. దీనితో పాటు రుణదాతలు రుణాలను ఇచ్చేందుకు పూచీకత్తులను కూడా కోరవచ్చు. **పూచీకత్తు అనేది రుణగ్రహీత కలిగి ఉన్న ఆస్తి (భూమి భవనం, వాహనం, పశువులు, బ్యాంకుల్లో డిపాజిట్లు). అప్పు తిరిగి చెల్లించే వరకు రుణదాత వద్ద దీనిని హామీగా ఉంచవలసి ఉంటుంది.** రుణగ్రహీత అప్పుని తిరిగి చెల్లించడంలో విఫలమైతే పూచీకత్తుగా పెట్టిన ఆస్తిని విక్రయించే హక్కు రుణదాతకు ఉంటుంది. భూమి దస్తావేజులు, బ్యాంకుల్లో డిపాజిట్లు, పశువులు వంటివి అప్పు తీసుకోవడానికి పూచీకత్తుగా ఉపయోగించే కొన్ని సాధారణ ఉదాహరణలు.



## *A House Loan*

*Megha has taken a loan of Rs 5 lakhs from the bank to purchase a house. The annual interest rate on the loan is 12 per cent and the loan is to be repaid in 10 years in monthly instalments. Megha had to submit to the bank, documents showing her employment records and salary before the bank agreed to give her the loan. The bank retained as collateral the papers of the new house, which will be returned to Megha only when she repays the entire loan with interest.*

**Fill the following details of Megha's housing loan.**

| | |
|---|---|
| Loan amount (in Rupees) | |
| Duration of loan | |
| Documents required | |
| Interest rate | |
| Mode of repayment | |
| Collateral | |



Interest rate, collateral and documentation requirement, and the mode of repayment together comprise what is called the **terms of credit**. The terms of credit vary substantially from one credit arrangement to another. They may vary depending on the nature of the lender and the borrower. The next section will provide examples of the varying terms of credit in different credit arrangements.

### LET'S WORK THESE OUT

1. Why do lenders ask for collateral while lending?
2. Given that a large number of people in our country are poor, does it in any way affect their capacity to borrow?
3. Fill in the blanks choosing the correct option from the brackets.

   While taking a loan, borrowers look for easy terms of credit. This means __________ (low/high) interest rate, ______________(easy/tough) conditions for repayment, ___________(less/more) collateral and documentation requirements.

AP SCERT

## గృహ రుణం

ఇల్లు కొనేందుకు మేఘా బ్యాంకు నుండి రూ. 5 లక్షలు అప్పు తీసుకుంది. ఈ అప్పుపై 12 శాతం వార్షిక వడ్డీ రేటుతో రుణాన్ని నెలవారీ వాయిదాలలో 10 సంవత్సరాలలో తిరిగి చెల్లించాలి. మేఘా తనకు రుణం ఇవ్వడానికి అంగీకరించిన బ్యాంక్‌కు తన ఉద్యోగ రికార్డులు, ఆదాయ పత్రాలు సమర్పించాలి. కొత్త ఇంటి కాగితాలను బ్యాంకు పూచీకత్తుగా ఉంచుకుంటుంది. వడ్డీతో సహా మొత్తం అప్పుని తిరిగి చెల్లించిన తర్వాత మాత్రమే వాటిని మేఘాకు తిరిగి ఇస్తారు.

**మేఘా యొక్క గృహ రుణ వివరాలను పూరించండి.**

| | |
|---|---|
| అప్పు మొత్తం (రూపాయిలలో) | |
| రుణ వ్యవధి | |
| అవసరమైన పత్రాలు | |
| వడ్డీ రేటు | |
| తిరిగి చెల్లించే విధానం | |
| పూచీకత్తు | |



వడ్డీ రేటు, పూచీకత్తు, అవసరమైన దస్తావేజులు మరియు తిరిగి చెల్లించే విధానం అన్నింటినీ కలిపి **పరపతి నిబంధనలు** అంటారు. రకరకాల రుణాలకు సంబంధించిన రుణ నిబంధనలు గణనీయంగా మారుతుంటాయి. రుణదాత మరియు రుణగ్రహీత యొక్క స్వభావాన్ని బట్టి అవి మారవచ్చు. తదుపరి విభాగం వివిధ రుణ ఏర్పాట్లలో గల వివిధ రుణ నిబంధనలకు ఉదాహరణలు అందిస్తుంది.

### మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. రుణదాతలు అప్పు ఇచ్చేటప్పుడు పూచీకత్తు ఎందుకు అడుగుతారు?
2. మన దేశంలో ఎక్కువ మంది ప్రజలు పేదలుగా ఉన్నందున, అది వారు పరపతి పొందే సామర్థ్యాన్ని ఏ విధంగానైనా ప్రభావితం చేస్తుందా?
3. బ్రాకెట్ల నుండి సరైన ఎంపికను ఎంచుకుని ఖాళీలను పూరించండి.

   అప్పు తీసుకునేటప్పుడు రుణగ్రహీతలు సులభమైన పరపతి నిబంధనల కోసం చూస్తారు. అంటే __________ (తక్కువ/అధిక) వడ్డీ రేటు, __________(సులభం/ కఠినమైన) తిరిగి చెల్లింపు షరతులు, __________(తక్కువ/ఎక్కువ) పూచీకత్తు మరియు అవసరమైన దస్తావేజులు.

AP SCERT

# Variety of Credit Arrangements

## *Example of a Village*



*Rohit and Ranjan had finished reading about the terms of credit in class. They were eager to know the various credit arrangements that existed in their area: who were the people who provided credit? Who were the borrowers? What were the terms of credit? They decided to talk to some people in their village. Read what they record...*

15th Nov, 2019.
We head directly for the fields where most farmers and labourers would be working at this time of the day. The fields are planted with potato crops. We first meet Shyamal, a small farmer in Sonpur, a small irrigated village.

Shyamal tells us that every season he needs loans for cultivation on his 1.5 acres of land. Till a few years back, he would borrow money from the village moneylender at an interest rate of five per cent per month (60% per annum). For the last few years, Shyamal has been borrowing from an agricultural trader in the village at an interest rate of three per cent per month. At the beginning of the cropping season, the trader supplies the farm inputs on credit, which is to be repaid when the crops are ready for harvest.

Besides the interest charge on the loan, the trader also makes the farmers promise to sell the crop to him. This way the trader can ensure that the money is repaid promptly. Also, since the crop prices are low after the harvest, the trader is able to make a profit from buying the crop at a low price from the farmers and then selling it later when the price has risen.



We next meet Arun who is supervising the work of one farm labourer. Arun has seven acres of land. He is one of the few persons in Sonpur to receive bank loan for cultivation. The interest rate on the loan is 8.5 per cent per annum, and can be repaid anytime in the next three years. Arun plans to repay the loan after harvest by selling a part of the crop. He then intends to store the rest of the potatoes in a cold storage and apply for a fresh loan from the bank against the cold storage receipt. The bank offers this facility to farmers who have taken crop loan from them.

Rama is working in a neighbouring field. She works as an agricultural labourer. There are several months in the year when Rama has no work, and needs credit to meet the daily expenses. Expenses on sudden illnesses or functions in the family are also met through loans. Rama has to depend on her employer, a medium landowner in Sonpur, for credit. The landowner charges an interest rate of 5 per cent per month. Rama repays the money by working for the landowner. Most of the time, Rama has to take a fresh loan, before the previous loan has been repaid. At present, she owes the landowner Rs 5,000. Though the landowner doesn't treat her well, she continues to work for him since she can get loans from him when in need. Rama tells us that the only source of credit for the landless people in Sonpur are the landowner-employers.

# వివిధ రకాల పరపతి ఏర్పాట్లు



## ఒక గ్రామ ఉదాహరణ

రోహిత్, రంజన్ తరగతి గదిలో పరపతి నిబంధనల గురించి చదవడం పూర్తిచేశారు. వారు తమ ప్రాంతంలో ఉన్న వివిధ రుణ ఏర్పాట్లను తెలుసుకోవడానికి ఆసక్తిగా ఉన్నారు. రుణాన్ని అందించిన వ్యక్తులు ఎవరు? రుణగ్రహీతలు ఎవరు? పరపతి నిబంధనలు ఏమిటి? తమ గ్రామంలోని కొంతమందితో మాట్లాడాలని వారు నిర్ణయించుకున్నారు. వారు పొందుపరిచిన వాటిని చదవండి...

*15 నవంబర్, 2019.* ఎక్కువ మంది రైతులు, కూలీలు ఏ పొలాల్లో పని రోజూ ఈ సమయానికి చేస్తుంటారో అక్కడికి మేము నేరుగా వెళ్ళాము. పొలాలు బంగాళాదుంప పంటలతో ఉన్నాయి. మేము మొదట సాగునీరు కలిగిన ఒక చిన్న గ్రామమైన సోన్‌పూర్‌లో ఒక చిన్న రైతు అయిన శ్యామల్‌ని కలిసాము.

ప్రతి సీజన్‌లో తనకున్న 1.5 ఎకరాల పొలాన్ని సాగు చేయడానికి అప్పు అవసరమని శ్యామల్ మాతో చెప్పాడు. కొన్ని సంవత్సరాల క్రితం వరకు, అతను గ్రామ వడ్డీ వ్యాపారి నుండి నెలకు ఐదు శాతం (సంవత్సరానికి 60%)చొప్పున వడ్డీకి డబ్బు తీసుకునేవాడు. గత కొన్నేళ్లుగా గ్రామంలోని వ్యవసాయ వ్యాపారి వద్ద శ్యామల్ నెలకు మూడు శాతం చొప్పున వడ్డీకి అప్పు తీసుకుంటున్నాడు. పంట కాలం ప్రారంభంలో, వ్యాపారి వ్యవసాయ ఉత్పాదకాలను అప్పుగా సరఫరా చేస్తాడు. పంటలు కోతకు సిద్ధంగా ఉన్నప్పుడు దీనిని తిరిగి చెల్లించాలి.

అప్పుపై వడ్డీతో పాటు, పంటను తనకే అమ్ముతానని రైతులు హామీ ఇచ్చేలా కూడా వ్యాపారి చేస్తాడు. ఈ విధంగా డబ్బును తనకు వెంటనే తిరిగి చెల్లించేలా వ్యాపారి చూసుకుంటాడు. అలాగే కోతల తర్వాత పంటల ధరలు తక్కువగా ఉండడంతో, వ్యాపారి రైతుల నుంచి తక్కువ ధరకు పంటను కొనుగోలు చేసి ధర పెరిగిన తర్వాత దానిని విక్రయించడం ద్వారా లాభాలు పొందగలుగుతున్నాడు.



మేము తరువాత ఒక వ్యవసాయ కూలీల పనిని పర్యవేక్షిస్తున్న అరుణ్‌ని కలిశాము. అరుణ్‌కు ఏడెకరాల భూమి ఉంది. సోన్‌పూర్‌లో సాగు కోసం బ్యాంకు రుణం పొందిన అతి కొద్ది మంది వ్యక్తులలో ఆయన ఒకరు. అప్పుపై వడ్డీ రేటు సంవత్సరానికి 8.5 శాతం చొప్పున ఉంటుంది. తదుపరి మూడేళ్లలో ఎప్పుడైనా తిరిగి చెల్లించవచ్చు. పంట కోత తరువాత దీనిలో కొంత భాగాన్ని అమ్మి అప్పు తీర్చాలని అరుణ్ ప్రణాళిక వేసుకున్నాడు. మిగిలిన బంగాళాదుంపలను శీతల గిడ్డంగులలో నిల్వ చేసి, శీతల గిడ్డంగులు ఇచ్చిన రసీదుపై బ్యాంకు నుండి కొత్త రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలని అతను అనుకున్నాడు. తమ వద్ద పంట రుణం తీసుకున్న రైతులకు బ్యాంకు ఈ సౌకర్యాన్ని కల్పిస్తోంది.

రమ పక్క పొలంలో పని చేస్తున్నది. ఆమె వ్యవసాయ కూలీగా పనిచేస్తోంది. సంవత్సరంలో చాలా నెలలు రమకు పని లేని రోజులు ఉంటాయి. అప్పుడు రోజువారీ ఖర్చులకు గాను ఆమెకు అప్పు అవసరం. ఆకస్మిక అనారోగ్యాలు లేదా కుటుంబంలో జరిగే వేడుకలకు అయ్యే ఖర్చును కూడా ఆమె అప్పు ద్వారానే తీర్చుకునేది. అప్పు కోసం సోన్‌పూర్‌లో మధ్యతరహా భూ యజమాని అయిన తన యజమానిపై రమ ఆధారపడవలసి వస్తుంది.

భూ యజమాని నెలకు 5 శాతం వడ్డీ రేటును వసూలు చేస్తాడు. రమ భూ యజమాని దగ్గర పనిచేసి డబ్బు తిరిగి చెల్లిస్తుంది. చాలా సార్లు రమ మునుపటి రుణం తిరిగి చెల్లించకముందే కొత్తగా అప్పు తీసుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆమె భూ యజమానికి రూ. 5వేలు బకాయిపడింది. భూ యజమాని ఎలాంటి వాడైనా అవసరమైనప్పుడు అతని నుండి అప్పు పొందవచ్చు కనుక ఆమె అతని దగ్గర పని చేస్తూనే ఉంది. సోన్‌పూర్‌లో భూమిలేని ప్రజలకు రుణం అందించే ఏకైక ఆధారం భూయజమానులు–అని రమ మాకు చెప్పింది.

## Loans from Cooperatives

*Besides banks, the other major source of cheap credit in rural areas are the cooperative societies (or cooperatives). Members of a cooperative pool their resources for cooperation in certain areas. There are several types of cooperatives possible such as farmers cooperatives, weavers cooperatives, industrial workers cooperatives, etc. Krishak Cooperative functions in a village not very far away from Sonpur. It has 2300 farmers as members. It accepts deposits from its members. With these deposits as collateral, the Cooperative has obtained a large loan from the bank. These funds are used to provide loans to members. Once these loans are repaid, another round of lending can take place.*

*Krishak Cooperative provides loans for the purchase of agricultural implements, loans for cultivation and agricultural trade, fishery loans, loans for construction of houses and for a variety of other expenses.*





### LET'S WORK THESE OUT

1. List the various sources of credit in Sonpur.
2. Underline the various uses of credit in Sonpur in the above passages.
3. Compare the terms of credit for the small farmer, the medium farmer and the landless agricultural worker in Sonpur.
4. Why will Arun have a higher income from cultivation compared to Shyamal?
5. Can everyone in Sonpur get credit at a cheap rate? Who are the people who can?
6. Tick the correct answer.

   (i) Over the years, Rama's debt
   - will rise.
   - will remain constant.
   - will decline.

   (ii) Arun is one of the few people in Sonpur to take a bank loan because
   - other people in the village prefer to borrow from the moneylenders.
   - banks demand collateral which everyone cannot provide.
   - interest rate on bank loans is same as the interest rate charged by the traders.
7. Talk to some people to find out the credit arrangements that exist in your area. Record your conversation. Note the differences in the terms of credit across people.

AP SCERT

## సహకార సంఘాల నుండి రుణాలు

బ్యాంకులతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో చౌకగా రుణాలను అందించే ఇతర ప్రధాన వనరులుగా సహకార సంఘాలను (లేదా సహకార సంస్థలు) చెప్పవచ్చు. సహకార సంఘంలోని సభ్యులు కొన్ని ప్రాంతాలలో సంఘం కోసం తమ వనరులను సమీకరించుకుంటారు. రైతు సహకార సంఘాలు, చేనేత సహకార సంఘాలు, పారిశ్రామిక కార్మిక సహకార సంఘాలు మొదలైన అనేక రకాల సహకార సంఘాలను ఏర్పాటు చేయవచ్చు. సోన్‌పూర్‌కు దగ్గరగా గల ఒక గ్రామంలో కృషక్ సహకార సంఘం పనిచేస్తుంది. ఇందులో 2300 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. ఇది దీని సభ్యుల నుండి డిపాజిట్లను స్వీకరిస్తుంది. ఈ డిపాజిట్లను పూచీగా పెట్టి ఈ సహకార సంస్థ బ్యాంకు నుంచి పెద్ద మొత్తంలో రుణం పొందింది. ఈ నిధులను సభ్యులకు రుణాలు అందించడానికి ఉపయోగిస్తారు. ఒకసారి ఈ రుణాలను తిరిగి చెల్లించిన తర్వాత, మరొకసారి రుణాలను పొందవచ్చు.

వ్యవసాయ పనిముట్ల కొనుగోలు కోసం, సాగు మరియు వ్యవసాయ వాణిజ్యం కోసం, చేపల పెంపకం కోసం, గృహ నిర్మాణానికి మరియు వివిధ రకాల ఖర్చుల కోసం క్రిషక్ సహకార సంస్థ రుణాలు అందిస్తుంది.





## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. సోన్‌పూర్‌లోని వివిధ రకాల పరపతి వనరుల జాబితా తయారు చేయండి.
2. పైన పేర్కొన్న పేరాలలో సోన్‌పూర్‌లో పరపతి యొక్క వివిధ ఉపయోగాలను గుర్తించి వాటి కింద గీత గీయండి.
3. సోన్‌పూర్‌లోని చిన్న రైతు, మధ్యతరహా రైతు మరియు భూమిలేని వ్యవసాయ కార్మికులకి సంబంధించిన పరపతి నిబంధనలను సరిపోల్చండి.
4. శ్యామల్‌తో పోలిస్తే అరుణ్‌కు సాగు ద్వారా ఎక్కువ ఆదాయం ఎందుకు వస్తుంది?
5. సోన్‌పూర్‌లోని ప్రతి ఒక్కరూ తక్కువ ధరకు రుణాలను పొందగలరా? రుణం పొందగలిగిన వ్యక్తులు ఎవరు?
6. సరైన సమాధానాన్ని టిక్ చేయండి.
   (i) సంవత్సరాలుగా, రమ అప్పు
   - పెరుగుతుంది.
   - స్థిరంగా ఉంటుంది.
   - తగ్గుతూ ఉంది.

   (ii) సోన్‌పూర్‌లో బ్యాంక్ లోన్ తీసుకున్న కొద్ది మంది వ్యక్తులలో అరుణ్ ఒకరు. ఎందుకంటే
   - గ్రామంలోని ఇతర వ్యక్తులు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పు తీసుకోవడానికి ఇష్టపడతారు.
   - బ్యాంకులన్నీ అసాధ్యమైన పూచీకత్తును డిమాండ్ చేస్తాయి.
   - బ్యాంకు రుణాలపై వడ్డీ రేటు వ్యాపారులు వసూలు చేసే వడ్డీ రేటుతో సమానంగా ఉంటుంది.
7. మీ ప్రాంతంలో ఉన్న పరపతి ఏర్పాట్లను తెలుసుకోవడానికి కొంతమందితో మాట్లాడండి. మీ సంభాషణను నమోదు చేయండి. వ్యక్తుల మధ్య పరపతి నిబంధనలలో గల తేడాలను గుర్తించండి.

APSCERT

## FORMAL SECTOR CREDIT IN INDIA

We have seen in the above examples that people obtain loans from various sources. The various types of loans can be conveniently grouped as **formal sector loans** and **informal sector loans**. Among the former are loans from banks and cooperatives. The informal lenders include moneylenders, traders, employers, relatives and friends, etc. In Graph 1 you can see the various sources of credit to rural households in India. Is more credit coming from the formal sector or the informal sector?

**Graph 1 : Sources of Credit in Rural India, 2019**




The Reserve Bank of India supervises the functioning of formal sources of loans. For instance, we have seen that the banks maintain a minimum cash balance out of the deposits they receive. The RBI monitors the banks in actually maintaining cash balance. Similarly, the RBI sees that the banks give loans not just to profit-making businesses and traders but also to small cultivators, small scale industries, to small borrowers etc. Periodically, banks have to submit information to the RBI on how much they are lending, to whom, at what interest rate, etc.

There is no organisation which supervises the credit activities of lenders in the informal sector. They can lend at whatever interest rate they



## భారతదేశంలో నియత రుణవ్యవస్థ

ప్రజలు వివిధ మార్గాల నుండి రుణాలు పొందుతారని పై ఉదాహరణలలో మనం చూశాం. వివిధ రకాల రుణాలను **నియత రంగ రుణాలు** మరియు **అనియత రంగ రుణాలు**గా మనం వర్గీకరించవచ్చు. మొదటి వాటిలో బ్యాంకులు మరియు సహకార సంఘాల నుండి పొందే రుణాలు ఉన్నాయి. అనియత రుణదాతలలో వడ్డీ వ్యాపారులు, వ్యాపారులు, యజమానులు, బంధువులు మరియు స్నేహితులు మొదలైనవారు ఉంటారు. భారతదేశంలో గ్రామీణ కుటుంబాలకు గల వివిధ రకాల పరపతి మార్గాలను రేఖాచిత్రం1లో మీరు చూడవచ్చు. ఎక్కువ పరపతి నియత రంగం నుండి వస్తున్నదా లేదా అనియత రంగం నుండి వస్తున్నదా?

**రేఖాచిత్రం 1 : గ్రామీణ భారతంలో పరపతి వనరులు, 2019**




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నియత రుణవ్యవస్థ పనితీరును పర్యవేక్షిస్తుంది. ఉదాహరణకు బ్యాంకులు తాము స్వీకరించిన డిపాజిట్లలో కనీస నగదు నిల్వను నిర్వహించడం మనం చూశాం. వాస్తవానికి నగదు నిల్వలను నిర్వహించడంలో బ్యాంకులను RBI పర్యవేక్షిస్తుంది. అదేవిధంగా బ్యాంకులు లాభాలను ఆర్జించే వ్యాపారాలు మరియు వ్యాపారులకు మాత్రమే కాకుండా చిన్న సాగుదారులు, చిన్న తరహా పరిశ్రమలు, చిన్న రుణగ్రహీతలు మొదలైన వారికి కూడా రుణాలు ఇచ్చేలా RBI చూస్తుంది. ఎవరికి, ఏ వడ్డీ రేటుతో ఎంత రుణం ఇస్తున్నాయి అనే సమాచారాన్ని బ్యాంకులు నియమిత కాలానికి RBIకి సమర్పించాలి.

అనియత రంగంలోని రుణదాతల రుణ కార్యకలాపాలను పర్యవేక్షించే సంస్థ ఏదీ లేదు. వారు తాము ఎంచుకున్న వడ్డీ రేటుకు రుణం ఇవ్వవచ్చు.




AP SCERT

choose. There is no one to stop them from using unfair means to get their money back.

Compared to the formal lenders, most of the informal lenders charge a much higher interest on loans. Thus, the cost to the borrower of informal loans is much higher.

Higher cost of borrowing means a larger part of the earnings of the borrowers is used to repay the loan. Hence, borrowers have less income left for themselves (as we saw for Shyamal in Sonpur). In certain cases, the high interest rate for borrowing can mean that the amount to be repaid is greater than the income of the borrower. This could lead to increasing debt (as we saw for Rama in Sonpur) and debt trap. Also, people who might wish to start an enterprise by borrowing may not do so because of the high cost of borrowing.

For these reasons, banks and cooperative societies need to lend more. This would lead tohigher incomes and many people could then borrow cheaply for a variety of needs. They could grow crops, do business, set up small-scale industries etc. They could set up new industries or trade in goods. **Cheap and affordable credit is crucial for the country's development.**

## Formal and Informal Credit: Who gets what?

Graph 2 shows the importance of formal and informal sources of credit for people in urban areas. The people are divided into four groups, from poor to rich, as shown in the figure. You can see that 85 per cent of the loans taken by poor households in the urban areas are from informal sources. Compare this with the rich urban households. What do you find? Only 10 per cent of their loans are from informal sources, while 90 per cent are from formal sources. A similar pattern is also found in rural areas. The rich households are availing cheap credit from formal lenders whereas the poor households have to pay a large amount for borrowing.

What does all this suggest? First, the formal sector still meets only about half of the total credit needs of the rural people. The remaining credit needs are met from informal sources.

Graph 2 : Of all the loans taken by urban housholds, what percentage was formal and what percentage was informal?



తమ సొమ్మును తిరిగి పొందేందుకు అసమంజసమైన మార్గాలను ఉపయోగించకుండా వారిని అడ్డుకునే వారు లేరు.

నియత రుణదాతలతో పోలిస్తే, అనియత రుణదాతలు రుణాలపై చాలా ఎక్కువ వడ్డీని వసూలు చేస్తారు. అందువలన అనియత రుణాల రుణగ్రహీతకు అయ్యే ఖర్చు చాలా ఎక్కువగా ఉంటుంది.

అప్పు తీసుకోవడానికి అధిక వ్యయం అంటే రుణగ్రహీతల సంపాదనలో ఎక్కువ భాగం అప్పు తిరిగి చెల్లించడానికి ఉపయోగిస్తారని అర్థం. అందువల్ల రుణగ్రహీతలకు అతి తక్కువ ఆదాయం మాత్రమే మిగులుతుంది (మనం సోన్‌పూర్‌లో శ్యామల్ విషయంలో చూసినట్లుగా). కొన్ని సందర్భాల్లో అప్పు తీసుకోవడానికి అధిక వడ్డీ రేటు అంటే తిరిగి చెల్లించాల్సిన మొత్తం రుణగ్రహీత ఆదాయం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇది అప్పు పెరగడానికి (మనం సోన్‌పూర్‌లో రమ విషయంలో చూసినట్లుగా), అప్పుల ఊబికి దారి తీయవచ్చు. అలాగే రుణం తీసుకోవడం ద్వారా వ్యాపారాన్ని ప్రారంభించాలనుకునే వ్యక్తులు రుణం తీసుకోవడానికి అయ్యే అధిక వ్యయం కారణంగా రుణాన్ని తీసుకోకపోవచ్చు.

ఈ కారణాల వల్ల బ్యాంకులు, సహకార సంఘాలు ఎక్కువగా రుణాలు ఇవ్వాలి. ఇది అధిక ఆదాయానికి దారి తీస్తుంది. అప్పుడు చాలా మంది ప్రజలు వివిధ అవసరాల కోసం చౌకగా రుణాలు తీసుకోవచ్చు. వారు పంటలు పండించవచ్చు, వ్యాపారం చేయవచ్చు, చిన్న తరహా పరిశ్రమలను స్థాపించవచ్చు. వారు కొత్త పరిశ్రమలు లేదా వస్తువుల వ్యాపారం చేయవచ్చు. **దేశాభివృద్ధికి చౌకైన మరియు భారంగా మారని పరపతి కీలకమైనది.**

## నియత మరియు అనియత రుణాలు: ఎవరు వేటిని పొందుతారు?

పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు అవసరమైన నియత, అనియత రుణ వనరుల ప్రాముఖ్యతను రేఖాచిత్రం2 చూపుతుంది. చిత్రంలో చూపిన విధంగా పేద నుండి ధనవంతుల వరకు నాలుగు గ్రూపులుగా ప్రజలను విభజించారు. పట్టణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలు తీసుకున్న రుణాలలో 85 శాతం అనియత మార్గాల నుంచి వచ్చినవేనని మీరు గమనించవచ్చు. ధనిక పట్టణ కుటుంబాలతో దీనిని పోల్చండి. మీరు ఏమి కనుగొన్నారు? వారి రుణాలలో 10 శాతం మాత్రమే అనియత మార్గాల నుండి ఉంటే 90 శాతం నియత మార్గాల నుండి ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో కూడా ఇదే పద్ధతి కనిపిస్తుంది. ధనిక కుటుంబాలు నియత రుణదాతల నుండి చౌకగా అప్పును పొందుతుండగా, పేద కుటుంబాలు అప్పు కోసం పెద్ద మొత్తంలో వెచ్చించాల్సి వస్తోంది.

ఇవన్నీ దేనిని సూచిస్తున్నాయి? మొదటిది, ఇప్పటికీ గ్రామీణ ప్రజల మొత్తం రుణ అవసరాలలో సగం మాత్రమే నియత రంగం తీరుస్తున్నది. మిగిలిన రుణ అవసరాలు అనియత మార్గాల నుండి తీర్చబడుతున్నాయి.

**రేఖాచిత్రం 2 : పట్టణ కుటుంబాలు తీసుకున్న అన్ని రుణాలలో, ఎంత శాతం నియత రుణాలు మరియు ఎంత శాతం అనియత రుణాలు?**




నీలం రంగు : నియత రంగం నుండి పొందిన రుణాల శాతం

నారింజ రంగు: అనియత రంగం నుండి పొందిన రుణాల శాతం

AP SCERT

Most loans from informal lenders carry a very high interest rate and do little to increase the income of the borrowers. **Thus, it is necessary that banks and cooperatives increase their lending particularly in the rural areas, so that the dependence on informal sources of credit reduces.**

**Secondly, while formal sector loans need to expand, it is also necessary that everyone receives these loans.** At present, it is the richer households who receive formal credit whereas the poor have to depend on the informal sources. It is important that the formal credit is distributed more equally so that the poor can benefit from the cheaper loans.

## LET'S WORK THESE OUT

1. What are the differences between formal and informal sources of credit?
2. Why should credit at reasonable rates be available for all?
3. Should there be a supervisor, such as the Reserve Bank of India, that looks into the loan activities of informal lenders? Why would its task be quite difficult?
4. Why do you think that the share of formal sector credit is higher for the richer households compared to the poorer households?

*A worker stitching a quilt*




## SELF-HELP GROUPS FOR THE POOR

In the previous section we have seen that poor households are still dependent on informal sources of credit. Why is it so? Banks are not present everywhere in rural India. Even when they are present, getting a loan from a bank is much more difficult than taking a loan from informal sources. As we saw for Megha, bank loans require proper documents and collateral. Absence of collateral is one of the major reasons which prevents the poor from getting bank loans. Informal lenders such as moneylenders, on the other hand, know the borrowers personally and hence are often willing to give a loan without collateral. The borrowers can, if necessary, approach the moneylenders even without repaying

AP SCERT

అనియత రుణదాతల నుండి పొందే చాలా రుణాలు చాలా ఎక్కువ వడ్డీ రేటును కలిగి ఉంటాయి. అవి రుణగ్రహీతల ఆదాయాన్ని పెంచడానికి చాలా తక్కువ తోడ్పడతాయి. **అందువల్ల బ్యాంకులు మరియు సహకార సంస్థలు ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో తమ రుణాలను పెంచడం అవసరం. తద్వారా అనియత రుణ వనరులపై ఆధారపడటం తగ్గుతుంది.**

**రెండవది, నియత రంగ రుణాలు విస్తరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రతి ఒక్కరూ ఈ రుణాలను పొందడం కూడా అవసరం.** ప్రస్తుతం ధనిక కుటుంబాలు నియత రంగం ద్వారా రుణాలను పొందుతున్నాయి. అయితే పేదలు అనియత రంగ వనరులపై ఆధారపడవలసి ఉంటుంది. నియత రుణాల పంపిణీ మరింత సమానత్వంతో జరగడం అవసరం. అప్పుడు పేదలు చౌక రుణాల నుండి లాభం పొందగలరు.

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. నియత, అనియత రుణ మార్గాల మధ్యగల తేడాలు ఏమిటి?
2. రుణాలను సహేతుకమైన వడ్డీ రేటుకు ఎందుకు అందరికీ అందుబాటులో ఉంచాలి?
3. అనియత రుణదాతల రుణ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాంటి పర్యవేక్షకులు ఉండాలా? ఈ పని ఎందుకు చాలా కష్టంగా ఉంటుంది?
4. పేద కుటుంబాలతో పోలిస్తే ధనిక కుటుంబాలకు నియత రంగ పరపతి వాటా ఎక్కువగా ఉందని మీరు ఎందుకు అనుకుంటున్నారు?




## పేదల కోసం స్వయం సహాయక బృందాలు

పేద కుటుంబాలు ఇప్పటికీ అనియత రుణ మార్గాలపై ఆధారపడి ఉన్నాయని మునుపటి విభాగంలో మనం చూశాం. ఎందుకు అలా జరుగుతుంది? గ్రామీణ భారతదేశంలో బ్యాంకులు అన్ని చోట్లా లేవు. అవి ఉన్నప్పటికీ కూడా అనియత మార్గాల నుండి రుణం తీసుకోవడం కంటే బ్యాంకు నుండి రుణం పొందడం చాలా కష్టం. మేఘా విషయంలో మనం చూసినట్లుగా బ్యాంకు రుణాలకు సరైన పత్రాలు మరియు పూచీకత్తు అవసరం. పేదలు బ్యాంకు రుణాలు పొందకుండా నిరోధించే ప్రధాన కారణాలలో పూచీకత్తు ఉండడం ఒకటి. మరోవైపు వడ్డీ వ్యాపారుల వంటి అనియత రుణదాతలకు రుణగ్రహీతలతో వ్యక్తిగతంగా పరిచయం ఉంటుంది. అందువల్ల తరచుగా పూచీ లేకుండా రుణం ఇవ్వడానికి సిద్ధంగా ఉంటారు. రుణగ్రహీతలకు అవసరమైతే, వారి మునుపటి అప్పును తిరిగి చెల్లించకుండానే వడ్డీ వ్యాపారుల దగ్గరికి వెళ్ళవచ్చు.

AP SCERT

their earlier loans. However, the moneylenders charge very high rates of interest, keep no records of the transactions and harass the poor borrowers.

In recent years, people have tried out some newer ways of providing loans to the poor. The idea is to organise rural poor, in particular women, into small Self Help Groups (SHGs) and pool (collect) their savings. A typical SHG has 15-20 members, usually belonging to one neighbourhood, who meet and save regularly. Saving per member varies from Rs 25 to Rs 100 or more, depending on the ability of the people to save. Members can take small loans from the group itself to meet their needs. The group charges interest on these loans but this is still less than what the moneylender charges. After a year or two, if the group is regular in savings, it becomes eligible for availing loan from the bank. Loan is sanctioned in the name of the group and is meant to create self-employment opportunities for the members. For instance, small loans are provided to the members for releasing mortgaged land, for meeting working capital needs (e.g. buying seeds, fertilisers, raw materials like bamboo and cloth), for housing materials, for acquiring assets like sewing machine, handlooms, cattle, etc.

Most of the important decisions regarding the savings and loan activities are taken by the group members. The group decides as regards the loans to be granted — the purpose, amount, interest to be charged, repayment schedule etc. Also, it is the group which is responsible for the repayment of the loan. Any case of non-repayment of loan by any one member is followed up seriously by other members in the group. Because of this feature, banks are willing to lend to the poor women when organised in SHGs, even though they have no collateral as such.

Thus, the SHGs help borrowers overcome the problem of lack of collateral. They can get timely loans for a variety of purposes and at a reasonable interest rate. Moreover, SHGs are the building blocks of organisation of the rural poor. Not only does it help women to become financially self-reliant, the regular meetings of the group provide a platform to discuss and act on a variety of social issues such as health, nutrition, domestic violence, etc.

*A women's self-help group meeting in Gujarat*



APCERT

అయినప్పటికీ వడ్డీ వ్యాపారులు చాలా ఎక్కువ వడ్డీని వసూలు చేస్తారు. లావాదేవీలను రాతపూర్వకంగా ఉంచరు. పేద రుణగ్రహీతలను వేధిస్తారు.

ఇటీవలి సంవత్సరాలలో పేదలకు రుణాలు అందించడానికి కొందరు కొన్ని కొత్త మార్గాల ద్వారా ప్రయత్నించారు. గ్రామీణ పేదలను ప్రత్యేకించి మహిళలను చిన్న స్వయం సహాయక సంఘాలుగా (SHGలు) ఏర్పాటు చేసి, వారి పొదుపులను సేకరించాలనేది ఒక ఆలోచన. ఒక సాధారణ SHGలో 15-20 మంది సభ్యులు ఉంటారు. సాధారణంగా వారు ఇరుగు పొరుగు వారై క్రమం తప్పకుండా కలుసుకుంటూ, పొదుపు చేస్తారు. వ్యక్తుల పొదుపు సామర్థ్యాన్ని బట్టి ఒక్కో సభ్యుని పొదుపు రూ. 25 నుండి రూ. 100 లేదా అంతకంటే ఎక్కువ ఉంటుంది. సభ్యులు తమ అవసరాలను తీర్చుకోవడానికి సంఘం నుండే చిన్నపాటి రుణాలు తీసుకోవచ్చు. ఈ రుణాలపై వడ్డీని సంఘం వసూలు చేస్తుంది. అయితే ఇది వడ్డీ వ్యాపారి వసూలు చేసే దాని కంటే తక్కువగా ఉంటుంది. ఒక సంవత్సరం లేదా రెండు సంవత్సరాల తర్వాత, సంఘం సక్రమంగా పొదుపు చేస్తూ ఉంటే, అది బ్యాంకు నుండి రుణం పొందేందుకు అర్హత పొందుతుంది. సంఘం పేరుతో బ్యాంకు రుణం మంజూరు చేస్తుంది. సభ్యులకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడానికి ఈ రుణం వాడుకోవాలి. ఉదాహరణకు సభ్యులు తనఖా పెట్టిన భూమిని విడుదల చేయించుకోవడం కోసం, నిర్వహణా పెట్టుబడి అవసరాలను తీర్చడం కోసం (ఉదా. విత్తనాలు, ఎరువులు, వెదురు మరియు గుడ్డ వంటి ముడిసరుకులను కొనుగోలు చేయడం), గృహోపకరణాల కోసం, కుట్టు యంత్రం, చేనేత, పశుసంపద వంటి ఆస్తులను పొందడం కోసం చిన్న మొత్తంలో రుణాలను సభ్యులకు అందిస్తారు.

పొదుపు మరియు రుణ కార్యకలాపాలకు సంబంధించి చాలా ముఖ్యమైన నిర్ణయాలు సంఘ సభ్యులే తీసుకుంటారు. మంజూరు చేయాల్సిన రుణాలకు సంబంధించి - రుణం దేని కోసం, ఎంత మొత్తం, వసూలు చేయాల్సిన వడ్డీ, తిరిగి చెల్లించే షెడ్యూల్ మొదలైనవన్నీ సంఘం నిర్ణయిస్తుంది. అలాగే రుణాన్ని తిరిగి చెల్లించే బాధ్యత సంఘంపై ఉంటుంది. ఎవరైనా ఒక సభ్యురాలు రుణాన్ని తిరిగి చెల్లించని సందర్భంలో సంఘంలోని ఇతర సభ్యులు దానిని తీవ్రంగా పరిగణిస్తారు. ఈ లక్షణం కారణంగా పేద మహిళలకు ఎలాంటి పూచీకత్తు లేనప్పటికీ, SHGలలో సభ్యులుగా ఉన్నప్పుడు వారికి బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి.

అందువలన SHG లు పూచీకత్తు లేకపోవటం అనే సమస్యను అధిగమించడానికి రుణగ్రహీతలకు సహాయపడతాయి. వారు వివిధ అవసరాల కోసం మరియు సహేతుకమైన వడ్డీ రేటుతో సకాలంలో రుణాలను పొందవచ్చు. అంతేకాకుండా గ్రామీణ పేదలకు SHGలు బలమైన మూల స్థంభాలుగా ఉన్నాయి. మహిళలు ఆర్థికంగా స్వావలంబన పొందడంలో సహాయపడటమే కాకుండా, సంఘం యొక్క సాధారణ సమావేశాలు ఆరోగ్యం, పోషకాహారం, గృహ హింస మొదలైన వివిధ సామాజిక సమస్యలపై చర్చించడానికి మరియు చర్యలు తీసుకోవడానికి SHG లు వేదికను అందిస్తాయి.

*గుజరాత్ లో ఒక మహిళా స్వయం సహాయక సంఘ సమావేశం*



AP SCERT

## Grameen Bank of Bangladesh

*Grameen Bank of Bangladesh is one of the biggest success stories in reaching the poor to meet their credit needs at reasonable rates. Started in the 1970s as a small project, Grameen Bank in 2018 had over 9 million members in about 81,600 villages spread across Bangladesh. Almost all of the borrowers are women and belong to poorest sections of the society. These borrowers have proved that not only are poor women reliable borrowers, but that they can start and run a variety of small income-generating activities successfully.*

"If credit can be made available to the poor people on terms and conditions that are appropriate and reasonable these millions of small people with their millions of small pursuits can add up to create the biggest development wonder."

*Professor Muhammad Yunus,*
*the founder of Grameen Bank,*
*and recipient of 2006 Nobel Prize for Peace*

## SUMMING UP

In this chapter we have looked at the modern forms of money and how they are linked with the banking system. On one side are the depositors who keep their money in the banks and on the other side are the borrowers who take loans from these banks. Economic activities require loans or credit. Credit, as we saw can have a positive impact, or in certain situations make the borrower worse off.

Credit is available from a variety of sources. These can be either formal sources or informal sources. Terms of credit vary substantially between formal and informal lenders. At present, it is the richer households who receive credit from formal sources whereas the poor have to depend on the informal sources. It is essential that the total formal sector credit increases so that the dependence on the more expensive informal credit becomes less. Also, the poor should get a much greater share of formal loans from banks, cooperative societies etc. Both these steps are important for development.

AP SCERT

## EXERCISES

1. In situations with high risks, credit might create further problems for the borrower. Explain.
2. How does money solve the problem of double coincidence of wants? Explain with an example of your own.
3. How do banks mediate between those who have surplus money and those who need money?
4. Look at a 10 rupee note. What is written on top? Can you explain this statement?
5. Why do we need to expand formal sources of credit in India?
6. What is the basic idea behind the SHGs for the poor? Explain in your own words.
7. What are the reasons why the banks might not be willing to lend to certain borrowers?

## బంగ్లాదేశ్ గ్రామీణ బ్యాంకు

సహేతుకమైన వడ్డీ శాతానికి పేదల రుణ అవసరాలను తీర్చిన అతిపెద్ద విజయగాథల్లో ఒకటిగా బంగ్లాదేశ్ గ్రామీణ బ్యాంకును చెప్పవచ్చు. 1970లలో ఒక చిన్న ప్రాజెక్ట్‌గా ప్రారంభమైన గ్రామీణ బ్యాంక్ 2018లో బంగ్లాదేశ్ అంతా విస్తరించి ఉన్న సుమారు 81,600 గ్రామాలలో 9 మిలియన్లకు పైగా సభ్యులను కలిగి ఉంది. రుణగ్రహీతలందరూ దాదాపు మహిళలు, సమాజంలోని పేద వర్గాలకు చెందినవారు. ఈ రుణగ్రహీతలైన పేద మహిళలు నమ్మదగిన రుణగ్రహీతలు మాత్రమే కాదు, వారు తక్కువ ఆదాయాన్ని సృష్టించే వివిధ రకాల కార్యకలాపాలను విజయవంతంగా ప్రారంభించి, నడపగలమని నిరూపించారు.

> "సరియైన, సహేతుకమైన నిబంధనలు మరియు షరతులపైన పేద ప్రజలకు రుణాన్ని అందించగలిగితే ఈ మిలియన్ల మంది చిన్న వ్యక్తులు వారి మిలియన్ల కొద్దీ చిన్న లక్ష్యాలతో కలిసి అతిపెద్ద అభివృద్ధి అద్భుతాన్ని సృష్టించగలరు."
>
> ప్రొఫెసర్ మహమ్మద్ యూనస్,
> గ్రామీణ బ్యాంక్ వ్యవస్థాపకుడు
> మరియు 2006 నోబెల్ శాంతి బహుమతి గ్రహీత.

## క్లుప్తంగా

ద్రవ్యం యొక్క ఆధునిక రూపాలు ఏమిటి అవి బ్యాంకింగ్ వ్యవస్థతో ఎలా అనుసంధానించబడి ఉన్నాయనే విషయాలను మనం ఈ అధ్యాయంలో పరిశీలించాం. బ్యాంకుల్లో తమ డబ్బును ఉంచే డిపాజిటర్లు ఒకవైపు ఉండగా మరోవైపు ఈ బ్యాంకుల నుండి రుణాలు తీసుకునేవారు ఉన్నారు. ఆర్థిక కార్యకలాపాలకు పరపతి లేదా అప్పు అవసరం. మనం చూసినట్లుగా రుణం సానుకూల ప్రభావాన్ని చూపుతుంది లేదా కొన్ని సందర్భాల్లో రుణగ్రహీత పరిస్థితిని మరింత దిగజారుస్తుంది.

వివిధ మార్గాల నుండి రుణం లభిస్తుంది. ఇవి నియత మార్గాలు లేదా అనియత మార్గాలు కావచ్చు. నియత, అనియత రుణదాతల మధ్య పరపతి నిబంధనలు గణనీయంగా మారుతుంటాయి. ప్రస్తుతం ధనిక కుటుంబాలు నియత మార్గాల నుండి రుణాలను అందుకుంటున్నాయి. అయితే పేదలు అనియత మార్గాలపై ఆధారపడవలసి ఉంది. మొత్తం నియత రంగ రుణాలు పెరగడం చాలా అవసరం. దీని వలన అధిక భారాన్ని మోపే అనియత రుణాలపై ఆధారపడటం తగ్గుతుంది. అలాగే బ్యాంకులు, సహకార సంఘాలు మొదలైనవాటి నుండి తీసుకునే నియత రంగ రుణాలలో పేదలు చాలా ఎక్కువ వాటా పొందాలి. ఈ రెండు చర్యలూ అభివృద్ధికి ముఖ్యమైనవి.

## అభ్యాసాలు

1. అధిక నష్ట భయం ఉన్న పరిస్థితుల్లో, రుణగ్రహీతకు అప్పు మరిన్ని సమస్యలను సృష్టించవచ్చు. వివరించండి.
2. కోరికల పరస్పర సమన్వయం సమస్యను ద్రవ్యం ఎలా పరిష్కరిస్తుంది? మీ స్వంత ఉదాహరణతో వివరించండి.
3. మిగులు ద్రవ్యం ఉన్నవారికి, డబ్బు అవసరమైన వారికి మధ్య బ్యాంకులు ఎలా మధ్యవర్తిత్వం వహిస్తాయి?
4. 10 రూపాయల నోటును చూడండి. దాని పై భాగాన ఏమి వ్రాసి ఉంది? ఆ వాక్యాన్ని మీరు వివరించగలరా?
5. మనం భారతదేశంలో నియత రుణ మార్గాలను ఎందుకు విస్తరించాలి?
6. పేదల కోసం SHGల ఏర్పాటు వెనుక ఉన్న ప్రాథమిక ఆలోచన ఏమిటి? మీ స్వంత మాటలలో వివరించండి.
7. బ్యాంకులు కొంతమంది రుణగ్రహీతలకు రుణాలు ఇవ్వడానికి ఇష్టపడకపోవడానికి గల కారణాలు ఏమిటి?



AP SCERT

8. In what ways does the Reserve Bank of India supervise the functioning of banks? Why is this necessary?
9. Analyse the role of credit for development.
10. Manav needs a loan to set up a small business. On what basis will Manav decide whether to borrow from the bank or the moneylender? Discuss.
11. In India, about 80 per cent of farmers are small farmers, who need credit for cultivation.
    (a) Why might banks be unwilling to lend to small farmers?
    (b) What are the other sources from which the small farmers can borrow?
    (c) Explain with an example how the terms of credit can be unfavourable for the small farmer.
    (d) Suggest some ways by which small farmers can get cheap credit.
12. Fill in the blanks:
    (i) Majority of the credit needs of the _________________households are met from informal sources.
    (ii) ___________________costs of borrowing increase the debt-burden.
    (iii) ___________________ issues currency notes on behalf of the Central Government.
    (iv) Banks charge a higher interest rate on loans than what they offer on __________.
    (v) _______________ is an asset that the borrower owns and uses as a guarantee until the loan is repaid to the lender.
13. Choose the most appropriate answer.
    (i) In a SHG most of the decisions regarding savings and loan activities are taken by
        (a) Bank.
        (b) Members.
        (c) Non-government organisation.
    (ii) Formal sources of credit does not include
        (a) Banks.
        (b) Cooperatives.
        (c) Employers.

## ADDITIONAL PROJECT / ACTIVITY

The following table shows people in a variety of occupations in urban areas. What are the purposes for which the following people might need loans? Fill in the column.

| Occupations | Reason for needing a Loan |
|---|---|
| Construction worker | |
| Graduate student who is computer literate | |
| A person employed in government service | |
| Migrant labourer in Delhi | |
| Household maid | |
| Small trader | |
| Autorickshaw driver | |
| A worker whose factory has closed down | |

Next, classify the people into two groups based on whom you think might get a bank loan and those who might not. What is the criterion that you have used for classification?

AP SCERT

8. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకుల పనితీరును ఏయే మార్గాల్లో పర్యవేక్షిస్తుంది? ఇది ఎందుకు అవసరం?
9. అభివృద్ధిలో పరపతి పాత్రను విశ్లేషించండి.
10. ఒక చిన్న వ్యాపారాన్ని స్థాపించడానికి మానవ్‌కి రుణం కావాలి. బ్యాంకు నుండి రుణం తీసుకోవాలా లేదా వడ్డీ వ్యాపారి నుండి తీసుకోవాలా అనేది మానవ్ ఏ ప్రాతిపదికన నిర్ణయించుకుంటాడు? చర్చించండి.
11. భారతదేశంలో దాదాపు 80 శాతం మంది రైతులు చిన్న రైతులు. సాగు చేయడానికి వీరికి రుణం అవసరం.
(ఎ) చిన్న రైతులకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు ఎందుకు ఇష్టపడకపోవచ్చు?
(బి) చిన్న రైతులు ఏ ఇతర మార్గాల నుండి రుణాలు తీసుకోవచ్చు?
(సి) పరపతి నిబంధనలు చిన్న రైతుకు ఎలా ప్రతికూలంగా ఉంటాయో ఉదాహరణతో వివరించండి.
(డి) చిన్న రైతులు చౌకగా రుణం పొందే కొన్ని మార్గాలను సూచించండి.
12. ఖాళీలను పూరించండి:
(i) ____________కుటుంబాల వారు ఎక్కువ భాగం రుణ అవసరాలను అనియత మార్గాల నుండి పొందుతున్నారు.
(ii) అప్పు తీసుకోవడానికి అయ్యే వ్యయం _________________ ఉన్నపుడు అది రుణ భారాన్ని పెంచుతుంది.
(iii) కేంద్ర ప్రభుత్వం తరపున _________________ కరెన్సీ నోట్లను జారీ చేస్తుంది.
(iv) బ్యాంకులు తాము _____________ పై అందించే వడ్డీ రేటు కంటే ఎక్కువగా రుణాలపై వసూలు చేస్తాయి.
(v) _________________ అనేది రుణగ్రహీత కలిగి ఉన్న ఆస్తి. ఇది రుణదాతకు రుణం తిరిగి చెల్లించే వరకు రుణగ్రహీత హామీగ ఉపయోగిస్తాడు.
13. సరైన సమాధానాన్ని ఎంచుకోండి.
(i) SHGలో పొదుపు మరియు రుణ కార్యకలాపాలకు సంబంధించి చాలా నిర్ణయాలు వీరు తీసుకుంటారు
(ఎ) ఒక బ్యాంకు.
(బి) సభ్యులు.
(సి) ప్రభుత్వేతర సంస్థ.
(ii) నియత రుణ వనరులలో భాగం కానిది
(ఎ) బ్యాంకులు.
(బి) సహకార సంస్థలు.
(సి) యజమానులు.

## అదనపు ప్రాజెక్టు / కృత్యం

కింది పట్టిక పట్టణ ప్రాంతాల్లో వివిధ రకాల వృత్తులలో ఉన్న వ్యక్తులను చూపుతుంది. కింది వ్యక్తులకు దేని కోసం రుణాలు అవసరమవుతాయి? నిలువు గడిని పూరించండి.

| వృత్తి | రుణం అవసరమైన కారణం |
|---|---|
| భవన నిర్మాణ కార్మికుడు | |
| కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న గ్రాడ్యుయేట్ విద్యార్థి | |
| ప్రభుత్వ సేవలో ఉద్యోగం చేస్తున్న వ్యక్తి | |
| ఢిల్లీలోని వలస కూలీ | |
| ఇంటి పనిమనిషి | |
| చిరు వ్యాపారి | |
| ఆటోరిక్షా డ్రైవర్ | |
| మూతపడిన ఫ్యాక్టరీ కార్మికుడు | |

తర్వాత మీరు బ్యాంకు రుణం పొందగలిగే మరియు పొందలేని వారి ఆధారంగా ప్రజలను రెండు సమూహాలుగా వర్గీకరించండి. వర్గీకరణ కోసం మీరు ఉపయోగించిన ప్రమాణం ఏమిటి?

AP SCERT

# NOTES FOR THE TEACHER

## CHAPTER 4 : GLOBALISATION AND THE INDIAN ECONOMY

Most regions of the world are getting increasingly interconnected. While this interconnectedness across countries has many dimensions — cultural, political, social and economic — this chapter looks at globalisation in a more limited sense. It defines globalisation as the integration between countries through foreign trade and foreign investments by multinational corporations (MNCs). As you will notice, the more complex issues of portfolio investment have been left out.

If we look at the past thirty years or so, we find that MNCs have been a major force in the globalisation process connecting distant regions of the world. Why are the MNCs spreading their production to other countries and what are the ways in which they are doing so? The first part of the chapter discusses this. Rather than relying on quantitative estimates, the rapid rise and influence of the MNCs has been shown through a variety of examples, mainly drawn from the Indian context. Note that the examples are an aid to explain a more general point. While teaching, the emphasis should be on the ideas and examples are to be used as illustrations. You can also creatively use comprehension passages like the one given after Section II to test and reinforce new concepts.

Integration of production and integration of markets is a key idea behind understanding the process of globalisation and its impact. This has been dealt with at length in this chapter, highlighting the role of MNCs in the process. You have to ensure that the students grasp this idea with sufficient clarity, before moving on to the next topic.

Globalisation has been facilitated by several factors. Three of these have been highlighted: rapid improvements in technology, liberalisation of trade and investment policies and, pressures from international organisations such as the WTO. Improvement in technology is a fascinating area for students and you may, with a few directions, encourage them to do their own explorations. While discussing liberalisation, you have to keep in mind that the students are unaware of what India was like in the pre-liberalisation era. A role-play could be conceived to compare and contrast the pre and post-liberalisation era. Similarly, international negotiations under WTO and the uneven balances in power are interesting subjects that can be covered in a discussion mode rather than as lectures.

The final section covers the impact of globalisation. To what extent has globalisation contributed to the development process? This section draws on the topics covered in Chapters 1 and 2 (for example, what is a fair development goal), which you can refer to. Also, examples and activities drawn from the local environment are a must while discussing this section. This might include contexts that have not been covered in the chapter, such as the impact of imports on local farmers, etc. Collective brainstorming sessions can be conducted to analyse such situations.

### Sources for Information

The call for a fairer globalisation has been given, among others, by the International Labour Organisation — *www.ilo.org.* Another interesting resource is the WTO website *http://www.wto.org.* It gives access to the variety of agreements that are being negotiated at the WTO. For company related information, most MNCs have their own websites. If you want to critically look at the MNCs, one recommended website is *www.corporatewatch.org.uk.*

AP SCERT

# ఉపాధ్యాయులకు సూచనలు

## అధ్యాయం 4: ప్రపంచీకరణ మరియు భారత దేశ ఆర్థిక వ్యవస్థ

ప్రపంచంలోని చాలా ప్రాంతాలు ఒకదానితో ఒకటి మరింతగా అనుసంధానించబడుతున్నాయి. దేశాల మధ్య ఈ అనుసంధానం అనేక కోణాలను–సాంస్కృతిక, రాజకీయ, సామాజిక మరియు ఆర్థికపరమైన–కలిగి ఉండగా, ఈ అధ్యాయం ప్రపంచీకరణను పరిమిత భావనతో మాత్రమే చూస్తుంది. విదేశీ వ్యాపారం మరియు బహుళజాతి సంస్థలు (MNCs) చేసే విదేశీ పెట్టుబడుల ద్వారా దేశాల మధ్య జరిగే అనుసంధానాన్ని ప్రపంచీకరణగా ఇది నిర్వచిస్తుంది. పోర్ట్‌ఫోలియో పెట్టుబడికి చెందిన మరింత సంక్లిష్ట అంశాలను వదిలిపెట్టడం మీరు గమనిస్తారు.

మనం గడచిన 30 సంవత్సరాలు లేదా ఆపైన పరిశీలిస్తే, ప్రపంచంలోని దూర ప్రాంతాలను కలుపుతూ ప్రపంచీకరణ ప్రక్రియలో బహుళ జాతి సంస్థలు (MNCs) ప్రధాన శక్తిగా ఎదిగాయని మనము గమనించవచ్చు. బహుళ జాతి సంస్థలు (MNCs) తమ ఉత్పత్తిని ఇతర దేశాలకు ఎందుకు విస్తరింపజేస్తున్నాయి. వారు అలా చేసే మార్గాలు ఏమిటి? ఈ అధ్యాయం యొక్క మొదటి భాగం దీని గురించి చర్చిస్తుంది. పరిమాణాత్మక అంచనాలపై ఆధారపడే బదులు, బహుళ జాతి సంస్థల (MNCs) వేగవంతమైన పెరుగుదల మరియు వాటి ప్రభావం ప్రధానంగా భారత దేశ నేపద్యం నుండి వివిధ ఉదాహరణల ద్వారా చూపబడింది. ఒక సాధారణ అంశాన్ని ఎక్కువగా వివరించడానికి ఈ ఉదాహరణలు సహాయపడతాయని గమనించండి. బోధించేటప్పుడు ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఉదాహరణలను దృష్టాంతాలుగా ఉపయోగించాలి. కొత్త భావనలను పరీక్షించడానికి, బలోపేతం చేయడానికి సెక్షన్ II తర్వాత ఇచ్చిన అవగాహనా పేరాలను కూడా మీరు సృజనాత్మకంగా ఉపయోగించవచ్చు.

ప్రపంచీకరణ ప్రక్రియ మరియు దాని ప్రభావాన్ని అర్థం చేసుకోవడం వెనుక ఉత్పత్తి, మార్కెట్ల అనుసంధానం అనే ఒక కీలకమైన భావన ఉంది. ఈ ప్రక్రియలో బహుళ జాతి సంస్థల (MNCs) పాత్రను ప్రధానంగా చూపుతూ ఈ అధ్యాయంలో దీనిని సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. తదుపరి అంశానికి వెళ్లే ముందు విద్యార్థులు ఈ భావనను తగినంత స్పష్టతతో గ్రహించారని మీరు నిర్ధారించుకోవాలి.

అనేక కారకాల ద్వారా ప్రపంచీకరణ సులభతరమయింది. వీటిలో మూడింటిని ప్రధానంగా చూపడమైనది: అవి సాంకేతిక పరిజ్ఞానంలో శీఘ్ర ప్రగతి, వ్యాపార, పెట్టుబడుల విధానాల సరళీకరణ మరియు ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) వంటి అంతర్జాతీయ సంస్థల నుండి వచ్చే ఒత్తిళ్లు. సాంకేతిక పరిజ్ఞానంలో ప్రగతి అనేది విద్యార్థులకు ఆసక్తిదాయకమైన అంశం. మీరు కొన్ని సూచనలు చేసి వారు స్వీయ అన్వేషణలు చేసేలా విద్యార్దులను ప్రోత్సహించవచ్చు. ఆర్థిక సరళీకరణ గురించి చర్చిస్తున్నప్పుడు సరళీకరణకు ముందు కాలంలో భారతదేశం ఎలా ఉండేదో విద్యార్థులకు తెలియదని మీరు గుర్తుంచుకోవాలి. ఉదాహరణకు సరళీకరణకు ముందు మరియు తర్వాత కాలాన్ని పోల్చడానికి ఒక రోల్-ప్లే రూపొందించవచ్చు. అదేవిధంగా, ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ చర్చలు మరియు అధికార అసమతుల్యతలు వంటి ఆసక్తికరమైన విషయాలను ఉపన్యాసాలుగా కాకుండా చర్చా విధానంలో తెలియజేయవచ్చు.

చివరి భాగం ప్రపంచీకరణ ప్రభావాన్ని తెలియజేస్తుంది. అభివృద్ధి ప్రక్రియకు ప్రపంచీకరణ ఎంతవరకు తోడ్పడింది? ఈ విభాగంలోని 1వ, 2వ అధ్యాయాలలో (ఉదాహరణకు న్యాయమైన అభివృద్ధి లక్ష్యం ఏమిటి) ఉన్న అంశాల అధారంగా పొందుపరచడం జరిగినది. వాటిని మీరు పరిశీలించవచ్చు. అలాగే ఈ విభాగాన్ని చర్చించేటప్పుడు స్థానిక ప్రాంతానికి చెందిన ఉదాహరణలు, కృత్యాలు తప్పనిసరిగా ఉండాలి. స్థానిక రైతులపై దిగుమతుల ప్రభావం లాంటి ఈ అధ్యాయంలో చేర్చని అంశాలు ఇందులో ఉండవచ్చు. ఇటువంటి సందర్భాలను విశ్లేషించడానికి సామూహిక మేథోమధన చర్చలను నిర్వహించవచ్చు.

### సమాచార వనరులు:

మిగిలిన సంస్థలతో పాటుగా న్యాయమైన ప్రపంచీకరణ కోసం అంతర్జాతీయ కార్మిక సంస్థ పిలుపునిచ్చింది–www.ilo.org. WTO వెబ్‌సైట్ http://www.wto.org ను మరొక ఆసక్తిదాయకమైన ఆధారంగా చెప్పవచ్చు. ఇది ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO)లో చర్చలు జరుగుతున్న వివిధ రకాల ఒప్పందాలకు సంబంధించిన వివరాలను అందిస్తుంది. కంపెనీ సంబంధిత సమాచారం కోసం, చాలా MNCలు తమ సొంత వెబ్‌సైట్‌లను కలిగి ఉన్నాయి. మీరు MNCలను విమర్శనాత్మకంగా పరిశీలించాలనుకుంటే www.corporatewatch.org.uk. అనే వెబ్‌సైట్‌ను సిఫార్సు చేయడమైనది.

AP SCERT




CHAPTER 4

# GLOBALISATION AND THE INDIAN ECONOMY








As consumers in today's world, some of us have a wide choice of goods and services before us. The latest models of digital cameras, mobile phones and televisions made by the leading manufacturers of the world are within our reach. Every season, new models of automobiles can be seen on Indian roads. Gone are the days when Ambassador and Fiat were the only cars on Indian roads. Today, Indians are buying cars produced by nearly all the top companies in the world. A similar explosion of brands can be seen for many other goods: from shirts to televisions to processed fruit juices.

Such wide-ranging choice of goods in our markets is a relatively recent phenomenon. You wouldn't have found such a wide variety of goods in Indian markets even two decades back. **In a matter of years, our markets have been transformed!**

How do we understand these rapid transformations? What are the factors that are bringing about these changes? And, how are these changes affecting the lives of the people? We shall dwell on these questions in this chapter.




## అధ్యాయం 4

# ప్రపంచీకరణ మరియు భారత దేశ ఆర్థిక వ్యవస్థ

నేడు ప్రపంచంలో వినియోగదారులుగా, మనలో కొంతమందికి అనేక రకాల వస్తువులు మరియు సేవలు మిగిలిన వారి కంటే ముందుగానే అందుబాటులో ఉన్నాయి. ప్రపంచంలోని ప్రముఖ తయారీదారులు తయారు చేసిన డిజిటల్ కెమెరాలు, మొబైల్ ఫోన్‌లు మరియు టెలివిజన్‌ల యొక్క కొత్త మోడల్‌లు మనకు అందుబాటులో ఉన్నాయి. ప్రతి కాలంలో ఆటోమొబైల్‌ల కొత్త మోడళ్ళు భారతీయ రోడ్లపై కనిపిస్తాయి. భారతీయ రోడ్లపై అంబాసిడర్, ఫియట్ కార్లు మాత్రమే ఉండే రోజులు పోయాయి. నేడు భారతీయులు ప్రపంచంలోని దాదాపు అన్ని అగ్రశ్రేణి కంపెనీలచే ఉత్పత్తి చేసిన కార్లను కొనుగోలు చేస్తున్నారు. ఇదే విధమైన బ్రాండ్‌ల ఉధృతిని అనేక ఇతర వస్తువుల విషయంలో: చొక్కాల నుండి టెలివిజన్‌లు మరియు ఉద్గ్రహణం చేసిన పండ్ల రసాల వరకు చూడవచ్చు.

మన మార్కెట్లలో ఇటువంటి వివిధ రకాల వస్తువులను ఎంపిక చేసుకోవడం అనేది సాపేక్షంగా ఇటీవల గమనించదగిన విషయం. రెండు దశాబ్దాల క్రితం కూడా భారతీయ మార్కెట్లలో ఇన్ని రకాల వస్తువులను మీరు చూసి ఉండరు. **కొద్ది సంవత్సరాలలోనే మన మార్కెట్లు రూపాంతరం చెందాయి!**

ఈ వేగవంతమైన మార్పులను మనం ఎలా అర్థం చేసుకోవాలి? ఈ మార్పులను తెస్తున్న కారకాలు ఏమిటి? ఈ మార్పులు ప్రజల జీవితాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయి? ఇటువంటి ప్రశ్నలపై ఈ అధ్యాయంలో మనం దృష్టిని పెడదాము.








AP SCERT

## PRODUCTION ACROSS COUNTRIES

Until the middle of the twentieth century, production was largely organised within countries. What crossed the boundaries of these countries were raw material, food stuff and finished products. Colonies such as India exported raw materials and food stuff and imported finished goods. Trade was the main channel connecting distant countries. This was before large companies called **multinational corporations** (MNCs) emerged on the scene. A MNC is a company that owns or controls production in more than one nation. MNCs set up offices and factories for production in regions where they can get cheap labour and other resources. This is done so that the cost of production is low and the MNCs can earn greater profits. Consider the following example.

### Spreading of Production by an MNC

*A large MNC, producing industrial equipment, designs its products in research centres in the United States, and then has the components manufactured in China. These are then shipped to Mexico and Eastern Europe where the products are assembled and the finished products are sold all over the world. Meanwhile, the company's customer care is carried out through call centres located in India.*

*This is a call centre in Bengaluru, equipped with telecom facilities and access to the Internet to provide information and support to customers abroad.*





NCERT

## పలు దేశాలలో ఉత్పత్తి

20 వ శతాబ్దం మధ్య భాగం వరకు ఉత్పత్తిని ప్రధానంగా దేశం లోపలే నిర్వహించే వాళ్ళు. ముడి సరుకులు, ఆహార పదార్థాలు మరియు అంతిమ వస్తువులు దేశాల సరిహద్దులు దాటి వెళ్ళేవి. భారత దేశం వంటి వలస దేశాలు ముడి సరుకులు, ఆహార పదార్థాలు ఎగుమతి చేసి, తయారైన సరుకులు దిగుమతి చేసుకొనేవి. దూర దేశాలను కలపటానికి వాణిజ్యం ప్రధాన మార్గంగా ఉండేది. ఇది పెద్ద **బహుళ జాతి సంస్థలు** (MNCs)అని పిలిచే పెద్ద కంపెనీలు రంగ ప్రవేశం చేయడానికి ముందున్న పరిస్థితి. ఒక దేశం కంటే ఎక్కువ దేశాలలో ఉత్పత్తిని చేపట్టే లేదా ఉత్పత్తులను నియంత్రించే సంస్థలను బహుళ జాతి సంస్థలు (MNCs) అంటారు. కార్మికులు, ఇతర వనరులు చౌకగా లభించే ప్రాంతాలలో బహుళ జాతి సంస్థలు తమ కార్యాలయాలను, కర్మాగారాలను ఉత్పత్తి కోసం నెలకొల్పుతాయి. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి ఇలా చేస్తారు. దీని వలన MNCలు అధిక లాభాలను పొందగలుగుతాయి. ఈ ఉదాహరణను చూడండి.

### ఒక బహుళ జాతి సంస్థ (MNC) ఉత్పత్తిని విస్తరించడం

పారిశ్రామిక పరికరాలను తయారుచేసే ఒక పెద్ద బహుళ జాతి సంస్థ వాటిని అమెరికాలోని తన పరిశోధన కేంద్రాలలో డిజైన్ చేస్తుంది. దాంట్లోని విడి భాగాలను చైనాలో తయారు చేయిస్తుంది. ఈ విడి భాగాలను మెక్సికో, తూర్పు యూరపు దేశాలకు పంపి అక్కడ అసెంబ్లింగ్ చేస్తారు. ఆ తర్వాత పూర్తి అయిన ఉత్పత్తులను ప్రపంచం అంతటా అమ్ముతారు. భారత దేశంలోని కాల్ సెంటర్ల ద్వారా ఈ సంస్థ వినియోగదారులకు సేవలను అందిస్తుంది.

ఇది బెంగుళురులోని ఒక కాల్ సెంటర్. విదేశాలలో ఉన్న కస్టమర్లకు సమాచారం, సహాయం అందించడానికి ఇంటర్నెట్ సదుపాయం, టెలికాం సౌకర్యాలను ఇది కలిగి ఉంది.



NCERT

In this example the MNC is not only selling its finished products globally, but more important, **the goods and services are produced globally**. As a result, **production is organised in increasingly complex ways**. The production process is divided into small parts and spread out across the globe. In the above example, China provides the advantage of being a cheap manufacturing location. Mexico and Eastern Europe are useful for their closeness to the markets in the US and Europe. India has highly skilled engineers who can understand the technical aspects of production. It also has educated English speaking youth who can provide customer care services. And all this probably can mean 50-60 per cent cost-savings for the MNC! The advantage of spreading out production across the borders to the multinationals can be truly immense.

## LET'S WORK THIS OUT

Complete the following statement to show how the production process in the garment industry is spread across countries.

*The brand tag says 'Made in Thailand' but they are not Thai products. We dissect the manufacturing process and look for the best solution at each step. We are doing it globally. In making garments, the company may, for example, get cotton fibre from Korea, ........*

## INTERLINKING PRODUCTION ACROSS COUNTRIES

In general, MNCs set up production where it is close to the markets; where there is skilled and unskilled labour available at low costs; and where the availability of other factors of production is assured. In addition, MNCs might look for government policies that look after their interests. You will read more about the policies later in the chapter.

Having assured themselves of these conditions, MNCs set up factories and offices for production. The money that is spent to buy assets such as land, building, machines and other equipment is called **investment.** Investment made by MNCs is called **foreign investment**. Any investment is made with the hope that these assets will earn profits.

At times, MNCs set up production jointly with some of the local companies of these countries. The benefit to the local company of such joint production is two-fold. First, MNCs can provide money for additional investments, like buying new machines for faster production. Second, MNCs might bring with them the latest technology for production.




NCERT

ఈ ఉదాహరణలో బహుళజాతి సంస్థ తన అంతిమ వస్తువులను ప్రపంచవ్యాప్తంగా అమ్ముతుండటమే కాకుండా ప్రధానంగా **వస్తుసేవలను ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి జరిగేలా చూస్తుంది**. దీని ఫలితంగా **మరింత సంక్లిష్ట మార్గాలలో ఉత్పత్తి ప్రక్రియను నిర్వహిస్తున్నారు**. ఉత్పత్తి ప్రక్రియను చిన్న చిన్న భాగాలు చేసి వాటిని ప్రపంచంలో పలు చోట్ల చేపడతారు. పై ఉదాహరణలో తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేయగల ప్రదేశంగా చైనా ఉపయోగపడింది. అమెరికా, యూరప్‌లోని మార్కెట్‌లకు దగ్గరగా ఉండటంతో మెక్సికో, తూర్పు ఐరోపాలు ఉపయోగపడ్డాయి. ఉత్పత్తి యొక్క సాంకేతిక అంశాలను అర్థం చేసుకోగల అత్యంత నైపుణ్యం కలిగిన ఇంజనీర్లు భారతదేశంలో ఉన్నారు. అదేవిధంగా వినియోగదారులకు సేవలు అందించగలిగిన ఆంగ్లబాష మాట్లాడే, విద్యావంతులైన యువత కూడా ఇక్కడ ఉన్నారు. వీటన్నిటి ఫలితంగా బహుళ జాతి సంస్థలకు ఖర్చులో 50-60 శాతం అదా అవుతుంది! ఉత్పత్తిని దేశ సరిహద్దులు దాటి చేపట్టడం వల్ల బహుళజాతి కంపెనీలకు నిజంగా చాలా లాభాలు ఉండవచ్చు.

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

వస్త్ర పరిశ్రమలో ఉత్పత్తి ప్రక్రియ వివిధ దేశాలలో ఎలా వ్యాపించిందో చూపించడానికి క్రింది వాక్యాలను పూర్తి చేయండి.

*బ్రాండ్ ట్యాగ్‌లో 'మేడ్ ఇన్ థాయ్‌లాండ్' అని ఉంది. కానీ అది థాయ్‌లాండ్ దేశ ఉత్పత్తి కాదు. మేము ఉత్పత్తి ప్రక్రియను విభజించి ప్రతి దశలో ఉత్తమమైన దాని కోసం వెతుకుతాము. ఈ విధంగా దీనిని ప్రపంచవ్యాప్తంగా చేస్తున్నాం. ఉదాహరణకు వస్త్రాలు తయారు చేసే కంపెనీ కొరియా నుండి పత్తి దారాలను పొందుతుంది, ........*

## దేశాల మధ్య ఉత్పత్తిని అనుసంధానం చేయటం

సాధారణంగా బహుళ జాతి సంస్థలు మార్కెట్‌లు దగ్గరగా ఉన్న, తక్కువ ఖర్చుతో నైపుణ్యం ఉన్న, నైపుణ్యం లేని కార్మికుల లభ్యత గల మరియు ఇతర ఉత్పత్తి కారకాలు అందుబాటు ఉన్న చోట ఉత్పత్తిని ప్రారంభిస్తాయి. దీనితో పాటు బహుళ జాతి సంస్థలు తమ ప్రయోజనాలను కాపాడే ప్రభుత్వ విధానాల కోసం చూస్తాయి. మీరు ఈ ప్రభుత్వ విధానాల గురించి తర్వాత అధ్యాయంలో మరింత విపులంగా నేర్చుకుంటారు.

ఈ పరిస్థితులన్నీ ఉన్నట్లు బహుళ జాతి సంస్థలు తమకు తాము సంతృప్తి చెందినప్పుడే ఉత్పత్తి కోసం కర్మాగారాలు, కార్యాలయాలను ఏర్పాటు చేస్తాయి. భూమి, భవనాలు, యంత్రాలు, ఇతర పరికరాల వంటి వాటి కోసం ఖర్చు పెట్టే డబ్బుని **పెట్టుబడి** అంటారు. బహుళ జాతి సంస్థలు చేసే ఈ పెట్టుబడులను **విదేశీ పెట్టుబడి** అంటారు. ఈ ఆస్తులు లాభాలు సంపాదించిపెడతాయన్న ఆశతోనే ఇంటువంటి పెట్టుబడులు పెడతారు.

కొన్ని సందర్భాలలో బహుళజాతి సంస్థలు ఆయా దేశాల స్థానిక కంపెనీలతో కలసి ఉత్పత్తిని చేపడతాయి. ఇటువంటి భాగస్వామ్య ఉత్పత్తి వల్ల స్థానిక సంస్థలకు రెండు విధాలుగా ప్రయోజనం చేకూరుతుంది. మొదటిది, బహుళజాతి సంస్థలు ఉత్పత్తిని పెంచడం కోసం కొత్త యంత్రాల కొనుగోలు వంటి అదనపు పెట్టుబడులకు డబ్బును అందిస్తాయి. రెండవది, బహుళజాతి సంస్థలు ఉత్పత్తి కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకురావచ్చు.




AP SCERT

But the most common route for MNC investments is to buy up local companies and then to expand production. MNCs with huge wealth can quite easily do so. To take an example, *Cargill Foods, a very large American MNC, has bought over smaller Indian companies such as Parakh Foods. Parakh Foods had built a large marketing network in various parts of India, where its brand was well-reputed. Also, Parakh Foods had four oil refineries, whose control has now shifted to Cargill. Cargill is now the largest producer of edible oil in India, with a capacity to make 5 million pouches daily!*

In fact, many of the top MNCs have wealth exceeding the entire budgets of the developing country governments. With such enormous wealth, imagine the power and influence of these MNCs!

There's another way in which MNCs control production. Large MNCs in developed countries place orders for production with small producers. Garments, footwear, sports items are examples of industries where production is carried out by a large number of small producers around the world.



*Jeans produced in developing countries being sold in USA for Rs 6500 ($145)*

The products are supplied to the MNCs, which then sell these under their own brand names to the customers. These large MNCs have tremendous power to determine price, quality, delivery, and labour conditions for these distant producers.

Thus, we see that there are a variety of ways in which the MNCs are spreading their production and interacting with local producers in various countries across the globe. By setting up partnerships with local companies, by using the local companies for supplies, by closely competing with the local companies or buying them up, MNCs are exerting a strong influence on production at these distant locations. As a result, **production in these widely dispersed locations is getting interlinked.**

*Women at home in Ludhiana making footballs for large MNCs*





అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఉత్పత్తి చేయబడిన జీన్స్ అమెరికాలో రూ. 6500 ($145)కి అమ్మబడుతున్నాయి.

స్థానిక కంపెనీలను కొనేసి ఉత్పత్తిని విస్తరించుకోవడం అనేది *MNC* పెట్టుబడులకి ఒక సాధారణ మార్గం. పెద్ద ఎత్తున నిధులు ఉండే బహుళజాతి కంపెనీలు (*MNCs*) ఈ పనిని తేలికగా చెయ్యగలుగుతాయి. ఉదాహరణకు కార్గిల్ ఫుడ్స్, అనే అమెరికాకు చెందిన పెద్ద బహుళజాతి సంస్థ, పరాఖ్ ఫుడ్స్ వంటి చిన్న భారతీయ కంపెనీలను కొనేసింది. పరాఖ్ ఫుడ్స్ భారత దేశమంతటా పెద్ద మార్కెటింగ్ వ్యవస్థను, తమ బ్రాండుకు మంచి పేరును కలిగి ఉంది. అదేవిధంగా, పరాఖ్ ఫుడ్స్‌కు నాలుగు నూనె శుద్ధి కర్మాగారాలు ఉన్నాయి. దీని యాజమాన్యం ప్రస్తుతం కార్గిల్ ఫుడ్స్ కు మారింది. కార్గిల్ ఫుడ్స్ ఇప్పుడు ప్రతి రోజు 50 లక్షల నూనె ప్యాకెట్లను తయారు చేసే సామర్థ్యంతో భారతదేశంలో అతిపెద్ద వంటనూనె ఉత్పత్తిదారుగా అవతరించింది!

నిజానికి, అనేక అగ్రశ్రేణి బహుళజాతి కంపెనీలు అభివృద్ధి చెందుతున్న దేశ ప్రభుత్వాల మొత్తం బడ్జెట్ కంటే ఎక్కువ సంపదను కలిగి ఉన్నాయి. ఇంత పెద్ద మొత్తంలో ఆస్తులు కలిగిన ఈ బహుళజాతి కంపెనీల శక్తి సామర్థ్యాలను, ప్రభావాన్ని ఊహించండి!

బహుళజాతి సంస్థలు ఉత్పత్తిని మరొక విధంగా కూడా నియంత్రిస్తాయి. అభివృద్ధి చెందిన దేశాలలోని పెద్ద బహుళజాతి సంస్థలు చిన్న ఉత్పత్తిదారులకు ఉత్పత్తి ఆర్డర్లు ఇస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిన్న ఉత్పత్తిదారులు చేపట్టే పరిశ్రమలకు ఉదాహరణలుగా దుస్తులు, చెప్పులు, క్రీడా పరికరాల పరిశ్రమలను చెప్పవచ్చు. ఈ వస్తువులను బహుళజాతి సంస్థలకు అందజేస్తే అవి వాటిని తమ బ్రాండ్ పేర్లతో వినియోగదారులకు అమ్ముతారు. ఈ దూర ప్రాంతంలోని ఉత్పత్తిదారులకు చెల్లించే ధర, సరుకు నాణ్యత, అందించే సమయం, కార్మికుల పరిస్థితులను ప్రభావితం చేసే బలమైన శక్తి బహుళజాతి సంస్థలకు ఉంటుంది.

ఈ విధంగా, బహుళజాతి సంస్థలు తమ ఉత్పత్తిని విస్తరించడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలోని స్థానిక ఉత్పత్తిదారులతో కలసి పని చేయడానికి అనేక మార్గాలు ఉన్నాయని మనం గమనించవచ్చు. స్థానిక కంపెనీలతో భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయడం ద్వారా, స్థానిక కంపెనీలను సరఫరాల కోసం ఉపయోగించడం ద్వారా, స్థానిక కంపెనీలతో సన్నిహితంగా పోటీ పడడం లేదా వాటిని కొనుగోలు చేయడం ద్వారా, బహుళజాతి సంస్థలు (MNCs) ఈ దూర ప్రాంతాలలో ఉత్పత్తిపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. వీటన్నిటి కారణంగా **ఈ సుదూర ప్రాంతాలలో జరుగుతున్న ఉత్పత్తి అనుసంధానమవుతున్నది**.

లూధియానాలో బహుళజాతి సంస్థలకు ఇంటివద్దనే ఫుట్‌బాల్‌ను తయారుచేస్తున్న మహిళలు



AP SCERT

## LET'S WORK THESE OUT

*Ford Motors, an American company, is one of the world's largest automobile manufacturers with production spread over 26 countries of the world. Ford Motors came to India in 1995 and spent Rs. 1700 crore to set up a large plant near Chennai. This was done in collaboration with Mahindra and Mahindra, a major Indian manufacturer of jeeps and trucks. By the year 2017, Ford Motors was selling 88,000 cars in the Indian markets, while another 1,81,000 cars were exported from India to South Africa, Mexico, Brazil and United States of America. The company wants to develop Ford India as a component supplying base for its other plants across the globe.*

Read the passage on the left and answer the questions.

1. Would you say Ford Motors is a MNC? Why?
2. What is foreign investment? How much did Ford Motors invest in India?
3. By setting up their production plants in India, MNCs such as Ford Motors tap the advantage not only of the large markets that countries such as India provide, but also the lower costs of production. Explain the statement.
4. Why do you think the company wants to develop India as a base for manufacturing car components for its global operations? Discuss the following factors:
   (a) cost of labour and other resources in India
   (b) the presence of several local manufacturers who supply auto-parts to Ford Motors
   (c) closeness to a large number of buyers in India and China
5. In what ways will the production of cars by Ford Motors in India lead to interlinking of production?
6. In what ways is a MNC different from other companies?
7. Nearly all major multinationals are American, Japanese or European, such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?



*Cars made by Indian workers being transported to be sold abroad by MNCs.*

## FOREIGN TRADE AND INTEGRATION OF MARKETS

For a long time foreign trade has been the main channel connecting countries. In history you would have read about the trade routes connecting India and South Asia to markets both in the East and West and the extensive trade that took place along these routes. Also, you would remember that it was trading interests which attracted various trading companies such as the East India Company to India. What then is the basic function of foreign trade?

To put it simply, foreign trade creates an opportunity for the producers to reach beyond the domestic markets, i.e., markets of their own countries. Producers can sell their produce not only in markets located within the country but can also compete in markets located in other countries of the world. Similarly, for the buyers, import of goods produced in another country is one way of expanding the choice of goods beyond what is domestically produced.

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

ప్రపంచలోనే అతి పెద్ద ఆటోమొబైల్ తయారీ సంస్థలలో ఒకటైన ఫోర్డ్ మోటార్స్ అనే అమెరికన్ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా సుమారు 26 దేశాలలో ఉత్పత్తిని వ్యాపింపచేసింది. ఫోర్డ్ మోటార్స్ 1995లో భారతదేశానికి వచ్చి రూ. 1700 కోట్ల రూపాయలతో చెన్నై దగ్గర కర్మాగారాన్ని ఏర్పాటుచేసింది. భారతదేశంలో జీపులు, లారీలు తయారు చేసే ప్రముఖ భారతీయ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా సహకారంతో ఈ కర్మాగారాన్ని నెలకొల్పింది. 2017 నాటికి, ఫోర్డ్ మోటార్స్ భారతదేశంలో 88,000 కార్ల అమ్మకాలు జరిపింది, భారతదేశం నుండి దక్షిణాఫ్రికా, మెక్సికో, బ్రెజిల్ మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాలకు మరో 1,81,000 కార్లను ఎగుమతి చేసింది. ఇతర దేశాలలోని ఉత్పత్తి కేంద్రాలకు విడి భాగాలను సరఫరా చేసేలా ఫోర్డ్ ఇండియాను అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో కంపెనీ ఉంది.

ఎడమ వైపున ఉన్న అవగహన పేరాను చదివి ఈ క్రింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

1. మీరు ఫోర్డ్ మోటార్స్‌ను బహుళజాతి కంపెనీ అంటారా? ఎందుకు?
2. విదేశీ పెట్టుబడి అంటే ఏమిటి? ఫోర్డ్ మోటార్స్ భారతదేశంలో ఎంత పెట్టుబడి పెట్టింది?
3. ఫోర్డ్ మోటార్స్ వంటి బహుళజాతి కంపెనీలు భారతదేశంలో ఉత్పత్తి కర్మాగారాలను నెలకొల్పటం వల్ల ఇటువంటి దేశాలు అందించే పెద్ద మార్కెట్టునే కాకుండా, ఇంకా ఉత్పత్తి వ్యయాన్ని కూడా తగ్గించుకుంటాయి. ఈ వ్యాఖ్యాన్ని వివరించండి.
4. ఫోర్డ్ మోటార్స్ కంపెనీ దాని ప్రపంచ వ్యాప్త కార్యకాలపాలకు, కార్ల విడిభాగాలను ఉత్పత్తి చేసే కేంద్రంగా భారతదేశాన్ని అభివృద్ధి చెయ్యాలనుకుంటుదని మీరు ఎందుకు అనుకుంటున్నారు? క్రింది అంశాలను చర్చించండి:
   (ఎ) భారతదేశంలో కార్మికులు మరియు ఇతర వనరుల వ్యయం
   (బి) ఫోర్డ్ మోటార్స్‌కు వివిధ విడి భాగాలను అందించే పలు స్థానిక ఉత్పత్తిదారులు ఉండటం.
   (సి) భారతదేశం, చైనాలోని అధిక సంఖ్యాక కొనుగోలుదారులకు దగ్గరగా ఉండటం
5. భారతదేశంలో ఫోర్డ్ మోటార్స్ కార్ల ఉత్పత్తిని చేపట్టడం వల్ల ఇది ఉత్పత్తి అనుసంధానానికి ఏ విధంగా దారితీస్తుంది?
6. ఇతర కంపెనీలతో పోలిస్తే ఒక బహుళజాతి సంస్థ ఏ విధంగా భిన్నంగా ఉంటుంది?
7. నైక్, కోకాకోలా, పెప్సి, హోండా, నోకియా వంటి బహుళజాతి కంపెనీలు దాదాపుగా అమెరికా, జపాన్ లేదా ఐరోపా దేశాలకు చెందినవే. ఎందుకో ఊహించగలరా?



భారతీయ కార్మికులు తయారు చేసిన కార్లను బహుళజాతి కంపెనీలు విక్రయించేందుకు విదేశాలకు తీసుకెళ్తున్నాయి

## విదేశీ వ్యాపారం, మార్కెట్ల అనుసంధానం

చాలా సుదీర్ఘ కాలం నుండి దేశాలను కలుపుతున్న ప్రధాన మార్గంగా విదేశీ వ్యాపారం ఉంది. భారతదేశం, దక్షిణాసియాలను తూర్పు, పశ్చిమ దేశాల మార్కెట్లకు అనుసంధానించే వ్యాపార మార్గాల గురించి, ఈ మార్గాల గుండా పెద్ద ఎత్తున జరిగిన వ్యాపారం గురించి మీరు చరిత్రలో చదివి ఉంటారు. అలాగే ఈస్ట్ ఇండియా కంపెనీ వంటి వివిధ వ్యాపార సంస్థలను భారతదేశానికి ఆకర్షించినది వాణిజ్య ప్రయోజనాలే అని మీరు గుర్తుంచుకోవాలి. విదేశీ వాణిజ్యం యొక్క ప్రాథమిక విధి అప్పుడేమై ఉంటుంది?

క్లుప్తంగా చెప్పాలంటే విదేశీ వాణిజ్యం ఉత్పత్తిదారులకు దేశీయ మార్కెట్‌లను దాటుకొని ఇతర మార్కెట్‌లను చేరుకోవడానికి అవకాశాలను కల్పిస్తుంది. ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను దేశీయ మార్కెట్లలో అమ్మడమే కాకుండా ప్రపంచంలోని ఇతర దేశాల మార్కెట్లలో అమ్మడానికి కూడా పోటీ పడవచ్చు. అదేవిధంగా మరొక దేశంలో ఉత్పత్తైన వస్తువులను దిగుమతి చేసుకోవడం అనేది, దేశీయంగా ఉత్పత్తైన వస్తువుల కంటే అధికంగా వస్తువుల ఎంపికను చేసుకోవడానికి కొనుగోలు దారులకు ఒక మార్గం అని చెప్పవచ్చు.

AP SCERT




Let us see the effect of foreign trade through the example of Chinese toys in the Indian markets.

## *Chinese Toys in India*

*Chinese manufacturers learn of an opportunity to export toys to India, where toys are sold at a high price. They start exporting plastic toys to India. Buyers in India now have the option of choosing between Indian and the Chinese toys. Because of the cheaper prices and new designs, Chinese toys become more popular in the Indian markets. Within a year, 70 to 80 per cent of the toy shops have replaced Indian toys with Chinese toys. Toys are now cheaper in the Indian markets than earlier.*

*What is happening here? As a result of trade, Chinese toys come into the Indian markets. In the competition between Indian and Chinese toys, Chinese toys prove better. Indian buyers have a greater choice of toys and at lower prices. For the Chinese toy makers, this provides an opportunity to expand business. The opposite is true for Indian toy makers. They face losses, as their toys are selling much less.*



AP SCERT




ఈ ఉదాహరణ ద్వారా భారతీయ మార్కెట్లలో చైనా బొమ్మల విదేశీ వ్యాపారం యొక్క ప్రభావాన్ని పరిశీలిద్దాం

## భారతదేశంలో చైనా బొమ్మలు

బొమ్మలు ఎక్కువ ధరకు అమ్ముడవుతున్న భారతదేశానికి బొమ్మలు ఎగుమతి చేసే ఒక అవకాశం గురించి, చైనా తయారీదారులు తెలుసుకొన్నారు. వారు భారతదేశానికి ప్లాస్టిక్ బొమ్మలను ఎగుమతి చేయసాగారు. ఇప్పుడు భారతదేశంలోని కొనుగోలుదారులకు భారతీయ, చైనా బొమ్మలలో ఏదో ఒక దానిని ఎంపిక చేసుకొనే అవకాశం ఉంది. తక్కువ ధర, కొత్త డిజైన్ల కారణంగా చైనా బొమ్మలు భారతీయ మార్కెట్లలో ఎక్కువ ఆదరణ పొందాయి. ఒక సంవత్సర కాలంలోనే 70 - 80 శాతం బొమ్మల దుకాణాలు భారతీయ బొమ్మల స్థానంలో చైనా బొమ్మలను భర్తీచేశాయి. గతంలో కంటే ఇప్పుడు భారతదేశ మార్కెట్లో బొమ్మలు చవకగా లభిస్తున్నాయి.

ఇక్కడ ఏం జరుగుతోంది? వ్యాపారం ఫలితంగా చైనా బొమ్మలు భారతీయ మార్కెట్లలోకి ప్రవేశించాయి. భారతీయ మరియు చైనా బొమ్మల మధ్య నెలకొన్న పోటీలో చైనా బొమ్మలు మెరుగైనవిగా నిరూపితమైనాయి. భారతీయ కొనుగోలుదారులు తక్కువ ధరలకు బొమ్మలను ఎంపిక చేసుకొనే అవకాశం ఎక్కువగా కలిగింది. తమ వ్యాపారాన్ని విస్తరింప చేసుకోవడానికి చైనా బొమ్మల ఉత్పత్తిదారులకు ఇది అవకాశం ఇచ్చింది. భారతీయ బొమ్మల తయారీదారుల పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది. వారి బొమ్మలు తక్కువగా అమ్ముడవుతుండటంతో వారు నష్టాలు ఎదుర్కొంటారు.




AP SCERT

In general, with the opening of trade, goods travel from one market to another. Choice of goods in the markets rises. Prices of similar goods in the two markets tend to become equal. And, producers in the two countries now closely compete against each other even though they are separated by thousands of miles! **Foreign trade thus results in connecting the markets or integration of markets in different countries.**



*Small traders of readymade garments facing stiff competition from both the MNC brands and imports.*

## LET'S WORK THESE OUT

1. What was the main channel connecting countries in the past? How is it different now?
2. Distinguish between foreign trade and foreign investment.
3. In recent years China has been importing steel from India. Explain how the import of steel by China will affect.
   (a) steel companies in China.
   (b) steel companies in India.
   (c) industries buying steel for production of other industrial goods in China.
4. How will the import of steel from India into the Chinese markets lead to integration of markets for steel in the two countries? Explain.

## WHAT IS GLOBALISATION?

In the past two to three decades, more and more MNCs have been looking for locations around the world which would be cheap for their production. Foreign investment by MNCs in these countries has been rising. At the same time, foreign trade between countries has been rising rapidly. A large part of the foreign trade is also controlled by MNCs. For instance, the car manufacturing plant of Ford Motors in India not only produces cars for the Indian markets, it also exports cars to other developing countries and exports car components for its many factories around the world. Likewise, activities of most MNCs involve substantial trade in goods and also services.




AP SCERT

సాధారణంగా వాణిజ్యం ప్రారంభం కావడంతో వస్తువులు ఒక మార్కెట్ నుండి మరొక దేశ మార్కెట్‌కు రవాణా అవుతున్నాయి. దీనివలన మార్కెట్‌లలో వస్తువులను ఎంపిక చేసుకొనే అవకాశాలు పెరుగుతాయి. ఒకే రకమైన వస్తువుల ధరలు ఈ రెండు మార్కెట్లలో సమానంగా ఉండే అవకాశం ఉంది. రెండు దేశాల్లోని ఉత్పత్తిదారులు కొన్ని వేల మైళ్ళ దూరంలో ఉన్నప్పటికీ ఇప్పుడు పరస్పరం పోటీ పడతారు! **ఈ విధంగా విదేశీ వ్యాపారం మార్కెట్లను కలుపుతుంది లేదా వివిధ దేశాలలోని మార్కెట్లను అనుసంధానిస్తుంది.**



రెడీమేడ్ వస్త్రాల చిన్న వ్యాపారులు బహుళజాతి కంపెనీల బ్రాండ్లు మరియు దిగుమతులు రెండింటి నుండి గట్టి పోటీని ఎదుర్కొంటున్నారు.

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. గతంలో దేశాలను కలిపే ప్రధాన మార్గం ఏది? ఇది ఇప్పుడు ఎలా భిన్నంగా ఉంది?
2. విదేశీ వ్యాపారం మరియు విదేశీ పెట్టుబడుల మధ్య ఉన్నతేడాలను తెల్పండి.
3. ఇటీవలి కాలంలో భారతదేశం నుంచి చైనా ఉక్కును దిగుమతి చేసుకుంటోంది. చైనా ఉక్కును దిగుమతి చేసుకోవడం వలన ఈ క్రింది వాటిని ఎలా ప్రభావితం చేస్తుంది?
   (ఎ) చైనాలోని ఉక్కు కంపెనీలు.
   (బి) భారతదేశంలోని ఉక్కు కంపెనీలు.
   (సి) చైనాలో ఇతర పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి కోసం ఉక్కును కొనుగోలు చేసే పరిశ్రమలు.
4. భారతదేశం నుండి ఉక్కు చైనా మార్కెట్లలోకి దిగుమతి కావడం అనేది ఈ రెండు దేశాల ఉక్కు మార్కెట్లు అనుసంధానం కావడానికి ఎలా దారి తీస్తుంది? వివరించండి.

## ప్రపంచీకరణ అనగానేమి?

గత రెండు మూడు దశాబ్దాలుగా చాలా బహుళజాతి సంస్థలు తాము చౌకగా ఉత్పత్తి చేపట్టే అవకాశాలున్న ప్రదేశాల కోసం ప్రపంచమంతటా వెతకసాగాయి. ఆయా దేశాలలో ఈ బహుళజాతి కంపెనీల విదేశీ పెట్టుబడులు పెరుగుతున్నాయి. అదే సమయంలో దేశాల మధ్య విదేశీ వాణిజ్యం కూడా వేగంగా పెరుగుతోంది. విదేశీ వాణిజ్యంలో కూడా అధిక భాగాన్ని బహుళజాతి సంస్థలు నియంత్రిస్తున్నాయి. ఉదాహరణకు, భారతదేశంలోని ఫోర్డ్ మోటార్స్ కార్ల తయారీ కర్మాగారం భారతీయ మార్కెట్లకోసమే కాక ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు కార్లను ఎగుమతి చేస్తుంది. కార్ల విడిభాగాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న తన అనేక కర్మాగారాలకు ఎగుమతి చేస్తుంది. అదేవిధంగా అనేక బహుళజాతి కంపెనీల కార్యకలాపాలు వస్తువులు, సేవల వాణిజ్యంలో కూడా ప్రధాన ప్రాత్ర పోషిస్తున్నాయి.



The result of greater foreign investment and greater foreign trade has been greater integration of production and markets across countries. **Globalisation is this process of rapid integration or interconnection between countries.** MNCs are playing a major role in the globalisation process. **More and more goods and services, investments and technology are moving between countries.** Most regions of the world are in closer contact with each other than a few decades back.

Besides the movements of goods, services, investments and technology, there is one more way in which the countries can be connected. This is through the movement of people between countries. People usually move from one country to another in search of better income, better jobs or better education. In the past few decades, however, there has not been much increase in the movement of people between countries due to various restrictions.

## LET'S WORK THESE OUT

1. What is the role of MNCs in the globalisation process?
2. What are the various ways in which countries can be linked?
3. Choose the correct option.

   Globalisation, by connecting countries, shall result in
   (a) lesser competition among producers.
   (b) greater competition among producers.
   (c) no change in competition among producers.



...WE'VE SEEN GREAT IMPROVEMENTS IN TRANSPORTATION...

## FACTORS THAT HAVE ENABLED GLOBALISATION

### Technology

Rapid improvement in technology has been one major factor that has stimulated the globalisation process. For instance, the past fifty years have seen several improvements in transportation technology. This has made much faster delivery of goods across long distances possible at lower costs.



*Containers for transport of goods*

*Goods are placed in containers that can be loaded intact onto ships, railways, planes and trucks. Containers have led to huge reduction in port handling costs and increased the speed with which exports can reach markets. Similarly, the cost of air transport has fallen. This has enabled much greater volumes of goods being transported by airlines.*

అధిక విదేశీ పెట్టుబడులు, అధిక విదేశీ వాణిజ్యం వలన దేశాల మధ్య ఉత్పత్తి, మార్కెట్లు ఎక్కువగా అనుసంధానించబడ్డాయి. **వేగవంతమైన ఈ అనుసంధాన ప్రక్రియను లేదా దేశాల మధ్య ఏర్పడే ఈ అంతః సంబంధాలను ప్రపంచీకరణగా చెప్పవచ్చు.** ఈ ప్రపంచీకరణ ప్రక్రియలో బహుళజాతి కంపెనీలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. **దేశాల మధ్య ఎక్కువ మొత్తంలో వస్తుసేవలు, పెట్టుబడులు మరియు సాంకేతిక విజ్ఞాన ప్రవాహాలు జరుగుతున్నాయి.** కొన్ని దశాబ్దాల క్రితంతో పోలిస్తే ప్రపంచంలోని అనేక ప్రాంతాలు ఒకదానితో ఒకటి దగ్గర సంబంధాలు పెట్టుకుంటున్నాయి.

వస్తుసేవలు, పెట్టుబడులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాలతో పాటు, దేశాలను కలపడానికి వేరొక మార్గం ఉంది. ఇది దేశాల మధ్య ప్రజల రాకపోకల ద్వారా జరుగుతుంది. మంచి ఆదాయం, మెరుగైన ఉద్యోగాలు, మెరుగైన విద్య కోసం ప్రజలు సాధారణంగా ఒక దేశం నుండి మరొక దేశానికి వెళుతూఉంటారు. అయితే గత కొన్ని దశాబ్దాలుగా, వివిధ ఆంక్షల వల్ల దేశాల మధ్య ప్రజల రాకపోకలు అంతగా పెరగలేదు.

## మనం ఇప్పుడు వీటిని సాధన చేద్దాం

1. ప్రపంచీకరణ ప్రక్రియలో బహుళజాతి సంస్థల పాత్ర ఏమిటి?
2. దేశాలను అనుసంధానించే వివిధ మార్గాలు ఏవి?
3. సరైన ఎంపికను ఎంచుకోండి.

   దేశాలను అనుసంధానించడం ద్వారా ప్రపంచీకరణ ఏం చేస్తుంది.

   (ఎ) ఉత్పత్తిదారుల మధ్య పోటీ తక్కువగా ఉండేటట్లు.

   (బి) ఉత్పత్తిదారుల మధ్య పోటీ ఎక్కువగా ఉండేటట్లు.

   (సి) ఉత్పత్తిదారుల మధ్య పోటీలో మార్పు లేకుండా.




## ప్రపంచీకరణకు దోహదం చేసిన కారకాలు

**సాంకేతిక పరిజ్ఞానం**

సాంకేతిక విజ్ఞానంలో జరిగిన శీఘ్ర ప్రగతి ప్రపంచీకరణ ప్రక్రియను ప్రేరేపితం చేసిన ఒక ప్రధాన కారకంగా ఉంది. ఉదాహరణకు గత యాభై సంవత్సరాల కాలం రవాణా సాంకేతిక పరిజ్ఞానంలో అనేక అభివృద్ధి పరిణామాలను చవిచూసింది. ఫలితంగా తక్కువ ఖర్చులతో ఎక్కువ దూరాలకు చాలా త్వరగా వస్తువులను చేరవేస్తున్నారు.



### వస్తువుల రవాణా కోసం కంటైనర్లు

కంటైనర్లలో వస్తువులను ఉంచి వాటిని యథాతథంగా నౌకలు, రైళ్ళు, విమానాలు, ట్రక్కులలో ఎక్కిస్తారు. కంటైనర్లు పోర్టుల నిర్వహణ వ్యయాలను భారీగా తగ్గించాయి. ఎగుమతులు ఆయాదేశాల మార్కెట్‌లను చేరుకోగల వేగాన్ని పెంచాయి. అదే విధంగా విమాన రవాణా ఖర్చులు తగ్గాయి. దీని వలన విమానయాన సంస్థల ద్వారా చాలా ఎక్కువ మొత్తంలో వస్తువులను రవాణా చేయడానికి వీలు కలిగింది.

Even more remarkable have been the developments in **information and communication technology.** In recent times, technology in the areas of telecommunications, computers, Internet has been changing rapidly. Telecommunication facilities (telegraph, telephone including mobile phones, fax) are used to contact one another around the world, to access information instantly, and to communicate from remote areas. This has been facilitated by satellite communication devices. As you would be aware, computers have now entered almost every field of activity. You might have also ventured into the amazing world of internet, where you can obtain and share information on almost anything you want to know. Internet also allows us to send instant electronic mail (e-mail) and talk (voice-mail) across the world at negligible costs.




Information and communication technology (or IT in short) has played a major role in spreading out **production of services** across countries. Let us see how.




## *Using IT in Globalisation*

A news magazine published for London readers is to be designed and printed in Delhi. The text of the magazine is sent through Internet to the Delhi office. The designers in the Delhi office get orders on how to design the magazine from the office in London using telecommunication facilities. The designing is done on a computer. After printing, the magazines are sent by air to London. Even the payment of money for designing and printing from a bank in London to a bank in Delhi is done instantly through the Internet (e-banking)!

### LET'S WORK THESE OUT

1. In the above example, underline the words describing the use of technology in production.
2. How is information technology connected with globalisation? Would globalisation have been possible without expansion of IT?

**సమాచార, ప్రసార సాంకేతిక రంగంలో** జరిగిన అభివృద్ధి అనేది చెప్పుకోదగ్గ విషయం. ఇటీవలి కాలంలో టెలికమ్యూనికేషన్స్, కంప్యూటర్లు, ఇంటర్నెట్ రంగాల్లో సాంకేతికత వేగంగా మార్పు చెందుతున్నది. టెలికమ్యూనికేషన్ సేవలను (టెలిగ్రాఫ్, మొబైల్ ఫోన్‌లతో సహా టెలిఫోన్, ఫ్యాక్స్) ప్రపంచంలో ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి, సమాచారాన్ని తక్షణమే పొందడానికి మరియు మారుమూల ప్రాంతాల నుండి సంభాషించడానికి ఉపయోగించుకుంటున్నారు. ఉపగ్రహ ప్రసార సాధనాల వల్ల ఇదంతా సాధ్యమైంది. ప్రస్తుతం ప్రతి రంగంలోను కంప్యూటర్లు ప్రవేశించడం మీకు తెలిసే ఉంటుంది. అంతర్జాలం (ఇంటర్నెట్) అనే అద్భుత ప్రపంచంతో మీకు పరిచయం ఉండి ఉంటుంది. దీని ద్వారా మీరు తెలుసుకోవాలనుకుంటున్న ఏ విషయం గురించైనా సమాచారాన్ని పొందవచ్చు, పంచుకోవచ్చు. ఇంటర్నెట్ ద్వారా ప్రపంచంలో ఎక్కడికైనా నామమాత్రపు ఖర్చుతో మీరు తక్షణ ఎలక్ట్రానిక్ మెయిల్ (e-mail) పంపడానికి, ఎవరితోనైనా (Voice-mail) మాట్లాడడానికి కూడా మనకు అవకాశం ఉంది.




దేశాల మధ్య **సేవలందించే ప్రక్రియను** సులభతరం చేయడంలో సమాచార, ప్రసార సాంకేతిక పరిజ్ఞానం (లేదా సంక్షిప్తంగా IT) ప్రధానపాత్ర పోషించింది. ఎలాగో మనం ఇప్పుడు చూద్దాం




## ప్రపంచీకరణలో ITని ఉపయోగించడం

లండన్‌లోని పాఠకుల కోసం ప్రచురించే వార్తామేగజైన్ ఢిల్లీలో డిజైన్ చేసి ముద్రిస్తారు. మేగజైన్‌లో ప్రచురించాల్సిన అంశాలను ఇంటర్నెట్ ద్వారా ఢిల్లీలోని కార్యాలయానికి పంపిస్తారు. టెలికమ్యూనికేషన్ సదుపాయాల ద్వార మేగజైన్‌ను ఎలా రూపొందించాలో ఢిల్లీ డిజైనర్లుకు లండన్ కార్యాలయం నుండి అదేశాలు అందుతాయి. మేగజైన్ డిజైనింగ్ అంతా కంప్యూటర్‌లో జరుగుతుంది. ముద్రించిన తరువాత మేగజైన్‌లను విమానంలో లండన్‌కు పంపిస్తారు. డిజైనింగ్‌కు, ముద్రణకు డబ్బులు లండన్‌లోని బ్యాంకు నుంచి ఢిల్లీలోని బ్యాంకుకు ఇంటర్నెట్ (e-Banking) ద్వారా తక్షణమే పంపిస్తారు!

### మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. పై ఉదాహరణలో, ఉత్పత్తిలో సాంకేతిక విజ్ఞాన ఉపయోగాన్ని తెలియచేసే పదాల కింద గీత గీయండి.
2. ప్రపంచీకరణతో సమాచార సాంకేతిక పరిజ్ఞానం ఎలా సంబంధం కలిగి ఉంది? IT విస్తరించకుండా ప్రపంచీకరణ సాధ్యమై ఉండేదా?

## Liberalisation of foreign trade and foreign investment policy

Let us return to the example of imports of Chinese toys in India. Suppose the Indian government puts a tax on import of toys. What would happen? Those who wish to import these toys would have to pay tax on this. Because of the tax, buyers will have to pay a higher price on imported toys. Chinese toys will no longer be as cheap in the Indian markets and imports from China will automatically reduce. Indian toy-makers will prosper.

Tax on imports is an example of **trade barrier**. It is called a barrier because some restriction has been set up. Governments can use trade barriers to increase or decrease (regulate) foreign trade and to decide what kinds of goods and how much of each, should come into the country.

The Indian government, after Independence, had put barriers to foreign trade and foreign investment. This was considered necessary to protect the producers within the country from foreign competition. Industries were just coming up in the 1950s and 1960s, and competition from imports at that stage would not have allowed these industries to come up. Thus, India allowed imports of only essential items such as machinery, fertilisers, petroleum etc. Note that all developed countries, during the early stages of development, have given protection to domestic producers through a variety of means.

Starting around 1991, some far-reaching changes in policy were made in India. The government decided that the time had come for Indian producers to compete with producers around the globe. It felt that competition would improve the performance of producers within the country since they would have to improve their quality. This decision was supported by powerful international organisations.

Thus, barriers on foreign trade and foreign investment were removed to a large extent. This meant that goods could be imported and exported easily and also foreign companies could set up factories and offices here.

**Removing barriers or restrictions set by the government is what is known as liberalisation.** With liberalisation of trade, businesses are allowed to make decisions freely about what they wish to import or export. The government imposes much less restrictions than before and is therefore said to be more liberal.

### LET'S WORK THESE OUT

1. What do you understand by liberalisation of foreign trade?
2. Tax on imports is one type of trade barrier. The government could also place a limit on the number of goods that can be imported. This is known as quotas. Can you explain, using the example of Chinese toys, how quotas can be used as trade barriers? Do you think this should be used? Discuss.

AP SCERT

### విదేశీ వాణిజ్యం, విదేశీ పెట్టుబడుల విధానాల సరళీకరణ

భారతదేశంలో చైనా బొమ్మల దిగుమతి ఉదాహరణకు మరొకసారి వద్దాం. బొమ్మల దిగుమతిపై భారతీయ ప్రభుత్వం పన్ను విధిస్తుందనుకుందాం. ఏమి జరగుతుంది? ఈ బొమ్మలను దిగుమతి చేసుకోవాలనుకునే వారు దీనిపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. పన్ను కారణంగా కొనుగోలుదారులు దిగుమతి చేసుకున్న బొమ్మలకు అధిక ధరలు చెల్లించాల్సివస్తుంది. అప్పుడు భారతీయ మార్కెట్లలో చైనా బొమ్మలు మరీ అంత చవకగా ఉండవు. దాంతో చైనా నుంచి దిగుమతులు తగ్గుతాయి. భారతీయ బొమ్మల ఉత్పత్తిదారులు పుంజుకుంటారు.

దిగుమతి సుంకాన్ని **వాణిజ్య అవరోధాల**కు ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. కొన్ని పరిమితులను విధించటం వల్ల దీనిని అవరోధం అంటారు. విదేశీ వాణిజ్యాన్ని పెంచడానికి లేదా తగ్గించడానికి (నియంత్రించడానికి) మరియు ఏ వస్తువు ఎంత పరిమాణంలో దేశంలోకి రావాలనేది నిర్ణయించడానికి ప్రభుత్వాలు వాణిజ్య అవరోధాలను ఉపయోగించవచ్చు.

స్వాతంత్ర్యం పొందిన తరువాత భారత ప్రభుత్వం విదేశీ వాణిజ్యం, విదేశీ పెట్టుబడులకు అవరోధాలు విధించింది. దేశంలోని ఉత్పత్తిదారులకు విదేశీ పోటీనుంచి రక్షణ కల్పించడానికి వాటి అవసరం ఉందని భావించింది. కేవలం 1950, 1960లలో పరిశ్రమలు అప్పుడే నెలకొల్పబడుతున్నాయి. ఈ దశలో దిగుమతులనుంచి పోటీని అనుమతించి ఉంటే ఈ పరిశ్రమలు నిలదొక్కుకుని ఉండేవి కావు. కాబట్టి, అత్యవసర వస్తువులైన యంత్రాలు, రసాయనిక ఎరువులు, ముడి చమురు వంటి వాటి దిగుమతిని మాత్రమే భారతదేశం అనుమతించింది. అన్ని అభివృద్ధి చెందిన దేశాలు తాము అభివృద్ధి చెందుతున్న తొలి దశలలో తమ దేశ ఉత్పత్తిదారులకు వివిధ మార్గాల ద్వారా రక్షణ కల్పించాయన్న విషయాన్ని గుర్తుంచుకోండి.

సుమారు 1991 నుండి మొదలుకొని దీర్ఘకాల ప్రభావం చూపించేలా భారతదేశ విధానాలలో మార్పులు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉత్పత్తిదారులతో భారతీయ ఉత్పత్తిదారులు పోటీ పడాల్సిన సమయం వచ్చిందని ప్రభుత్వం భావించింది. పోటీ ఫలితంగా దేశంలోని ఉత్పత్తిదారులు తమ నాణ్యతను మెరుగుపరచుకోవలసి ఉంటుంది, కాబట్టి వాటి పని తీరు మెరుగవుతుందని భావించారు. ఈ నిర్ణయాన్ని శక్తివంతమైన అంతర్జాతీయ సంస్థలు సమర్ధించాయి.

దాంతో విదేశీ వాణిజ్యం, విదేశీ పెట్టుబడుల మీద ఉన్న అవరోధాలను చాలా వరకు తొలగించారు. దేశంలోకి వస్తువులను సులభంగా దిగుమతి మరియు ఎగుమతి చేసుకోవచ్చునీ, విదేశీ కంపెనీలు ఇక్కడ కార్యాలయాలు, కర్మాగారాలను కూడా స్థాపించవచ్చునీ దీని అర్థం.

**ప్రభుత్వం విధించిన అవరోధాలను లేదా పరిమితులను తొలగించటాన్ని సరళీకరణ అంటారు.** వాణిజ్య సరళీకరణతో ఏమి ఎగుమతి, దిగుమతి చేసుకోవాలనుకుంటున్నారో స్వేచ్ఛగా నిర్ణయించుకోవడానికి సంస్థలను అనుమతించారు. అంతకు ముందుతో పోలిస్తే తక్కువ పరిమితులను ప్రభుత్వం విధిస్తుంది. కాబట్టి దీనిని మరింత సరళీకృతమైనదిగా చెప్పవచ్చు.

### మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. విదేశీ వాణిజ్య సరళీకరణ అంటే మీరు ఏమి అర్థం చేసుకున్నారు?
2. దిగుమతులపై పన్ను అనేది ఒక రకమైన వాణిజ్య అవరోధానికి ఒక ఉదాహరణ. దిగుమతి చేసుకునే వస్తువుల సంఖ్యపై కూడా ప్రభుత్వం పరిమితి విధించవచ్చు. దీనిని కోటాలు అంటారు. చైనా బొమ్మల ఉదాహరణను ఉయోగించి కోటాలను వాణిజ్య అవరోధాలుగా ఎలా వాడవచ్చో మీరు వివరించగలరా? ఈ విధానాన్ని ఉపయోగించుకోవాలని మీరు అనుకుంటున్నారా? చర్చించండి.

AP SCERT

## WORLD TRADE ORGANISATION

We have seen that the liberalisation of foreign trade and investment in India was supported by some very powerful international organisations. These organisations say that all barriers to foreign trade and investment are harmful. There should be no barriers. Trade between countries should be 'free'. All countries in the world should liberalise their policies.

World Trade Organisation (WTO) is one such organisation whose aim is to liberalise international trade. Started at the initiative of the developed countries, WTO establishes rules regarding international trade, and sees that these rules are obeyed. About 160 countries of the world are currently members of the WTO.

Though WTO is supposed to allow free trade for all, in practice, it is seen that the developed countries have unfairly retained trade barriers. On the other hand, WTO rules have forced the developing countries to remove trade barriers. An example of this is the current debate on trade in agricultural products.

### Debate on Trade Practices

*You have seen in Chapter 2, that the agriculture sector provides the bulk of employment and a significant portion of the GDP in India. Compare this to a developed country such as the US with the share of agriculture in GDP at 1% and its share in total employment a tiny 0.5%! And yet this very small percentage of people who are engaged in agriculture in the US receive massive sums of money from the US government for production and for exports to other countries. Due to this massive money that they receive, US farmers can sell the farm products at abnormally low prices. The surplus farm products are sold in other country markets at low prices, adversely affecting farmers in these countries.*

*Developing countries are, therefore, asking the developed country governments, "We have reduced trade barriers as per WTO rules. But you have ignored the rules of WTO and have continued to pay your farmers vast sums of money. You have asked our governments to stop supporting our farmers, but you are doing so yourselves.* ***Is this free and fair trade?"***

*A typical cotton farm in USA consists of thousands of acres owned by a huge corporation that will sell cotton abroad at lowered prices.*



## ప్రపంచ వాణిజ్య సంస్థ

భారతదేశంలో విదేశీ వాణిజ్యం, పెట్టుబడులను సరళీకృతం చేయడాన్ని చాలా శక్తివంతమైన అంతర్జాతీయ సంస్థలు సమర్ధించాయని మనం తెలుసుకున్నాం. అన్ని రకాల అవరోధాలు విదేశీ వాణిజ్యానికి, పెట్టుబడులకు నష్టం కలగచేస్తాయని ఈ సంస్థలు వాదిస్తాయి. దేశాల మధ్య వాణిజ్యం ఎటువంటి అవరోధాలు లేకుండా 'స్వేచ్ఛ'గా ఉండాలని, అలాగే ప్రపంచంలోని అన్ని దేశాలు తమ ఆర్థిక విధానాలను సరళీకరించాలని వీళ్ళు అంటారు.

అంతర్జాతీయ వాణిజ్యాన్ని సరళీకృతం చేయాలనే ఉద్దేశంతో పని చేస్తున్న సంస్థలలో ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) ఒకటి. అభివృద్ధి చెందిన దేశాల చొరవతో ఏర్పడిన ఈ సంస్థ అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించి నియమాలను రూపొందించి అవి పాటించేలా WTO చూస్తుంది. ప్రపంచంలో దాదాపు 160 దేశాలు ప్రస్తుతం ప్రపంచ వాణిజ్య సంస్థలో సభ్యులుగా ఉన్నాయి.

అందరూ స్వేచ్ఛా వాణిజ్యం చేపట్టేలా ప్రపంచ వాణిజ్య సంస్థ చూడాలి. అయితే ఆచరణలో అభివృద్ధి చెందిన దేశాలు అన్యాయపూరిత వాణిజ్య అవరోధాలను ఇంకా కొనసాగిస్తున్నాయి. మరో ప్రక్క ప్రపంచ వాణిజ్య సంస్థ నియమాలు అభివృద్ధి చెందుతున్న దేశాలను వాణిజ్య అవరోధాలు తొలగించేలా చేశాయి. వ్యవసాయ ఉత్పత్తుల్లో వాణిజ్యంపై ప్రస్తుతం జరుగుతున్న చర్చ దీనికి ఉదాహరణ.

### వాణిజ్య విధానాలపై చర్చ

*భారతదేశంలో అత్యధిక ఉపాధిని, అలాగే చెప్పుకోదగిన స్థాయిలో GDPని వ్యవసాయ రంగం కల్పిస్తుందని అధ్యాయం 2లో మీరు తెలుసుకున్నారు. మొత్తం GDPలో 1% వ్యవసాయ వాటాను, మొత్తం ఉపాధిలో అతిస్వల్పమైన 0.5% వ్యవసాయ వాటాను కలిగి ఉన్న అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశంతో దీనిని పోల్చండి. అయినాకానీ అమెరికాలో వ్యవసాయంలో ఉన్న ఈ అతి కొద్దిమందికి ఉత్పత్తి దశలోనూ ఇతర దేశాలకు ఎగుమతి చేసే దశలోనూ అమెరికా ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు లభిస్తాయి. పెద్ద ఎత్తున లభించే ఈ ఆదాయం వల్ల అమెరికా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను చాలా తక్కువ ధరలకు అమ్మగలుగుతున్నారు. అదనంగా ఉన్న వ్యవసాయ ఉత్పత్తులను వీళ్ళు ఇతర దేశాల మార్కెట్లలో చాలా తక్కువ ధరలకు అమ్మి, ఈ దేశాలలోని రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నారు.*

*కాబట్టి అభివృద్ధి చెందిన దేశాల ప్రభుత్వాలను "ప్రపంచ వాణిజ్య సంస్థ నియమాల ప్రకారం మేం వాణిజ్య అవరోధాలను తొలగించాం. కానీ మీరు WTO నియమాలను పట్టించుకోకుండా మీ రైతులకు పెద్ద మొత్తంలో డబ్బులు ఇంకా చెల్లిస్తున్నారు. మా రైతులకు మద్దతు ఇవ్వొద్దని మా ప్రభుత్వాలకు చెప్పారు కానీ మీరు మీ రైతులకు మద్దతును కొనసాగిస్తున్నారు.* ***స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన వాణిజ్యం అంటే ఇదేనా?"*** *అని అభివృద్ధి చెందుతున్న దేశాలు అడుగుతున్నాయి.*

*వేల ఎకరాల విస్తీర్ణం కలిగిన USA లోని ఒక నమూనా పత్తి క్షేత్రం. విదేశాలలో తక్కువ ధరలకు పత్తిని అమ్ముతున్న ఒక పెద్ద కంపెనీ దీనికి యజమానిదారు.*



APSCERT

## LET'S WORK THESE OUT

1. Fill in the blanks.

   WTO was started at the initiative of __________ countries. The aim of the WTO is to __________________. WTO establishes rules regarding ______________ for all countries, and sees that ________________ In practice, trade between countries is not ___________________________. Developing countries like India have _________________, whereas developed countries, in many cases, have continued to provide protection to their producers.

2. What do you think can be done so that trade between countries is more fair?

3. In the above example, we saw that the US government gives massive sums of money to farmers for production. At times, governments also give support to promote production of certain types of goods, such as those which are environmentally friendly. Discuss whether these are fair or not.

## IMPACT OF GLOBALISATION IN INDIA

In the last twenty years, globalisation of the Indian economy has come a long way. What has been its effect on the lives of people? Let us look at some of the evidence.

Globalisation and greater competition among producers - both local and foreign producers - has been of advantage to consumers, particularly the well-off sections in the urban areas. There is greater choice before these consumers who now enjoy improved quality and lower prices for several products. As a result, these people today, enjoy much higher standards of living than was possible earlier.

Among producers and workers, the impact of globalisation has not been uniform.

Firstly, **MNCs** have increased their investments in India over the past 20 years, which means investing in India has been beneficial for them. MNCs have been interested in industries such as cell phones, automobiles, electronics, soft drinks, fast food or services such as banking in urban areas. These products have a large number of well-off buyers. In these industries and services, new jobs have been created. Also, local companies supplying raw materials, etc. to these industries have prospered.



## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. ఖాళీలను పూరించండి.

   ___________దేశాల చొరవతో ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రారంభమైంది. ఈ సంస్థ ఉద్దేశ్యం______________________. ప్రపంచ వాణిజ్య సంస్థ ___________________కు సంబంధించి అన్ని దేశాలకు నియమాలు రూపొందించి, అవి______________చూస్తుంది. అయితే ఆచరణలో దేశాల మధ్య వాణిజ్యం_______________________గా లేదు. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు_________________చేశాయి. కానీ అనేక సందర్భాల్లో అభివృద్ధి చెందిన దేశాలు తమ ఉత్పత్తిదారులకు మద్దతు కొనసాగిస్తున్నాయి.

2. దేశాల మధ్య వాణిజ్యం మరింత న్యాయపూరితంగా ఉండడానికి ఏమి చేయవచ్చని మీరు అనుకుంటున్నారు?

3. పై ఉదాహరణలో, అమెరికా ప్రభుత్వం ఉత్పత్తి చెయ్యటానికి రైతులకు పెద్ద మొత్తంలో డబ్బులు ఇస్తుందని చూశాం. పర్యావరణ అనుకూలమైనటువంటి కొన్ని రకాల వస్తువుల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి కొన్నిసార్లు మిగిలిన ప్రభుత్వాలు కూడా మద్దతు ఇస్తాయి. ఇది సరైనదో, కాదో చర్చించండి.

## భారతదేశంలో ప్రపంచీకరణ ప్రభావం

గత 20 సంవత్సరాలలో భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచీకరణతో పాటు చాలాదూరం ప్రయాణించింది. ప్రజల జీవితాల మీద దీని ప్రభావం ఏమిటి? కొన్ని ఆధారాలను మనం ఇప్పుడు పరిశీలిద్దాం.

ప్రపంచీకరణ మూలంగా దేశీయ తయారీదారులకూ, విదేశీ తయారీదారులకూ మధ్య నెలకొన్న అధిక పోటీ కారణంగా వినియోగదారులకు, ప్రత్యేకించి పట్టణాలలోని సంపన్నులకు మేలు జరిగింది. వీళ్ళు ఎంచుకోవడానికి ఇప్పుడు ఎన్నో వస్తువులు లభిస్తున్నాయి. వారు నాణ్యమైన ఉత్పత్తులను, చాలా వస్తువులను తక్కువ ధరలకు పొందగలుగుతున్నారు. దీని వలన ఈ ప్రజలు అంతకు ముందు సాధ్యం కాని మెరుగైన జీవన ప్రమాణాలను నేడు అనుభవిస్తున్నారు.

ఉత్పత్తిదారులు, కార్మికులపై, ప్రపంచీకరణ ప్రభావం ఒకే రకంగా లేదు.

మొదటిది, **బహుళజాతి సంస్థలు** గడచిన 20 సంవత్సరాలుగా భారతదేశంలో తమ పెట్టుబడులను పెంచాయి. అంటే భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం వారికి లాభసాటిగా ఉంది. సెల్ ఫోన్లు, వాహనాలు, ఎలక్ట్రానిక్స్, శీతల పానీయాలు, ఫాస్ట్ ఫుడ్ వంటి పరిశ్రమలలోను లేదా పట్టణ ప్రాంతాలలో బ్యాంకింగ్ వంటి సేవలలోను బహుళజాతి సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఈ ఉత్పత్తులకు సంపన్న కొనుగోలుదారులు అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ పరిశ్రమలు, సేవలలో కొత్త ఉద్యోగాలు ఏర్పడ్డాయి. ఈ పరిశ్రమలకు ముడి సరుకులు అందించే స్థానిక సంస్థల వంటివి కూడా లాభపడ్డాయి.




AP SCERT

## Steps to Attract Foreign Investment

In recent years, the central and state governments in India are taking special steps to attract foreign companies to invest in India. Industrial zones, called Special Economic Zones (SEZs), are being set up. SEZs are to have world class facilities: electricity, water, roads, transport, storage, recreational and educational facilities. Companies who set up production units in the SEZs do not have to pay taxes for an initial period of five years.

Government has also allowed **flexibility** in the labour laws to attract foreign investment. You have seen in Chapter 2 that the companies in the organised sector have to obey certain rules that aim to protect the workers' rights. In the recent years, the government has allowed companies to ignore many of these. Instead of hiring workers on a regular basis, companies hire workers 'flexibly' for short periods when there is intense pressure of work. This is done to reduce the cost of labour for the company. However, still not satisfied, foreign companies are demanding more flexibility in labour laws.




Secondly, several of the **top Indian companies** have been able to benefit from the increased competition. They have invested in newer technology and production methods and raised their production standards. Some have gained from successful collaborations with foreign companies.

Moreover, globalisation has enabled some large Indian companies to emerge as multinationals themselves! Tata Motors (auto-mobiles), Infosys (IT), Ranbaxy (medicines), Asian Paints (paints), Sundaram Fasteners (nuts and bolts) are some Indian companies which are spreading their operations worldwide.

Globalisation has also created new opportunities for companies providing services, particularly those involving IT. The Indian company producing a magazine for the London based company and call centres are some examples. Besides, a host of services such as data entry, account-ing, administrative tasks, engineering are now being done cheaply in countries such as India and are exported to the developed countries.

### LET'S WORK THESE OUT

1. How has competition benefited people in India?
2. Should more Indian companies emerge as MNCs? How would it benefit the people in the country?
3. Why do governments try to attract more foreign investment?
4. In Chapter 1, we saw what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people and why are they opposing it.

AP SCERT

## విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు

ఇటీవలి కాలంలో భారతదేశంలో పెట్టుబడులు పెట్టేలా విదేశీ కంపెనీలను ఆకర్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయి. ప్రత్యేక ఆర్థిక మండలాలు (SEZs) అనే పారిశ్రామిక ప్రాంతాలను నెలకొల్పుతున్నాయి. ఈ సెజ్(SEZ)లలో అనేక ప్రపంచ స్థాయి సౌకర్యాలు: విద్యుత్, నీళ్ళు, రోడ్లు, రవాణా, గిడ్డంగులు, వినోద, విద్యా సదుపాయాల వంటివి ఉంటాయి. ప్రత్యేక ఆర్థిక మండళ్లలో కర్మాగారాలను స్థాపించే కంపెనీలు మొదటి అయిదేళ్లపాటు పన్నులు చెల్లించాల్సిన పనిలేదు.

విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి కార్మిక చట్టాలలో **వెసులుబాటు**కు కూడా ప్రభుత్వం అనుమతించింది. సంఘటిత రంగంలోని కంపెనీలు కార్మికుల హక్కులను కాపాడే లక్ష్యంతో చేసిన కొన్ని నిబంధనలను పాటించాలని మీరు అధ్యాయం 2లో తెలుసుకున్నారు. వీటిలో చాలా వాటిని పట్టించుకోకుండా ఉండేందుకు ఇటీవల కాలంలో ప్రభుత్వం కంపెనీలను అనుమతించింది. కంపెనీలు శాశ్వత ప్రాతిపదికన కార్మికులను నియమించుకునే బదులు, పని ఒత్తిడిని ఎక్కువగా ఉన్నప్పుడు తక్కువ కాల వ్యవధికి కార్మికులను నియమించుకొనే వెసులుబాటును కలిగి ఉన్నాయి. కార్మికుల పైన కంపెనీకి అయ్యే ఖర్చును తగ్గించడానికి ఇలా చేస్తారు. అప్పటికీ సంతృప్తి చెందని విదేశీ కంపెనీలు కార్మిక చట్టాలలో మరింత వెసులు బాటును కోరుతున్నాయి.




రెండవది, అనేక **అగ్రశ్రేణి భారతీయ కంపెనీలు** పెరిగిన పోటీవల్ల ప్రయోజనం పొందగలుగుతున్నాయి. వాళ్ళు కొత్త సాంకేతిక పరిజ్ఞానంలోను, ఉత్పత్తి పద్ధతులలోను పెట్టుబడి పెట్టి ఉత్పత్తి ప్రమాణాలను పెంచారు. విదేశీ కంపెనీలతో కలసి పనిచేయటం ద్వారా కొన్ని కంపెనీలు లాభపడ్డాయి.

అంతేగాక కొన్ని పెద్ద భారతీయ కంపెనీలు స్వయంగా బహుళజాతి సంస్థలుగా ఎదగడానికి ప్రపంచీకరణ తోడ్పడింది. టాటా మోటార్స్ (వాహనాలు), ఇన్ఫోసిస్ (IT), రాన్‌బాక్సీ (మందులు), ఏషియన్ పెయింట్స్ (రంగులు), సుందరం ఫాస్టెనర్స్ (నట్టులు, బోల్ట్‌లు) వంటి కొన్ని భారతీయ కంపెనీలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నాయి.

సేవలను అందించే కంపెనీలకు, ప్రత్యేకించి సమాచార సాంకేతిక రంగం (IT) తో కూడిన సేవలను అందించే కంపెనీలకు కొత్త అవకాశాలను ప్రపంచీకరణ ఏర్పరిచింది. లండన్‌లో ఉన్న కంపెనీకి భారతదేశంలోని కంపెనీ మేగజైన్‌ను ముద్రించి ఇవ్వడం, కాల్ సెంటర్ల నిర్వహణ ఇందుకు కొన్ని ఉదాహరణలు. అంతేకాకుండా, డేటా ఎంట్రీ, జమాఖర్చు లెక్కలు, పరిపాలనా సంబంధమైన పనులు, ఇంజనీరింగ్ మొదలైన వాటిని ఇప్పుడు భారతదేశం వంటి దేశాలలో చౌకగా చేసి అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

### మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. భారతదేశ ప్రజలు పోటీవల్ల ఏవిధంగా లాభపడ్డారు?
2. మరిన్ని భారతీయ కంపెనీలు బహుళజాతి సంస్థలుగా ఎదగాలా? దేశంలోని ప్రజలకు దానివల్ల ప్రయోజనాలు ఏమిటి?
3. ఎక్కువ విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వాలు ఎందుకు ప్రయత్నిస్తాయి?
4. ఒకరికి అభివృద్ధి అయినది మరొకరికి విధ్వంసం కావచ్చని మనం 1వ అధ్యాయంలో చూశాం. SEZ లను నెలకొల్పడాన్ని భారతదేశంలోని కొంతమంది ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. వీళ్ళు ఎవరో, ఎందుకు వాటిని వ్యతిరేకిస్తున్నారో కనుగొనండి.

AP SCERT

## Small producers: Compete or perish

For a large number of small producers and workers globalisation has posed major challenges.



### Rising Competition

*Ravi did not expect that he would have to face a crisis in such a short period of his life as industrialist. Ravi took a loan from the bank to start his own company producing capacitors in 1992 in Hosur, an industrial town in Tamil Nadu. Capacitors are used in many electronic home appliances including tube lights, television etc. Within three years, he was able to expand production and had 20 workers working under him.*

*His struggle to run his company started when the government removed restrictions on imports of capacitors as per its agreement at WTO in 2001. His main clients, the television companies, used to buy different components including capacitors in bulk for the manufacture of television sets. However, competition from the MNC brands forced the Indian television companies to move into assembling activities for MNCs. Even when some of them bought capacitors, they would prefer to import as the price of the imported item was half the price charged by people like Ravi.*

*Ravi now produces less than half the capacitors that he produced in the year 2000 and has only seven workers working for him. Many of Ravi's friends in the same business in Hyderabad and Chennai have closed their units.*

Batteries, capacitors, plastics, toys, tyres, dairy products, and vegetable oil are some examples of industries where the small manufacturers have been hit hard due to competition. Several of the units have shut down rendering many workers jobless. The small industries in India employ the largest number of workers (20 million) in the country, next only to agriculture.

### LET'S WORK THESE OUT

1. What are the ways in which Ravi's small production unit was affected by rising competition?
2. Should producers such as Ravi stop production because their cost of production is higher compared to producers in other countries? What do you think?
3. Recent studies point out that small producers in India need three things to compete better in the market (a) better roads, power, water, raw materials, marketing and information network (b) improvements and modernisation of technology (c) timely availability of credit at reasonable interest rates.
   - Can you explain how these three things would help Indian producers?
   - Do you think MNCs will be interested in investing in these? Why?
   - Do you think the government has a role in making these facilities available? Why?
   - Can you think of any other step that the government could take? Discuss.

**చిన్న ఉత్పత్తిదారులు: పోటీ పడడం లేదా నిష్క్రమించడం**
అధిక సంఖ్యలో ఉన్న చిన్న ఉత్పత్తిదారులకు, కార్మికులకు ప్రపంచీకరణ పెద్ద సవాళ్లను విసిరింది.



## పెరుగుతున్న పోటీ

*ఒక పారిశ్రామికవేత్తగా తన జీవితంలో ఇంత తక్కువ కాలంలోనే ఒక సంక్షోభాన్ని ఎదుర్కోవలసి వస్తుందని రవి ఊహించలేదు. తమిళనాడులోని పారిశ్రామిక పట్టణమైన హొసూర్‌లో కెపాసిటర్లు ఉత్పత్తి చేసే తన సొంత కంపెనీని స్థాపించడానికి 1992లో బ్యాంకు నుండి అప్పు తీసుకున్నాడు. ట్యూబ్ లైట్లు, టెలివిజన్ వంటి పలు ఎలక్ట్రానిక్ గృహోపకరణాలలో కెపాసిటర్లను ఉపయోగిస్తారు. మూడు సంవత్సరాలలోనే ఉత్పత్తిని పెంచి, అతని క్రింద పని చేసే 20 మంది కార్మికులను పెట్టుకోగలిగాడు.*

*2001లో ప్రపంచ వాణిజ్య సంస్థతో జరిగిన ఒప్పందం కారణంగా ప్రభుత్వం కెపాసిటర్ల దిగుమతులపై ఉన్న పరిమితులను తొలగించడంతో తన కంపెనీని నడపడానికి అతనికి కష్టాలు మొదలయ్యాయి. అతని ప్రధాన కొనుగోలుదారులైన టెలివిజన్ కంపెనీలు టెలివిజన్ సెట్‌ల ఉత్పత్తికి కెపాసిటర్లతో సహా వివిధ విడి భాగాలను పెద్ద సంఖ్యలో కొనేవి. అయితే MNC ల టీవీ బ్రాండుల నుంచి ఎదురయ్యే పోటీ ఫలితంగా భారతీయ టెలివిజన్ కంపెనీలు బహుళజాతిసంస్థలకు అసెంబ్లింగ్ పనులు చేసేవిగా మారిపోయాయి. ఒకవేళ వాటిలో కొన్ని కెపాసిటర్లను కొంటున్నప్పటికి దిగుమతి చేసుకున్న కెపాసిటర్ ధర రవి లాంటి తయారీదారులు ఇచ్చే ధరలో సగమే ఉండడంతో దిగుమతి చేసుకోవడానికే మొగ్గు చూపుతున్నారు.*

*ఇప్పుడు రవి 2000 సంవత్సరంలో ఉత్పత్తి చేసిన కెపాసిటర్ల సంఖ్యలో సగమే ఉత్పత్తి చేస్తున్నాడు. అతని దగ్గర ఇప్పుడు ఏడుగురు కార్మికులు మాత్రమే పని చేస్తున్నారు. హైదరాబాదు, చెన్నైలలో ఇదే వ్యాపారంలో ఉన్న రవి మిత్రులు తమ పరిశ్రమలను మూసివేశారు.*

పోటీ కారణంగా తీవ్రంగా నష్టపోయిన చిన్న తయారీదారులు గల పరిశ్రమలకు ఉదాహరణలుగా బ్యాటరీలు, కెపాసిటర్లు, ప్లాస్టిక్ వస్తువులు, బొమ్మలు, టైర్లు, పాల ఉత్పత్తులు, కూరగాయలు, నూనెలు వంటి ఉత్పత్తులను చెప్పవచ్చు. వీటిలో చాలా పరిశ్రమలు మూతపడి చాలా మంది కార్మికులను నిరుద్యోగులుగా మార్చాయి. భారతదేశంలో వ్యవసాయం తర్వాత చిన్న పరిశ్రమలు అత్యధిక సంఖ్యలో కార్మికులకు (20 మిలియన్లు) ఉపాధిని కల్పిస్తున్నాయి.

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. పెరుగుతున్న పోటీ వల్ల రవి యొక్క చిన్న ఉత్పత్తి సంస్థ ఏ విధంగా ప్రభావితం అయ్యింది?
2. ఇతర దేశాలలోని ఉత్పత్తిదారులతో పోలిస్తే తమ ఉత్పత్తి వ్యయం ఎక్కువ కాబట్టి రవిలాంటి వాళ్ళు ఉత్పత్తిని నిలిపివేయాలా? మీరు ఏమి అనుకుంటున్నారు?
3. మార్కెట్లో బాగా పోటీ పడాలంటే భారతదేశంలోని చిన్న ఉత్పత్తిదారులకు మూడు అంశాలు అవసరమని ఇటీవలి అధ్యయనాలు పేర్కొన్నాయి.
   (అ) మెరుగైన రోడ్లు, విద్యుత్తు, నీళ్ళు, ముడి సరుకులు, మార్కెటింగ్, ఇన్ఫర్మేషన్ నెట్‌వర్క్
   (ఆ) సాంకేతిక పరిజ్ఞానంలో అభివృద్ధి, ఆధునికీకరణ
   (ఇ) తక్కువ వడ్డీ రేట్లకు సకాలంలో రుణాల అందుబాటు.
   - ఈ మూడు అంశాలు భారతీయ ఉత్పత్తిదారులకు ఎలా సహాయపడతాయో మీరు వివరించగలరా?
   - వీటిలో పెట్టుబడి పెట్టడానికి బహుళజాతి సంస్థలు ఆసక్తి చూపిస్తాయని మీరు అనుకుంటున్నారా? ఎందుకు?
   - ఈ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడడంలో ప్రభుత్వ పాత్ర ఉంటుందని మీరు అనుకుంటున్నారా? ? ఎందుకు?
   - ప్రభుత్వం తీసుకోగల ఇతర చర్యల గురించి ఆలోచించండి? తరగతిలో చర్చించండి.

AP SCERT

## Competition and Uncertain Employment

Globalisation and the pressure of competition have substantially changed the lives of workers. Faced with growing competition, most employers these days prefer to employ workers 'flexibly'. This means that workers' jobs are no longer secure.

Let us see how the workers in the garment export industry in India are having to bear this pressure of competition.



*Factory workers folding garments for export. Though globalisation has created opportunities for paid work for women, the condition of employment shows that women are denied their fair share of benefits.*

Large MNCs in the garment industry in Europe and America order their products from Indian exporters. These large MNCs with worldwide network look for the cheapest goods in order to maximise their profits. To get these large orders, Indian garment exporters try hard to cut their own costs. As cost of raw materials cannot be reduced, exporters try to cut labour costs. Where earlier a factory used to employ workers on a permanent basis, now they employ workers only on a temporary basis so that they do not have to pay workers for the whole year. Workers also have to put in very long working hours and work night shifts on a regular basis during the peak season. Wages are low and workers are forced to work overtime to make both ends meet.

While this competition among the garment exporters has allowed the MNCs to make large profits, workers are denied their fair share of benefits brought about by globalisation.

### A Garment Worker

*35 year old Sushila has spent many years as a worker in garment export industry of Delhi. She was employed as a 'permanent worker' entitled to health insurance, provident fund, overtime at a double rate, when Sushila's factory closed in the late 1990s. After searching for a job for six months, she finally got a job 30 km. away from where she lives. Even after working in this factory for several years, she is a temporary worker and earns less than half of what she was earning earlier. Sushila leaves her house every morning, seven days a week at 7:30 a.m. and returns at 10 p.m. A day off from work means no wage. She has none of the benefits she used to get earlier. Factories closer to her home have widely fluctuating orders and therefore pay even less.*

### పోటీ మరియు అనిశ్చిత ఉపాధి

ప్రపంచీకరణ, పోటీ కారణంగా తలెత్తే ఒత్తిడి అనేవి కార్మికుల జీవితాలలో గణనీయమైన మార్పులు తెచ్చాయి. ఇప్పుడు పెరుగుతున్న పోటీని తట్టుకోలేక అనేక మంది యజమానులు కార్మికులను 'వెసులుబాటు'బట్టి నియమించుకుంటున్నారు. దీనర్థం కార్మికుల ఉద్యోగాలు ఇక ఏ మాత్రం భద్రమైనవి కాకపోవచ్చు.

భారతదేశంలోని వస్త్ర ఎగుమతి పరిశ్రమలోని కార్మికులు
ఈ పోటీ కారణంగా తలెత్తే ఒత్తిడిని ఎలా తట్టుకుంటారో చూద్దాం.



ఎగుమతి కోసం వస్త్రాలను మడత పెడుతున్న కర్మాగార శ్రామికులు. ప్రపంచీకరణ మహిళలకు వేతనంతో కూడిన ఉపాధి అవకాశాలను కల్పించినప్పటికీ, ఉపాధి అవకాశాలలో మహిళలు న్యాయమైన ప్రయోజనాలు పొందలేదని ఉపాధి స్థితి తెలియజేస్తుంది.

ఐరోపా, అమెరికాలలో వస్త్ర పరిశ్రమ రంగంలో ఉన్న పెద్ద బహుళజాతి సంస్థలు తమ ఉత్పత్తుల కోసం భారతీయ ఎగుమతిదారులకు ఆర్డర్లు ఇస్తాయి. ప్రపంచవ్యాప్తంగా లావాదేవీలను కలిగి ఉన్న ఈ పెద్ద బహుళజాతి సంస్థలు లాభాలను పెంచుకోవడానికి చౌకగా దొరికే వస్తువుల కోసం చూస్తాయి. ఈ భారీ ఆర్డర్‌లను పొందడానికి భారతదేశ వస్త్ర ఎగుమతిదారులు సొంత ఖర్చులను తగ్గించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తారు. ముడి సరుకుల వ్యయాన్ని తగ్గించలేరు కాబట్టి ఎగుమతిదారులు శ్రామిక వ్యయాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తారు. ఇంతకు ముందు కార్మికులను శాశ్వత ప్రాతిపదికన నియమించే ఒక పరిశ్రమ ఇప్పుడు తాత్కాలిక ప్రాతిపదికన మాత్రమే నియమిస్తుంది. దీనివల్ల సంవత్సరమంతా కార్మికులకు జీతాలు చెల్లించాల్సిన అవసరం లేదు. ఉత్పత్తి ఉధృతంగా జరిగే కాలంలో కార్మికులకు సుదీర్ఘమైన పని గంటలు కూడా ఉంటాయి. రోజూ రాత్రి షిఫ్టులలో కూడా పని చేయవలసి ఉంటుంది. వేతనాలు తక్కువగా ఉంటాయి. తమ కనీస అవసరాలు తీర్చుకోవడానికి కార్మికులు సాధారణ సమయానికి మించి ఎక్కువ సమయం పని చేయవలసి వస్తుంది.

వస్త్ర ఎగుమతిదారుల మధ్య నెలకొన్న పోటీ బహుళజాతి సంస్థలకు మంచి లాభాలను తెచ్చి పెట్టినప్పటికీ, ప్రపంచీకరణ వల్ల పొందిన ప్రయోజనాలలో కార్మికులకు న్యాయమైన వాటా దక్కలేదు.

### ఒక వస్త్ర పరిశ్రమ కార్మికురాలు

35 ఏళ్ల సుశీల ఢిల్లీలోని వస్త్ర ఎగుమతి పరిశ్రమలో కార్మికురాలుగా చాలా కాలం పనిచేశారు. అప్పుడు ఆమె 'శాశ్వత ఉద్యోగి'గా నియమితురాలై ఆరోగ్య బీమా, భవిష్య నిధి, అదనపు పని గంటలకు అదనపు వేతనం వంటి అన్ని సదుపాయాలు పొందేది. 1990వ సంవత్సరం చివర్లో ఆమె పనిచేసే పరిశ్రమ మూతబడింది. తరువాత ఆమె ఆరు నెలలుగా ఉద్యోగం కోసం వెతకగా చివరకు ఆమె నివసించే ప్రాంతానికి 30 కి.మీ దూరంలో ఉద్యోగం దొరికింది. కొన్నేళ్ళుగా ఈ పరిశ్రమలో పనిచేస్తున్నప్పటికీ, ఆమె ఇక్కడ తాత్కాలిక ఉద్యోగి మాత్రమే. ఆమె గతంలో సంపాదించిన దానిలో సగం మాత్రమే సంపాదిస్తున్నది. వారంలో ప్రతిరోజూ సుశీల ఉదయం 7:30 గంటలకు తన ఇంటి నుండి బయలుదేరి రాత్రి 10 గంటలకు తిరిగి వస్తుంది. ఒకసారి పనికి సెలవు పెడితే ఆ రోజు జీతం ఉండదు. అంతకుముందు ఆమె పొందిన ప్రయోజనాలు ఏవీ ఆమెకు ఇక్కడ లభించవు. ఆమె ఇంటికి దగ్గరగా ఉన్న పరిశ్రమలు అస్థిరమైన ఆర్డర్‌లను కలిగి ఉన్నందు వల్ల వారు ఇంకా తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారు.

The conditions of work and the hardships of the workers described above have become common to many industrial units and services in India. Most workers, today, are employed in the unorganised sector. Moreover, increasingly conditions of work in the organised sector have come to resemble the unorganised sector. Workers in the organised sector such as Sushila no longer get the protection and benefits that they enjoyed earlier.

### LET'S WORK THESE OUT

1. In what ways has competition affected workers, Indian exporters and foreign MNCs in the garment industry?
2. What can be done by each of the following so that the workers can get a fair share of benefits brought by globalisation?
   (a) government
   (b) employers at the exporting factories
   (c) MNCs
   (d) workers.
3. One of the present debates in India is whether companies should have flexible policies for employment. Based on what you have read in the chapter, summarise the point of view of the employers and workers.

## THE STRUGGLE FOR A FAIR GLOBALISATION

The above evidence indicates that not everyone has benefited from globalisation. People with education, skill and wealth have made the best use of the new opportunities. On the other hand, there are many people who have not shared the benefits.

Since globalisation is now a reality, the question is how to make globalisation more 'fair'? Fair globalisation would create opportunities for all, and also ensure that the benefits of globalisation are shared better.

The government can play a major role in making this possible. Its policies must protect the interests, not only of the rich and the powerful, but all the people in the country. You have read about some of the possible steps that the government can take. For instance, the government can ensure that labour laws are properly implemented and the workers get their rights. It can support small producers to improve their performance till the time they become strong enough to compete. If necessary, the government can use trade and investment barriers. It can negotiate at the WTO for 'fairer rules'. It can also align with other developing countries with similar interests to fight against the domination of developed countries in the WTO.

In the past few years, massive campaigns and representation by people's organisations have influenced important decisions relating to trade and investments at the WTO. This has demonstrated that people also can play an important role in the struggle for fair globalisation.



AP SCERT

పైన వివరించిన పని పరిస్థితులు, కార్మికుల కష్టాలు భారతదేశంలోని అనేక పరిశ్రమలలో, సేవలలో సర్వ సాధారణం అయిపోయాయి. నేడు అధిక సంఖ్యలో కార్మికులు అసంఘటిత రంగంలో నియమితులవుతున్నారు. అంతేకాకుండా సంఘటిత రంగంలో పెరిగిన పని పరిస్థితులు అసంఘటిత రంగాన్ని తలపిస్తున్నాయి. సంఘటిత రంగంలో పనిచేసే సుశీల వంటి కార్మికులు ఇంతకు ముందు పొందిన ఉద్యోగ భద్రత, ప్రయోజనాలను ఇకమీదట పొందలేరు.

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. వస్త్ర పరిశ్రమలోని కార్మికులను, భారతదేశ ఎగుమతిదారులను మరియు విదేశీ బహుళజాతి సంస్థలను పోటీ ఎన్ని విధాలుగా ప్రభావితం చేసింది?
2. ప్రపంచీకరణ ద్వారా వచ్చే ప్రయోజనాలలో న్యాయమైన వాటాను కార్మికులు పొందగలిగేలా క్రింది వారిలో ప్రతి ఒక్కరూ ఏమి చేయవచ్చు?
   (అ) ప్రభుత్వం
   (ఆ) ఎగుమతి చేసే కర్మాగారాల్లోని యజమానులు
   (ఇ) MNCలు
   (ఈ) కార్మికులు.
3. కంపెనీలు ఉద్యోగాల కల్పనలో తమకు వెసులుబాటైన విధానాలను కలిగి ఉండాలా, వద్దా అనేది భారతదేశంలో ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో ఒకటి. మీరు ఈ అధ్యాయంలో చదివిన దాని ఆధారంగా, యజమానులు, కార్మికుల దృష్టికోణంలో మీ అభిప్రాయాన్ని తెలియజేయండి.

## న్యాయమైన ప్రపంచీకరణ కోసం పోరాటం

ప్రపంచీకరణ వల్ల అందరూ ప్రయోజనం పొందలేదని పైన ఉన్న ఆధారం(ఉదాహరణ) తెలియజేస్తుంది. విద్య, నైపుణ్యం, సంపద ఉన్న వాళ్ళు కొత్త అవకాశాలను బాగా వాడుకున్నారు. ఇంకొకవైపున ఎటువంటి ప్రయోజనం పొందని ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారు.

ప్రపంచీకరణ అనేది ఇప్పుడు ఎవరూ కాదనలేని వాస్తవం. ప్రపంచీకరణను మరింత 'న్యాయవంతం' చెయ్యాలన్నదే మన ముందున్న ప్రశ్న? న్యాయమైన ప్రపంచీకరణ అందరికీ అవకాశాలను సృష్టిస్తుంది. దాని ప్రయోజనాలు బాగా పంచుకొనేలా కూడా చేస్తుంది.

దీనిని సాధ్యం చేయడంలో ప్రభుత్వం ప్రధాన పాత్ర పోషించవచ్చు. ప్రభుత్వ విధానాలు ధనికులు, అధికారం ఉన్నవాళ్లనే కాక, దేశంలోని ప్రజలందరి ప్రయోజనాలను కాపాడేలా ఉండాలి. ప్రభుత్వం చేపట్టగలిగిన కొన్ని చర్యల గురించి మీరు తెలుసుకున్నారు. ఉదాహరణకు కార్మిక చట్టాలు సరిగా అమలయ్యేలా చూసి, కార్మికులు తమ హక్కులు పొందేలా ప్రభుత్వం చూడవచ్చు. తమ సామర్థ్యాన్ని పెంచుకొనేదాకా, పోటీపడగల శక్తి పొందేవరకు చిన్న ఉత్పత్తిదారులకు సహాయపడవచ్చు. అవసరమైతే ప్రభుత్వం వాణిజ్యం, పెట్టుబడి అవరోధాలను ఉపయోగించవచ్చు. 'న్యాయపూరిత నియమాల' కోసం ప్రపంచ వాణిజ్య సంస్థతో సంప్రదింపులు జరపవచ్చు. ఇలాంటి ఆసక్తులు ఉన్న ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలతో కలసి అభివృద్ధి చెందిన దేశాల పెత్తనానికి వ్యతిరేకంగా ప్రపంచ వాణిజ్య సంస్థలో పోరాడవచ్చు.

గత కొద్ది సంవత్సరాలలో పెద్ద ఎత్తున జరిగిన విస్తృత ప్రచారం, ప్రజాసంఘాల వినతులు ప్రపంచ వాణిజ్య సంస్థ వద్ద గల వాణిజ్యం, పెట్టుబడులకు సంబంధించిన ముఖ్యమైన నిర్ణయాలను ప్రభావితం చేశాయి. న్యాయమైన ప్రపంచీకరణ కోసం జరిగే పోరాటంలో ప్రజలు కూడా ముఖ్యమైన పాత్ర పోషించగలరని ఇవి నిరూపిస్తున్నాయి.



AP SCERT



*A demonstration against WTO in Hong Kong, 2005*

## SUMMING UP

In this chapter, we looked at the present phase of globalisation. Globalisation is the process of rapid integration of countries. This is happening through greater foreign trade and foreign investment. MNCs are playing a major role in the globalisation process. More and more MNCs are looking for locations around the world that are cheap for their production. As a result, production is being organised in complex ways.

Technology, particularly IT, has played a big role in organising production across countries. In addition, liberalisation of trade and investment has facilitated globalisation by removing barriers to trade and investment. At the inter-national level, WTO has put pressure on developing coun-tries to liberalise trade and investment.

While globalisation has benefited well-off consumers and also producers with skill, education and wealth, many small producers and workers have suffered as a result of the rising competition. Fair globalisation would create opportunities for all, and also ensure that the benefits of globalisation are shared better.

AP SCERT




*2005లో హాంకాంగ్‌లో ప్రపంచ వాణిజ్య సంస్థకు వ్యతిరేకంగా జరిగిన ఒక ప్రదర్శన*

## క్లుప్తంగా

ఈ అధ్యాయంలో ప్రపంచీకరణ ప్రస్తుత దశను మనం చూశాం. దేశాలను వేగంగా అనుసంధానించే ప్రక్రియను ప్రపంచీకరణ అంటారు. అధిక విదేశీ వాణిజ్యం, విదేశీ పెట్టుబడుల ద్వారా ఇది సాధ్యమవుతుంది. ప్రపంచీకరణ ప్రక్రియలో బహుళజాతి సంస్థలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. మరిన్ని బహుళజాతి సంస్థలు తమ ఉత్పత్తికి చౌకైన ప్రదేశాల కోసం ప్రపంచవ్యాప్తంగా వెతుకుతున్నాయి. దీని కారణంగా సంక్లిష్ట మార్గాల్లో ఉత్పత్తి నిర్వహించబడుతుంది.

వివిధ దేశాలలో ఉత్పత్తిని నిర్వహించడంలో సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యంగా సమాచార సాంకేతిక రంగం (IT) ప్రధాన పాత్ర పోషించింది. దీనితోపాటు వాణిజ్య, పెట్టుబడుల సరళీకరణ అనేది వాణిజ్యం, పెట్టుబడులకు ఉన్న అవరోధాలను తొలగించడం ద్వారా ప్రపంచీకరణను సులభతరం చేసింది. అంతర్జాతీయ స్థాయిలో వాణిజ్యం, పెట్టుబడులను సరళీకరించడానికి అభివృద్ధి చెందుతున్న దేశాలపై ప్రపంచ వాణిజ్య సంస్థ ఒత్తిడి తెస్తున్నది.

అయితే ప్రపంచీకరణ ధనికులైన వినియోగదారులకు, నైపుణ్యం, విద్య మరియు సంపద కలిగిన ఉత్పత్తిదారులకు లాభం చేకూర్చినప్పటికీ, పెరిగిన పోటీ కారణంగా అనేక మంది చిన్న ఉత్పత్తిదారులు, కార్మికులు ఇబ్బందిపడ్డారు. న్యాయమైన ప్రపంచీకరణ అందరికీ అవకాశాలను సృష్టిస్తుంది. దాని ప్రయోజనాలను బాగా పంచుకొనేలా కూడా చేస్తుంది.

AP SCERT

## EXERCISES

1 What do you understand by globalisation? Explain in your own words.

2. What were the reasons for putting barriers to foreign trade and foreign investment by the Indian government? Why did it wish to remove these barriers?

3. How would flexibility in labour laws help companies?

4. What are the various ways in which MNCs set up, control or produce in other countries?

5. Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries demand in return?

6. "The impact of globalisation has not been uniform." Explain this statement.

7. How has liberalisation of trade and investment policies helped the globalisation process?

8. How does foreign trade lead to integration of markets across countries? Explain with an example other than those given here.

9. Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

10. Supposing you find two people arguing: One is saying globalisation has hurt our country's development. The other is telling, globalisation is helping India develop. How would you respond to these arguments?

11. Fill in the blanks.

Indian buyers have a greater choice of goods than they did two decades back. This is closely associated with the process of ______________. Markets in India are selling goods produced in many other countries. This means there is increasing ______________ with other countries. Moreover, the rising number of brands that we see in the markets might be produced by MNCs in India. MNCs are investing in India because ____________ ________________________________________. While consumers have more choices in the market, the effect of rising ______________ and ______________ has meant greater ________________ among the producers.

12. Match the following.

| | |
|---|---|
| (i) MNCs buy at cheap rates from small producers | (a) Automobiles |
| (ii) Quotas and taxes on imports are used to regulate trade | (b) Garments, footwear, sports items |
| (iii) Indian companies who have invested abroad | (c) Call centres |
| (iv) IT has helped in spreading of production of services | (d) Tata Motors, Infosys, Ranbaxy |
| (v) Several MNCs have invested in setting up factories in India for production | (e) Trade barriers |

AP SCERT

## అభ్యాసాలు

1. ప్రపంచీకరణ అంటే మీరు ఏమి అర్థం చేసుకున్నారు? మీ స్వంత మాటలలో వివరించండి.
2. భారత ప్రభుత్వం విదేశీ పెట్టుబడి, వాణిజ్యాలపై అవరోధాలు కల్పించడానికి గల కారణాలు ఏమిటి? ఈ అవరోధాలను తొలగించాలని ప్రభుత్వం ఎందుకు అనుకుంటుంది?
3. కార్మిక చట్టాల వెసులుబాటు కంపెనీలకు ఏవిధంగా సహాయపడుతుంది?
4. ఇతర దేశాలలో బహుళజాతి సంస్థలు ఏర్పాటు చేయడానికీ, నియంత్రించడానికి, ఉత్పత్తి చేపట్టడానికి గల వివిధ మార్గాలు ఏమిటి?
5. అభివృద్ధి చెందుతున్న దేశాలు వాణిజ్యం, పెట్టుబడులలో సరళీకృత విధానాలు అవలంభించాలని అభివృద్ధి చెందిన దేశాలు ఎందుకు కోరుకుంటున్నాయి? దీనికి ప్రతిగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏ షరతులను కోరాలని మీరు అనుకుంటున్నారా?
6. "ప్రపంచీకరణ ప్రభావం ఒకేరకంగా లేదు." ఈ ప్రతిపాదనను వివరించండి.
7. వాణిజ్య, పెట్టుబడి విధానాలను సరళీకరించటం వల్ల ప్రపంచీకరణ ప్రక్రియకు మేలు ఎలా జరిగింది?
8. దేశాల మధ్య మార్కెట్ల అనుసంధానానికి విదేశీ వాణిజ్యం ఎలా దోహదం చేస్తుంది? ఇక్కడ ఇచ్చినవి కాకుండా వేరే ఉదాహరణలతో దీనిని వివరించండి.
9. ప్రపంచీకరణ భవిష్యత్తులో కొనసాగుతుంది. ఇప్పటినుంచి ఇరవై ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందో మీరు ఊహించగలరా? మీ జవాబుకి కారణాలను పేర్కొనండి.
10. ఇద్దరు వ్యక్తులు వాదించుకోవటం మీరు వింటున్నారు: ఒకరు ప్రపంచీకరణ మన దేశ అభివృద్ధిని కుంటుపరచిందని ఒకరంటున్నారు. భారతదేశం అభివృద్ధి చెందడానికి ప్రపంచీకరణ సహాయపడుతోందని మరొకరు అంటున్నారు. ఈ వాదనలకు మీరు ఎలా స్పందిస్తారు?
11. ఖాళీలను పూరించండి.

    రెండు దశాబ్దాల క్రితంతో పోలిస్తే ఇప్పుడు భారతీయ కొనుగోలుదారులకు సరుకుల ఎంపికకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ______________ ప్రక్రియతో ఇది దగ్గర సంబంధం కలిగి ఉంది. అనేక ఇతర దేశాలలో ఉత్పత్తి అయిన సరుకులను భారత మార్కెట్‌లలో అమ్ముతున్నారు.

    దీని అర్థం ఇతర దేశాలతో ______________ పెరుగుతోంది. అంతేకాకుండా మనం మార్కెట్లలో చూస్తున్న అనేక బ్రాండ్లను బహుళజాతి సంస్థలు భారతదేశంలోనే ఉత్పత్తి చేసి ఉండవచ్చు. బహుళజాతి సంస్థలు______________, ______________ కారణంగా భారతదేశంలో పెట్టుబడులు పెట్టుతున్నాయి. మార్కెట్లో వినియోగదారుల ఎంపికకు అవకాశాలు పెరిగాయి కాని______________, ______________వల్ల ఉత్పత్తిదారుల మధ్య ______________ తీవ్రతరం అయ్యింది

12. కింది వాటిని జతపరచండి.

| | |
|---|---|
| (i) తక్కువ ధరకు చిన్న ఉత్పత్తిదారుల నుంచి బహుళజాతి సంస్థలు కొంటాయి. | (అ) స్వయంచాలిత వాహనాలు |
| (ii) వాణిజ్యాన్ని నియంత్రించటానికి దిగుమతులపై కోటాలు, పన్నులు ఉపయోగిస్తారు. | (ఆ) దుస్తులు, పాదరక్షలు, క్రీడా పరికరాలు |
| (iii) విదేశాల్లో పెట్టుబడులు పెట్టిన భారతీయ కంపెనీలు | (ఇ) కాల్ సెంటర్లు |
| (iv) సేవల ఉత్పత్తిని విస్తరించడానికి సమాచార సాంకేతిక రంగం(IT) దోహదపడింది. | (ఈ) టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, రాన్‌బాక్సీ |
| (v) ఉత్పత్తి కోసం భారతదేశంలో కర్మాగారాలు ఏర్పాటుకు అనేక బహుళజాతి సంస్థలు పెట్టుబడులు పెట్టాయి. | (ఉ) వాణిజ్య అవరోధాలు |

AP SCERT

13. Choose the most appropriate option.

(i) The past two decades of globalisation has seen rapid movements in
   (a) goods, services and people between countries.
   (b) goods, services and investments between countries.
   (c) goods, investments and people between countries.

(ii) The most common route for investments by MNCs in countries around the world is to
   (a) set up new factories.
   (b) buy existing local companies.
   (c) form partnerships with local companies.

(iii) Globalisation has led to improvement in living conditions
   (a) of all the people
   (b) of people in the developed countries
   (c) of workers in the developing countries
   (d) none of the above

## ADDITIONAL ACTIVITY / PROJECT

I. Take some branded products that we use everyday (soaps, toothpaste, garments, electronic goods, etc.). Check which of these are produced by MNCs.

II. Take any Indian industry or service of your choice. Collect information and photographs from newspapers, magazine clippings, books, television, internet, interviews with people on the following aspects of the industry.
   (i) Various producers/companies in the industry
   (ii) Is the product exported to other countries?
   (iii) Are there MNCs among the producers?
   (iv) Competition in the industry
   (v) Conditions of work in the industry
   (vi) Has there been any major change in the industry in the past 15 years?
   (vii) Problems that people in the industry face.

APSCERT

13. సరైన ఎంపికను ఎంచుకోండి.

(i) గత రెండు దశాబ్దాలుగా ప్రపంచీకరణ దేనిలో వేగవంతమైన కదిలికలు చూసింది.

(ఎ) దేశాల మధ్య వస్తువులు, సేవలు మరియు వ్యక్తులు.

(బి) దేశాల మధ్య వస్తువులు, సేవలు మరియు పెట్టుబడులు.

(సి) దేశాల మధ్య వస్తువులు, పెట్టుబడులు మరియు వ్యక్తులు.

(ii) ప్రపంచ దేశాలలో బహుళజాతి సంస్థల పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన మార్గం.

(ఎ) కొత్త కర్మాగారాల ఏర్పాటు.

(బి) ఇప్పటికే ఉన్న స్థానిక కంపెనీలను కొనుగోలు చేయడం.

(సి) స్థానిక సంస్థలతో భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవటం.

(iii) ప్రపంచీకరణ వీరి జీవన పరిస్థితుల పెరుగుదలకు దారితీసింది.

(ఎ) ప్రజలందరి.

(బి) అభివృద్ధి చెందిన దేశాల్లోని ప్రజలు.

(సి) అభివృద్ధి చెందుతున్న దేశాలలోని కార్మికులు.

(డి) పైవేవీ కాదు.

## అదనపు కృత్యం / ప్రాజెక్ట్

I. మనం రోజూ ఉపయోగించే కొన్ని బ్రాండెడ్ ఉత్పత్తులను తీసుకోండి (సబ్బులు, టూత్‌పేస్ట్, దుస్తులు, ఎలక్ట్రానిక్ పరికారాలు మొదలైనవి). వీటిలో వేటిని బహుళజాతి సంస్థలు ఉత్పత్తి చేస్తున్నాయో పరిశీలించండి.

II. మీకు నచ్చిన ఏదైనా భారతీయ పరిశ్రమను లేదా సేవను ఎంచుకోండి. ఈ క్రింది అంశాల మీద సమాచారాన్ని, ఛాయాచిత్రాలను వార్తాపత్రికలు, మ్యాగజైన్ క్లిప్పింగ్‌లు, పుస్తకాలు, టెలివిజన్, ఇంటర్నెట్ నుండి, పరిశ్రమకు సంబంధించిన వ్యక్తులతో ముఖాముఖీలను నిర్వహించడం ద్వారా సేకరించండి.

(i) పరిశ్రమలోని వివిధ ఉత్పత్తిదారులు / కంపెనీలు

(ii) ఉత్పత్తి ఇతర దేశాలకు ఎగుమతి అయిందా?

(iii) ఉత్పత్తిదారులలో బహుళజాతి సంస్థలు ఉన్నాయా?

(iv) పరిశ్రమల మధ్య ఉన్న పోటీ

(v) పరిశ్రమలలోని పని పరిస్థితులు

(vi) గత 15 సంవత్సరాలలో పరిశ్రమలో ఏవైనా పెద్ద మార్పులు సంభవించాయా?

(vii) పరిశ్రమలోని వ్యక్తులు ఎదుర్కొనే సమస్యలు.

AP SCERT

# NOTES FOR THE TEACHER

## CHAPTER 5 : CONSUMER RIGHTS

This chapter proposes to discuss the issue of consumer rights within the context of the ways markets operate in our country. There are many aspects of unequal situations in a market and poor enforcement of rules and regulations. Hence, there is a need to sensitise learners and encourage them to participate in the consumer movement. This chapter provides case histories — how some consumers were exploited in real life situation and how legal institutions helped consumers in getting compensated and in upholding their rights. The case histories would enable the students to link these narratives to their life experiences. We have to enable students to understand that the awareness of being a well-informed consumer arose out of consumer movement and active participation of people through their struggles over a long period. This chapter also provides details of a few organisations helping consumers in different ways. Finally, it ends with some critical issues of the consumer movement in India.

**Aspects of Teaching / Sources of Information**

This chapter has questions, case studies and activities. It would be preferred that students discuss these in groups orally. Some of these could be answered in writing individually.

While carrying out each activity you could start with a brainstorming session about the activity. Similarly, there are many opportunities for roleplay in this chapter and this could be a useful way to share their experiences and understand the issues at a deeper level. Making posters collectively is another way to think about these issues. This lesson contains activities, which require visits — visit to consumer protection councils, consumer organisations, District/State/National level Consumer Disputes Redressal Commissions, retail shops, marketplaces, etc. Organise the visits to maximise learners' experience. Have a discussion with them about the purpose of the visit, things they need to do beforehand and things that need to be collected and the task (report/ project / article, etc.) they would carry out after the visit. As part of this chapter, the learners may do letter-writing and speaking activities. We may have to be sensitive to the language aspect of exercises.

This chapter contains material collected from authenticated websites, books, newspapers and magazines. For example, *https://consumer affairs.nic.in* is a website of Central Government Ministry of Consumer Affairs, Food & Public Distribution. Another website *www.cuts-international.org* is the website of a consumer organisation working in India for 40 years. It publishes a variety of material to create consumer awareness in India. They need to be shared among learners so that they can also collect material as part of their activities. For example, case histories were taken from newspaper clippings and consumers who fought in Consumer Disputes Redressal Commissions. Let learners collect and read such material from different sources: consumer protection councils, Consumer Disputes Redressal Commissions and internet.

AP SCERT

# ఉపాధ్యాయులకు సూచనలు

## అధ్యాయం-5 వినియోగదారుని హక్కులు

మనదేశంలో మార్కెట్లు పనిచేసే తీరును దృష్టిలో ఉంచుకొని వినియోగదారుల హక్కుల అంశాన్ని చర్చించాలని ఈ అధ్యాయం చెబుతుంది. ఒక మార్కెట్లో గల అసమాన పరిస్థితులకు సంబంధించి అనేక అంశాలు ఉన్నాయి. నియమ నిబంధనలు సరిగ్గా అమలు కావడం లేదు. అందువల్ల అభ్యాసకులను చైతన్యవంతం చేసి వినియోగదారుల ఉద్యమంలో పాల్గొనేలా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కొంతమంది వినియోగదారులు నిజజీవితంలో ఎలా దోపిడీకి గురయ్యారో, పరిహారం పొందడంలోను, వారి హక్కులను కాపాడడంలోను చట్టపరమైన సంస్థలు వినియోగదారులకు ఎలా సహాయ పడినాయో ఆ వ్యక్తిగత చరిత్రలను ఈ అధ్యాయం అందిస్తుంది. వ్యక్తిగత చరిత్రలు విద్యార్థులు ఈ కథనాలను వారి జీవితానుభావాలకు అనుసంధానించుకొనేలా చేస్తాయి. వినియోగదారుల ఉద్యమం గురించి తెలుసుకున్నాక సుదీర్ఘకాలం పాటు జరిగిన పోరాటాలలో ప్రజలు క్రియాశీలకంగా పాల్గొనడం ద్వారా మరింత సమాచారం పొందిన వినియోగదారునిగా ఉన్నాడనే విషయాన్ని విద్యార్థులు అవగాహన చేసుకునేలా మనం చూడాలి. వివిధ మార్గాల్లో వినియోగదారులకు సహాయం చేస్తున్న కొన్ని సంస్థల వివరాలను కూడా ఈ అధ్యాయం అందిస్తుంది. చివరగా ఇది భారతదేశంలో వినియోగదారుల ఉద్యమంలోని కొన్ని క్లిష్టమైన అంశాలతో ముగుస్తుంది.

**బోధనాంశాలు / సమాచార వనరులు**

ఈ అధ్యాయంలో ప్రశ్నలు, వ్యక్తిగత చరిత్రలు, కృత్యాలు ఉన్నాయి. వీటిని విద్యార్థులు సమూహంలో మౌఖికంగా చర్చించడం మంచిది. వీటిలో కొన్నింటికి వ్యక్తిగతంగా రాతపూర్వకంగా సమాధానం ఇవ్వవచ్చు.

ప్రతి కృత్యాన్ని నిర్వహిస్తున్నప్పుడు మీరు కృత్యాన్ని మేథో మదనంతో ప్రారంభించవచ్చు. అదేవిధంగా ఈ అధ్యాయంలో లఘునాటిక(రోల్‌ప్లే)కు అనేక అవకాశాలు ఉన్నాయి. వారి అనుభవాలను పంచుకోవడానికి, సమస్యలను లోతుగా అర్థం చేసుకోవడానికి ఇది ఉపయోగకరమైన మార్గంగా ఉండవచ్చు. ఈ సమస్యల గురించి ఆలోచించడానికి గోడపత్రికలు సమిష్టిగా రూపొందించడం అనేది మరొక మార్గంగా ఉంది ఈ పాఠంలో సందర్శనలు అవసరమయ్యే కృత్యాలు- వినియోగదారుల రక్షణ మండలి, వినియోగదారుల సంస్థలు, జిల్లా/రాష్ట్ర/జాతీయస్థాయి వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్లు, చిల్లర దుకాణాలు మరియు మార్కెట్ స్థలాల సందర్శన మొదలైనవి ఉన్నాయి. అభ్యాసకుల అనుభవాన్ని పెంచడానికి సందర్శనలను నిర్వహించండి. సందర్శన ఉద్దేశ్యం, వారు ముందుగా చేయవలసిన పనులు, సేకరించవలసిన విషయాలు సందర్శన తర్వాత నిర్వహించే పని (నివేదిక/ ప్రాజెక్ట్/ వ్యాసం) మొదలైనవాటి గురించి వారితో చర్చించండి. ఈ అధ్యాయంలో భాగంగా అభ్యాసకులు ఉత్తరాలు రాయడం, మాట్లాడడంలాంటి కృత్యాలు చేయవచ్చు. అభ్యాసాలలో వాడే భాష పట్ల మనం సున్నితంగా వ్యవహరించాలి.

ఈ అధ్యాయంలో ప్రామాణికమైన వెబ్‌సైట్‌లు, పుస్తకాలు, వార్తాపత్రికలు మరియు మేగజైన్ల నుండి సేకరించిన అంశాలు ఉన్నాయి. ఉదాహరణకు https://consumer affirs.nic.in అనేది కేంద్ర ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వశాఖకు సంబంధించిన ఒక వెబ్‌సైట్. www.cuts.international.org అనేది మరొక వెబ్‌సైట్. ఇది 40 సంవత్సరాలుగా భారతదేశంలో పనిచేస్తున్న ఒక వినియోగదారుల సంస్థ యొక్క వెబ్‌సైట్. ఇది భారతదేశంలో వినియోగదారులకు అవగాహన కల్పించడానికి అనేక రకాల విషయాలను ప్రచురిస్తుంది. వాటిని అభ్యాసకుల మధ్య పంపిణీ చేయవలసిన అవసరం ఉంది. దాని వలన తమ కృత్యాలలో భాగంగా వారు కూడా సమాచారం సేకరించుకుంటారు. ఉదాహరణకు వార్తాపత్రికలలోని క్లిప్పింగ్ నుంచి, వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో పోరాడిన వినియోగదారుల నుండి కేస్ స్టడీస్‌ను తీసుకోవడమైనది. వినియోగదారుల రక్షణ మండలి, వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్లు, అంతర్జాలం వంటి వివిధ వనరుల నుండి సేకరించిన సమాచారం అభ్యాసకుల్ని చదవనివ్వండి.

AP SCERT



P2Y5J3

## CHAPTER 5

# CONSUMER RIGHTS

The collage you see below contains some news clippings of Consumer Disputes Redressal Commission verdicts. Why did the people go to these organisations in these cases? These verdicts came about because some people persisted and struggled to get justice. In what ways were they denied justice? More importantly, what are the ways in which they can exercise their rights as consumers to get a fair deal from the sellers when they felt they had been denied a just treatment?



Consumer panel cracks down on cell spammers

TAKING A CALL

DU teacher gets Rs 45,000 for flawed phone bill

Rahul Chhabra | TNN

New Delhi: A Delhi University teacher who dragged a telecom firm to court has been awarded a compensation of Rs 45,000 over a disputed bill of Rs 400. Jayashree Pillai — who teaches in Miranda House — refused to get bullied by Tata Teleser-

The forum has now asked Pillai to pay only Rs 400 to the company and held: "Tata Teleservices will pay Rs 40,000 to the complainant for causing mental agony and harassment. It will pay Rs 5,000 towards cost of litigation."

The company's reluctance to come to court following Pillai's complaint ... drew the forum's criticism.

Rohini society to compensate harried owner

Rahul Chabbra | TNN

Gupta's complaints of poor construction were ignored by the society. A consumer court has upheld his complaint of deficiency in service and directed the society to pay Rs 20,000 compensation.

Insurance firm to pay 7,000 for theft

TIMES NEWS NETWORK

"In view of the judgment, we hold the insurance company guilty of deficiency in service in repudiating the claim of the complainant," proclaimed the forum.

Pillai — who teaches in Miranda House — refused to get bullied by ... services agents, ... her over ... bill. A court pulled up ... for forcing ... to enter ... unilateral and biased

Bank fined Rs 15K for sloppy service

New Delhi: A public sector bank, which credited Rs 437 to the account of a customer who deposited a cheque for Rs 4,371,

Shradha Nand Park, the forum said: "It is shocking to find that (officials of) a public undertaking bank instead of realising their mistake... denied (it) ... order to save the skin of neg-

Insurance firm made to pay for denying medical

TIMES NEWS NETWORK

New Delhi: A consumer court has come down heavily on an insurance company for refusing to bear the medical expenditure of a 11-year-old girl's knee surgery.

While rejecting the girl's insurance claim, the company alleged her ailment was not disclosed at the time of taking the policy.

Business institute fined for 'deceiving' students



అధ్యాయం-5

# వినియోగదారుని హక్కులు

మీరు దిగువ చూసే వార్తాపత్రికల చిత్రాలలో వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఇచ్చిన తీర్పులు ఉన్నాయి. ఆయా సందర్భాలలో ప్రజలు ఈ సంస్థల వద్దకు ఎందుకు వెళ్లారు? కొంతమంది వ్యక్తులు పట్టుదలతో న్యాయం కోసం పోరాడినందున ఈ తీర్పులు వచ్చాయి. ఏ విధంగా వారికి న్యాయం నిరాకరించ బడింది? ముఖ్యంగా తాము మోసపోయామని భావించినపుడు, అమ్మకందారులు సముచితంగా ప్రవర్తించేలా వినియోగదారులుగా వారు తమ హక్కులను వినియోగించుకునే మార్గాలు ఏమిటి?



Consumer panel cracks down on cell spammers

TAKING A CALL

DU teacher gets Rs 45,000 for flawed phone bill

Rahul Chhabra | TNN

New Delhi: A Delhi University teacher who dragged a telecom firm to court has been awarded a compensation of Rs 45,000 over a disputed bill of Rs 400. Jayashree Pillai — who teaches in Miranda House — refused to get bullied by Tata Teleser-

The forum has now asked Pillai to pay only Rs 400 to the company and held: "Tata Teleservices will pay Rs 40,000 to the complainant for causing mental agony and harassment. It will pay Rs 5,000 towards cost of litigation."

The company's reluctance to come to court following Pillai's complaint

Insurance firm to pay 7,000 for theft

TIMES NEWS NETWORK

cent judgment and said: "The commission held that the phrase cannot take away the benefit of insurance from the consumer."

"In view of the judgment, we hold the insurance company guilty of deficiency in service in repudiating the claim of the complainant," proclaimed the forum.

Pillai — who Miranda House iversity — get bullied by ervices agents, ded her over ed bill. A court pulled up any for forcing ners to enter teral and biased

Rohini society to compensate harried owner

Rahul Chabbra | TNN

Gupta's complaints of poor construction were ignored by the society. A consumer court has upheld his complaint of deficiency in service and directed the society to pay Rs 20,000 compensation.

Bank fined Rs 15K for sloppy service

New Delhi: A public sector bank, which credited Rs 437 to the account of a customer who deposited a cheque for Rs 4,371,

Shradha Nand Park, the forum said: "It is shocking to find that (officials of) a public undertaking bank instead of realising their mistake... denied (it)

Insurance firm made for denying medical

TIMES NEWS NETWORK

New Delhi: A consumer court has come down heavily on an insurance company for refusing to bear the medical expenditure of a 11-year-old girl's knee surgery.

While rejecting the girl's insurance claim, the company alleged her ailment was not disclosed at the time of tak-

Business institute fined for 'deceiving' stu

AP SCERT

## THE CONSUMER IN THE MARKETPLACE

We participate in the market both as producers and consumers. As producers of goods and services we could be working in any of the sectors discussed earlier such as agriculture, industry, or services. Consumers participate in the market when they purchase goods and services that they need. These are the final goods that people as consumers use.

In the preceding chapters we discussed the need for rules and regulations or steps that would promote development. These could be for the protection of workers in the unorganised sector or to protect people from high interest rates charged by moneylenders in the informal sector. Similarly, rules and regulations are also required for protecting the environment.

For example, moneylenders in the informal sector that you read about in Chapter 3 adopt various tricks to bind the borrower: they could make the producer sell the produce to them at a low rate in return for a timely loan; they could force a small farmer like Swapna to sell her land to pay back the loan. Similarly, many people who work in the unorganised sector have to work at a low wage and accept conditions that are not fair and are also often harmful to their health. To prevent such exploitation, we have talked of rules and regulations for their protection. There are organisations that have struggled for long to ensure that these rules are followed.

Likewise, rules and regulations are required for the protection of the consumers in the marketplace. Individual consumers often find themselves in a weak position. Whenever there is a complaint regarding a good or service that had been bought, the seller tries to shift all the responsibility on to the buyer. Their position usually is – "If you didn't like what you bought, please go elsewhere". As if the seller has no responsibility once a sale is completed! The consumer movement, as we shall discuss later, is an effort to change this situation.

Exploitation in the marketplace happens in various ways. For example, sometimes traders indulge in unfair trade practices such as when shopkeepers weigh less than what they should or when traders add charges that were not mentioned before, or when adulterated/defective goods are sold.

Markets do not work in a fair manner when producers are few and powerful whereas consumers purchase in small amounts and are scattered. This happens especially when large companies are producing these goods. These companies with huge wealth, power and reach can manipulate the market in various ways. At times false information is passed on through the media, and other sources to attract consumers. For example, a company for years sold powder milk for babies all over



## మార్కెట్లో వినియోగదారుడు

మనం ఉత్పత్తిదారులు మరియు వినియోగదారులుగా మార్కెట్లో పాల్గొంటాం. మనం ఇంతకుముందు చర్చించినట్లుగా వ్యవసాయం, పరిశ్రమలు లేదా సేవల వంటి ఏదైనా రంగాలలో మనం వస్తు సేవల ఉత్పత్తిదారులుగా పని చేస్తుండవచ్చు. వినియోగదారులు తమకు అవసరమైన వస్తు సేవలను కొనుగోలు చేసినపుడు మార్కెట్‌లో భాగస్వామ్యం అవుతారు. వినియోగదారులుగా ప్రజలు వాడే ఈ వస్తువులే అంతిమ వస్తువులు.

అభివృద్ధిని ప్రోత్సహించే నియమ నిబంధనలు లేదా చర్యల అవసరం గురించి మునుపటి అధ్యాయంలో చర్చించాము. ఇవి అసంఘటిత రంగంలోని కార్మికుల రక్షణ కోసం లేదా అనియత రంగంలోని వడ్డీ వ్యాపారులు వసూలు చేసే అధిక వడ్డీ రేట్ల నుంచి ప్రజలను రక్షించేందుకు కావచ్చు. అదేవిధంగా పర్యావరణాన్ని రక్షించడానికి కూడా నియమ నిబంధనలు అవసరం.

ఉదాహరణకు మీరు మూడవ అధ్యాయంలో చదివినట్లుగా అనియత రంగంలోని వడ్డీ వ్యాపారులు ఋణ గ్రహీతలను మోసపురితంగా ఇరికించడానికి వివిధ విధానాలను అనుసరిస్తారు. సకాలంలో తీసుకున్న రుణానికి బదులుగా వారు ఉత్పత్తిదారుడిని తమ ఉత్పత్తిని తక్కువ ధరకు వారికే విక్రయించేలా చేయవచ్చు. రుణాన్ని తిరిగి చెల్లించడానికి వారు స్వప్న వంటి చిన్న రైతును తన భూమిని విక్రయించమని బలవంతం చేయవచ్చు. అదే విధంగా అసంఘటిత రంగంలో పనిచేసే చాలా మంది వ్యక్తులు తక్కువ వేతనానికి పని చేయాల్సి ఉంటుంది. తరచుగా వారి ఆరోగ్యానికి హాని కలిగించే అన్యాయమైన షరతులను అంగీకరించాలి. అటువంటి దోపిడీని నిరోధించడానికి మనం వారి రక్షణ కోసం అవసరమైన నియమ నిబంధనలను గురించి చర్చించాము. ఈ నిబంధనలను పాటించేలా చూడాలని చాలా కాలంగా పోరాడిన సంస్థలు ఉన్నాయి.

అదేవిధంగా మార్కెట్లోని వినియోగదారుల రక్షణ కోసం నియమ నిబంధనలు అవసరం. విడివిడిగా ఉన్నప్పుడు వినియోగదారులు తాము బలహీనమైన స్థితిలో ఉన్నామని భావిస్తారు. ఎప్పుడైనా కొనుగోలు చేసిన ఒక వస్తువు లేదా సేవకు సంబంధించి ఒక ఫిర్యాదు వచ్చినప్పుడు అమ్మకం దారుడు బాధ్యతనంతా కొనుగోలుదారుని పైకి మళ్ళించడానికి ప్రయత్నిస్తాడు. "మీరు కొనుగోలు చేసినది మీకు నచ్చకపోతే దయచేసి మరెక్కడికైనా వెళ్లండి" – అనే విధంగా వారి పద్ధతి ఉంటుంది. అమ్మకం పూర్తయిన తర్వాత అమ్మకం దారునికి బాధ్యత లేదు అన్నట్లు! మనం తర్వాత చర్చించబోయే వినియోగదారుల ఉద్యమం ఈ పరిస్థితిని మార్చే ఒక ప్రయత్నంగా చెప్పవచ్చు.

మార్కెట్లో దోపిడీ వివిధ మార్గాల్లో జరుగుతుంది. ఉదాహరణకి కొన్నిసార్లు దుకాణదారులు ఉండాల్సిన దానికంటే తక్కువగా తూకం వేయడం లేదా వ్యాపారులు ముందుగా పేర్కొనని రుసుములను జోడించడం లేదా కల్తీ / లోపభూయిష్టమైన వస్తువులను అమ్మడం వంటి అన్యాయమైన వ్యాపార పద్ధతులను వ్యాపారస్తులు పాటిస్తారు.

ఉత్పత్తిదారులు కొద్దిమందే ఉన్నప్పుడు, శక్తివంతులుగా ఉన్నప్పుడు అలాగే వినియోగదారులు చిన్న మొత్తాలలో కొనుగోలు చేస్తూ విడివిడిగా ఉన్నప్పుడు మార్కెట్లు సరైన పద్ధతిలో పనిచేయవు. ప్రత్యేకించి పెద్ద కంపెనీలు ఈ వస్తువులను ఉత్పత్తి చేస్తున్నప్పుడు ఇలా జరుగుతుంది. ఈ కంపెనీలు భారీ సంపదను, అధికారాన్ని కలిగి ఉండి మార్కెట్‌ను వివిధ మార్గాల్లో నియంత్రించగలవు. కొన్నిసార్లు వినియోగదారులను ఆకర్షించడానికి ప్రసార సాధనాలు, ఇతర వనరుల ద్వారా తప్పుడు సమాచారం అందిస్తారు. ఉదాహరణకు తల్లిపాల కంటే మంచిదని చెబుతూ అత్యంత శాస్త్రీయమైన






AP SCERT

the world as the most scientific product claiming this to be better than mother's milk. It took years of struggle before the company was forced to accept that it had been making false claims. Similarly, a long battle had to be fought with court cases to make cigarette-manufacturing companies accept that their product could cause cancer. Hence, there is a need for rules and regulations to ensure protection for consumers.




## LET'S WORK THESE OUT

1. What are the various ways by which people may be exploited in the market?
2. Think of one example from your experience where you thought that there was some 'cheating' in the market. Discuss in the classroom.
3. What do you think should be the role of government to protect consumers?

## CONSUMER MOVEMENT

The consumer movement arose out of dissatisfaction of the consumers as many unfair practices were being indulged in by the sellers. There was no legal system available to consumers to protect them from exploitation in the marketplace. For a long time, when a consumer was not happy with a particular brand product or shop, he or she generally avoided buying that brand product, or would stop purchasing from that shop. It was presumed that it was the responsibility of consumers to be careful while buying a commodity or service. It took many years for organisations in India, and around the world, to create awareness amongst people. This has also shifted the responsibility of ensuring quality of goods and services on the sellers.

In India, the consumer movement as a 'social force' originated with the necessity of protecting and promoting the interests of consumers against unethical and unfair trade practices. Rampant food shortages, hoarding, black marketing, adulteration of food and edible oil gave birth to the consumer movement in an organised form in the 1960s. Till the 1970s, consumer organisations were largely engaged in writing articles and holding exhibitions. They formed consumer groups to look into the malpractices in ration shops and overcrowding in the road passenger transport. More recently, India witnessed an upsurge in the number of consumer groups.

ఉత్పత్తిగా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శిశువుల కోసం మిల్క్ పౌడర్‌ను సంవత్సరాలుగా ఒక కంపెనీ అమ్మింది. తప్పుడు ప్రకటనలు చేస్తున్నామని తను అంగీకరించేలా చేయడానికి చాలా సంవత్సరాల పాటు ఆ కంపెనీతో పోరాడవలసి వచ్చింది. అదే విధంగా తమ ఉత్పత్తి క్యాన్సర్‌కు కారణం అవుతుందని సిగరెట్ తయారీ కంపెనీలు అంగీకరించేలా చేయడానికి కోర్టు కేసులతో సుదీర్ఘంగా పోరాడాల్సి వచ్చింది. అందుకే వినియోగదారులకు రక్షణ కల్పించేందుకు నియమ నిబంధనలు అవసరం.




## మనం ఇప్పుడు వీటిని సాధన చేద్దాం:

1. ప్రజలు ఏ ఏ రకాలుగా మార్కెట్లో దోపిడీకి గురయ్యే అవకాశం ఉంది?
2. మార్కెట్లో కొంత మోసం ఉందని భావించిన మీ అనుభవంలోని ఒక ఉదాహరణ గురించి ఆలోచించి తరగతి గదిలో చర్చించండి.
3. వినియోగదారులను రక్షించడంలో ప్రభుత్వ పాత్ర ఎలా ఉండాలని మీరు అనుకుంటున్నారు?

## వినియోగదారుని ఉద్యమం

అమ్మకందారులు అనుసరిస్తున్న అనేక అన్యాయమైన పద్ధతుల వల్ల వినియోగదారులలో ఏర్పడ్డ అసంతృప్తి నుండి వినియోగదారుల ఉద్యమం ఉద్భవించింది. మార్కెట్లో జరిగే దోపిడీ నుండి వినియోగదారులను రక్షించడానికి వారికి ఎటువంటి చట్టపరమైన వ్యవస్థ అందుబాటులో ఉండేది కాదు. చాలా కాలం పాటు ఒక వినియోగదారుడు ఒక ప్రత్యేకమైన బ్రాండ్ ఉత్పత్తి లేదా దుకాణంతో సంతోషంగా లేనప్పుడు అతను లేదా ఆమె సాధారణంగా ఆ బ్రాండ్ ఉత్పత్తిని కొనుగోలు చేయడం లేదా ఆ దుకాణం నుండి కొనుగోలు చేయడం మానేసేవారు. ఒక వస్తువు లేదా సేవను కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండటం వినియోగదారుల బాధ్యత అని భావిస్తారు. ప్రజలలో అవగాహన కల్పించడానికి భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థలకు అనేక సంవత్సరాలు పట్టింది. ఇది నాణ్యమైన వస్తు సేవలను అందించే బాధ్యత అమ్మకందారులపై కూడా పెట్టింది.

అనైతిక, అన్యాయమైన వాణిజ్య పద్ధతులకు వ్యతిరేకంగా వినియోగదారుల ప్రయోజనాలను రక్షించడం, పెంపొందించడం అనే ఆవశ్యకతతో వినియోగదారుల ఉద్యమం ఒక 'సామాజిక శక్తి'గా భారతదేశంలో ఆవిర్భవించింది. విపరీతమైన ఆహార కొరత, ఆహార అక్రమ నిల్వలు, నల్లబజారు, ఆహారం మరియు వంట నూనెలను కల్తీ చేయడం వంటివి 1960లో వినియోగదారుల ఉద్యమానికి ఒక వ్యవస్థీకృత రూపాన్ని ఇచ్చాయి. 1970 వరకు వినియోగదారుల సంస్థలు వ్యాసాలు రాయడం, ప్రదర్శనలు నిర్వహించడం వంటి వాటిని ఎక్కువగా నిర్వహించేవి. రేషన్ దుకాణాల్లో అక్రమాలు, రోడ్డు రవాణాలో ప్రయాణీకుల అధిక రద్దీని పరిశీలించడానికి అవి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేసాయి. ఇటీవల కాలంలో భారతదేశంలో వినియోగదారుల సంఘాల సంఖ్య బాగా పెరిగింది.

AP SCERT

## Consumers International

*In 1985 United Nations adopted the UN Guidelines for Consumer Protection. This was a tool for nations to adopt measures to protect consumers and for consumer advocacy groups to press their governments to do so. At the international level, this has become the foundation for consumer movement. Today, Consumers International has become an umbrella body to over 200 member organisations from over 100 countries.*



Because of all these efforts, the movement succeeded in bringing pressure on business firms as well as government to correct business conduct which may be unfair and against the interests of consumers at large. A major step taken in 1986 by the Indian government was the enactment of the Consumer Protection Act 1986, popularly known as COPRA. You will learn more about COPRA later.

### LET'S WORK THESE OUT

1. What could have been the steps taken by consumer groups?
2. There may be rules and regulations but they are often not followed. Why? Discuss.



## కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్

*వినియోగదారుల రక్షణ కోసం UN మార్గదర్శకాలను 1985లో ఐక్యరాజ్యసమితి ఆమోదించింది. వినియోగదారుల రక్షణ కోసం దేశాలు చర్యలు తీసుకోవడానికి, వినియోగదారులను రక్షించేలా వారి ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవడానికి వినియోగదారుల సంక్షేమ సంఘాలకు ఇది ఒక సాధనంగా ఉండేది. అంతర్జాతీయ స్థాయిలో ఇది వినియోగదారుల ఉద్యమానికి పునాదిగా మారింది. నేడు కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ 100కు పైగా దేశాలకూ, 200 కు పైగా సభ్య సంస్థలకు కేంద్ర సంస్థగా మారింది.*



ఇలాంటి ప్రయత్నాల కారణంగా వినియోగదారుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉండే అన్యాయమైన వ్యాపార విధానాలను సరిదిద్దడానికి వ్యాపార సంస్థలపై, అలాగే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో ఈ ఉద్యమం విజయవంతమైంది. 1986లో భారత ప్రభుత్వం తీసుకున్న ప్రధాన చర్య వినియోగదారుల రక్షణ చట్టం1986ను రూపొందించడం. దీనిని COPRA గా పిలుస్తారు. మీరు COPRA గురించి తర్వాత మరింత తెలుసుకుంటారు.

### వీటిని పరిష్కరిద్దాం

1. వినియోగదారుల సంఘాలు తీసుకున్న చర్యలు ఏమై ఉండవచ్చు?
2. నియమ నిబంధనలు ఉన్నా గానీ వాటిని తరుచుగా అనుసరించరు. ఎందుకు? చర్చించండి.




AP SCERT

## SAFETY IS EVERYONE'S RIGHT

### Reji's Suffering

*Reji Mathew, a healthy boy studying in Class IX, was admitted in a private clinic in Kerala for removal of tonsils. An ENT surgeon performed the tonsillectomy operation under general anaesthesia. As a result of improper anaesthesia Reji showed symptoms of some brain abnormalities because of which he was crippled for life.*

*His father filed a complaint in the State Consumer Disputes Redressal Commission claiming compensation of Rs 5,00,000 for medical negligence and deficiency, in service. The State Commission, saying that the evidence was not sufficient, dismissed it. Reji's father appealed again in the National Consumer Disputes Redressal Commission located in New Delhi. The National Commission after looking into the complaint, held the hospital responsible for medical negligence and directed it to pay the compensation.*



Reji's suffering shows how a hospital, due to negligence by the doctors and staff in giving anaesthesia, crippled a student for life. While using many goods and services, we as consumers, have the right to be protected against the marketing of goods and delivery of services that are hazardous to life and property. Producers need to strictly follow the required safety rules and regulations. There are many goods and services that we purchase that require special attention to safety. For example, pressure cookers have a safety valve which, if it is defective, can cause a serious accident. The manufacturers of the safety valve have to ensure high quality. You also need public or government action to see that this quality is maintained. However, we do find bad quality products in the market because the supervision of these rules is weak and the consumer movement is also not strong enough.

### LET'S WORK THESE OUT

1. For the following (you can add to the list) products/services discuss what safety rules should be observed by the producer?

   (a) LPG cylinder (b) cinema theatre (c) circus (d) medicines (e) edible oil
   (f) marriage pandal (g) a high-rise building.

2. Find out any case of accident or negligence from people around you, where you think that the responsibility lay with the producer. Discuss.

# వినియోగదారుని హక్కులు

## భద్రత అనేది ప్రతి ఒక్కరి హక్కు

### రెజీ బాధ

*9వ తరగతి చదువుతున్న రెజీ మ్యాథ్యూ అనే ఆరోగ్యవంతుడైన బాలుడు టాన్సిల్స్ తొలగింపు కోసం కేరళలోని ఒక ప్రైవేటు క్లినిక్‌లో చేరాడు. ఒక ENT సర్జన్ సాధారణ అనస్తీసియా ఇచ్చి టాన్సిలెక్టమీ శస్త్ర చికిత్స చేశాడు. సరిగ్గా అనస్తీసియా ఇవ్వని కారణంగా రెజీ మెదడు అసాధారణ లక్షణాలకు గురైంది. దాని కారణంగా అతను జీవితాంతం అంగవైకల్యం పొందాడు.*

*వైద్య సేవలో నిర్లక్ష్యం, సేవలందించడంలో లోపాలను కారణంగా చూపుతూ Rs. 5,00,000 లను నష్టపరిహారంగా కోరుతూ అతడి తండ్రి రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో ఫిర్యాదు చేశాడు. సరైన సాక్ష్యాధారాలు లేవని రాష్ట్ర కమిషన్ దీనిని కొట్టివేసింది.*



*న్యూఢిల్లీలో ఉన్న జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో రెజీ తండ్రి మళ్ళీ పునర్విచారణ కోరాడు. ఫిర్యాదును పరిశీలించిన తర్వాత వైద్య నిర్లక్ష్యానికి ఆసుపత్రిని బాధ్యులుగా చేసి నష్టపరిహారం చెల్లించాలని జాతీయ కమిషన్ ఆదేశించింది.*

అనస్థీషియా ఇవ్వడంలో వైద్య సిబ్బంది చూపిన నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ఒక విద్యార్థిని జీవితాంతం ఎలా అంగవైకల్యునిగా మార్చిందో రెజీ కథ తెలియజేస్తుంది. వినియోగదారులుగా అనేక వస్తు సేవలను ఉపయోగిస్తున్నప్పుడు మన ప్రాణాలకు, ఆస్తికి హాని కలిగించే వస్తు సేవల పంపిణీ నుండి రక్షణ పొందే హక్కు మనకు ఉంది. ఉత్పత్తిదారులు అవసరమైన భద్రతా నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి. మనం కొనేటపుడు భద్రత పట్ల శ్రద్ధ వహించాల్సిన అనేక వస్తుసేవలు ఉన్నాయి. ఉదాహరణకు ప్రెషర్ కుక్కర్‌లు సేఫ్టీ వాల్వ్‌ను కలిగి ఉంటాయి. ఇది సరిగా లేకపోతే పెద్ద ప్రమాదం జరగవచ్చు. ఉత్పత్తిదారులు సేఫ్టీ వాల్వ్ నాణ్యమైనదిగా ఉండేలా చూడాలి. ఈ నాణ్యతను పాటించేలా, సమాజం లేదా ప్రభుత్వం యొక్క చర్యలు ఉండడం కూడా మీకు అవసరం. అయితే ఈ నియమాలపై పర్యవేక్షణ బలహీనంగా ఉండడం, వినియోగదారుల ఉద్యమం కూడా తగినంత శక్తివంతమైనది కాకపోవడం వలన నాణ్యతలేమి గల వస్తువులు మనకు మార్కెట్‌లో కనపడతాయి.

### మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం

1. ఈ క్రింది వస్తువులు/సేవల కోసం (ఈ జాబితాకు అదనంగా మరి కొన్నింటిని జోడించవచ్చు) ఉత్పత్తిదారులు ఎలాంటి భద్రతా నియమాలు పాటించాలి?
   a) ఎల్పీజీ సిలిండర్ b) సినిమా థియేటర్ c) సర్కస్ d) మందులు e) వంటనూనె
   f) పెళ్ళి పందిరి g) ఎత్తైన భవనం
2. మీ దృష్టిలో ఉత్పత్తిదారుడు బాధ్యత వహించాల్సినటువంటి ఏదైనా ఒక ప్రమాద సంఘటనను లేదా మీ చుట్టు ప్రక్కల ఉండే ప్రజల నిర్లక్ష్యాన్ని తెలిపే ఏదైనా ఒక సంఘటనను తెలపండి. దానిపై చర్చించండి.

AP SCERT

### Information about goods and services

When you buy any commodity, you will find certain details given on the packing. These details are about ingredients used, price, batch number, date of manufacture, expiry date and the address of the manufacturer. When we buy medicines, on the packets, you might find 'directions for proper use' and information relating to side effects and risks associated with usage of that medicine. When you buy garments, you will find information on 'instructions for washing'.

Why is it that rules have been made so that the manufacturer displays this information? It is because consumers have the **right to be informed** about the particulars of goods and services that they purchase. Consumers can then complain and ask for compensation or replacement if the product proves to be defective in any manner. For example, if we buy a product and find it defective well within the expiry period, we can ask for a replacement. If the expiry period was not printed, the manufacturer would blame the shopkeeper and will not accept the responsibility. If people sell medicines that have expired severe action can be taken against them. Similarly, one can protest and complain if someone sells a good at more than the printed price on the packet. This is indicated by 'MRP' — maximum retail price. In fact consumers can bargain with the seller to sell at less than the MRP.

In recent times, the right to information has been expanded to cover various services provided by the Government. In October 2005, the Government of India enacted a law, popularly known as RTI (Right to Information) Act, which ensures its citizens all the information about the functions of government departments. The effect of the RTI Act can be understood from the following case.



## *Waiting...*

*Amritha, an engineering graduate after submitting all the certificates and attending the interview for a job in a government department, did not receive any news of the result. The officials also refused to comply with her queries. She therefore filed an application using the RTI Act saying that it was her right to know the result in a reasonable time so that she could plan her future. She was not only informed about the reasons for delay in the declaration of results but also got her call letter for appointment as she performed well in the interview.*

## వస్తు సేవల గురించి సమాచారం

మీరు ఏదైనా వస్తువును కొనుగోలు చేసినప్పుడు ప్యాకింగ్ పై ఇచ్చిన కొన్ని వివరాలను మీరు తెలుసుకొనవచ్చు. దాని తయారీకి ఉపయోగించిన పదార్థాలు, ధర, బ్యాచ్ నెంబర్, తయారీ తేదీ, గడువు తేదీ మరియు తయారీదారు చిరునామా వంటి వివరాలు ఉంటాయి. మనం ఔషధాలను కొనుగోలు చేసినప్పుడు ఆ ప్యాకెట్లపై సరిగా ఉపయోగించడానికి సూచనలు, ఔషధం ఉపయోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు సంబంధించిన సమాచారాన్ని కనుగొనవచ్చును. మీరు వస్త్రాలను కొనుగోలు చేసినప్పుడు 'ఉతికే సూచనలు' గురించి సమాచారాన్ని గుర్తించవచ్చు.

తయారీదారులు ఈ సమాచారాన్ని ప్రదర్శించేలా నియమాలు ఎందుకు రూపొందించారు? ఎందుకంటే తాము కొనుగోలు చేసే వస్తు సేవల గురించిన **సమాచారం తెలుసుకొనే హక్కు** వినియోగదారులకు ఉంటుంది. ఉత్పత్తి ఏ విధంగానైనా లోపభూయిష్టంగా ఉన్నట్లు రుజువైతే అప్పుడు వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చు. నష్టపరిహారం లేదా వస్తువును మార్చి ఇవ్వమని కోరవచ్చు. ఉదాహరణకు మనం ఒక వస్తువును కొనుగోలు చేసి ముగింపు గడువు వ్యవధిలోపు అది లోపభూయిష్టంగా ఉన్నట్లు గుర్తించినట్లయితే మనం దానిని మార్చి ఇవ్వమని అడగవచ్చు. ముగింపు గడువు వ్యవధిని ముద్రించకపోతే ఉత్పత్తిదారుల దుకాణదారుని నిందిస్తారు. బాధ్యత వహించరు. కాలం చెల్లిన మందులను ఎవరైనా విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవచ్చు. అదేవిధంగా ఎవరైనా ప్యాకెట్ పై ముద్రించిన ధర కంటే ఎక్కువ ధరకు వస్తువును అమ్మితే ఎవరైనా వ్యతిరేకించవచ్చు, ఫిర్యాదు చేయవచ్చు. దీనిని 'MRP' – గరిష్ఠ చిల్లర ధర ద్వారా సూచిస్తారు. వాస్తవానికి వినియోగదారులు 'MRP' కంటే తక్కువ ధరకు అమ్మమని అమ్మకం దారునితో బేరం చేయవచ్చు.

ఇటీవల కాలంలో ప్రభుత్వం అందించే వివిధ సేవలు దీని క్రిందికి వచ్చేలా సమాచార హక్కు చట్టాన్ని విస్తరించారు. అక్టోబరు 2005లో భారత ప్రభుత్వం ఒక చట్టం చేసింది. ఇది RTI (సమాచార హక్కు) చట్టంగా ప్రసిద్ధి పొందింది. ఇది ప్రభుత్వ శాఖల పని తీరు గురించి ప్రజలు సమాచారం పొందే అవకాశం కల్పిస్తుంది. RTI చట్టం యొక్క ప్రభావాన్ని క్రింది సంఘటన ద్వారా అవగాహన చేసుకొనవచ్చు.



### నిరీక్షణ...

*అమృత ఒక ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ విద్యార్థిని. ప్రభుత్వ శాఖలో ఉద్యోగం కొరకు అన్ని సర్టిఫికెట్లను సమర్పించి, ముఖాముఖికి హాజరైన తర్వాత ఆమెకు ఫలితం గురించి ఎలాంటి సమాచారం రాలేదు. ఆమె ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వటానికి అధికారులు కూడా నిరాకరించారు. అందువల్ల ఆమె RTI చట్టం ఉపయోగించి సరైన సమయంలో ఫలితాన్ని తెలుసుకోవడం తన హక్కు అని, తద్వారా తన భవిష్యత్తు ప్రణాళికను రూపొందించుకోవచ్చని పేర్కొంటూ ఒక దరఖాస్తును దాఖలు చేసింది. ఫలితాల ప్రకటనలో జాప్యానికి గల కారణాల గురించి ఆమెకు తెలియజేయడమే కాకుండా ఇంటర్వ్యూ(ముఖాముఖి)లో బాగా సరైన జవాబులు చెప్పినందున ఉద్యోగంలో నియామకం కోసం ఆమెకు కాల్ లెటర్ కూడా వచ్చింది.*

## LET'S WORK THESE OUT

1. When we buy commodities we find that the price charged is sometimes higher or lower than the Maximum Retail Price printed on the pack. Discuss the possible reasons. Should consumer groups do something about this?
2. Pick up a few packaged goods that you want to buy and examine the information given. In what ways are they useful? Is there some information that you think should be given on those packaged goods but is not? Discuss.
3. People make complaints about the lack of civic amenities such as bad roads or poor water and health facilities but no one listens. Now the RTI Act gives you the power to question. Do you agree? Discuss.

### When choice is denied

#### A Refund



*Abirami, a student of Ansari Nagar, joined a two-year course at a local coaching institute for professional courses in New Delhi. At the time of joining the course, she paid the fees Rs 61,020 as lumpsum for the entire course of two years. However, she decided to opt out of the course at the end of one year as she found that the quality of teaching was not up to the mark. When she asked for a refund of the fee for one year, it was denied to her.*

*When she filed the case in the District Consumer Disputes Redressal Commission, the Commission directed the Institute to refund Rs 28,000 saying that she had the right to choose. The Institute again appealed in the State Consumer Com-mission. The State Commission upheld the District Commission's direction and further fined the institute Rs 25,000 for a frivolous appeal. It also directed the institute to pay Rs 7000 as compensation and litigation cost.*

*The State Commission also restrained all the educational and professional institutions in the state from charging fees from students for the entire duration of the course in advance and that too at one go. Any violation of this order may invite penalties and imprisonment, the commission said.*

What do we understand from this incident? Any consumer who receives a service in whatever capacity, regardless of age, gender and nature of service, has the **right to choose** whether to continue to receive the service.

Suppose you want to buy toothpaste, and the shop owner says that she can sell the toothpaste only if you buy a toothbrush. If you are not interested in buying the brush, your right to choice is denied. Similarly, sometimes gas supply dealers insist that you have to buy the stove from them when you take a new connection. In this way many a times you are forced to buy things that you may not wish to and you are left with no choice.

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం:

1. మనం వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు ప్యాక్ పై ముద్రించిన గరిష్ట చిల్లర ధర కంటే వసూలు చేసిన ధర కొన్నిసార్లు ఎక్కువగా లేదా తక్కువగా ఉందని గమనిస్తాము. ఏ కారణాల వలన అలా జరిగే అవకాశం ఉందో చర్చించండి. వినియోగదారుల సంఘాలు దీని గురించి ఏదైనా చేయాలా?
2. మీరు కొనుగోలు చేయాలనుకుంటున్న ప్యాక్ చేసిన కొన్ని వస్తువులను ఎంచుకొని వాటిపై ఇచ్చిన సమాచారాన్ని పరిశీలించండి. అవి ఏఏ విధాలుగా ఉపయోగపడతాయి? ఆ ప్యాక్ చేసిన వస్తువులపైన ఉంటుందని మీరు భావించిన సమాచారం లేకుండా ఉందా? చర్చించండి.
3. అధ్వాన్నంగా ఉన్న రోడ్లు లేదా సరిగా లేని నీరు, ఆరోగ్య సదుపాయాలు వంటి పౌర సదుపాయాల కొరత గురించి ప్రజలు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పుడు RTI చట్టం మీకు ప్రశ్నించే అధికారం ఇస్తుందని మీరు అంగీకరిస్తారా? చర్చించండి.

### ఎంపికను తిరస్కరించినప్పుడు

#### కేసు



*అన్సారీ నగర్‌కు చెందిన అభిరామ్ అనే విద్యార్థిని న్యూఢిల్లీలోని వృత్తిపరమైన కోర్సులను అందించే ఒక స్థానిక శిక్షణా సంస్థలో రెండేళ్ల కాల వ్యవధి కోర్సులో చేరింది. ఆమె కోర్సులో చేరేటప్పుడు రెండు సంవత్సరాలకి గానూ Rs 61,020 లను ఏకమొత్తంగా చెల్లించింది. అయితే బోధనా నాణ్యత సరిగా లేదని ఆమె గుర్తించడంతో మొదటి సంవత్సరం తరవాత కోర్సు నుండి విరమించుకోవాలని ఆమె నిర్ణయించుకుంది. ఆమె ఒక సంవత్సరం రుసుమును వాపసు చెల్లించమని అడిగితే ఆమెకు తిరిగి చెల్లించడానికి వారు నిరాకరించారు. ఆమె జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ లో ఫిర్యాదు చేసినప్పుడు, ఆమెకు విరమించుకోనే హక్కు ఉందని పేర్కొంటూ, Rs 28,000 లను వాపసు ఇవ్వాలని సంస్థను కమిషన్ ఆదేశించింది. ఆ సంస్థ మళ్లీ రాష్ట్ర వినియోగదారుల కమిషన్ లో ఫిర్యాదు చేసింది. రాష్ట్ర కమిషన్ జిల్లా కమిషన్ ఆదేశాన్ని సమర్థించి అదేవిధంగా ఫిర్యాదు చేసినందుకు సంస్థకు అదనంగా Rs 25,000 లను జరిమానా విధించింది. నష్టపరిహారం, వ్యాజ్యం ఖర్చుగా Rs 7000 లను చెల్లించాలని కూడా సంస్థను ఆదేశించింది.*

*రాష్ట్రంలోని అన్ని విద్యా, వృత్తివిద్యా సంస్థలు ముందస్తుగా కోర్సు మొత్తానికి, అదీ కూడా ఒకేసారి విద్యార్థుల నుండి రుసుము వసూలు చేయకుండా కూడా రాష్ట్ర కమిషన్ నిరోధించింది. ఈ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే జరిమానాలు, జైలు శిక్షను విధించవచ్చని కమిషన్ పేర్కొంది.*

ఈ సంఘటన నుండి మనకు ఏమి అర్థమైంది? వయస్సు, లింగం, సేవ యొక్క స్వభావంతో సంబంధం లేకుండా ఒక సేవను పొందిన వినియోగదారుడు ఆ సేవను పొందడాన్ని కొనసాగించాలా? వద్దా? అని **ఎంచుకునే హక్కు** అతనికి ఉంటుంది.

మీరు టూత్ పేస్ట్ కొనాలి అనుకుంటున్నారని అనుకుందాం. మీరు టూత్ బ్రష్ కొంటేనే టూత్ పేస్ట్‌ను అమ్ముతానని దుకాణాయజమాని చెప్పారు. మీరు బ్రష్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపకపోతే ఎంపిక చేసుకునే మీ హక్కు తిరస్కరించబడిందని అర్థం. అదేవిధంగా కొన్నిసార్లు గ్యాస్ సరఫరా డీలర్లు మీరు కొత్త కనెక్షన్ తీసుకున్నప్పుడు వారి నుండి పొయ్యిని కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తారు. ఈ విధంగా చాలా సార్లు మీరు ఇష్టపడని వస్తువులను మీరు కొనుగోలు చేసేలా చేస్తే, మీకు ఎంపిక చేసుకునే అవకాశం లేనట్లు భావించాలి.

AP SCERT

## LET'S WORK THIS OUT

The following are some of the catchy advertisements of products that we purchase from the market. Which of the following offers would really benefit consumers? Discuss.

- 15 gm more in every 500 gm pack.
- Subscribe for a newspaper with a gift at the end of a year.
- Scratch and win gifts worth Rs 10 lakhs.
- A milk chocolate inside a 500 gram glucose box.
- Win a gold coin inside a pack.
- Buy shoes worth Rs 2000 and get one pair of shoes worth Rs 500 free.

## Where should consumers go to get justice?

Read again the cases of Reji Mathew and Abirami given earlier in the chapter.

These are some examples in which consumers are denied their rights. Such instances occur quite often in our country. Where should these consumers go to get justice?

Consumers have the **right to seek redressal** against unfair trade practices and exploitation. If any damage is done to a consumer, she has the right to get compensation depending on the degree of damage. There is a need to provide an easy and effective public system by which this can be done.

The consumer can file a complaint before the appropriate consumer forum on his/her own with or without the services of lawyers. You might be interested in knowing how an aggrieved person gets his or her compensation. Let us take the case of Prakash. He had sent a money-order to his village for his daughter's marriage. The money did not reach his daughter at the time when she needed it nor did it reach months later. Prakash filed a case in a district level Consumer Disputes Redressal Commission in New Delhi. All the steps he undertook are illustrated here. These days consumer as an individual or as a group (called class action suit) file a complaint both Physically or through internet and conduct the case through video conferencing.

1. PRAKASH GOES TO THE POST OFFICE TO SEND MONEY ORDER TO HIS DAUGHTER




2. PRAKASH COMES TO KNOW THAT THE MONEY HAS NOT REACHED HIS DAUGHTER



## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం:

మార్కెట్ నుండి మనం కొనుగోలు చేసే వస్తువులకు సంబంధించి ఆకర్షణీయమైన ప్రకటనలు కొన్ని క్రింద ఉన్నాయి.

- ప్రతి 500 గ్రాముల ప్యాకెట్లో 15 గ్రాములు ఎక్కువ.
- ఒక వార్తాపత్రిక చందాదారునిగా మారి సంవత్సరం చివరలో బహుమతి పొందండి.
- 10 లక్షల విలువైన బహుమతులను స్క్రాచ్ చేసి గెలవండి.
- 500 గ్రాముల గ్లూకోజ్ డబ్బాలో లోపల ఒక మిల్క్ చాక్లెట్.
- ప్యాకెట్ లోని బంగారు నాణెమును గెలుచుకోండి.
- Rs. 2000 విలువ చేసే బూట్లను కొనుగోలు చేసి Rs. 500 విలువైన ఒక జత బూట్లను ఉచితంగా పొందండి.

**న్యాయం పొందడానికి వినియోగదారులు ఎక్కడికి వెళ్లాలి?**

ఈ అధ్యాయంలో ముందుగా ఇచ్చిన రెజీ మ్యాధ్యూ, అభిరామ్ ఉదాహరణలను మళ్లీ చదవండి.

వారి హక్కులను పొందలేకపోయిన వినియోగదారులకు ఇవి కొన్ని ఉదాహరణలు. ఇలాంటి సంఘటనలు మన దేశంలో చాలా తరచుగా జరుగుతున్నాయి. ఈ వినియోగదారులు న్యాయం పొందడానికి ఎక్కడికి వెళ్లాలి?

అన్యాయమైన వాణిజ్య పద్ధతులు, దోపిడీ నుంచి **పరిష్కారాన్ని కోరుకునే హక్కు** వినియోగదారులకు ఉంటుంది. వినియోగదారునికి ఏదైనా నష్టం జరిగితే నష్టాన్ని బట్టి నష్టపరిహారం పొందే హక్కు తనకు ఉంటుంది. దీనిని పొందేలా చేయడానికి ఒక సులభమైన, సమర్థవంతమైన ప్రభుత్వ వ్యవస్థను అందించాల్సిన అవసరం ఉంది.

న్యాయవాదుల సహాయంతో లేదా సహాయం లేకుండా వినియోగదారుడు సొంతంగా తగిన వినియోగదారుల ఫోరం ముందు ఫిర్యాదు చేయవచ్చు. బాధిత వ్యక్తి పరిహారాన్ని ఎలా పొందుతారో తెలుసుకోవడంలో మీకు ఆసక్తి ఉండవచ్చు. ప్రకాష్ కేసు(వ్యాజ్యం)ను మనమిప్పుడు తీసుకుందాం. అతడు తన కుమార్తె వివాహం కోసం తన గ్రామానికి డబ్బును తపాలా శాఖ ద్వారా మనీ ఆర్డర్ చేశాడు. ఆమెకు అవసరమైన సమయానికి లేదా కొన్ని నెలల తర్వాత కూడా తన కుమార్తెకు చేరలేదు. న్యూఢిల్లీలోని జిల్లా స్థాయి వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో ప్రకాష్ కేసు వేశాడు. అతను తీసుకున్న అన్ని చర్యలనూ ఇక్కడ వివరించాడు. ఈ రోజుల్లో వినియోగదారులు ఒక వ్యక్తిగా లేదా ఒక సమూహంగా(న్యాయభాషలో class action suit అంటారు) భౌతికంగా గానీ లేదా ఇంటర్నెట్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దావాను నడపవచ్చు.

**1.** *తన కుమార్తెకు మనీయార్డర్ పంపించడానికి ప్రకాష్ పోస్ట్ ఆఫీస్ కి వెళ్ళాడు.*




**2.** *తన కుమార్తెకు డబ్బు చేరలేదని ప్రకాష్ తెలుసుకున్నాడు.*




AP SCERT

3. PRAKASH ENQUIRES ABOUT THE MONEY ORDER IN THE POST OFFICE




4. THE POST OFFICE DOES NOT RESPOND TO THE QUERY SATISFACTORILY



5. PRAKASH GOES TO THE LOCAL CONSUMER PROTECTION COUNCIL FOR ADVICE




6. PRAKASH GOES TO A CONSUMER DISPUTES REDRESSAL COMMISSION TO FILE A CASE. HE FILLS A REGISTRATION FORM. THE COMMISSION SENDS NOTICE TO THE OTHER PARTY



CONSUMER DISPUTES REDRESSAL COMMISSION
GOVERNMENT OF DELHI
Udyog Sadan, C-22 & 23 Institutional Area,
Behind Qutab Hotel,
New Delhi-110016

REGISTRATION NO. 53/06 DATED:- 30.1.2006

Name of Complainant: VED PRAKASH PANDEY, I.G.N.O.U., MAIDAN GARHI, NEW DELHI

Name of respondent (1) POST OFFICE, I.G.N.O.U., MAIDAN GARHI, NEW DELHI

(2)

(3)

Police Station: MEHRAULI, NEW DELHI

Value: Rs. 4000/-

Subject: DEFICIENCY IN SERVICE.

(Signature of complainant)

7. HE HIMSELF PLEADS THE CASE IN THE COMMISSION OFFICE

8. THE COMMISSION OFFICE JUDGE VERIFIES THE DOCUMENTS AND HEARS THE ARGUMENTS OF BOTH THE AGGRIEVED PARTY AND THE OTHER PARTY



9. THE JUDGE ANNOUNCES THE DISPUTES REDRESSAL COMMISSION VERDICT.



AP SCERT

3. తన మనీయార్డర్ గురించి ప్రకాష్ తపాలా కార్యాలయంలో విచారించాడు.




4. ప్రకాష్ ప్రశ్నకు తపాలా కార్యాలయం సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేదు.



5. సలహా కోసం స్థానిక వినియోగదారుల రక్షణ మండలికి ప్రకాష్ వెళ్ళాడు.




6. ఫిర్యాదును నమోదు చేయడానికి వినియోగదారుల వివాద పరిష్కార కమీషన్‌కు ప్రకాష్ వెళ్ళాడు. అతడు ఒక రిజిస్ట్రేషన్ దరఖాస్తును నింపాడు. కమిషన్ ప్రతివాదికి నోటీసులు పంపింది.


CONSUMER DISPUTES REDRESSAL COMMISSION
GOVERNMENT OF DELHI
Udyog Sadan, C-22 & 23 Institutional Area,
Behind Qutab Hotel,
New Delhi-110016

REGISTERATION NO. 53/06 DATED:- 30.1.2006

Name of Complainant: VED PRAKASH PANDEY, IGNOU, MAIDAN GARHI, NEW DELHI

Name of respondent (1) POST OFFICE, IGNOU, MAIDAN GARHI, NEW DELHI

(2)

(3)

Police Station: MEHRAULI, NEW DELHI

Value: Rs. 4000/-

Subject: DEFICIENCY IN SERVICE

(Signature of complainant)

7. అతను స్వయంగా కమిషన్ కార్యాలయంలో కేసును వాదించాడు.

8. కమిషన్ కార్యాలయ న్యాయమూర్తి దస్తావేజు పత్రాలను పరిశీలించి బాధిత పక్ష, ప్రతివాది పక్ష వాదనలను వింటున్నారు.



9. వివాదాల పరిష్కార కమిషన్ తీర్పును న్యాయమూర్తి ప్రకటిస్తారు.



AP SCERT

The consumer movement in India has led to the formation of various organisations, locally known as consumer forums or consumer protection councils. They guide consumers on how to file cases in the Consumer Disputes Redressal Commissions. On many occasions, they also represent individual consumers in these commissions. These voluntary organisations also receive financial support from the government for creating awareness among people.

If you are living in a residential colony, you might have noticed boards of Residents' Welfare Associations. If there is any unfair trade practice meted out to their members, they take up the case on their behalf.

Under COPRA, a three-tier quasi-judicial machinery at the district, state and national levels was set up for redressal of consumer disputes. The district-level authority called District Consumer Disputes Redressal Commission deals with the cases involving claims up to Rs 1 crore, the state-level Consumer Disputes Redressal Commissions called State Commission between Rs 1 crore and Rs 10 crore and the national-level commission — National Commission — deals with cases involving claims exceeding Rs 10 crore. If a case is dismissed in district-level commission, a consumer can also appeal in the state and then in national-level commissions.

Thus, the Act has enabled us as consumers to have the **right to represent** in the Consumer Disputes Redressal Commissions.




## LET'S WORK THIS OUT

Arrange the following in the correct order.

(a) Arita files a case in the District Consumer Disputes Redressal Commission.

(b) She engages a professional person.

(c) She realises that the dealer has given her defective material.

(d) She starts attending the commission proceedings.

(e) She goes and complains to the dealer and the Branch office, to no effect.

(f) She is asked to produce the bill and warranty before the commission.

(g) She purchases a wall clock from a retail outlet.

(h) Within a few months, the dealer was ordered by the commission to replace her old wall clock with a brand new one at no extra cost.

## LEARNING TO BECOME WELL-INFORMED CONSUMERS

When we as consumers become conscious of our rights, while purchasing various goods and services, we will be able to discriminate and make informed choices. This

భారతదేశంలో వినియోగదారుల ఉద్యమం వివిధ సంస్థల ఏర్పాటుకు దారితీసింది. వీటిని స్థానికంగా వినియోగదారుల ఫోరంలు లేదా వినియోగదారుల రక్షణ మండళ్ళు అని పిలుస్తారు. "వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్‌లలో కేసును ఎలా ఫైల్ చేయాలో వారు వినియోగదారులకు మార్గ నిర్దేశం చేస్తారు. అనేక సందర్భాల్లో వారు ఈ కమిషన్లలో వ్యక్తిగత వినియోగదారులకు కూడా ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని కూడా పొందుతాయి.

మీరు రెసిడెన్షియల్ కాలనీలో నివసిస్తుంటే మీరు "రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్"లు అనే బోర్డులను గమనించి ఉండవచ్చు. వారి సభ్యులకు వాణిజ్య లావాదేవీలలో అన్యాయం జరిగి ఉంటే వారు తమ సభ్యుల తరపున కేసును స్వీకరిస్తారు.

వినియోగదారుల వివాదాల పరిష్కారానికి COPRA క్రింద జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో మూడంచెల పాక్షిక న్యాయ వ్యవస్థా యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్‌గా పిలవబడే జిల్లాస్థాయి కార్యాలయం ఒక రూ. కోటి వరకు నష్టపరిహారంగా పొందగలిగే కేసులను స్వీకరిస్తుంది. రాష్ట్ర కమీషన్‌గా పిలువబడే రాష్ట్రస్థాయి వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్‌లు ఒక కోటి నుండి రూ. 10 కోట్ల మధ్య, జాతీయస్థాయిలో గల జాతీయ కమీషన్ రూ. 10 కోట్ల కంటే ఎక్కువ పొందగలిగిన కేసులను స్వీకరిస్తాయి. జిల్లాస్థాయి కమీషన్ లో కేసు కొట్టి వేస్తే వినియోగదారుడు రాష్ట్రస్థాయి కమీషన్‌లో, ఆ తర్వాత జాతీయ కమీషన్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చు.

అందువలన వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లలో వినియోగదారులుగా **ప్రాతినిధ్యం వహించే హక్కు**ను కలిగి ఉండేలా మనకు ఈ చట్టం వీలు కల్పించింది.




## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం:

కింది వాటిని సరైన క్రమంలో అమర్చండి.

ఎ) అరిత అనే మహిళ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో ఒక ఫిర్యాదును నమోదు చేస్తుంది.

బి) ఆమె ఒక నిపుణుడైన వ్యక్తిని నియమించుకుంది.

సి) వర్తకుడు తనకు లోప భూయిష్టమైన వస్తువును ఇచ్చాడని ఆమె గ్రహించింది.

డి) ఆమె కమిషన్ కార్యక్రమాలకు హాజరు కావడం ప్రారంభించింది.

ఇ) ఆమె డీలర్ మరియు బ్రాంచ్ ఆఫీస్ కి వెళ్లి ఫిర్యాదు చేసింది అయితే ఎటువంటి ప్రభావం లేదు.

ఎఫ్) బిల్లునూ, వారంటీ పత్రాన్ని కమీషన్ ముందు సమర్పించమని ఆమెను కోరారు.

జి) ఆమె ఒక చిల్లర దుకాణం నుంచి ఒక గోడ గడియారాన్ని కొనుగోలు చేసింది.

హెచ్) కొన్ని నెలల్లోనే ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పాత గోడ గడియారం స్థానంలో కొత్త గడియారాన్ని ఆమెకు ఇవ్వవలసిందిగా కమీషన్ ఆ వర్తకుడిని ఆదేశించింది.

## మంచి అవగాహన కలిగిన వినియోగదారులుగా మారడానికి అభ్యసించడం

వినియోగదారులుగా మన హక్కుల గురించి మనకు అవగాహన కలిగి ఉంటే వివిధ వస్తు సేవలను కొనుగోలు చేస్తున్నప్పుడు మనం వస్తువుల మధ్య భేదాలను గుర్తించగలిగి, సరైనవి ఎంచుకోగలం.



APSCERT

calls for acquiring the knowledge and skill to become a well-informed consumer. How do we become conscious of our rights? Look at the posters on the right and in the previous page. What do you think?

The enactment of COPRA has led to the setting up of separate Departments of Consumer Affairs in central and state governments. The posters that you have seen are one example through which government spread information about legal process which people can use. You might also be seeing such advertisements on television







## ISI and Agmark

*While buying many commodities, on the cover, you might have seen a logo with the letters ISI, Agmark, Hallmark or +F. These logos and certification help consumers get assured of quality while purchasing the goods and services. The organisations that monitor and issue these certificates allow producers to use their logos provided they follow certain quality standards.*

*Though these organisations develop quality standards for many products, it is not compulsory for all the producers to follow standards. However, for some products that affect the health and safety of consumers or of products of mass consumption like LPG cylinders, food colours and additives, cement, packaged drinking water, it is mandatory on the part of the producers to get certified by these organisations.*




FORTIFIED
SAMPOORNA POSHAN
SWASTH JEEVAN








APSCERT




ఒక మంచి అవగాహన కలిగిన వినియోగదారునిగా మారడానికి పొందాల్సిన జ్ఞానం, నైపుణ్యాల గురించి ఇది తెలియజేస్తుంది. మన హక్కుల గురించి మనం ఎలా అవగాహన పొందుతాము? కుడివైపున ఉన్న, ముందు పేజీలో ఉన్న పోస్టర్లను చూడండి. మీరు ఏమనుకుంటున్నారు?

COPRA చట్టం చేయడం వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వినియోగదారుల వ్యవహారాల కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేశారు. ప్రజలు ఉపయోగించుకోగల చట్టపరమైన ప్రక్రియ గురించి ప్రభుత్వం వ్యాప్తి చేసే సమాచార మార్గాలలో మీరు చూసిన పోస్టర్‌లు ఒక ఉదాహరణ మాత్రమే. మీరు టెలివిజన్ ఛానల్‌లో కూడా అలాంటి ప్రకటనలు చూస్తుంటారు.




## *ISI* మరియు అగ్‌మార్క్




మీరు అనేక వస్తువులను కొనుగోలు చేస్తున్నప్పుడు *ISI, Agmark, Hallmark or +F* అనే అక్షరాలతో కూడిన లోగోలను చూసి ఉండవచ్చు. వస్తు సేవలను కొనుగోలు చేసేటప్పుడు ఈ లోగోలు, ధ్రువీకరణ పత్రాలు అనేవి వినియోగదారులు వాటి నాణ్యతను విశ్వసించేలా సహాయపడతాయి. ఈ ప్రమాణ పత్రాలను పర్యవేక్షించి, జారీ చేసే సంస్థలు నిర్దిష్ట నాణ్యతా ప్రమాణాలను పాటిస్తే వారి లోగోలను ఉపయోగించడానికి ఉత్పత్తిదారులకు అనుమతిస్తాయి.

ఈ సంస్థలు అనేక ఉత్పత్తులకు నాణ్యతా ప్రమాణాలను అభివృద్ధి చేసినప్పటికీ, ఉత్పత్తిదారులందరూ ఈ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం లేదు. అయితే వినియోగదారుల ఆరోగ్యాన్నీ, భద్రతను ప్రభావితం చేసే కొన్ని ఉత్పత్తులకు లేదా LPG సిలిండర్లు, ఆహార రంగులు, సంకలితాలు, సిమెంటు, ప్యాక్ చేసిన త్రాగునీరు లాంటి ఎక్కువమంది వినియోగించే వస్తువులను తయారుచేసే ఉత్పత్తి దారులు ఈ సంస్థల నుండి తప్పనిసరిగా ధ్రువీకరణ చేయించుకోవాలి.

+F
FORTIFIED
SAMPOORNA POSHAN
SWASTH JEEVAN










AP SCERT

## LET'S WORK THESE OUT

1. Look at the posters and cartoons in this chapter. Think of any particular commodity and the aspects that need to be looked at as a consumer. Design a poster for this.
2. Find out the nearest Consumer Disputes Redressal Commission for your area.
3. What is the difference between consumer protection council and Consumer Disputes Redressal Commission?
4. The Consumer Protection Act 1986 ensures the following as rights which every consumer in India should possess

| | |
|---|---|
| (i) Right to choice. | (iv) Right to representation. |
| (ii) Right to information. | (v) Right to safety. |
| (iii) Right to redressal. | (vi) Right to consumer education. |

Categorise the following cases under different heads and mark against each in brackets.

(a) Lata got an electric shock from a newly purchased iron. She complained to the shopkeeper immediately. ( )

(b) John is dissatisfied with the services provided by MTNL/BSNL/TATA INDICOM for the past few months. He files a case in the District Level Consumer Commission. ( )

(c) Your friend has been sold a medicine that has crossed the expiry date and you are advising her to lodge a complaint ( ).

(d) Iqbal makes it a point to scan through all the particulars given on the pack of any item that he buys. ( )

(e) You are not satisfied with the services of the cable operator catering to your locality but you are unable to switch over to anybody else. ( )

(f) You realise that you have received a defective camera from a dealer. You are complaining to the head office persistently ( ).

5. If the standardisation ensures the quality of a commodity, why are many goods available in the market without ISI or Agmark certification?
6. Find out the details of who provides Hallmark and ISO certification.

## TAKING THE CONSUMER MOVEMENT FORWARD

India has been observing 24 December as the National Consumers' Day. It was on this day that the Indian Parliament enacted the Consumer Protection Act in 1986. India is one of the countries that have exclusive authority for consumer redressal.

The consumer movement in India has made some progress in terms of numbers of organised groups and their activities. There are today more than 2000 consumer groups in the country of which only about 50-60 are well organised and recognised for their work.

However, the consumer redressal process is becoming cumbersome, expensive and time consuming. Many a time, consumers are required to engage lawyers. These cases require



AP SCERT

## మనం ఇప్పుడు వీటిని పరిష్కరిద్దాం:

1. ఈ అధ్యాయంలోని పోస్టర్లు, కార్టూన్లను చూడండి. ఒక వినియోగదారునిగా చూడవలసిన ఏదైనా ప్రత్యేకమైన వస్తువు దాని అంశాల గురించి ఆలోచించండి. దానికోసం ఒక పోస్టర్‌ను రూపొందించండి.
2. మీ ప్రాంతానికి సమీపంలో ఉన్న వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్‌ను కనుగొనండి.
3. వినియోగదారుల రక్షణ మండలి, వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్‌కు మధ్య గల తేడా ఏమిటి?
4. భారతదేశంలోని ప్రతి వినియోగదారుడు కలిగి ఉండవలసిన హక్కులుగా కింది వాటిని వినియోగదారుల రక్షణ చట్టం 1986 నిర్ధారిస్తుంది.

| | |
|---|---|
| i) ఎంపిక చేసుకునే హక్కు. | iv) ప్రాతినిధ్య హక్కు |
| ii) సమాచార హక్కు. | v) భద్రత హక్కు |
| iii) పరిష్కార హక్కు | vi) వినియోగదారుల విద్య హక్కు. |

కింద పేర్కొన్న సంఘటనలను పైన చూపించిన వివిధ శీర్షికల కింద వర్గీకరించి వాటి ఎదురుగా ఉన్న బ్రాకెట్లో నమోదు చేయండి.

ఎ) కొత్తగా కొనుగోలు చేసిన ఇస్త్రీ పెట్టె నుండి లతకు విద్యుత్ షాక్ తగిలింది. ఆమె దుకాణ యజమానికి వెంటనే ఫిర్యాదు చేసింది. ( )

బి) గత కొన్ని నెలలుగా MTNL/BSNL/TATA INDICOM అందించిన సేవలపై జాన్ అసంతృప్తిగా ఉన్నాడు. అతడు జిల్లా స్థాయి వినియోగదారుల కమిషన్ లో కేసు నమోదు చేశాడు. ( )

సి) గడువు తేదీ ముగిసిన ఔషధాన్ని మీ స్నేహితురాలికి విక్రయించినవారిపై ఫిర్యాదు చేయమని మీరు ఆమెకు సలహా ఇస్తున్నారు. ( )

డి) తను కొన్నటువంటి ఏదైనా వస్తువు ప్యాక్ పై ఇచ్చిన అన్ని వివరాలను పరీక్షించడం ఒక ముఖ్యమైన విషయంగా ఇక్బాల్ గుర్తించాడు. ( )

ఇ) మీ ప్రాంతానికి అందించే కేబుల్ ఆపరేటర్ సేవలతో మీరు సంతృప్తి చెందలేదు. మీరు వేరొకరికి మారలేకపోతున్నారు. ( )

ఎఫ్)మీరు దుకాణదారుని నుండి లోపభూయిష్టమైన కెమెరాను అందుకున్నారని తెలుసుకున్నారు. మీరు ప్రధాన కార్యాలయానికి నిరంతరం ఫిర్యాదు చేస్తున్నారు. ( )

5. ప్రామాణికీకరణ ఒక వస్తువు నాణ్యతను నిర్ధారిస్తే ISI లేదా Agmark ధ్రువీకరణ లేకుండా అనేక వస్తువులు మార్కెట్‌లో ఎందుకు అందుబాటులో ఉన్నాయి.
6. Hallmark, ISO ధ్రువీకరణను అందించే వారి వివరాలను కనుగొనండి.

## వినియోగదారుల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం

భారతదేశంలో డిసెంబర్ 24వ తేదీని జాతీయ వినియోగదారుల దినోత్సవంగా జరుపుకుంటారు. ఆ తేదీన భారత పార్లమెంటు 1986లో వినియోగదారుల రక్షణ చట్టాన్ని రూపొందించింది. వినియోగదారుల పరిష్కారానికి ప్రత్యేక యంత్రాంగాన్ని కలిగిన దేశాలలో భారతదేశం ఒకటి.

భారతదేశంలో వినియోగదారుల ఉద్యమం వ్యవస్థీకృత సంఘాల సంఖ్యలోనూ, వాటి కార్యకలాపాల విషయంలో కొంత పురోగతిని సాధించింది. నేడు దేశంలో రెండు వేల కంటే ఎక్కువ వినియోగదారుల సంఘాలు ఉన్నాయి. వాటిలో కేవలం 50 నుండి 60 మాత్రమే చక్కగా పనిచేస్తూ వాటి పనికి గుర్తింపును పొందాయి.

అయితే వినియోగదారుల పరిష్కార ప్రక్రియ సంక్లిష్టంగా, ఎక్కువ ఖర్చుతో కూడినదిగా ఉంటూ ఎక్కువ సమయాన్ని తీసుకుంటున్నది.



AP SCERT

time for filing and attending the commission proceedings etc. In most purchases cash memos are not issued hence evidence is not easy to gather. Moreover most purchases in the market are small retail sales. The COPRA was amended in the year 2019 to further strengthen consumers in India. Buying through internet is now included. If there is any service deficiency or defective product, service provider or manufacturer is also held responsible and would be penalized or even imprisoned. Settlement of disputes with the help of a neutral intermediary outside the Consumer Disputes Redressal Commission, called mediator, is now encouraged at all the three tiers Consumer Commissions. After more than 30 years of the enactment of COPRA, consumer awareness in India is spreading but slowly. Besides this the enforcement of laws that protect workers, especially in the unorganised sectors is weak. Similarly, rules and regulations for working of markets are often not followed.

Nevertheless, there is scope for consumers to realise their role and importance. It is often said that consumer movements can be effective only with the consumers' active involvement. It requires a voluntary effort and struggle involving the participation of one and all.

## EXERCISES

1. Why are rules and regulations required in the marketplace? Illustrate with a few examples.
2. What factors gave birth to the consumer movement in India? Trace its evolution.
3. Explain the need for consumer consciousness by giving two examples.
4. Mention a few factors which cause exploitation of consumers.
5. What is the rationale behind the enactment of Consumer Protection Act 1986?
6. Describe some of your duties as consumers if you visit a shopping complex in your locality.
7. Suppose you buy a bottle of honey and a biscuit packet. Which logo or mark you will have to look for and why?
8. What legal measures were taken by the government to empower the consumers in India?
9. Mention some of the rights of consumers and write a few sentences on each.
10. By what means can the consumers express their solidarity?
11. Critically examine the progress of consumer movement in India.
12. Match the following.

| | |
|---|---|
| (i) Availing details of ingredients of a product | (a) Right to safety |
| (ii) Agmark | (b) Dealing with consumer cases |
| (iii) Accident due to faulty engine in a scooter | (c) Certification of edible oil and cereals |
| (iv) District Consumer Commission | (d) Agency that develop standards for goods and services |
| (v) Food fortification | (e) Right to information |
| (vi) Consumers International | (f) Global level institution of consumer welfare organisations |
| (vii) Bureau of Indian Standards | (g) Addition of key nutrients to staple foods |

AP SCERT

చాలా సందర్భాలలో వినియోగదారులు న్యాయవాదులను ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది. ఫిర్యాదు చేయడానికి, కమిషన్ విచారణకు హాజరు కావడానికి ఈ కేసులకు సమయం అవసరం అవుతుంది. చాలా సందర్భాలలో కొనుగోలు చేసేటప్పుడు నగదు రసీదు ఇవ్వరు. కాబట్టి సాక్ష్యాలను సేకరించడం సులభం కాదు. అంతేకాకుండా మార్కెట్‌లో చాలా కొనుగోళ్ళు చిన్న చిల్లర విక్రయాలుగా ఉన్నాయి. భారతదేశంలో వినియోగదారులను మరింత బలోపేతం చేసేందుకు COPRA ను 2019లో సవరించారు. ఇప్పుడు అంతర్జాలం ద్వారా జరిగే కొనుగోళ్ళను కూడా చేర్చారు. ఏదైనా సేవలో లోపం లేదా లోపభూయిష్టమైన ఉత్పత్తి ఉన్నట్లయితే సేవను అందించిన వారినీ లేదా ఉత్పత్తిదారుణ్ణి కూడా బాధ్యులను చేసి వారికి జరిమానా లేదా జైలు శిక్ష కూడా విధించవచ్చు. మధ్యవర్తిగా పిలవబడే, వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్‌కు వెలుపల తటస్థ మధ్యవర్తి సహాయంతో వివాదాలను పరిష్కరించడానికి ఇప్పుడు మూడంచెల వినియోగదారుల కమీషన్‌ల స్థాయిలన్నింటిలోనూ మధ్యవర్తిని ప్రోత్సహిస్తున్నారు. COPRA అమల్లోకి వచ్చిన 30 సంవత్సరాల తర్వాత భారతదేశంలో వినియోగదారుల అవగాహన నెమ్మదిగా విస్తరిస్తున్నది. దీనితో పాటు కార్మికులను రక్షించే చట్టాలు, ప్రత్యేకించి అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులను రక్షించే చట్టాలు సరిగా అమలు కావడం లేదు. అదేవిధంగా మార్కెట్‌ల నిర్వహణ కోసం రూపొందించిన నియమ నిబంధనలను తరచుగా అనుసరించటం లేదు.

అయినప్పటికీ వినియోగదారులు తమ పాత్రను, ప్రాముఖ్యతను గ్రహించే అవకాశం ఉంది. వినియోగదారుల క్రియాశీల భాగస్వామ్యంతో మాత్రమే వినియోగదారుల ఉద్యమాలు ప్రభావవంతంగా ఉంటాయని మనకు తెలుస్తోంది. స్వచ్ఛందగా చేసే ఒక ప్రయత్నం, ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేస్తూ జరిగే పోరాటం దీనికి అవసరం.

## అభ్యాసాలు

1. మార్కెట్లో నియమ నిబంధనలు ఎందుకు అవసరం? కొన్ని ఉదాహరణలతో వివరించండి.
2. భారతదేశంలో వినియోగదారుల ఉద్యమానికి జీవం పోసిన కారకాలు ఏమిటి? దాని పరిణామాన్ని వివరించండి.
3. వినియోగదారులను చైతన్యవంతులుగా చేయాల్సిన ఆవశ్యకతను రెండు ఉదాహరణలు ఇవ్వడం ద్వారా వివరించండి.
4. వినియోగదారుల దోపిడీకి కారణమయ్యే కొన్ని అంశాలను పేర్కొనండి.
5. వినియోగదారుల రక్షణ చట్టం 1986- చేయడానికి గల కారణాలు ఏమిటి?
6. మీరు మీ ప్రాంతంలోని షాపింగ్ కాంప్లెక్స్ ని సందర్శిస్తే వినియోగదారులుగా మీ విధులను కొన్నింటిని వివరించండి.
7. మీరు ఒక తేనె సీసా, ఒక బిస్కెట్ ప్యాకెట్ కొన్నారు అనుకుందాం. మీరు ఏ లోగో లేదా గుర్తును కనుగొనే ప్రయత్నం చేయాలి? ఎందుకు?
8. భారతదేశంలో వినియోగదారుల సాధికారికతకు ప్రభుత్వం ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకుంది?
9. వినియోగదారుల హక్కులను కొన్నింటిని పేర్కొని ప్రతిదానిపై కొన్ని వాక్యాలను వ్రాయండి.
10. ఏ మార్గాల ద్వారా వినియోగదారులు తమ సంఘీభావాన్ని తెలియజేయగలరు?
11. భారతదేశంలో వినియోగదారుల ఉద్యమ ప్రగతిని విమర్శనాత్మకంగా పరిశీలించండి.
12. కింది వాటిని జతపరచండి.

| | |
|---|---|
| i) ఒక వస్తువుకు సంబంధించిన పదార్థాల వివరాలను పొందడం | ఎ) భద్రత హక్కు |
| ii) అగ్‌మార్క్ | బి) వినియోగదారుల కేసులను చేపట్టడం |
| iii) స్కూటర్లో ఇంజిన్ లోపం కారణంగా ప్రమాదం జరిగింది | సి) వంటనూనె, తృణధాన్యాలను ధ్రువీకరించడం |
| iv) జిల్లా వినియోగదారుల కమిషన్ | డి) వస్తు సేవల కోసం ప్రమాణాలను అభివృద్ధి చేసే సంస్థ |
| v) ఆహార పటిష్టత | ఇ) సమాచార హక్కు |
| vi) కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ | ఎఫ్) వినియోగదారుల సంక్షేమ సంస్థల యొక్క కేంద్ర సంస్థ |
| vii) భారతీయ ప్రమాణాల సంస్థ | జి) ప్రధాన ఆహారాలకు కీలకమైన పోషకాలను జోడించడం |



AP SCERT

13. Say True or False.

(i) COPRA applies only to goods.

(ii) India is one of the many countries in the world which has exclusive authorities established for consumer disputes redressal.

(iii) When a consumer feels that he has been exploited, he must file a case in the District Consumer Commission.

(iv) It is worthwhile to move to consumer commissions only if the damages incurred are of high value.

(v) Hallmark is the certification maintained for standardisation of jewellry.

(vi) The consumer redressal process is very simple and quick.

(vii) A consumer has the right to get compensation depending on the degree of the damage.

## ADDITIONAL PROJECTS / ACTIVITIES

1. Your school organises a consumer awareness week. As the Secretary of the Consumer Awareness Forum, draft a poster covering all the consumer rights. You may use the clues and ideas given in the poster on page 84 and 85. This activity can be done with the help of your English teacher.

2. Mrs. Krishna bought a colour television (CTV) against six months warranty. The CTV stopped working after three months. When she complained to the dealer / shop where it was purchased, they sent an engineer to set it right. The CTV continues to give trouble and Mrs Krishna no longer gets any reply to the complaint she made to the dealer / shop. She decides to write to the Consumer Commission in her area. Write a letter on her behalf. You may discuss with your partner / group members before you write it.

3. Establish a consumer club in your school. Organise mock consumer awareness workshops like monitoring bookshops, canteen, and shops in your school area.

4. Prepare posters with catchy slogans like:

– An alert consumer is a safe consumer

– Buyers, Beware

– Consumers be cautious

– Be aware of your rights

– As consumers, assert your right

– Arise, awake and stop not till ______________________ (Complete it)

5. Interview 4-5 persons in your neighbourhood and collect varied experiences regarding how they have been victims of such exploitation and their responses.

6. Conduct a survey in your locality by supplying the following questionnaire to get an idea as to how alert they are as consumers.

AP SCERT

13. తప్పో లేదా ఒప్పో చెప్పండి.

i) COPRA వస్తువులకు మాత్రమే వర్తిస్తుంది.

ii) ప్రపంచంలో వినియోగదారుల వివాదాల పరిష్కారానికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసినటువంటి అనేక దేశాలలో భారతదేశం ఒకటి.

iii) వినియోగదారుడు తాను దోపిడీకి గురైనట్లు భావించినప్పుడు అతను తప్పనిసరిగా జిల్లా వినియోగదారుల కమిషన్‌లో కేసు దాఖలు చేయాలి.

iv) జరిగిన నష్టాలకు అధిక విలువ ఉన్నప్పుడు మాత్రమే వినియోగదారుల కమిషన్లకు వెళ్లడం ప్రయోజనకరంగా ఉంటుంది.

v) హాల్ మార్క్ అనేది ఆభరణాల ప్రామాణికతను ధ్రువీకరిస్తుంది.

vi) వినియోగదారుల పరిష్కార ప్రక్రియ చాలా సులభంగా, వేగంగా ఉంటుంది.

vii) నష్ట తీవ్రత స్థాయి ఆధారంగా పరిహారం పొందే హక్కు వినియోగదారుడికి ఉంటుంది.

## అదనపు ప్రాజెక్టులు/కృత్యాలు

1. మీ పాఠశాల వినియోగదారుల అవగాహన వారోత్సవాన్ని నిర్వహిస్తుంది. వినియోగదారుల అవగాహన ఫోరం కార్యదర్శిగా వినియోగదారుల అన్ని హక్కులను తెలిపే పోస్టర్‌ను రూపొందించండి. 84, 85 వ పేజీలలోని పోస్టర్‌లలో అందించిన ఆధారాలను, భావనలను మీరు ఉపయోగించవచ్చు. ఈ కృత్యాన్ని మీరు ఆంగ్ల ఉపాధ్యాయుని సహాయంతో చేయవచ్చు.

2. శ్రీమతి కృష్ణ ఆరునెలల వారంటీతో కలర్‌టీవీ(CTV) ని కొనుగోలు చేశారు. మూడు నెలల తర్వాత CTV పనిచేయడం ఆగిపోయింది. ఆమె దానిని కొనుగోలు చేసిన డీలర్‌కి ఫిర్యాదు చేసినప్పుడు, వారు దానిని సరి చేయడానికి ఒక ఇంజనీర్ ను పంపారు. CTV ఇబ్బంది పెడుతూనే ఉంది. శ్రీమతి కృష్ణ డీలర్/దుకాణానికి చేసిన ఫిర్యాదుపై ఇంకా ఎలాంటి సమాధానం రాలేదు. ఆమె తన ప్రాంతంలోని వినియోగదారుల కమీషన్‌కు లేఖ రాయాలని నిర్ణయించుకుంది. ఆమె తరపున ఒక లేఖ రాయండి. మీరు రాసేముందు మీ భాగస్వామి/సమూహ సభ్యులతో చర్చించవచ్చు.

3. మీ పాఠశాలలో వినియోగదారుల సంఘం ఏర్పాటు చేయండి. మీ పాఠశాల ప్రాంతంలోని పుస్తకాల దుకాణాలు, ఫలహారశాలలు, దుకాణాలను పర్యవేక్షించడం వంటి నమూనా వినియోగదారుల అవగాహనా కార్య శిబిరాలను నిర్వహించండి.

4. ఆకట్టుకునే నినాదాలతో ప్రకటన పత్రాలను తయారు చేయండి.
   - అప్రమత్తమైన వినియోగదారు అంటే సురక్షితమైన వినియోగదారుగా ఉండటం.
   - కొనుగోలుదారులారా జాగ్రత్త.
   - వినియోగదారులారా జాగ్రత్తగా ఉండండి.
   - మీ హక్కుల గురించి తెలుసుకోండి.
   - వినియోగదారులుగా మీ హక్కులు పొందండి.
   - లేవండి, మేల్కొనండి మరియు __________ చేరే వరకు విశ్రమించకండి.

5. మీ పరిసరాల్లోని నాలుగైదు మంది వ్యక్తులతో ముఖాముఖీ భేటీని నిర్వహించి వారు అటువంటి దోపిడీకి ఎలా బాధితులవుతున్నారనే దానిపై విభిన్న అనుభవాలను, వారి ప్రతిస్పందనలను సేకరించండి.

6. వినియోగదారులుగా వారు ఎంత అప్రమత్తంగా ఉన్నారనే విషయం తెలుసుకోవడానికి ఈ క్రింది ప్రశ్నావళిని అందించడం ద్వారా మీ ప్రాంతంలో సర్వే నిర్వహించండి.

AP SCERT

| For each question, tick one. | Always A | Sometimes B | Never C |
|---|---|---|---|
| 1. When you buy some item, do you insist on a bill? | ☐ | ☐ | ☐ |
| 2. Do you keep the bill carefully? | ☐ | ☐ | ☐ |
| 3. If you realise that you have been tricked by the shop-keeper, have you bothered to complain to him or her? | ☐ | ☐ | ☐ |
| 4. Have you been able to convince him or her that you've been cheated? | ☐ | ☐ | ☐ |
| 5. Do you simply grumble to yourself reconciling that it is your fate that you are often being victimised so and it is nothing new? | ☐ | ☐ | ☐ |
| 6. Do you look for ISI mark, expiry date etc.? | ☐ | ☐ | ☐ |
| 7. If the expiry date mentioned is just a month or so away, do you insist on a fresh packet? | ☐ | ☐ | ☐ |
| 8. Do you weigh the new gas cylinder/old newspapers yourself before buying/selling? | ☐ | ☐ | ☐ |
| 9. Do you raise an objection if a vegetable seller uses stones in place of the exact weight? | ☐ | ☐ | ☐ |
| 10. Do excessively bright coloured vegetables arouse your suspicion? | ☐ | ☐ | ☐ |
| 11. Are you brand-conscious? | ☐ | ☐ | ☐ |
| 12. Do you associate high price with good quality (to reassure yourself that after all you have not paid a higher price just like that)? | ☐ | ☐ | ☐ |
| 13. Do you unhesitatingly respond to catchy offers? | ☐ | ☐ | ☐ |
| 14. Do you compare the price paid by you with those of others? | ☐ | ☐ | ☐ |
| 15. Do you strongly believe that your shopkeeper never cheats a regular customer like you? | ☐ | ☐ | ☐ |
| 16. Do you favour 'home delivery' of provision items without any doubt regarding weight etc.? | ☐ | ☐ | ☐ |
| 17. Do you insist on 'paying by meter' when you travel by auto? | ☐ | ☐ | ☐ |

**Note**

(i) You are extremely aware as a consumer if your answers for Qns. 5, 12, 13, 15 and 16 are (C) and for the rest (A).

(ii) If your answers are (A) for Qns. 5, 12, 13, 15 and 16 and the rest (C), then you have to wake up as consumer.

(iii) If your answer is (B) for all the questions – you are somewhat aware.

AP SCERT

| ప్రతి ప్రశ్నకు ఒకదాన్ని టిక్ చేయండి. | | ఎల్లప్పుడూ<br>A | కొన్నిసార్లు<br>B | ఎప్పుడూ కాదు<br>C |
|---|---|---|---|---|
| 1) | మీరు ఏదైనా వస్తువును కొనుగోలు చేసేటప్పుడు బిల్లు కోసం పట్టుబడుతున్నారా? | ☐ | ☐ | ☐ |
| 2) | మీరు రసీదును జాగ్రత్తగా ఉంచుతున్నారా? | ☐ | ☐ | ☐ |
| 3) | దుకాణదారుని చేత మీరు మోసపోయారని గ్రహిస్తే అతను లేదా ఆమెకు ఫిర్యాదు చేయాలని మీరు అనుకుంటున్నారా? | ☐ | ☐ | ☐ |
| 4) | మీరు మోసపోయారని అతన్ని లేదా ఆమెను ఒప్పించగలిగారా? | ☐ | ☐ | ☐ |
| 5) | మీరు తరచుగా బాధితులు కావడం ఖర్మ అని, ఇది కొత్తేమీ కాదంటూ మీలో మీరు గొణుగుతున్నారా ? | ☐ | ☐ | ☐ |
| 6) | మీరు ISI గుర్తు, గడువు తేదీ మొదలైన వాటి కోసం చూస్తున్నారా? | | | |
| 7) | పేర్కొన్న గడువు తేదీ కేవలం ఒక నెల లేదా అంతకంటే ఎక్కువగా ఉంటే మీరు తాజా ప్యాకెట్ కోసం పట్టుబడుతున్నారా? | ☐<br>☐ | ☐<br>☐ | ☐<br>☐ |
| 8) | కొత్త గ్యాస్ సిలిండర్ లేదా పాత వార్తాపత్రికలను కొనుగోలు చేయడానికి లేదా అమ్మడానికి ముందు మీరే తూకం వేసుకుంటారా? | ☐ | ☐ | ☐ |
| 9) | కూరగాయలు అమ్మే వ్యక్తి సరైన తూనిక స్థానంలో రాళ్లను ఉపయోగిస్తే మీరు అభ్యంతరం వ్యక్తం చేస్తారా? | ☐ | ☐ | ☐ |
| 10) | మితిమీరిన ప్రకాశవంతమైన రంగు కూరగాయలు మీలో అనుమానాన్ని కలిగిస్తాయా? | ☐ | ☐ | ☐ |
| 11) | మీకు బ్రాండ్ గురించి అవగాహన ఉందా? | ☐ | ☐ | ☐ |
| 12) | అధిక ధర కలిగినవి నాణ్యమైనవని మీరు అనుకుంటారా?<br>(అలా ఎప్పుడైనా అధిక ధర చెల్లించారేమో మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి) | ☐<br>☐ | ☐<br>☐ | ☐<br>☐ |
| 13) | ఆకర్షణీయమైన ఆఫర్‌లకు మీరు సంకోచం లేకుండా స్పందిస్తారా? | ☐ | ☐ | ☐ |
| 14) | మీరు చెల్లించిన ధరను ఇతరులు చెల్లించిన ధరతో పోల్చుతారా? | ☐ | ☐ | ☐ |
| 15) | మీ దుకాణదారుడు మీలాంటి రోజువారీ వినియోగదారుడిని ఎప్పుడూ మోసం చేయరని మీరు గట్టిగా నమ్ముతున్నారా? | ☐ | ☐ | ☐ |
| 16) | సరుకులకు సంబంధించిన తూకం మొదలైన వాటిపై ఎటువంటి సందేహం లేకుండా 'నేరుగా ఇంటికి సరఫరా' చేసే పద్ధతిని మీరు ఇష్టపడతారా? | ☐ | ☐ | ☐ |
| 17) | మీరు ఆటోలో ప్రయాణించేటప్పుడు మీటర్ ద్వారా చెల్లిస్తానని పట్టుబడుతున్నారా? | ☐ | ☐ | ☐ |

**గమనిక**

i) 5 12 13  15 మరియు 16 ప్రశ్నలకు (C) అని మిగిలిన ప్రశ్నలకు (A) అని మీరు సమాధానం ఇస్తే వినియోగదారులుగా మీకు మంచి అవగాహన ఉందని అర్థం.

ii) 5 12 13 15 16 ప్రశ్నలకు (A) అని మిగిలిన ప్రశ్నలకు (C) అని మీ సమాధానం అయితే అప్పుడు వినియోగదారుగా మీరు మేల్కొనవలసి ఉంటుంది.

iii) అన్ని ప్రశ్నలకు (B) అనేది మీ సమాధానం అయితే మీకు ఎంతో కొంత అవగాహన ఉన్నట్టు లెక్క.

AP SCERT

## Appendix 1: Body Mass Index for Adolescent Girls (Age 14-18)

| Years | Month | Malnourished (underweight) | Normal | Malnourished (obesity) |
|---|---|---|---|---|
| 14 | 0 | Less than 15.4 | 15.4 to 27.3 | More than 27.3 |
| 14 | 1 | Less than 15.5 | 15.5 to 27.4 | More than 27.4 |
| 14 | 2 | Less than 15.5 | 15.5 to 27.5 | More than 27.5 |
| 14 | 3 | Less than 15.6 | 15.6 to 27.6 | More than 27.6 |
| 14 | 4 | Less than 15.6 | 15.6 to 27.7 | More than 26.3 |
| 14 | 5 | Less than 15.6 | 15.6 to 27.7 | More than 27.7 |
| 14 | 6 | Less than 15.7 | 15.7 to 27.8 | More than 27.8 |
| 14 | 7 | Less than 15.7 | 15.7 to 27.9 | More than 27.9 |
| 14 | 8 | Less than 15.7 | 15.7 to 28.0 | More than 28.0 |
| 14 | 9 | Less than 15.8 | 15.8 to 28.0 | More than 28.0 |
| 14 | 10 | Less than 15.8 | 15.8 to 28.1 | More than 28.1 |
| 14 | 11 | Less than 15.8 | 15.8 to 28.2 | More than 28.2 |
| 15 | 0 | Less than 15.9 | 15.9 to 28.2 | More than 28.2 |
| 15 | 1 | Less than 15.9 | 15.9 to 28.3 | More than 28.3 |
| 15 | 2 | Less than 15.9 | 15.9 to 28.4 | More than 28.4 |
| 15 | 3 | Less than 16.0 | 16.0 to 28.4 | More than 28.4 |
| 15 | 4 | Less than 16.0 | 16.0 to 28.5 | More than 28.5 |
| 15 | 5 | Less than 16.0 | 16.0 to 28.6 | More than 28.5 |
| 15 | 6 | Less than 16.0 | 16.0 to 28.6 | More than 28.6 |
| 15 | 7 | Less than 16.1 | 16.1 to 28.7 | More than 28.6 |
| 15 | 8 | Less than 16.1 | 16.1 to 28.7 | More than 28.7 |
| 15 | 9 | Less than 16.1 | 16.1 to 28.7 | More than 28.7 |
| 15 | 10 | Less than 16.1 | 16.1 to 28.8 | More than 28.8 |
| 15 | 11 | Less than 16.2 | 16.2 to 28.8 | More than 28.8 |
| 16 | 0 | Less than 16.2 | 16.2 to 28.9 | More than 28.9 |
| 16 | 1 | Less than 16.2 | 16.2 to 28.9 | More than 28.9 |
| 16 | 2 | Less than 16.2 | 16.2 to 29.0 | More than 29.0 |
| 16 | 3 | Less than 16.2 | 16.2 to 29.0 | More than 29.0 |
| 16 | 4 | Less than 16.2 | 16.2 to 29.0 | More than 29.0 |
| 16 | 5 | Less than 16.3 | 16.3 to 29.1 | More than 29.1 |
| 16 | 6 | Less than 16.3 | 16.3 to 29.1 | More than 29.1 |
| 16 | 7 | Less than 16.3 | 16.3 to 29.1 | More than 29.1 |
| 16 | 8 | Less than 16.3 | 16.3 to 29.2 | More than 29.2 |
| 16 | 9 | Less than 16.3 | 16.3 to 29.2 | More than 29.2 |
| 16 | 10 | Less than 16.3 | 16.3 to 29.2 | More than 29.2 |
| 16 | 11 | Less than 16.3 | 16.3 to 29.3 | More than 29.3 |
| 17 | 0 | Less than 16.4 | 16.3 to 29.3 | More than 29.3 |
| 17 | 1 | Less than 16.4 | 16.3 to 29.3 | More than 29.3 |
| 17 | 2 | Less than 16.4 | 16.3 to 29.3 | More than 29.3 |
| 17 | 3 | Less than 16.4 | 16.4 to 29.4 | More than 29.4 |
| 17 | 4 | Less than 16.4 | 16.4 to 29.4 | More than 29.4 |
| 17 | 5 | Less than 16.4 | 16.4 to 29.4 | More than 29.4 |
| 17 | 6 | Less than 16.4 | 16.4 to 29.4 | More than 29.4 |
| 17 | 7 | Less than 16.4 | 16.4 to 29.4 | More than 29.4 |
| 17 | 8 | Less than 16.4 | 16.4 to 29.4 | More than 29.5 |
| 17 | 9 | Less than 16.4 | 16.4 to 29.4 | More than 29.5 |
| 17 | 10 | Less than 16.4 | 16.4 to 29.4 | More than 29.5 |
| 17 | 11 | Less than 16.4 | 16.4 to 29.4 | More than 29.5 |
| 18 | 0 | Less than 16.4 | 16.4 to 29.4 | More than 29.5 |

AP SCERT

## Appendix 2: Body Mass Index for Adolescent Boys (Age 14-18)

| Years | Month | Malnourished (underweight) | Normal | Malnourished (obesity) |
|---|---|---|---|---|
| 14 | 0 | Less than 15.5 | 15.5 to 25.9 | More than 25.9 |
| 14 | 1 | Less than 15.5 | 15.5 to 26.0 | More than 26.0 |
| 14 | 2 | Less than 15.6 | 15.6 to 26.1 | More than 26.1 |
| 14 | 3 | Less than 15.6 | 15.6 to 26.2 | More than 26.2 |
| 14 | 4 | Less than 15.7 | 15.7 to 26.3 | More than 26.3 |
| 14 | 5 | Less than 15.7 | 15.7 to 26.4 | More than 26.4 |
| 14 | 6 | Less than 15.7 | 15.7 to 26.5 | More than 26.5 |
| 14 | 7 | Less than 15.8 | 15.8 to 26.5 | More than 26.5 |
| 14 | 8 | Less than 15.8 | 15.8 to 26.6 | More than 26.6 |
| 14 | 9 | Less than 15.9 | 15.9 to 26.7 | More than 26.7 |
| 14 | 10 | Less than 15.9 | 15.9 to 26.8 | More than 26.8 |
| 14 | 11 | Less than 16.0 | 16.0 to 26.9 | More than 26.9 |
| 15 | 0 | Less than 16.0 | 16.0 to 27.0 | More than 27.0 |
| 15 | 1 | Less than 16.1 | 16.1 to 27.1 | More than 27.1 |
| 15 | 2 | Less than 16.1 | 16.1 to 27.1 | More than 27.1 |
| 15 | 3 | Less than 16.1 | 16.1 to 27.2 | More than 27.2 |
| 15 | 4 | Less than 16.2 | 16.2 to 27.3 | More than 27.3 |
| 15 | 5 | Less than 16.2 | 16.2 to 27.4 | More than 27.4 |
| 15 | 6 | Less than 16.3 | 16.3 to 27.4 | More than 27.4 |
| 15 | 7 | Less than 16.3 | 16.3 to 27.5 | More than 27.5 |
| 15 | 8 | Less than 16.3 | 16.3 to 27.6 | More than 27.6 |
| 15 | 9 | Less than 16.4 | 16.4 to 27.7 | More than 27.7 |
| 15 | 10 | Less than 16.4 | 16.4 to 27.7 | More than 27.7 |
| 15 | 11 | Less than 16.5 | 16.5 to 27.8 | More than 27.8 |
| 16 | 0 | Less than 16.5 | 16.5 to 27.9 | More than 27.9 |
| 16 | 1 | Less than 16.5 | 16.5 to 27.9 | More than 27.9 |
| 16 | 2 | Less than 16.6 | 16.6 to 28.0 | More than 28.0 |
| 16 | 3 | Less than 16.6 | 16.6 to 28.1 | More than 28.1 |
| 16 | 4 | Less than 16.7 | 16.7 to 28.1 | More than 28.1 |
| 16 | 5 | Less than 16.7 | 16.7 to 28.2 | More than 28.2 |
| 16 | 6 | Less than 16.7 | 16.7 to 28.3 | More than 28.3 |
| 16 | 7 | Less than 16.8 | 16.8 to 28.3 | More than 28.3 |
| 16 | 8 | Less than 16.8 | 16.8 to 28.4 | More than 28.4 |
| 16 | 9 | Less than 16.8 | 16.8 to 28.5 | More than 28.5 |
| 16 | 10 | Less than 16.9 | 16.9 to 28.5 | More than 28.5 |
| 16 | 11 | Less than 16.9 | 16.9 to 28.6 | More than 28.6 |
| 17 | 0 | Less than 16.9 | 16.9 to 28.6 | More than 28.6 |
| 17 | 1 | Less than 17.0 | 17.0 to 28.7 | More than 28.7 |
| 17 | 2 | Less than 17.0 | 17.0 to 28.7 | More than 28.7 |
| 17 | 3 | Less than 17.0 | 17.1 to 28.8 | More than 28.8 |
| 17 | 4 | Less than 17.1 | 17.1 to 28.9 | More than 28.9 |
| 17 | 5 | Less than 17.1 | 17.1 to 28.9 | More than 28.9 |
| 17 | 6 | Less than 17.1 | 17.1 to 29.0 | More than 29.0 |
| 17 | 7 | Less than 17.1 | 17.1 to 29.0 | More than 29.0 |
| 17 | 8 | Less than 17.2 | 17.2 to 29.1 | More than 29.1 |
| 17 | 9 | Less than 17.2 | 17.2 to 29.1 | More than 29.1 |
| 17 | 10 | Less than 17.2 | 17.2 to 29.2 | More than 29.2 |
| 17 | 11 | Less than 17.3 | 17.3 to 29.2 | More than 29.2 |
| 18 | 0 | Less than 17.3 | 17.3 to 29.2 | More than 29.2 |

*Source:* Based on chart published by the World Health Organization

APSCERT

# SUGGESTED READINGS


## Books

Abijit Vinayak Banerjee, Roland Benabou and Dilip Mookherjee (eds.), *Understanding Poverty*, Oxford University Press, New York, 2006.

Amit Bhaduri and Deepak Nayyar, *Intelligent Person's Guide to Liberalisation*, Penguin Books, New Delhi, 1996.

Amit Bhaduri, *Development with Dignity: The Case for Full Employment*, National Book Trust, New Delhi, 2005.

Amit Bhaduri, *Macroeconomics: The Dynamics of Commodity Production*, Macmillan, London, 1986.

Bimal Jalan (ed.), *Indian Economy*, Penguin Books, New Delhi, 2002.

CUTS, *Is it Really Safe*, Consumer Unity Trust Society, Jaipur, 2004.

CUTS, *State of the Indian Consumer: Analyses of the Implementation of the United Nations Guidelines for Consumer Protection, 1985 in India*, Consumer Unity Trust Society, Jaipur, 2001.

Indrani Mazumdar, *Women and Globalisation: The Impact on Women Workers in the Formal and Informal Sectors in India*, Stree, Delhi, 2007.

Jagdish Bhagwati *In Defence of Globalisation*, Oxford University Press, Delhi, 2004.

Jan Breman and Parthiv Shah, *Working in the mill no more*, Oxford University Press, Delhi, 2005.

Jan Breman, *Footloose Labour: Working in India's Informal Economy*, Cambridge University Press, Cambridge, 1996.

Jean Dreze and Amartya Sen, *India: Development and Participation*, Oxford University Press, Delhi, Third Impression, 2007.

John K.Galbraith, *Money: Whence it Came, Whence it Went*, Indian Book Company, New Delhi, 1975.

Joseph Stiglitz, *Globalisation and its Discontents*, Penguin Books India, New Delhi, 2003.

National Consumer Disputes Redressal Commission, *Landmark Judgments on Consumer Protection*, Universal Law Publishing Co., Delhi, 2005.

Tirthankar Roy, *The Economic History of India, 1857-1947*, Oxford University Press, Delhi, Second Edition, 2006.

## Government Publications

*Economic Survey*, Ministry of Finance, Government of India.

*Key Results of Employment-Unemployment Rounds*, National Sample Survey Organisation, Ministry of Statistics and Programme Implementation, Govt of India, New Delhi.

*National Human Development Report* , Planning Commission, Government of India, New Delhi.

*National Family Health Survey 4 (2015–16)*, Ministry of Health and Family Welfare, New Delhi and *International Institute of Population Studies,* Mumbai.

## Other Reports

*Handbook of Statistics on Indian Economy*, Reserve Bank of India, Mumbai.

*Human Development Report*, United Nations Development Programme, New York.

*World Development Indicators,* The World Bank, Washington.


AP SCERT

### Suggested Pedagogical Processes in an Inclusive Setup

The curriculum in a classroom is same for everyone. This means all students can actively participate in the classroom. There may be some students who have learning difficulties including language, visual-spatial or mixed processing problems. They may require additional teaching support and some adaptation in the curriculum. By considering the specific requirements of children with special needs, few pedagogical processes for the teachers are suggested below:

- Use detailed verbal descriptions of graphical representations and pictures like maps. These can also be made tactile with proper contrasts.
- Use models and block paintings.
- Use examples from everyday life for explaining various facts/ concepts.
- Use audio visual materials like films and videos to explain abstract concepts; for example, discrimination, stereotyping,etc.
- Develop embossed timeline for memorising; for example, different historical periods.
- Organise group work involving debates, quizzes, map reading activities, etc.
- Organise excursions, trips and visits to historical places (educational tour).
- Involve students in exploring the environment using other senses like smell and touch.
- Give a brief overview at the beginning of each lesson.
- Provide photocopies of the relevant key information from the lesson.
- Highlight or underline the key points and words.
- Use visual or graphic organisers like timelines (especially for explaining chronology of events), flow charts, posters, etc.
- Organise group work involving activities like cut and paste, and make use of pictorial displays, models, pictures, posters,

AP SCERT

flash cards or any visual items to illustrate the facts and concepts.

- Plan occasions with real life experiences.
- Use films or documentaries and videos.
- Use magazines, scrapbooks and newspapers, etc., to help learners understand the textual material.
- Draw links with what has been taught earlier.
- Make use of multisensory inputs.
- All examples given with pictures in the textbook can be narrated (using flash cards, if required).
- While teaching the chapters, use graphic organisers, timelines and tables as this will make the task simpler.
- Maps should be enlarged and colour coded.
- The text, along with pictures, can be enlarged, made into picture cards and presented sequentially as a story. Sequencing makes it easier to connect information.
- Asking relevant questions frequently to check how much the learner has learnt as it helps in assimilating information.
- Teach and evaluate in different ways, for example, through dramatisation, field trips, real life examples, project work,etc.
- Highlight all the important phrases and information.
- Pictures may be labelled and captioned.

AP SCERT


INDIA
States and Union Territories
TAJIKISTAN
AFGHANISTAN
PAKISTAN
CHINA (TIBET)
NEPAL
BHUTAN
BANGLADESH
MYANMAR (BURMA)
SRI LANKA
LADAKH
Leh
Srinagar
JAMMU & KASHMIR
Jammu
HIMACHAL PRADESH
Shimla
PUNJAB
CHANDIGARH
Dehradun
UTTARAKHAND
HARYANA
DELHI
New Delhi
RAJASTHAN
Jaipur
UTTAR PRADESH
Lucknow
BIHAR
Patna
SIKKIM
Gangtok
ARUNACHAL PRADESH
Itanagar
ASSAM
Dispur
NAGALAND
Kohima
Shillong
MEGHALAYA
Imphal
MANIPUR
Agartala
TRIPURA
Aizawl
MIZORAM
JHARKHAND
Ranchi
WEST BENGAL
Kolkata
Gandhinagar
GUJARAT
Bhopal
MADHYA PRADESH
Raipur
CHHATTISGARH
Bhuvaneswar
ODISHA
Daman
DADRA & NAGAR HAVELI AND DAMAN & DIU
MAHARASHTRA
Mumbai
TELANGANA
Hyderabad
Yanam (Puducherry)
Amaravati
ANDHRA PRADESH
Panaji
GOA
KARNATAKA
Bengaluru
Chennai
Mahe (Puducherry)
PUDUCHERRY
KERALA
TAMIL NADU
Karaikal (Puducherry)
Kavaratti
LAKSHADWEEP (INDIA)
Thiruvananthapuram
ARABIAN SEA
BAY OF BENGAL
INDIAN OCEAN
Port Blair
ANDAMAN & NICOBAR ISLANDS (INDIA)
International Boundary
State/UT Boundary
Country Capital
State/UT Capital



WORLD MAP
ARCTIC OCEAN
Greenland (Denmark)
Baffin Bay
Beaufort Sea
Arctic Circle
Alaska (USA)
Canada
Hudron Bay
Labrador Sea
Gulf of Alaska
NORTH PACIFIC OCEAN
United States of America
Tropic of Cancer
Mexico
Golf of Mexico
French Islands (U.S.)
The Bahamas
Haiti
Dominican Reg.
Bermuda (U.K.)
Pourto Rica (U.K)
Antigue & Anica
Antigua and Berbuda
Casba
Jamaica
Cemarroia
St. Lictia
Kiemarizae
Tiinalod & Falaaga
Caribbean Sea
El Eelwador
Nicaragua
Costa Rica
Kirbati
Equator
Corombia
Ecuador
Galapagos (Ecuador)
Guyana
Brazil
Peru
Bolivin
Euruguay
Uruguay
Chila
Argentina
Franch Polynesia
Tropic of Capricorn
Easter (Chile)
SOUTH PACIFIC OCEAN
Falkland Islands (U.K.)
South Georgia (U.K.)
South Georgiaa (U.K.)
Weddell Sea
NORTH ATLANTIC OCEAN
SOUTH ATLANTIC OCEAN
Canary Islands (Spotu)
Cabe Varde
The Gambia
Sierra Leone
Liberia
Câite O'Ivatire
Soo Yiena and Principe
Arscinian (U.K.)
St Holsua (U.K.)
Zimalada (Brand)
Prime Meridian
Ian Muzen (Norway)
Isaland
Farze Islands (Newwayy)
Norwegian Sea
Srallard (Norway)
Korwyu Zenina
Barents Sea
Kara Sea
Chers Jamf Iland
Lapoter Revolation
Lapter Sea
Ressiey
East Siberian Sea
Wrangel
Berio Sea
Gul of Okkomd
United Kingdom
Ireland
Paree Sea
Norden
Norway
Finland
Denmarik
Kytonia
Larvia
Nthircavia
Poland
Belarna
Gemany
Ukraina
Fcancs
San Marina
Monaco
Antlantis
Spain
Portugal
Monacea
Algeria
Libya
Egypt
Mali
Niger
Chad
Sudan
Nigeria
Ethinoa
Kenrja
Tanzania
Angela
Zambia
Zambalbwe
Nawttha
South Sesotho Africa
Madagazar
Borundi
Keyeholles
Camenea
Mayata (So.)
Mauriitias
Bannum (Tc.)
cEssetlni
Black Sea
Caspian Sea
Aral Sea
Bulgaria
Turkey
Iraq
Iran
Jorean
Saudi Arabia
U.A.L
Oman
Yenten
Oyesoni
Arabian Sea
Kazakhstan
Uzbekistan
Kyrgyzstan
Tajikistaa
Pakistan
India
Maldibes
Bangladesas
Rhytan
Mylannar
Gay of Bengui
Andaman & Nicobar Sa (Isudas)
Russia
Mongolia
China
North Korea
South Korea
Japan
Tahvan
Philippine Sea
Vlalixam
Brunei
Meleysyu
Singapore
Indenesia
Timor-Lorce
Christmas (Aux.)
Cocos In (Auc.)
INDIAN OCEAN
Australia
Great Australian Blant
Tasman Sea
Tasmania
New Zaaland
South Island
PACIFIC OCEAN
Northern Mariana Islands (U.S.)
Ginana (U.S.)
Federated States of Micconaina
Pepua
Lorte
Golume
Calemum Islands
Naure
Ninčheti Islands
Kinbati
Tovalo
Wallis and Putana (To.)
Great Sea
Yanuatu
New Caledonia (Uy.)
SOUTHCAN OCEAN
Autarctic Circle
ANTARCTICA

Students should identify and write down the district names below Ap map.



## FUNDAMENTAL DUTIES

**Fundamental duties: It shall be the duty of every citizen of India-**

(a) to abide by the Constitution and respect its ideals and institutions, the National Flag and the National Anthem;

(b) to cherish and follow the noble ideals which inspired our national struggle for freedom;

(c) to uphold and protect the sovereignty, unity and integrity of India;

(d) to defend the country and render national service when called upon to do so;

(e) to promote harmony and the spirit of common brotherhood amongst all the people of India transcending religious, linguistic and regional or sectional diversities; to renounce practices derogatory to the dignity of women;

(f) to value and preserve the rich heritage of our composite culture;

(g) to protect and improve the natural environment including forests, lakes, rivers and wild life, and to have compassion for living creatures;

(h) to develop the scientific temper, humanism and the spirit of inquiry and reform;

(i) to safeguard public property and to abjure violence.

(j) to strive towards excellence in all spheres of individual and collective activity so that the nation constantly rises to higher levels of endeavour and achievement;

(k) who is a parent or guardian, to provide opportunities for education to his child or, as the case may be ward between the age of six and fourteen years;

**- Constitution of India,**
Part IV A (Article 51 A)

### Right of Children to Free and Compulsory Education (RTE) Act, 2009

The RTE Act provides for the right of children to free and Compulsory Education to every child in the age group of 6 – 14 years which came into force from 1st April 2010 in Andhra Pradesh.

**Important provisions of RTE Act**

- Ensure availability of schools within the reach of the children.
- Improve School infrastructure facilities.
- Enroll children in the class appropriate to his / her age.
- Children have a right to receive special training in order to be at par with other children.
- Providing appropriate facilities for the education of children with special needs on par with other children.
- No child shall be liable to pay any kind of fee or charges or expenses which may prevent him or her from pursuing and completing the elementary education. No test for admitting the children in schools.
- No removal of name and repetition of the child in the same class.
- No child admitted in a school shall be held back in any class or expel from school till the completion of elementary education.
- No child shall be subjected to physical punishment or mental harassment.
- Admission shall not be denied or delayed on the ground that the transfer and other certificates have not been provided on time.
- Eligible candidates alone shall be appointed as teachers.
- The teaching learning process and evaluation procedures shall promote achievement of appropriate competencies.
- No board examinations shall be conducted to the children till the completion of elementary education.
- Children can continue in the schools even after 14 years until completion of elementary education.
- No discrimination and related practices towards children belonging to backward and marginalized communities.
- The curriculum and evaluation procedures must be in conformity with the values enshrined in the constitution and make the child free of fear and anxiety and help the child to express views freely.

AP SCERT